# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

01-02-2026 సంపుటి -3 మార్చి సంచిక-12 రూ 50/-


















సుమతి
అంతర్జాల సకుటుంబ మాస పత్రిక



## సుమతి పాఠకులకు
## తెలుగు సాహితీ ప్రియులకు
## నూతన సంవత్సర శుభాకాంక్షలు
## గత 3 సంవత్సరాలుగా
# సుమతి
## (సమగ్ర సకుటుంబ మాసపత్రికను)

మీ ప్రేమానురాగాలతో ఆదరాభిమానాలతో ఆదరిస్తున్నందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటూ

- ఎడిటోరియల్ బోర్డ్

## రచనలకు ఆహ్వానం

యువ రచయితలను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో కథలు, కవితలు, కార్టూన్లను, సమకాలీన వ్యాసాలను ఆహ్వానిస్తున్నాము. రచనలు తమ సొంతమేనని మరెక్కడా ప్రచురితం కాలేదని హామీ పత్రం తప్పని సరిగా జత చేయాలి.

రచనలన్నీ యునికోడ్ లో టైపు చేసి ఈ క్రింది ఇ మెయిల్ కు పంపగలరు

sumathi.kathalu2023@gmail.com

sumathi.kavitalu2023@gmail.com



## సుమతి పరివారం


**సుమతి**

మాసపత్రిక

సంపుటి :3 సంచిక:11

ఫిబ్రవరి 2026





**సంపాదకురాలు**

అవుతు శ్రీవిద్య

**సహ సంపాదకులు**

శ్రీనివాస్ ఈదర

**ముఖచిత్రం**

మోక్ష

**గ్రాఫిక్స్**

జ్ఞానిక

చందా వివరాలు

సంవత్సర చందా రూ 500

ఐదేళ్ళ చందా రూ 2500

ప్రకటనలు , చందాలకు మరియు

అభిప్రాయాలు

పంపవలసిన చిరునామా

sumathi.salahaalu@gmail.com

ప్రచురణ

సుమతి పబ్లికేషన్స్

(RC NO.:538/2006)

హౌస్ నం :26 -46 -79

వేణుగోపాల నగర్ ,

గుంటూరు ,ఆంధ్రప్రదేశ్


# సంపాదకీయం

ఉగాది అంటేనే సరికొత్త ఆశ. ఈ శ్రీ పరాభవ నామ సంవత్సరంలో మీరు అనుకున్నవన్నీ జరగాలని కోరుకుంటున్నాను.షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పండుగ తెలుగువారికి నూతన సంవత్సరం. ఈ శుభదినాన ఆరు రుచుల ఉగాది పచ్చడిలాగే, మీ జీవితంలో కష్టసుఖాలు సమతుల్యమై, ఆనందం, ఆరోగ్యం, సిరిసంపదలు కలగాలని ఆశిస్తూ... మీకు, మీ కుటుంబ సభ్యులకు ఉగాది శుభాకాంక్షలు!

మీ

**సుమతి**

## సుమతి – సుభాషితాలు

ఈ ప్రపంచ అత్యంత గొప్ప పని ఏదన్నా ఉంది అంటే

అది మనిషి తనని తాను కనుగోనటమే




# ఈ నెల కుసుమాలు...

## అందరి కోసం


05 ముఖచిత్ర కథ
07 ఈ నెల కవిత
08 నడుస్తున్న చరిత్ర
11 అంతర్నేత్రం
31 అవగాహన
33 సెటైర్
35 చూడాల్సిన ప్రదేశం
55 నాలుగో కోతి
61 రేపటి కోసం
64 కరెంటు అఫైర్స్
72 చదవాల్సిన పుస్తకం
75 చూడాల్సిన సినిమా
82 ఒకే ఒక తప్పు
84 జీవన చిత్రాలు
86 వ్యక్తి నుంచి వ్యవస్థ
88 యువత మేలుకో
92 మన కథానాయికలు
95 కార్టూన్ పేజి
97 వార్తల్లో వ్యక్తి
113 కబుర్లు
115 మన పురాణాలు
119 వాల్ పోస్టర్
121 వెబ్ పోస్టర్
135 చిత్ర కథ–చిత్రకవిత
136 ఆధ్యాత్మికం
137 సైన్స్ కథలు
140 పిల్లల కథ
143 సృజన
144 పిల్లలు పిడుగులు
145 వార ఫలాలు


## సీరియల్స్


25 పంచవటి
38 రక్షకుడు
50 ఓడిన గెలుపు
98 గడప దీపం
122 పడిలేచిన కెరటం


## కథలు


15 ప్రేమ కావ్యం
19 వీర గున్నమ్మ
43 అడవిలో ఆర్తనాదం
57 అమెరికాకు ఆహ్వానం
67 నిమజ్జనం
77 భార్యలు బెవేర్
103 కీర్తి శేషుల వారసులు
109 అనుచితం
128 నాన్నకు ఏమైంది


## కవితలు


29 నగ్న నగరం
30 చిరుగు బతుకులు
32 నా గది కిటికీ
65 కొంచెం విరామం

# ముఖచిత్ర కథ

## శ్రీ రామ నవమి



రామో విగ్రహవాన్ ధర్మః
సాధుః సత్యపరాక్రమః । రాజా
సర్వస్యలోకస్య దేవానాం
మఘవానివ||

శ్రీరాముడంటే ఏమిటో ఒక్క శ్లోకములో నిర్వచనము ఇచ్చాడు మహానుభావుడైన మారీచుడు: "శరీరము ధరించి దిగివచ్చిన ధర్మమే రాముడు. సకలప్రాణికోటికి హితవుకలిగించే సాధుజీవనుడు. అతని పరాక్రమమునకు తిరుగులేదు. దేవేంద్రుడు దేవతకు ప్రభువైనట్లే, ఈ సమస్త చరాచరసృష్టికి ప్రభువైన పరమాత్మ ఈ రాముడు"

మానవరూపం దాల్చి పరమాత్మ మానవుడు ఎట్లా మెలగాలో చేసి చూపాడు.దేవ పిత్రు ఋషి ఋణాలు తీర్చడం మనిషి బాధ్యత.

దేవతలను ఉద్దేశించి అశ్వమేధ శతం చేశాడు.దేవతల అనుగ్రహం పొందాడు అనడానికి ★ మృతవానర జీవనః ★ అనేది ప్రమాణం. యుద్ధంలో తనకు సహాయపడి మరణించిన వానరులను అందరినీ బ్రతికించాడా! అంతకంటే కృతజ్ఞత ఏముంటుంది?

అడగకుండానే మాతలిని పంపి ఇంద్రుడు యుద్ధవిజయానికి తోడ్పడ్డాడు .చాలదా?

ఆయన పాలించే కాలంలో దుర్భిక్షాలు లేవు అంటే దేవత ప్రీతులను చేసినట్టే గదా!

క్షత్రియుడుగా పుట్టాడు. అధర్మం ఉండకుండా చేశాడ ప్రతివీరుడితో ——అతడెట్లా పోయినా—— తాను మాత్రం ధర్మం ఇసుమంతైనా తప్పకు యుద్ధం చేశాడు.

రావణుడే వచ్చి సీతను అప్పగిస్తే ఇపుడేమి చేస్తావు? లంకను (యుద్ధానికి ముందే ) విభీషణుడికి దత్తం చేశావు గదా ——అంటే నా అయోధ్యా రాజ్యం ఇచ్చేస్తా—— అన్నాడు గదా! అంతటి ధర్మబుద్ధి ఎక్కడ కనిపిస్తుంది?

చివర్లో పుష్పకం భరద్వాజ మహర్షి ఆశ్రమం దగ్గర ఆపి హనుమా! చూడు. మన భరతుడికి ఏమైనా రాజ్యం ఏలాలని కోరిక ఉందేమో..చూచి వచ్చి చెప్పు అని పంపించాడు.మా అన్న దమ్ములు ఎవరు ఆసనస్థులై ఉన్నా చక్కగా పరిపాలిస్తారు అనీ, ఆ విధంగా తల్లి కైకమ్మ కోరిక తీర్చినట్లౌతుంది—— అని ఆలోచించాడు గానీ , నేనే అధికారం చెలాయించాలి అనుకోలేదే!

సీతమ్మ మనకెందుకండీ . .ఈ రాక్షసులతో అనవసరంగా పెట్టుకోవడం.. అని వెనకకు లాగజూచినా , ఋషులు అడిగారు. వాళ్ల తపస్సులు నిర్విఘ్నంగా సాగాలంటే ఈ ప్రదేశం ఎపుడూ శాంతంగా ఉండాలి—— అని చెప్పి ముందుకు అడుగేశాడు. కష్టాలు వస్తాయని చేయవలసిన విధి మానగూడదు—— అని మనకు మార్గోపదేశం చేశాడు.

ఇక గృహస్థుగానా —— అన్యోన్యతకు తొలి వందనం సీతారాములకే.

అశోకవనంలో నిరంతర రామధ్యానంలో ఉంది ఆ పత్ని.భర్తకు గౌరవం ఏ మాత్రం తగ్గకూడదు అని తలపోసింది.

ఈ రావణుడు నన్నేమీ చేయలేడు——అని ఆమెకు బాగా తెలుసు. నేనొక నెలపాటైనా ఇక్కడ ఉండగలను.. ఇతణ్ణి చంపి నన్ను తీసుకొపోయినపుడే మా ఇనవంశ ప్రతిష్ఠ నిలుస్తుంది అని మెట్టినింటి గౌరవం చూచిన తల్లి ఆమె.ఇపుడే నా సీతను చూడాలి అని ఆవేదన పొందిన వాడు ఆ సీతాపతి. వెంటనే సమరసన్నాహాలలో పడిపోయాడు.

ఈ సీతారాములు ఎలాంటి వాళ్ళో ఆ చిన్న వయసు వాళ్ళలోనే దర్శించింది సుమిత్రామాత .

రామం దశరథం విద్ధి మాం విద్ధి జనకాత్మజాం

అయోధ్యాం అటవీం విద్ధి గచ్ఛ తాత ! యథా సుఖమ్——అని చెప్పింది ఆ మాతృమూర్తి.

రాముడే దశరథుడు——అని ఆయనపై పితృగౌరవం చూపమన్నది.. సీతను నేనే అనుకో అని చెప్పిపంపింది.

దేశే దేశే కళత్రాణి దేశే దేశే చ బాంధవాః

తం తు దేశం న పశ్యామి యత్ర భ్రాతా సహోదరః

అని తమ్ముడి కోసం వలవల ఏడ్చిన అన్న ఎక్కడ ఉన్నాడు ?

అన్నదమ్ములు ఎలా ఉండాలో రాముడు నేర్పాడు మనకు.

లంకారాజ్యం ఆ దుష్టపాలన నుంచి బయటబడడమే కాదు.తర్వాత ఇబ్బందులు రాకుండా శిష్టపాలన జరగాలి.. అందుకు తగినవాణ్ణి విభీషణుణ్ణి ముందే సిద్ధం చేశాడు.

ఒక క్షత్రియుడుగా, మనిషిగా మానుషఋణం తీర్చినట్లుగా లంకారాజ్యం సుభిక్షం చేశాడు. చక్కటి పాలకుడుంటే రాజ్యం ఎపుడూ క్షేమమే.

పితృ వాక్య పరిపాలన తెలిసిందే.. తండ్రి సత్య వాక్యుడు కావాలి . అంటే ఆయన చెప్పిన మాట నిజం కావాలి. అందుకోసం ఎవరెన్నిసార్లు చెప్పినా 14 సంవత్సరాలూ అరణ్యవాసం చేసి కైకకు దశరథుడిచ్చిన మాట నెరవేర్చాడు. అవసరమైన పరిస్థితులు వచ్చినా తాను ఆ 14 సంవత్సరాలూ ఎప్పుడూ కిష్కింధా నగరంలో గానీ లంకా నగరంలో గానీ పాదం మోపలేదు. తమ్ముడు లక్ష్మణుడికి ఆ నిబంధన లేదు గాబట్టి ఆయన చేత సుగ్రీవ పట్టాభిషేకం, విభీషణ పట్టాభిషేకం జరిపించాడు. తాను అరణ్య వాసమే చేశాడు. రామో విగ్రహవాన్ ధర్మః అన్నది రామభక్తులు కాదు. రాముడి చేతిలో చావుదెబ్బలు తిన్న ఒక రక్కసుడు మారీచుడు.రామ నామం తారకమయింది. రామనామము పాపహరము అని జనుల హృదయాలలో నిలిచిపోయింది. రాముడి మీద ఈ విధంగా ప్రమాణం చేసి లక్ష్మణుడు ఇంద్రజిత్తును అంతం చేయగలిగాడు.:——

ధర్మాత్మా సత్య సంధశ్చ రామో దాశరథిర్యది

పౌరుషేచాప్రతిద్వంద్వః శరైనం జహి రావణిమ్.

ఇది రామాయణ మూలమంత్రం.

రాముడు ధర్మాత్ముడైతే సత్య సంధుడైతే ఓ బాణమా! ఈ రావణసుతుణ్ణి వధించు అని రాముడి మీద ప్రమాణంతో రామరావణ యుద్ధంలో ఇతడే వీరాగ్రేసరుడని పేరెక్కిన మేఘనాదుణ్ణి ఆ ఒక్క బాణంతో కైలాసం పంపాడు సౌమిత్రి.

రాముడు ధర్మ విగ్రహం అనడానికి ఇంకేం నిరూపణలు కావాలి చెప్పండి.

★★★

# ఈ నెల కవిత

## నా దేశంలో నేను ఏకాకిని

నా దేశంలో నేను ఏకాకిని
ఎప్పటికప్పుడు ఎదురు నిల్చి
కత్తిదూసి ప్రశ్నిస్తున్నాడు హామ్లెట్
నా దేశం నాకు మిగిల్చిన
మహాసమస్యలు ఉరితాడు
నిత్యం తలపై పురి తిరుగుతూ
గట్టిపడుతున్న ఆకలి – నిరుద్యోగపు ముళ్లు
ఆ ముళ్ళల్లో
అందమైన ముఖాల పువ్వులు
విచ్చుకొన్నవాటి రెక్కల మధ్య
రెక్కలు విరచబడిన
అసహాయ స్థితిలోని విషాదం
విషాదం వైర్ల మధ్య
సూర్యముఖి పువ్వులా వేలాడుతున్న
చంద్రుడు ఒక తెల్లని గబ్బిలం
నా సంస్కృతి నన్ను కాలదన్నేసినప్పుడు
వేల వత్సరాల ఔన్నత్యం నాకళ్ళముందు
నా ఆలోచనల దాడికి శిథిలమై
చరిత్రలో ఎక్కడా చోటు మిగలక
సముద్రతీరమంతా సరుగుడు చెట్లమయమై
నక్షత్రాలు అల్యూమినియమ్
నాణాల్లా మెరుస్తున్నప్పుడు
నా ఇంటి కిటికీలోంచి
మరో సముద్రపు గాలి
ఉధృతంగా వీచి విశ్వాసాలను కూల్చినపుడు
ఒక్కొక్క పుట తిరగవేస్తే
కోడి పందాలు కోళ్ళలా తన్నుకున్న వీరులు
వీళ్ళల్లో ఒకడి తల ఒకడు నరుక్కున్న బొబ్బిలి శూరులు
దీపాల గాలికి ఆరిపోయిన వొత్తులు
మిగిలిన అయోమయపు చీకట్లో
వరుసగా నిలుచున్న కరెంటు దీపాల్లో
నేను నా దేశానికి పరాయివాడిని
జ్వలిస్తున్న ఏకాకిని స్నేహం ఇవ్వని దేశంలో
స్నేహంలేని ప్రతివాడూ ఒక్కొక్క ద్వీపం *

**నిఖిలేశ్వర్**



# నడుస్తున్న చరిత్ర



## అయతొల్లా అలీ ఖమేనీ

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన భారీ వైమానిక దాడుల మొదటి రోజే అయతొల్లా అలీ ఖమేనీ మరణించారని అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ ప్రకటించారు.

గత మూడు దశాబ్దాలుగా ఇరాన్‌ను పాలిస్తున్న 86 ఏళ్ల ఖమేనీ మృతిని ఆ దేశ ప్రభుత్వ మీడియా ధ్రువీకరించింది. ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘకాలం పాలించిన వారిలో ఆయనొకరు. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత, దేశంలో రెండో సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ.

సుప్రీం లీడర్ సర్వాధికారాలు కలిగిన పదవి. దేశాధినేతగా ఉండటంతో పాటు, ఎలైట్ రివల్యూషనరీ గార్డ్స్‌తో సహా సాయుధ దళాలన్నింటికీ కమాండర్‌గా వ్యవహరిస్తారు. ఖమేనీ పూర్తిగా నియంత కాదు. ఇరాన్ అధికార వ్యవహారాలన్నింటికీ ఈయనే కేంద్రం. ప్రభుత్వ విధానాలకు సంబంధించిన ఏ వ్యవహారాన్నయినా ఈయన వీటో చేయగలరు. ప్రభుత్వ అధికారులను స్వయంగా ఎంపిక చేయగలరు.

ఇరాన్ యువత ఖమేనీ అధికారంలో లేని జీవితాన్ని ఎప్పుడూ చూడలేదు. ప్రభుత్వ టెలివిజన్ ఆయన ప్రతి కదలికను ప్రసారం చేసేది. బహిరంగ ప్రదేశాల్లోని బిల్‌బోర్డులపై, దుకాణాల్లో ఆయన చిత్రాలు సర్వసాధారణంగా కనిపిస్తాయి.

విదేశీ వ్యవహారాల్లో తరచుగా ఇరాన్ అధ్యక్షులు వార్తల్లో నిలిచినప్పటికీ, దేశం లోపల మాత్రం అన్నింటినీ నడిపించేది ఖమేనీయే.

ఇరాన్‌లో రెండో అతిపెద్ద నగరమైన మషాద్‌లో, 1939లో అలీ ఖమేనీ పుట్టారు. మొత్తం 8 మంది సంతానంలో ఈయన రెండోవారు. ఇరాన్‌లో ఆధిపత్యవర్గమైన షియా ముస్లిం శాఖలో ఈయన తండ్రి మధ్యస్థాయి మతగురువు.

ఖమేనీ తన బాల్యం పేదరికంలోనే గడిచిందని కానీ, భక్తిమయంగా ఉందని గొప్పగా చెప్పుకునేవారు. తరచుగా తాను కేవలం “రొట్టె, ఎండుద్రాక్షలు” తిని బతికినట్లు ఆయన చెబుతుండేవారు.

చిన్నవయసులోనే ఖురాన్‌ను లోతుగా అధ్యయనం చేసిన

# నడుస్తున్న చరిత్ర

ఖమేనీ 11 ఏళ్లకే మతగురువు అయ్యారు. ఆ సమయంలో అనేక మత పెద్దల తరహాలోనే ఆయన పనితీరు రాజకీయం, ఆధ్యాత్మికం మేళవింపుగా ఉండేది. ఒక సమర్థవంతమైన వక్తగా ఉన్న ఖమేనీ, అప్పటి ఇరాన్ రాజు (షా)కు వ్యతిరేకంగా గళమెత్తారు. అయితే, ఇస్లామిక్ విప్లవం కారణంగా షా పదవీచ్యుతులయ్యారు.

చాలా సంవత్సరాల పాటు ఖమేనీ అజ్ఞాత జీవితం, జైలు జీవితం గడిపారు. షా పాలనలో రహస్య పోలీసులు ఆయన్ను ఆరుసార్లు అరెస్టు చేశారు.

ఇస్లామిక్ విప్లవం వచ్చిన ఏడాది తర్వాత, రాజధాని టెహ్రాన్‌లో శుక్రవారం ప్రార్థనల నాయకునిగా ఖమేనీ నియమితులయ్యారు.

ప్రతివారం ఆయన ఇచ్చే రాజకీయ ప్రసంగాలు దేశవ్యాప్తంగా ప్రసారమయ్యేవి. ఇది ఖమేనీని దేశంలోని కొత్త నాయకత్వంలో ఒక బలమైన వ్యక్తిగా నిలబెట్టింది.

విప్లవం తర్వాత నెలకొన్న కల్లోల పరిస్థితుల్లో, ఖమేనీకి విధేయులైన కొందరు మిలిటెంట్ వర్సిటీ స్టూడెంట్స్ అమెరికా రాయబార కార్యాలయాన్ని ఆక్రమించారు. పదుల సంఖ్యలో దౌత్యవేత్తలు, ఎంబసీ సిబ్బందిని బందీలుగా చేసుకున్నారు.

పదవీచ్యుతుడైన 'షా'కు ఆశ్రయం ఇవ్వాలనే అమెరికా నిర్ణయానికి నిరసనగా ఈ చర్యకు దిగిన విద్యార్థులకు, ఖమేనీ సహా ఇరాన్ విప్లవ నాయకులు మద్దతు పలికారు. బందీలను 444 రోజుల పాటు తమ అధీనంలోనే ఉంచారు.

ఈ ఘటన అమెరికాలోని కార్టర్ పాలన పతనానికి దారితీసింది. అలాగే, అమెరికా, పాశ్చాత్య దేశాల వ్యతిరేక మార్గంలో ఇరాన్ పయనించేలా చేసింది, అదే విప్లవానికి అసలు గుర్తింపుగా మారింది. ఈ ఉదంతం అంతర్జాతీయంగా దశాబ్దాల పాటు ఇరాన్‌ను ఒంటరయ్యేలా చేసింది.

ఇది జరిగిన కొద్ది కాలానికే, ఖమేనీ ఒక హత్యాయత్నం నుంచి బయటపడ్డారు. జూన్ 1981లో, ఒక అసమ్మతి బృందం టేప్ రికార్డర్‌లో బాంబును దాచిపెట్టింది. ఆయన ప్రసంగిస్తున్న సమయంలోనే అది పేలింది. ఈ ఘటనలో ఖమేనీ తీవ్రంగా గాయపడ్డారు. ఆయన కోలుకోవడానికి నెలల సమయం పట్టింది. తన కుడి చేయి పనితీరును శాశ్వతంగా కోల్పోయారు ఖమేనీ 1981 చివర్లో, అప్పటి ఇరాన్ అధ్యక్షుడు మొహమ్మద్-అలీ రాజాయ్ హత్యకు గురయ్యారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో అధ్యక్ష పదవికి ఖమేనీ పోటీ చేశారు.

ఎవరు పోటీ చేయాలనేది ఖమేనీ చేతుల్లోనే ఉండటంతో, ఫలితం ఎలా ఉంటుందనే విషయంలో ఎవరికీ ఎటువంటి సందేహాలు లేవు. ఖమేనీ 97 శాతం ఓట్లతో విజయం సాధించారు.

ఆయన ప్రారంభోపన్యాసం తన అధ్యక్ష పాలన ఎలా ఉండబోతుందో స్పష్టం చేసింది. అందులో ఆయన "అమెరికా ప్రభావంతో ఉన్న వామపక్షవాదులను" తీవ్రంగా ఖండించారు.

అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ఖమేనీ ఒక యుద్ధకాల నాయకుడిగా మారారు. ఆయన పదవిలోకి రావడానికి కొన్ని నెలల ముందే, పొరుగు దేశమైన ఇరాక్.. ఇరాన్‌పై దాడి చేసింది. ఖమేనీ ఇస్లామిక్ విప్లవం ఇతర దేశాలకు పాకి, తన అధికారాన్ని ఎక్కడ దెబ్బతీస్తుందోనని ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ భయపడటమే దీనికి కారణం.

ఎనిమిదేళ్ల పాటు సాగిన ఈ యుద్ధం అత్యంత క్రూరంగా, రక్తసిక్తంగా మారింది. ఈ యుద్ధంలో ఇరుపక్షాల వైపు కలిపి లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఖమేనీ నెలల తరబడి యుద్ధ భూమిలోనే గడిపేవారు. అక్కడ ఆయనకు పరిచయమైన, కలిసిన ఎందరో కమాండర్లు, సైనికులు కళ్లముందే మరణించారు.

# నడుస్తున్న చరిత్ర

ఇరాన్‌లోని సరిహద్దు గ్రామాలపై ఇరాక్ సైన్యం రసాయన ఆయుధాలను ప్రయోగించింది. రాజధాని తెహ్రాన్‌తో సహా సుదూర ప్రాంతాలలోని నగరాలపై క్షిపణులతో దాడులు చేసింది.

మరోవైపు, ఇరాక్ రక్షణ శ్రేణులను ఛేదించడానికి ఇరాన్ 'హ్యూమన్ వేవ్స్' (పెద్ద సంఖ్యలో సైనికులను పంపడం) పై ఆధారపడింది. ఇందులో కనీస పోరాట వయస్సు కూడా లేని యువకులు ఉండేవారు. దీనివల్ల భారీగా ప్రాణనష్టం సంభవించింది.

1989లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ(86) మరణించడంతో, ఆయన వారసుడిగా.. 'అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్' (మత పెద్దల మండలి) ఖమేనీని ఎంపిక చేసింది. కొత్త సుప్రీం లీడర్‌గా ఎన్నికైనప్పటికీ, మతపరమైన పాండిత్యంలో ఆయన రికార్డు బలహీనంగా ఉందనే అభిప్రాయం ఉండేది.

"నేను ఎన్నో తప్పులు లోపాలున్న ఒక సామాన్య వ్యక్తిని, నిజానికి ఒక చిన్న మత విద్యార్థిని" అని ఆయన తన తొలి ప్రసంగంలో అంగీకరించారు.

"అయితే, నా భుజాలపై ఒక బాధ్యతను ఉంచారు. ఈ బరువైన బాధ్యతను మోయడానికి నా సర్వశక్తులను, దేవుడిపై ఉన్న నా పూర్తి విశ్వాసాన్ని ఉపయోగిస్తాను" అని ఖమేనీ వ్యాఖ్యానించారు.

మత పెద్దల్లో గౌరవం, ఖమేనీకి ఉన్నంత ప్రజాదరణ లేకపోవడంతో, కొత్త సుప్రీం లీడర్ తన సొంత అధికార బలగాన్ని నిర్మించుకోవడానికి చాలా జాగ్రత్తగా అడుగులు వేశారు.

అయితే, తదుపరి 30 ఏళ్లలో ఖమేనీ పార్లమెంటు, న్యాయవ్యవస్థ, పోలీసులు, మీడియా, మతపరమైన ఉన్నత వర్గాలతో సహా, తనకు విధేయులైన వారి నెట్‌వర్క్‌లను అభివృద్ధి చేసుకున్నారు.

వాషింగ్టన్‌లోని కార్నెగీ ఎండోమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ పీస్ ఫెలో కరీమ్ సద్జాద్‌పూర్ ప్రకారం, సుప్రీం లీడర్ అధికారం "కఠినమైన మత పెద్దలు, కొత్తగా ధనవంతులైన రివల్యూషనరీ గార్డ్స్‌తో కూడిన ఒక సన్నిహిత కూటమి"పై ఆధారపడి ఉంది.

ప్రజలలో తన పట్ల భక్తిభావాన్ని పెంపొందించుకోవడానికి ఖమేనీ వ్యక్తిత్వ ఆరాధనను ప్రోత్సహించారు. రాజకీయ అణచివేత, ప్రత్యర్థుల అక్రమ అరెస్టులూ జరిగాయి.

ఆయన చాలా అరుదుగా విదేశాలకు వెళ్లేవారు. ఖమేనీ తన భార్య, ఆరుగురు పిల్లలు, మనవరాళ్లు, మనవళ్లతో కలిసి సెంట్రల్ తెహ్రాన్‌లోని ఒక నివాస సముదాయంలో చాలా నిరాడంబరంగా జీవించేవారని రిపోర్టులున్నాయి.

దేశీయంగా, తనపై వ్యతిరేకతను పూర్తిగా అణచివేశారు ఖమేనీ.

1999లో విద్యార్థుల నిరసనలు ఆయన అధికారానికి ముప్పుగా మారినప్పటికీ, వాటిని అణచివేయగలిగారు. ఒక దశాబ్దం తర్వాత, అధ్యక్ష ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని కొందరు తిరుగుబాటు చేయడంతో, వారిపై పెప్పర్ స్ప్రే వాడటం, కొట్టడం, కాల్పులు జరపడం వంటివి జరిగాయి.

2019లో ఇంధన ధరల పెరుగుదల కారణంగా నిరసనలు మిన్నంటినప్పుడు, చట్టవిరుద్ధమైన ప్రదర్శనలను అడ్డుకోవడానికి ఖమేనీ రోజులు తరబడి ఇంటర్నెట్‌ను నిలిపివేశారు. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రకారం, ఆ సమయంలో పోలీసులు నిరసనకారులపై మెషిన్ గన్‌లతో కాల్పులు జరిపి వారిని చంపారు.

మహిళా విద్యపై గత పాలకులు విధించిన అడ్డంకులను ఖమేనీ తొలగించారు. కానీ, ఆయనకు

# నడుస్తున్న చరిత్ర

లింగ సమానత్వంపై ఏమాత్రం నమ్మకం లేదు. హిజాబ్ ధరించడానికి వ్యతిరేకంగా ప్రచారం చేసిన మహిళలను అరెస్టు చేసి, చిత్రహింసలకు గురిచేయడమే కాకుండా ఏకాంత కారాగారంలో ఉంచారు. వారికి మద్దతు ఇచ్చిన వారిని కూడా లక్ష్యంగా చేసుకున్నారు. ఒక మానవ హక్కుల న్యాయవాదికి 38 ఏళ్ల జైలు శిక్ష, 148 కొరడా దెబ్బల శిక్ష విధించారు.

ఇక 2022లో, హిజాబ్‌ను సరిగ్గా ధరించలేదనే ఆరోపణతో అరెస్ట్ అయి, పోలీసు కస్టడీలో మరణించిన 22 ఏళ్ల మహ్సా అమిని ఉదంతం ఇస్లామిక్ విప్లవానికే అతిపెద్ద సవాలుగా నిలిచింది.

ఆమె మరణం తర్వాత జరిగిన నిరసనల్లో భద్రతా దళాల చేతిలో 550 మందికి పైగా మరణించారని, 20,000 మందిని నిర్బంధించారని మానవ హక్కుల సంఘాలు తెలిపాయి.

ఖమేనీ ఒంటరి దేశానికి నాయకత్వం వహిస్తున్నట్లు విదేశాల్లో మాట్లాడుకునేవారు. అమెరికాపై సెప్టెంబర్ 11 (2001) దాడుల తర్వాత, అప్పటి అధ్యక్షుడు జార్జ్ బుష్ ఇరాన్‌ను విమర్శించారు.

ఇజ్రాయెల్‌తో నిరంతరం సాగే పోరులో, ఖమేనీ లెబనాన్‌లోని ‘హిజ్బుల్లా’ అనే సాయుధ షియా బృందాన్ని తన ప్రతినిధిగా వాడుకున్నారు.

ఖమేనీ వాషింగ్టన్‌తో అటు రాజీ పడకుండా, ఇటు నేరుగా యుద్ధానికి దిగకుండా చాలా జాగ్రత్తగా విదేశీ విధానం అమలుచేశారు.

అమెరికాతో అత్యంత ఘర్షణ వాతావరణం నెలకొన్న అంశం అణ్వాయుధాలు. ఇరవై ఏళ్ల కిందట ఖమేనీ.. అణ్వాయుధాలు ఇస్లాంకు వ్యతిరేకమని ప్రకటిస్తూ, వాటి అభివృద్ధిని నిషేధిస్తూ ఒక ‘ఫత్వా’ జారీ చేశారు. కానీ, ఆయన పాలనలో ఇరాన్ రహస్యంగా అణు ఆయుధ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి ప్రయత్నిస్తోందని ఇజ్రాయెల్, పాశ్చాత్య దేశాలు బలంగా నమ్మాయి.

దీనికి ప్రతిస్పందనగా, ప్రపంచ దేశాలు విధించిన ఆంక్షలు, ఒకప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఎగుమతిదారులలో ఒకటిగా ఉన్న ఇరాన్‌ను పేదరికంలోకి నెట్టాయి. ఫలితంగా పెరిగిన నిరుద్యోగం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. 2015లో కుదిరిన అణు ఒప్పందాన్ని ఖమేనీ వ్యతిరేకించలేదు.

ఈ ఒప్పందం ప్రకారం, ఆంక్షల తొలగింపునకు బదులుగా ఇరాన్ తన అణు కార్యకలాపాలపై పరిమితులు విధించుకోవాలి. అయితే, అమెరికా ఈ ఒప్పందాన్ని దీర్ఘకాలం పాటిస్తుందో, లేదోనని ఆయన అప్పట్లోనే అనుమానం వ్యక్తం చేశారు.

2018లో ట్రంప్ అణు ఒప్పందం నుంచి వైదొలిగి, ఇరాన్‌ను కొత్త ఒప్పందానికి తీసుకువచ్చేందుకు మళ్లీ ఆంక్షలు విధించారు. రెండు సంవత్సరాల తర్వాత, సుప్రీం లీడర్‌కు అత్యంత సన్నిహితుడైన టాప్ రివల్యూషనరీ గార్డ్స్ జనరల్ ఖాసీం సులేమానీని ఇరాక్‌లో హతమార్చాలని అమెరికా అధ్యక్షుడు ఆదేశించారు.

దీనికి ప్రతీకారం తీర్చుకుంటామని ఖమేనీ ప్రతిజ్ఞ చేయడమే కాకుండా, రష్యా, చైనాలతో మరింత సన్నిహితంగా మెలిగారు.

జూన్ 2025లో ఇరాన్ అణు కార్యక్రమం, బాలిస్టిక్ క్షిపణి నిల్వలు, అగ్రశ్రేణి సైనిక కమాండర్లను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దళాలు దాడి చేసినప్పుడు, ఇరాన్ ప్రతిస్పందనగా ఇజ్రాయెల్ నగరాలపైకి క్షిపణుల వర్షం కురిపించింది.

ఈ యుద్ధంలో అమెరికా కూడా చేరి, ఇరాన్‌లోని మూడు కీలక అణు

కేంద్రాలపై దాడులు చేసినప్పుడు, ఖమేనీ లొంగిపోబోనని శపథం చేశారు. కానీ, గత కొన్నేళ్లలో మొదటిసారిగా ఆయన బలహీనంగా కనిపించారు.

జనవరి 2026లో కుప్పకూలిన ఇరాన్ ఆర్థిక వ్యవస్థ కారణంగా ఖమేనీ పాలన వీధి నిరసనలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ నిరసనలను ప్రభుత్వం అత్యంత క్రూరంగా అణచివేసింది. మానవ హక్కుల సంఘాల ప్రకారం, ఈ దాడుల్లో కనీసం 6,488 మంది నిరసనకారులు మరణించగా, మరో 53,700 మంది నిర్బంధంలో ఉన్నారు.

తదుపరి వారాల్లో, ట్రంప్ ఆ ప్రాంతంలో అమెరికా సైనిక బలాన్ని పెంచాలని ఆదేశించారు. ఇరాన్ తన అణు కార్యక్రమంపై కొత్త ఒప్పందానికి అంగీకరించకపోతే దాడులు చేస్తామని హెచ్చరించారు. కానీ, ఖమేనీ యురేనియం శుద్ధిని ఆపడానికి నిరాకరించారు.

"అమెరికా యుద్ధం ప్రారంభిస్తే, అది ఒకే దేశానికి పరిమితం కాకుండా మొత్తం ప్రాంతానికి వ్యాపించే యుద్ధంగా మారుతుందని తెలుసుకోవాలి" అని ఖమేనీ జనవరి 2026 చివరలో హెచ్చరించారు.

ఖమేనీ ఇరాన్ అధికార యంత్రాంగంపై తన పట్టును కఠినంగా కొనసాగించారు. కొన్నిసార్లు ఆయన ఇరాన్ సంస్కరణవాదులు, సంప్రదాయవాదుల మధ్య జరిగే గొడవలను పట్టించుకోకుండా, రాజకీయాలకు అతీతుడైన వ్యక్తిగా తనను తాను చిత్రించుకున్నారు.

ప్రస్తుతం ఇరాన్ జీవితం ఆయన నిర్దేశించిన చట్టాల ప్రకారమే నడుస్తోంది. ఆయన వారసుడు ఎవరు అనేది, దాని వల్ల ఎలాంటి మార్పులు వస్తాయనేది ఎవరూ కచ్చితంగా చెప్పలేరు.

★★★

# అంతర్నేత్రం



## వృద్ధాప్యం లో ప్రశాంతత ....

వృద్ధాప్యం అనేది కేవలం శారీరక శక్తిని కోల్పోయే దశ కాదు, అది ఆధ్యాత్మిక పురోగతికి అత్యంత అనుకూలమైన సమయం. జీవితంలో బాధ్య తలన్నీ తీరిన తర్వాత, మనసును బయటి ప్రపంచం నుండి మళ్లించి లోపలికి (అంతర్ముఖం) పంపడానికి ఇది ఒక గొప్ప అవకాశం. యవ్వనంలో ఉన్నప్పుడు ధనం, పదవి, పిల్లల భవిష్యత్తుపై ఉండే విపరీతమైన వ్యామోహం వృద్ధాప్యంలో క్రమంగా తగ్గుతుంది. కుటుంబంలో జరిగే విషయాలను ఒక సాక్షిలా గమ నించడం అలవడుతుంది అంతా 'దైవేచ్ఛ' అని భావిం చడం ఆధ్యాత్మిక పురోగతికి మొదటి మెట్టు,

మౌనంగా ఉండటం వల్ల ప్రాణశక్తి వృథా కాకుండా ఆత్మజ్ఞానానికి తోడ్పడుతుంది. వృద్ధాప్యంలో అహం కారం సహజంగానే తగ్గుతుంది. నా వల్ల ఏమీ కాదు అని తెలిసినప్పుడు, భగవంతుడిపై నమ్మకం పెరుగు తుంది. "నేను నీ వాడిని. నీవే నన్ను నడిపించు" అని భగవంతుడికి పూర్తిగా అప్పగించుకోవడం (శరణాగతి ) వల్ల కలిగే ప్రశాంతత అద్భుతమైనది.

ఇది మరణం పట్ల భయాన్ని పోగొట్టి, ప్రశాంతమైన నిద్రకు (మరణానికి ) సిద్ధం చేస్తుంది. తమకున్న అనుభవాన్ని యువతరానికి పంచడం, నిస్వా ర్థంగా సలహాలు ఇవ్వడం కూడా ఒక ఆధ్యాత్మిక సాధనే.

అందరికీ వృద్ధాప్య దశ వరకు చేరు కునే అదృష్టం కలగదు. ఉన్న పెద్దలను గౌర వించడం అంటే మన భవిష్యత్తును మనం గౌరవించుకోవడమే. జీవిత ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, అనుభవా లను గడించి, ఒక తరాన్ని తీర్చిదిద్దిన వ్యక్తులు వృద్ధులు. దురదృష్టవశాత్తూ నేటి సమాజంలో లేదా కొన్ని కుటుంబాలలో వారిని ఒక భారంలా చూడటం కనిపిస్తుంది, కానీ అది సరైన దృక్పథం కాదు. ఈరోజు మనం వృద్ధు "ను ఎలా చూస్తామో. రేపు మన పిల్లలు మనల్ని లాగే చూస్తారు.

వృద్ధాప్యం అనేది ప్రతి ఒక్కరికీ వచ్చే ఒక హజ ప్రక్రియ. వారిని అనాథ శరణాలయాలకు పంపడం లేదా ఇంట్లో ఒక మూలకు పరిమితం యడం వంటివి కాకుండా, వారిని గౌరవప్ర దంగా చూసుకోవడం మన సంస్కృతి.

★★★

# అవి - ఇవి

## మరో నకిలీ బాబా

కర్ణాటకలో మల్లికార్జున ముత్య, అలియాస్ అప్పాజీగా (ముత్య అంటే మన కడిగిన ముత్యం వాళ్ళ తాలూకా అనుకునేరు, కాదు కాదు ) ఈ పోరడు కలియుగ బాబా అవతారం ఎత్తాడు నాలుగేళ్ల కిందట.... వీడి మ్యాజిక్ ట్రిక్కులు, సొల్లు ప్రవచనాలు విన్న మన she★★eps వాడిని నమ్మి వాడి మఠానికి Q లు కట్టారు... ఇంకేముంది, సోషల్ మీడియాలో తక్కువ కాలంలోనే చాలా ఫేమస్ బాబా అయిపోయాడు...

వీడు మోసగాడు అని ఎంతమంది మొత్తుకున్నా మన జనాలు ఎందుకు వింటారు ... అయితే రీసెంట్ గా మహారాష్ట్ర సోలాపూర్ నుండి ఓ కుటుంబం వీణ్ణి దర్శించుకుందాం అని వస్తే వాళ్ళ పాపను దగ్గరికి తీసుకుని అందరూ చూస్తుండగానే వెకిలిగా ముద్దులు పెడుతూ ప్రవర్తించడం సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో కర్ణాటక బాలల హక్కుల సంఘం దృష్టికి వెళ్లి కేసు నమోదు చేసారు....

తన దివ్య దృష్టితో కేసు గురించి ముందే తెలుసుకున్న సదరు అప్పాజీ బాబా వారు అక్కడి నుండి టింగ్ మని మాయమైపోయాడు.... తెలంగాణలో ప్రత్యక్షమయ్యే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు







## నిజమైన స్నేహం

హృదయాన్ని కదిలించిన సంఘటన ఇది. సాధారణంగా స్నేహం అంటే కాసేపు కాలక్షేపం కోసం అంతే ఈరోజుల్లో అదేగా ఎక్కువగా జరుగుతున్నది. అవసరం కోసం అవకాశం కోసం కానీ ఈ పసి హృదయాల్లో స్నేహం అంటే ప్రాణం ఎంతలా అంటే ఇది చదవాల్సిందే.

ఆ పిల్లాడికి mri స్కాన్ చాలా ముఖ్యం కానీ ఆ పిల్లవాడు భయపడుతున్నాడు, వెళ్లనని మోరాయిస్తున్నాడు, కన్నవాళ్లు ఎంతగానో బ్రతిమిలాడుతున్నారు, వైద్యులు అర్థం అయ్యేలా చెబుతున్నారు కానీ వినట్లేదంటా. ఆ టైంలో నేను నీతో ఉంటాను అని ఒక మాట వినిపించింది ఆ పిల్లాడికి, అతని స్నేహితుడంట, నేను నీకు తోడుగా ఆ మెషిన్ లోకి వస్తాను అన్నాడంటా, అలాగే అతడిని పట్టుకుని ఆ మెషిన్ లోపలకు వెళ్ళాడు. ఆ స్నేహితుడి స్పర్శ చాలు కొండంత ధైర్యం వచ్చింది ఆ పిల్లాడికి. కష్టంలో నేను ఉన్నా అంటూ నిలుచున్నాడు, ఆదుకోవడానికి తోడుగా ఉంటూ అండగాను వచ్చాడు. ఇటువంటి స్నేహం పసిప్రాయంలో కనిపిస్తుంది చాలా వరకు, నేడు మాత్రం స్నేహం పేరుతో మోసాలు కనిపిస్తున్నాయి కానీ ఇలా చాలా అరుదు ఇలాంటి స్నేహితులు ఉన్నవాళ్ళు ఎవరైన సరే ధన్యులు. నాకూ అలాంటి ఓ మంచి స్నేహితుడున్నాడు. ఆయన పేరు యేసు క్రీస్తు. ఆయన నా స్థానములో అంటే నాకు బదులుగా నేను పొందవలసిన సిలువ శిక్షను నా పక్షంగా ఆయన భరించారు.

శృంగార
కథ




బహుమతి
పొందిన
శృంగార
కథ

# *ప్రేమ కావ్యం..!*

**యర్రాబత్తిన మునీంద్ర**

"శ్వేతా..ఇంకా ఎంత సేపు..! టైమవుతోంది. రా త్వరగా"అంటూ రాకేష్ విదేశీ ప్రయాణానికి రెడీ అవుతున్నాడు.శ్వేత "వస్తున్నానండి..అన్నీ సర్దేశాను. మీరేమీ టెన్షన్ పడకండి"అంటూ బ్యాగు తీసుకొచ్చింది .రాకేష్ ఫ్లైట్ కి లేటయిపోతుందనే టెన్షన్ లో శ్వేతను విడచి చాలా రోజులుండాలనే విషయమే గుర్తుకు రాలేదు.శ్వేతకి టాటా చెప్పి ఎయిర్ పోర్ట్ కి వెళ్ళి వెయిటింగ్ హాల్ లో కూర్చున్నాడు.ఫ్లైట్ గంట లేటని అనౌన్స్ మెంట్ వచ్చింది. రాకేష్ కి తెలియకుండానే గుండె వేగంగా కొట్టుకుంటూ ఉంది. శ్వేత నవ్వులే రాకేష్ కళ్ళలో కనపడుతూ ఉన్నాయ్.వెంటనే ఫోన్ చేశాడు.ఫోన్ లో శ్వేత "రాకీ.. అంతా ఓకేనా .."అంది.రాకేష్ "శ్వేతా..నువ్వే గుర్తుకొస్తున్నావ్. నిన్ను వదలి ఎలా ఉండాలో అర్ధం కావట్లేదు."అన్నాడు.వెంటనే శ్వేత వీడియో కాల్ చేసింది.రాకేష్ కళ్ళు చెమర్చడం గమనించిన శ్వేత ఆఫీసు పని మీదే కదా వెళ్తున్నావ్.ఒక నెల రోజులే కదా.అలా ఉండకు రాకీ అంది.రాకేష్ సరేలే నువ్ జాగ్రత్తగా ఉండు అన్నాడు.నాకేమిటండి అత్తమ్మ తోడుగా ఉందిగా.మీరు యు.ఎస్. లో హ్యాపీగా ఎంజాయ్ చేసి రండి అంటూ రాకేష్ కి ధైర్యమిచ్చింది. శ్వేత ఆలోచనలతో కళ్ళు మూసుకొని ఆమెతో గడిపిన మధుర క్షణాలను కలలు కంటున్నాడు.ఫ్లైట్ అనౌన్స్ మెంట్ వచ్చేసింది హడావిడిగా వెళ్ళి ఫ్లైట్ ఎక్కాడు.పక్కనే ఓ పెద్దాయన

# ఈ రేయి తీయనిదీ'!

కథ

కూర్చుని ఉన్నాడు.కాసేపటికి తన పక్కనున్న పెద్దాయన వేరే సీటుకెళ్ళిపోగా ఆ సీటులోకి తన టీం లీడర్ నిషిత వచ్చి కూర్చుంది.రాకేష్ షాక్ అయ్యాడు.

మేడమ్ మీరేంటి ఇక్కడ అన్నాడు రాకేష్.

“నీ ప్రాజెక్ట్ లో నీకు తోడుగా ఆస్ట్రేలియా నుంచి రావాల్సిన

వార్నర్ హ్యాండ్ ఇవ్వడంతో ఆ బాధ్యత నాకు అప్పగించారు. సో..నువ్వూ నేనూ ఆ ప్రాజెక్ట్ ను కంప్లీట్ చేయాలి”అనడంతో రాకేష్ “మీతో కలిసి ప్రాజెక్ట్ చేయడం చాలా సంతోషం మేడమ్”అన్నాడు.

రాకేష్ కి నిషిత అంటే చాలా గౌరవం ,ఎందుకంటే ఆమె కాలేజ్ లో తనకు సూపర్ సీనియర్.జాబ్ కూడా తన వల్లే ఇంత పెద్ద కంపెనీలో వచ్చిందనే కృతజ్ఞతతో ఉండేవాడు రాకేష్. ఓకే రాకేష్ కొంచెం ఫ్రీగా ఉండు పరవాలేదు అంటూ నిషిత చనువుగానే మాట్లాడింది.రాకేష్ నిషిత మేడమ్ చాలా ట్యాలెంటెడ్ అన్నీ సజావుగా సాగిపోతాయిలే అనుకుంటూ పడుకున్నాడు.

ఫ్లైట్ దిగి రూం కి చేరుకున్నారు.ఇద్దరికీ కలిపి ఒకే రూం ఇవ్వడం వల్ల రాకేష్ ఇబ్బందిగా ఫీలవుతూ ఉన్నాడు.”మేడమ్..మీరు మేనేజర్ కి చెప్పి వేరే రూం తీసుకోండి.ఇద్దరం ఒకే రూం లో అంటే ఇబ్బంది కదా”అన్నాడు .

నిషిత “రాకేష్..మన మేనేజర్ సంగతి నీకు తెలియదు.నేను వార్నర్ బదులు వచ్చాను కదా. వాడికోసం ఏం బుక్ చేశారో నాకూ అవే ఉంటాయి.నో చేంజ్..ఓకేనా ..తప్పదు.నీకు ఇబ్బందయితే చెప్పు.”అనడంతో రాకేష్ నాకేమీ ఇబ్బంది లేదు మేడమ్ అన్నాడు మొహమాటంగా.

నిషిత”రాకేష్.. ఉదయాన్నే కాన్ఫరెన్స్ కి అటెండ్ అవ్వాలి త్వరగా నిద్ర లెయ్..”అని ఆర్డర్ వేసింది.రాకేష్ సరే మేడమ్.. అంటూ తన భార్యామణితో ఫోన్ లో మాట్లాడుకుంటూ రాత్రంతా గడిపేశాడు.

లేట్ గా లేచి చూస్తే రూంలో నిషిత లేదు.కాన్ఫరెన్స్ కి వెళ్ళిపోయిందేమోనని టెన్షన్ పడ్డాడు. బ్రష్ చేద్దామని బాత్రూం డోర్ తీశాడు.రాకేష్ కళ్ళకు నిషిత పరువాలు దర్శనమిచ్చాయ్. రాకేష్ సారీ మేడమ్..అంటూ మంచంపై కూర్చునేశాడు. మేడమ్ ఫీలయి ఉంటుందేమో.. మేడమ్ అని అరిచాక తలుపు తీసుండాల్సింది అనుకుంటూ ఉన్నాడు.నిషిత స్నానం చేసి బయటికి వచ్చి నేనేం ఫీలవలేదులే రాకేష్ అనడంతో ఊపిరి పీల్చుకున్నాడు.

రాకేష్ కూడా రెడీ అయి కాన్ఫరెన్స్ లో ప్రాజెక్ట్ ఇంట్రడక్షన్ ప్రెజెంట్ చేసి వస్తూ ఉండగా కార్ మధ్యలో ఆగిపోయింది.రిపేర్ అయ్యే వరకూ రోడ్డు పక్కనే ఉండాల్సొచ్చింది.

నిషిత రాకేష్ పక్కన కూర్చుని “రాకేష్ కాలేజ్ డేస్ లో నన్ను చూసి ఏమనుకొనేవాడివి.”అని అడిగింది.

“అమ్మాయంటే మీలాగా ధైర్యంగా ఉండాలనుకొనే వాన్ని”అన్నాడు.

నేనంత ధైర్యస్తురాల్నేం కాదులే గాని నీ ఫ్యామిలీ గురించి చెప్పు అంది నిషిత.

నా వైఫ్ శ్వేత చాలా మంచి వ్యక్తి. నన్ను బాగా అర్థం చేసుకుంటుంది మేడమ్ దానికంటే హ్యాపీగా ఉండడానికి ఇంకేం కావాలి అన్నాడు రాకేష్.

“భలేవాడివే… సంసారమంటే అదొక్కటేనా..ఇంకా రొమాన్స్ సంగతేంటి”అని నిషిత డైరెక్ట్ గా అడగడంతో రాకేష్ ముఖం చిన్నబుచ్చుకొని ఏంటి ఇలా అడుగుతుంది అనుకుంటూ “ఏంటి మేడమ్.. మీరు మరీ ఇంత డైరెక్ట్ గా

# ఈ రేయి తీయనిదీ !

కథ

అడుగుతున్నారు"అన్నాడు.

నువ్వే చెప్పావ్ గా నాకు ధైర్యం ఉందని,మనం మెచ్యూర్డ్ అండ్ మ్యారీడ్ సో మాట్లాడుకుంటే తప్పేముంది.పరవాలేదు చెప్పు అని నిషిత కుండ బద్దలు కొట్టేసింది.

రాకేష్ "అయితే..మీ రొమాన్స్ గురించి కూడా చెప్తారా.".అన్నాడు చమత్కారంగా.నిషిత "తప్పకుండా..నన్నే ముందు చెప్పమంటావా ..చెప్తా"అంది. రాకేష్ ఆశ్చర్యంగా చూస్తున్నాడు నిషిత వైపు. నిషిత రాకేష్ ని కొరుక్కు తినేలా చూస్తూ చాలా దగ్గరికి వచ్చి కూర్చునేసింది. రాకేష్ కి నిషిత చనువుగా ఉండడం నచ్చకపోయినా వారించలేక ఉండిపోయాడు.

నిషిత "చెప్పు మీ రొమాంటిక్ లైఫ్ ఎలా ఉంది.?"

రాకేష్"శ్వేత కి నేనంటే చాలా ఇష్టం.సో మేం రొమాన్స్ బాగా చేసుకుంటాం."అన్నాడు.

"అంటే కొంచెం చెప్పవూ ప్లీజ్"అంది నిషిత.

"మేడమ్..!మనం హద్దుల్లో ఉండడం బెటర్.మీ రొమాంటిక్ లైఫ్ బాగున్నట్లు లేదు అందుకే అడుగుతున్నారనుకుంటా. మీకోసం చెప్తాను.కానీ దాన్ని అడ్వాన్టేజ్ గా తీసుకొని నన్నిబ్బంది పెట్టరు కదా"అన్నాడు రాకేష్.

నిషిత "లేదు రాకేష్ చెప్పవా ప్లీజ్" అంది.

రాకేష్"మొదట శ్వేత కళ్ళల్లోకి చూస్తాను.తనూ నన్నే చూస్తూ ఉంటుంది.తర్వాత నా చేతులతో తనతనని పట్టుకొని నుదుటిపై ముద్దు పెట్టుకొని కౌగిలించు కుటాను.అంతే మేడమ్ నాకు సిగ్గేస్తోంది"అన్నాడు.

ఇంతలో కార్ రిపేర్ పూర్తయిపోయింది.కార్లో వస్తూ ఉండగా నిషితకి రాకేష్ పై మోజు కలిగింది.తననే చూస్తూ ఉంది."కాలేజ్ డేస్ నుంచి చూస్తున్న రాకేష్ ఈరోజు నా గదిలో ఒంటరిగా ఉంటే కనీసం ముద్దు అయినా పెట్టకపోతే ఎలా ఎనిమిదేళ్ళ నా కల ఈరోజే నెరవేర్చుకోవాలి.ఏదో ఒక ప్లాన్ వేయాలి "అనుకుంది.

రూం కి చేరారు. చెరొక బెడ్ పై పడుకొన్నారు. కాసేపటికి నిషిత మూలగడం ప్రారంభించింది.రాకేష్ ఏమయింది మేడమ్ అన్నాడు. నిషిత "ఫీవరొచ్చినట్లుంది రాకేష్. చలిగా ఉంది."అనడంతో రాకేష్ ఇందాక మాట్లాడిన చనువుతో మెడ కింద చెయ్యి పెట్టి టెంపరేచర్ చెక్ చేశాడు.రాకేష్ చేతి స్పర్శకి నిషిత శరీరం ఒక్కసారిగా తరంగంలా కంపించింది. టెంపరేచర్ మామూలుగానే ఉందని చెయ్యి తీయబోయాడు రాకేష్.నిషిత రాకేష్ చేతిని గట్టిగా పట్టుకొని ముద్దు పెట్టేసింది. రాకేష్ కి ఊపిరి ఆగిపోయినంత పనయింది.చెయ్యి విదిలించుకొని లేచాడు.నిషిత "రాకేష్.. నిజంగా నువ్వంటే నాకు కాలేజ్ డేస్ నుంచే ఇష్టం.కానీ నువ్వు నాకంటే చిన్న వాడివని చెప్పలేకపోయాను.నీకు నా కంపెనీలో జాబ్ వచ్చేలా చేశాను. నీతో ఇలా రావడానికి కూడా నేనే ప్లాన్ చేసుకున్నాను.కానీ నీకు ఇష్టం లేకుండా నీతో బ్యాడ్ గా బిహేవ్ చేయదలుచుకోలేదు. నువ్వు ఉదయం నన్ను అలా చూసినప్పుడు నా ఆనందానికి అవధులు లేవు ."అంది.

రాకేష్ "మేడమ్..నేను నా భార్యకి అన్యాయం చేయదలుచుకోవట్లేదు. దయచేసి నన్ను అర్థం చేసుకోండి"అన్నాడు.

నిషిత "నీకు పెళ్ళై సంవత్సరమే అయింది.కానీ నా ప్రేమ ఎనిమిదేళ్ళ నాటి నుంచి కొనసాగుతూనే ఉంది. మనం ప్రేమ పావురాళ్ళా తిరగక పోవచ్చు. కానీ ఎప్పటికీ మన మనసులు లైలా మజ్నులే. నువ్వ ఊ..అంటే ప్రేమ కావ్యం రచిద్దాం.ఆలోచించుకో రాకేష్ ..ఈ విషయం మనిద్దరి మధ్యనే ఉంటుంది"అంటూ రాకేష్ ని ఇరకాటంలో పడేసింది.

# ఈ రేయి తీయనిదీ !

కథ

రాకేష్ కి ఏం చేయాలో అర్ధం కావట్లేదు.యువరక్తం ప్రేయసి చనువుని చూసి ఆగలేకపోతుంది.ఓ వైపు భార్య గుర్తుకొస్తూ ఉంది.తనని ప్రేమించే వాళ్ళు దొరకడం కష్టం కదా.ఈ ఒక్కరోజు నేనూ ప్రియుడినైపోతే రేపట్నుంచి భర్తగా ఉండచ్చులే అనే ఆలోచనకి వచ్చేశాడు.ఎవరికైనా చేతికి అందిన మామిడి పండును జుర్రుకోవాలనిపిస్తుంది కాని అందని ద్రాక్ష పుల్లనే కదా.

రాకేష్ మాట్లాడకుండా ఉండేసరికి నిషిత తన చేతులను రాకేష్ నడుమును చుట్టేసింది. తన బిగి కౌగిట్లో బంధించి ముద్దుల వర్షం కురిపించేసింది. రాకేష్ కి ఎనిమిదేళ్ళ ప్రేమ ఒక్క క్షణంలో కనపడిపోయింది. రాకేష్ కూడా నిషితతో మమేకమైపోయాడు.ఇరువురూ వెచ్చని దుప్పట్లో నులివెచ్చని శ్వాసల నడుమ ప్రణయ ప్రహేళికలు నిర్వహిస్తూ మన్మథ యాగపు వెలుగు రేఖలతో ప్రేమ కావ్యం రచించారు.

★★★




**VIRAL: రైలులో గణేశుడి ఆలయం.. తెలుసా?**

బిహార్‌లోని జయనగర్ నుంచి అమృత్‌సర్ వెళ్లే భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలులో ఒక అరుదైన దృశ్యం కనిపిస్తుంది. ఇందులోని S-1 కోచ్‌లో 37వ నంబర్ బెర్త్‌ను గణేశుడికి కేటాయించారు. అక్కడ ఒక చిన్న ఆలయాన్ని ఏర్పాటు చేసి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. గత 12 ఏళ్లుగా ప్రయాణికులు ఎవరూ ఈ బెర్త్‌ను బుక్ చేసుకోకుండా దేవుడికే వదిలేస్తున్నారు. ప్రయాణం సురక్షితంగా సాగాలని కోరుకుంటూ భక్తులు ఇక్కడ మొక్కులు చెల్లించుకోవటం విశేషం.



బహుమతి పొందిన చారిత్రక కథ

చారిత్రక కథ

# వీర గున్నమ్మ

**పాణ్యం దత్తశర్మ**

1940 – శ్రీకాకుళం ప్రాంతం, మందస.

మందస కొండలు, మహేంద్రగిరి పర్వత శ్రేణులు. అందులో రుక్కమెట్ట అదుపు అడవి. పద్దెనిమిదేళ్ళ పడుచు, అడవిలో కట్టెలు కొట్టుకొని, కట్టెల మోపు నెత్తిన పెట్టుకొని నడుస్తూంది. ఒక చేత్తో మోపును పట్టుకుంది. మరొక చేత్తో ఒక కుండ, తాళ్లతో పేనిన ఉట్టిలో ఉంది. ఎంతో ప్రయాసపడి ఆ అమ్మాయి, తేనె తుట్టెను దులిపి, తేనెటీగలను పారద్రోలి, సేకరించిన తేనె ఆ కుండలో ఉంది. మందస సంతలో ఆ కట్టెల మోపును, ఆ తేనెను ఆమె అమ్ముకోవాలి. తన జీవనం గడుపుకోవాలి.

గరువులో నడుస్తున్న ఆమెకు ఫారెస్ట్ గార్డు ఒక్కడు ఎదురయ్యాడు. వికటంగా నవ్వుతూ ఆమెను అడ్డగించాడు. “ఏటే? అడవి నీ బాబు సొమ్మనుకున్నవేటి? కుండలో అదేటి? సూపించుమీ! ఎంత గుండెల్తీసిన దాయివే నివ్వు! ఆగు! ఆగలగ! నిన్ను అరెస్టు సేస్తున్నాను. రేంజాపీసులో తేలుస్త నీ యవారం!” అన్నాడు.

“నాది కాకపోతే నీ బాబు సొమ్మేటి అడవి? నిత్తెం అడవిలోనే బతుకుతాం. మా యమ్మ అడవే. ఏటి మీది మీది కొస్తున్నవు? మీద సెయ్యేస్తే మరేదగుండదు” అని సివంగిలా గర్జించిందా పిల్ల.

గార్డు తగ్గాడు. “నీలాంటోల్లను కనిపెట్టమని జమీందారు బాబు గూడ మాకు ఆర్డరిచ్చినాడు. ఆ తేనెకుండ నాకిచ్చీ. ఒగ్గేత్తాను” అన్నాడు.

“తేనె కాదు కదా గార్డొరేయ్! సిన్న కర్ర ముక్క కూడ ఇయ్యను. నీ రేంజరే కాదు, ఆ ముదనష్టపోడు జమీందారే కాదు, ఎవులొచ్చినా సరే” అన్నది ఆ పిల్ల రౌద్రంగా.

“నీ పేరేందే? శాన సురుకు సురుకు మంతన్నవు?” అనడిగాడు.

“నాకేం బయ్యిమా! రాస్కో నా పేరు సాసుమాను గున్నమ్మ!” అన్నది తలెత్తుకొని మరీ ఆ సాహసి.

★★★

అటవీ ఉత్పత్తులపై గ్రామీణులకు హక్కు లేదని మందస జమీందారు జగన్నాధరాజమణి ఒక ఆర్డరు తెచ్చాడు. బ్రిటిష్ ప్రభుత్వానికి అతడు తొత్తు. అతని సాయంతో అడవిని దోచుకొంటున్నారు బ్రిటిష్‌వారు. మందస ప్రాంతంలో ప్రజలు పండించే పంటలో మూడవవంతు జమీందారుకు శిస్తు కట్టాలి. నూర్పు నూసిన కళ్లాలలోకి బలవంతంగా దూరి ధాన్యం తరలించుకు పోతారు జమీందారు మనుషులు. వారికి జిల్లా కలెక్టరు, సోంపేట మెజిస్ట్రేటు, మందస పోలీసు ఇన్‌స్పెక్టరు, ఇతర ప్రభుత్వ యంత్రాంగమంతా దన్ను.

కథ

గున్నమ్మ పొలంలో నూర్పిళ్లు పూర్తయ్యాయి. ఆ సంవత్సరం వరి పంట బాగా పండింది. జమీందారు మనుష్యులు వచ్చారు. "మరేదగ మూడోవంతు బండ్ల కెత్తించు. లేకపోతే జమీందారు కోటలో కొరడ దెబ్బలు తినగలవు" అని బెదిరించాడొకడు.

హేళనగా నవ్వింది గున్నమ్మ.

"ఆడెవడు నన్ను కొట్టించీడానికి? ఆడు నారు నాటినాడా, నీరు పెట్టినాడా, కలుపు తీసినాడా! నాను ఒక్కగింజ కూడ ఇవ్వను. ఏటి సేస్తారో సెయ్యండి" అని ఎదురు తిరిగింది గున్నమ్మ. సాసుమాను గున్నమ్మ. సాహసాల గున్నమ్మ!

పక్క పొలాల వాళ్లంతా వచ్చారు. అన్ని చోట్లా నూర్పిళ్ళు జరుగుతున్నాయి. పసుపు పచ్చని ధాన్యపు రాశులు భూమాత పాలిండ్లలా మెరిసిపోతున్నాయి. ఆమె స్తన్యం గ్రోలే పసిపాపలు రైతులు. ఒకరి జోలికి వెళ్లరు, తమ జోలికొస్తే ఊరుకోరు. గున్నమ్మ ధైర్యాన్ని చూసి అందరూ తిరగబడ్డారు. జమీందారు కుక్కలు తోకముడిచి వెళ్లిపోయాయి.

★★★

మందస కోట. జమీందారు జగన్నాధరాజమణి అంతరంగిక మందిరం. ఆంగ్లేయుల్లా కోటు ధరించాడు. తలపాగా పెట్టుకున్నాడు. ఇంతెత్తున ఉన్నాడు. అతడి కళ్లనిండా అధికారమదం. నోట్లో చుట్ట పొగలు కక్కుతూంది. కప్పం కట్టమని ఎదురు తిరిగిన వారి మీద, వారి నాయకురాలు గున్నమ్మ మీద, అతని మనసులో ద్వేషం కూడా పొగలు కక్కుతూంది.

దివాను రామకృష్ణదేవ్, ఫారెస్ట్ రేంజర్ కృష్ణ చంద్రరాజు, వినయంగా నిలబడి ఉన్నారు. జమీందారు కేకలు వేస్తున్నాడు

"ఎవతె ఆ గున్నమ్మ దాయి? దానికెంత గీర? ఎంత ధైర్యం? ఒక్క గింజ కూడ ఇవ్వనంటదేటి? ఒక్క చిన్న కర్ర ముక్క కూడ ఇవ్వనంట దేటి? దీన్ని మొక్కలోనే తుంచకపోతే మానై ఎదుగుతాది. కలట్రు గారికి చెప్పండి. సోంపేట మేస్త్రీటు గారితో ఆర్డరు తీసుకొండి. మన ఇన్స్పెక్టరు గోపీ సుందరం గంతాయత్‌ను నాలుగు పుంజీల కనిస్టేబులనట్టు కెళ్లి దాన్ని బలవంతంగా లాక్కురమ్మనండి."

సి.ఐ. 'తన పోలీసులను ఎంటేసుకొస్తున్నాడ'నే వర్తమానం గున్నమ్మకు చేరింది. పోలీసుల్లో కూడ రైతులకు మద్దతిచ్చే వారుంటారు. రైతులంతా కలిసి గున్నమ్మను ముందు పెట్టుకుని పోలీసులనెదిరించారు. అంతమంది రైతుల సమూహం ముందు ఆ నాలుగు పుంజీల పోలీసులు నిలువలేకపోయారు.

★★★

1940, మార్చి 27, 28,

పలాస: జమీందారీ ఉద్యమ వ్యతిరేక సభ.

గున్నమ్మకు చిన్నవయసులోనే ఆమె తల్లిదండ్రులు పెండ్లి చేశారు. ఆమె భర్త మాధవయ్య. ఆమెను ఎంతో ప్రేమగా చూసుకునేవాడు. వారి ప్రేమ పండి గున్నమ్మ గర్భవతి అయింది. మాధవయ్య రంగూన్‌కు వలస వెళ్లాడు బ్రతుకు తెరువు కోసం. తనకు కొడుకో కూతురో పుట్టేసరికి కొంత డబ్బు సంపాదించుకొని రావాలని అతని ఆశ. కానీ విధి ఉద్దేశం వేరుగా ఉంది. రంగూన్‌లో విషజ్వరానికి గురై మాధవయ్య మరణించాడు. శవాన్ని తెచ్చే వీలు కూడా లేదు. పొగిలి పొగిలి ఏడ్చింది గున్నమ్మ. భర్త తన కడుపులో వదలివెళ్లిన పసిగుడ్డు కోసమైనా ఆమె బతకాలనుకుంది. భర్త నుండి తనకు సంక్రమించిన కొద్దిపాటి భూమిని సాగు చేసుకునేది. వ్యవసాయ పనుల్లో మగవాళ్లకు ఏ మాత్రం తీసిపోదు గున్నమ్మ.

అడవిలో దొరికే సహజమైన వంటకట్టెలు, కలప, పండ్లు, కాయలు, తేనె, గ్రామీణులకు వేన్నీళ్లకు చన్నీళ్ళుగా, వ్యవసాయంలో వచ్చేదానికి అదనంగా ఉపయోగపడేవి. వాటిని సేకరించి తెచ్చుకోవడం నేరమని, వాటి మీద కూడ పన్ను కట్టాలని, ఎప్పుడైతే ఆ మందస జమీందారు ఆంక్షలు విధించాడో అప్పటి నుంచి, రైతుల్లో తిరుగుబాటు మొదలయింది. పంటలో మూడవవంతు కప్పానికే

కథ

వారిలో అసంతృప్తి గూడు కట్టుకుని ఉంది. జమీందారు నిరంకుశత్వానికి బ్రిటిష్ వారి దుర్మార్గానికి ఎదురొడ్డి గున్నమ్మ, ఉద్యమపు వేకువ తొలికిరణంలా మెరిసింది.

పలాస సంత బయలు. పెద్ద సభ జరుగుతుంది. వేలాదిమంది ప్రజలు హాజరైనారు. ఉద్యమ నాయకులు టంగుటూరి ప్రకాశం పంతులు, గౌతు లచ్చన్న, బెందాళం గవరయ్య, మార్పు పద్మనాభంగార్ల వంటి ఉద్దండులు వేదికనలంకరించారు. ప్రజా ఉద్యమాల కోసం తమ వ్యక్తిగత జీవితాలనే త్యాగం చేసిన నిస్వార్థ మహనీయులు వారు. గున్నమ్మ ధైర్య సాహసాలను, జమీందారును, పోలీసులను ఎదిరించిన ఆమె ధైర్యాన్ని గురించి వారు విని ఉన్నారు.

మార్పు పద్మనాభంగారు ఆవేశంగా ఇలా ఉపన్యసించారు:

"అక్కచెల్లెళ్లారా, అన్నదమ్ముల్లారా! మీకందరికీ వందనాలు! రాను రాను జమీందార్ల జులుం పెరిగిపోతున్నది. బ్రిటిష్ వారి అండ చూచుకొని వారు చెలరేగిపోతున్నారు. మనందరం సంఘటితం కావాలి. కష్టపడి మనవాళ్లు పండించిన పంటలో మాడవవంతును, జమీందారు బలవంతంగా పన్ను కింద తోలించుకుంటున్నాడు. గోరుచుట్టు మీద రోకటి పోటన్నట్లు మనం అడవుల్లో ఏరుకునే పుల్ల పుడకల మీద కూడ పన్నట! దీన్ని మనం సహించాలా?"



"అలగ కుదరదు! అలగ కుదరదు!" అని జనంలో కేకలు.

బెందాళం గవరయ్యగారు ప్రసంగించారు:

"...జనం కదం తొక్కితే జమీందారు దిగివస్తాడు. బ్రిటిష్ వారిని త్వరలోనే దేశం నుంచి వెళ్లగొడదాం. మన సాసుమాను గున్నమ్మను చూడండి. అలగుండాల గుండె నిబ్బరమంటే! అమ్మా! గున్నమ్మ తల్లీ! ఇలగ పైకెలిపొచ్చీయమ్మా!" అని వేదిక మీదికి ఆహ్వానించాడాయన గున్నమ్మను.

గున్నమ్మ కళవళపడింది. "నానా? నానేటి, పెద్దోల సాటి పైకెక్కడమేటి? బావూ! గవరయ్య బావు! నన్నొగ్గెయండి! నాను మామూలు మడిసిని. మీ ఎనకాల మాం నడుస్తాము" అన్నది వినయంగా.

కథ

ధైర్యానికి వినయం తోడైతే, ఆ వ్యక్తిత్వం ప్రకాశిస్తుంది.

గౌతు లచ్చన్నగారు వేదిక మీది నుంచీ గున్నమ్మను పిలిచారు. "గున్నమ్మ తల్లీ! నీవు వచ్చి మాట్లాడితే బాగుంటాది. మరేమీ ఆలోచించకు" అన్నారు.

గున్నమ్మ వేదిక నెక్కింది. గర్భభరాలసయైన ఆమె వదనంతో ఒక వ్యగ్రత. ఒక నిశ్చయం. తన ప్రసంగాన్ని ఉత్తేజకరమైన నినాదంతో ప్రారంభించింది వీర గున్నమ్మ.

"చేనైనా కోయనీయ్, లేదా బ్రిటీషోడి కుత్తుకనైనా కోయనీయ్!"

ఆ నినాదం విని జనం ప్రభంజనంలా లేచారు. కొందరి చేతుల్లో వరికోతలు కోసే పదునైన కొడవళ్ల అంచులు మెరిశాయి. మార్పు పద్మనాభంగారు "జై గున్నమ్మ!" అని నినదిస్తే జనం ఆ మాటను ప్రతిధ్వనించారు.

"ఏటనుకుంతడు జమీందారు! మనం సచ్చేవరకు కప్పాలు కట్టుకుంటవేవటి? మనందరం కలిసి ఆడి కోట మీదబడితే, సిటంల కూలిపోదేటి? భయపడితే ఇంకా భయపెడతాడు. బ్రిటిషోడు ఎప్పుడైన పోయెటోడే! ఈ జమీందార్లు మన దేశానికి లోనున్న శత్రువులు!"

"నిజివే! నిజివే!" అని అరుపులు.

"మందస కొండలు మనవి. మహేంద్రగిరులు మనవి. రేపే మనందరం బయలెల్లాల. రుక్కమెట్ట అదుపు అడవి నుంచి కలప నరకాల. దాన్ని వంద ఎడ్ల బండ్లపై ఏసుకురావాల. ఎవుడడ్డువస్తాడో సూద్దారి. అందరు కొడవండ్లు, గొడ్డండ్లు పదును పెట్టించండి! జై శ్రీముఖ లింగేశ్వర! జై సిద్ధ భైరవి!"

ప్రజల్లో ఉత్తేజం ఉత్తుంగ తరంగమైంది. చైతన్యం చిప్పిల్లింది. ఆవేశం అవధులు దాటింది.

అదే నెల 30న రాజమణిపురంలో గున్నమ్మకు అభినందన సభ ఏర్పాటు చేశారు. పూలమాలలు ఆమె మెడలో వేసి, వీరతిలకం ఆమె నుదుట దిద్దారు. ఆమె ఝాన్సీ లక్ష్మీబాయిలా మెరిసింది. రాణీ రుద్రమలా వెలిగింది.

మందస అడవుల్లో కలప నరికారు. దానిని వంద బండ్ల మీద వేసుకుని బయలుదేరారు. జమీందారు ఆగ్రహంతో రగిలిపోయాడు. కలెక్టరుకు ఫిర్యాదు చేశాడు. సోంపేట మెజిస్ట్రీటు వద్ద నుండి ఆర్డరు తెప్పించాడు. సి.ఐ. గోపీ సుందరం గంతాయత్, పోలీసు బలగాన్ని వెంటపెట్టుకొనిపోయి అడవినుంచి గుడారి రాజమణిపురానికి వస్తున్న కలప తెస్తున్న ఎండ్లబండ్లను అడ్డగించాడు.

సాయుధ తిరుగుబాటు జరిగింది! రైతులు ఆయుధాలతో పోలీసులనెదుర్కున్నారు. వారిలో కొందరు వీరికి సానుభూతిపరులున్నారు. బలగం పిక్కబలం చూపింది.

కలపనంతా ఒక చోట భద్రపరచారు. వంతులు వేసుకుని కళ్లలో వత్తులు వేసుకొని అహోరాత్రాలు కాపలా కాస్తున్నారు. వారిలో మహిళలు కూడా చాలామంది ఉన్నారు.

★★★


దివాను రామకృష్ణ దేవ్ ఆధ్వర్యంలో పోలీసులు గ్రామంలో జొరబడి ఆడవాళ్లు, పసిపిల్లలు అని చూడకుండా అందర్నీ చితకబాదారు. ప్రజల్లో ఈ దమన చర్య మరింత పోరాట స్ఫూర్తిని రగిలించింది కాని, వారిని నిరుత్సాహపరచలేదు.

1940, ఏప్రిల్ 1.

రాజపురం గ్రామశివారు.

కలపను భద్రపరచిన చోటిపై పోలీసులు దాడి చేశారు. జమీందారు సేన కూడా వారితో చేరింది. వారికి రైతులకు భీకర పోరాటం జరిగింది. ఆ పోరాటానికి నాయకురాలు గర్భవతిగా ఉన్న వీర గున్నమ్మ!

కత్తులు! కటార్లు! వీరవిహారం చేశాయి. వ్యవసాయ పనిముట్లు కూడా రైతుల చేతుల్లో ఆయుధాలయ్యాయి! జమిందారు సేనలది, పోలీసులది, జీతం కోసం చేసే బానిసగిరీ! మరి రైతులది? తమ ఉనికి కోసం పోరాటం! విజయమో? వీరస్వర్గమో?




తెల్చుకోవాలనే ఆరాటం!

పోరు భీకరమైంది. తుపాకుల ముందు రైతులు నిలువలేక పోయారు. ఉద్యమ నాయకులైన గూడెన నరసింహులు, దాలి బందు, గొర్లె జంగాలు, నెయ్యిల మంగళ, చంద్రయ్య, కరెన్న విజయోత్సాహంతో ముందుకురికారు. కానీ తుపాకీగుండ్లకు బలయ్యారు!

పేర్చిన కలప మీదెక్కి భద్రకాళిలా నిలబడింది గున్నమ్మ. ఆమె చేత ఒక కటారి మెరుస్తూంది.

“రండి రా రండి! కలపను ముట్టుకున్నారో; కబడ్దార్!” అంటూ హుంకరిస్తూంది.

గున్నమ్మను చంపవద్దని, సజీవంగానే బంధించమని, ప్రభుత్వ ఆర్డర్. ఆమెకు విధించే మరణశిక్ష బహిరంగంగా జరగాలని, ఉద్యమకారులకు కనువిప్పు కావాలని మందస జమీందారు బ్రిటిష్ కలెక్టరును కోరి ఉన్నాడు. వారికి కావలసిందీ అదే.

సి.ఐ. రివాల్వర్ ఆమె కడుపుకు గురిపెట్టాడు. అది నిండుగా ఉంది.

భర్త మాధవయ్య ఆమెకు గుర్తొచ్చాడు.

'నీ ప్రతిరూపాన్ని కాపాడలేకపోతున్నా! నన్ను ఛమించు' అనుకుంది. కానీ, తగ్గలేదు.

"చేతిలో కటారి క్రిందపడేసి లొంగిపో, గున్నమ్మా!" అని అరిచాడు సి.ఐ.

గున్నమ్మ కళ్లల్లో వెంట్రుకవాసి ఐనా జంకు లేదు. తనను సమీపించడానికి వచ్చిన ఇద్దరు ముగ్గురు పోలీసులను కటారితో నరికేసిందా సింహవాహిని.

ప్రాణాలతో ఆమెను పట్టుకోవడం కుదరదని అర్థమైంది. పోలీసు ఇన్స్పెక్టరు దివాను వైపు చూశాడు. దివాను రామకృష్ణదేవ్ సైగచేశాడు. మరొక వైపునుంచి ఫారెస్ట్ రేంజర్ కృష్ణచంద్రరాజు తుపాకీతో ఆమెను సమీపించాడు.

ఇద్దరి చేతుల్లోని ఆయుధాలు ఒకేసారి పేలాయి! ఎన్నో గుళ్లు గున్నమ్మ పొట్టలోకి దూసుకుపోయాయి. గర్భస్థ శిశువు లేత శరీరం ఛిన్నాభిన్నమైంది. ఎర్రరక్తం చిమ్మి కలపంతా ఎర్రబారింది. కలప మీదే కూలిపోయింది వీరవనిత గున్నమ్మ.

చీలిపోయిన కడుపును రెండు చేతులా పట్టుకొని, 'బిడ్డా! నన్ను మన్నించు' అని ఆక్రందించింది ఆమె మనసు.

చిట్టచివరగా ఆమె నోటి నుంచి ఈ నినాదం వెలువవడింది:

"మందస కొండలు మావి!

మహేంద్రగిరులు కూడ మావి!"

★★★

జమీందార్లని ఎదిరించి, బ్రిటిష్ వారి గుండెల్లో నిద్రపోయిన ఉద్దానం ఆడపడుచు వీర గున్నమ్మ. ఆమె స్మృతిలో మందస గ్రామానికి 'వీర గున్నమ్మపురం' గా నామకరణం చేశారు. గ్రామ ముఖద్వారం ఆర్చిని ఆమె పేరిట నిర్మించారు. ఆమె మృతి చెందిన చోట ఒక మందిరం ఉంది. అప్పటి గవర్నర్ కుముద్ బెన్ జోషి ఈ స్మారకాన్ని ఆవిష్కరించారు.

1940, ఏప్రిల్ 1, సాయంత్రం 6.30కి గున్నమ్మ వీర మరణం పొందింది. అటువంటి మహనీయులకు మరణమెక్కడుంది? ప్రజల గుండెల్లో వారు ఎప్పుడూ బ్రతికే ఉంటారు.

గుడారి రాజమణిపురం నేటి పేరు గున్నమ్మనగర్! 1988 సెప్టెంబరు 10న ఆమె స్మారకార్థం ప్రభుత్వం స్థూపాన్ని నిర్మించింది.

"రాజరాజాంధ్ర విష్ణుని రాజధాని

కలుషములకెల్ల పిడుగు శ్రీకాకుళంబు

కన్నులకు గట్టినట్లుగ కానబడెడు

వేదకాలము నాటి ముత్తైదువట్లు"

అని కవిసమ్రాట్ విశ్వనాథ శ్రీకాకుళాన్ని ప్రస్తుతించారు తమ 'ఆంధ్రప్రశస్తి'లో. ఆయనకు శ్రీకాకుళం, వేదకాలం నాటి ముత్తయిదువలా కనబడింది. మన వీర గున్నమ్మ ఆ ముత్తయిదువ నుదుట మెరిసే కుంకుమ బొట్టు! అజరామరం ఆమె కీర్తి! మరవలేనిది ఆమె స్ఫూర్తి!

★★★★సమాప్తం ★★★

# పంచవటి

## ఓ పదిళ్ళ లోగిలి

కామెడి సీరియల్



అలేఖ్య

గుడి లోపల పెద్దగా భక్తులెవరూ లేరు. నేరుగా వర్లుగారు గర్భ గుడి దగ్గరకు వెళ్ళారు
., బహుశా పూజారి  భోజనానికి వెళ్ళాడేమోగర్భగుడి తలపులు దగ్గరకు వేసి ఉన్నాయి
ఓనిమిషం ఎవ్వరూ చూడట్లేదని నిర్ధారించుకుని తనతో తెచ్చిన స్వామీజీ తాలుకు
కాగితాలన్నిటిని గర్భ గుడి  ఎదురుగా వున్న హుండీ లో వేసారు

.

వెనకాలే ఆయాస పడుతూ వచ్చిన తాతారావు, ఆ పరిణామాన్ని చూసి ఆశ్చర్య పోతూ
'ఏమిటా ) నువ్వ చేస్తోంది.. " అన్నాడు తాతారావు

" గట్టిగొ అరవకు.... చెప్తాను పద" అంటూ ఓ సారి చుట్టూ చూసారు వారలు  గారు,
తమని ఎవ్వరూ గమనించటం లేదని నిర్ధారించుకుని ,తాతారావు చెయ్యి పట్టుకుని
"వెళ్దాం  పద అంటూ గుడి లోనుంచి బయటకు నడిచారు



# పంచవటి ఓ పదిళ్ళ లోగిలి

**జరిగిన కథ**
ఉమా ,శంకరం భార్య భర్తలు. ఉమా ఉళ్ళోని పోలీస్ స్టేషన్ లొ ఎస్ ఐ గా పనిచేస్తూ ఉంటె , శంకరం చెట్టు కింద ప్లీడరు గా పేరుపడి వాదించటానికి కేసులు లేక ఇంటిదగ్గరే ఉండి ఇంటిపనులు చుసు కుంటూ ఉంటాడు . కో్బ్రా పేరుతో కోసి నది పరివాహక ప్రాంతంలో కట్టిన ఇళ్ళను కులగాడతారు మాహనగర్ మునిసిపాలిటి వాళ్ళు .పేదవాళ్ళు శంకరం దగ్గరకొస్తారు కేసు వాదించమని . సి .ఎం స్వామిజి గురించి ఆరా తీస్తాడు .స్వామిజి సిటిలో పెద్ద సభకు ప్లాన్ చేస్తాడు .స్వామిజి హోమం జరిగే ప్రదేశం లోకి దొంగ చాటుగా ప్రవేశిస్తారు వర్లు ,తాతారావు లు .శంకరం కుడా వెనక నుంచి ప్రవేశిస్తాడు .
**ఇక చదవండి**

బేరాలు లేవేమో ఇందాక
వర్లుగారిని గుడికి
తీసుకొచ్చిన ఆటో అతను
అక్కడే నిలబడి వున్నాడు
వారలు గారిని
చూడగానే, "రండి సార్
వెళ్ళాం' అంటూ ఆటో
తీయబోయండు

వారలు గారు "ఆటో
ఎక్కు దామా లేదా
అని ఆలోచించే లోపే ,
తాతరావు ఆటో ఎక్కేసి
"రారా తొందరగా '
అంటూ వర్లు గారిని
పిలుస్తు న్నాడు

సరే ఎద్దైతే అది
అవుతుందని వారలు
గారు కూడా ఆటో ఎక్కి,
'పోలీస్టేషనుకు పోనీ
అన్నారు"

" ఇప్పుడు స్టేషను కెందుకు
రా " అంటు భయంతో
గొణగ సాగాడు తతాతారావు

'నీకు తెలియదులే.. స్టేషనుకి
పోని అన్నారు"వర్లు గారు
వీళ్ళ వాలకం అర్థంకాక
"ఏం సార్ గుళ్ళో ఏమన్నా
గడ బిద జరిగిందా ా."
ఆటో అతను అడిగాడు

'అలాంటి దేమిలేదు..
స్టేషన్లో చిన్న పని వుంది.
"అన్నారు వర్లు గారు ,
తడుముకోకుండా
ఆటో నేరుగా పోలీస్స్టేషన్
వైపుకు పరుగు తీసింది

★★

ఆశ్రమంలో గొడవ
జరుగుతుందని తెలిసి
బయట కాపలాగా వున్న
పోలీసులు లోపలికి వెళ్ళ
టానికి ప్రయత్నించారు.
బయట వేచివున్న ఉమ,
అవకాశం దొరికిందని,
మిగిలిన వాళ్ళతో తనూ
లోపలికి వెళ్ళటానికి
ప్రయత్నించింది .

లోపల అంత గందర
గోళంగా వుంది. ఎవరు,
ఎటు వెళుతున్నారు అర్ధం
కాకుండా , ఎందుకు
వెళుతున్నారో
కూడా అర్ధం కాకుండా
పరిగెడుతున్నారు .

వాళ్ళందరిని చూసిన
పోలీసులకు ఏమి

# పంచవటి ఓ పదిళ్ళ లోగిలి

చెయ్యలోపాలు పోలేదు

ఉత్తప్పుడైతే ఏ లాటీ ఛార్జో చేసి పరిస్థితిని చక్క దిద్దే వాళ్ళు. కాని అక్కడున్న వాళ్లందరూ భక్తులు కావటంతో ఏమి చెయ్యలో పాలు పోక, వాళ్ళను చూస్తూ మిన్నకుండి పోయారు

ఉమ మాత్రం మెల్లగా ఎవ్వరూ చూడకుండా స్వామిజి వున్న మందిర దగ్గరకు వెళ్ళింది. స్వామిజీ వున్న మందిరం తలుపులు వేసి వున్నాయి.. బయట ఓ నలుగురు స్వామిజీ అనునాయలు కాపలా కాస్తున్నారు.

ఉమను చూడగానే, "మేడమ్ ఇటురా కూడదు "అన్నారు వాళ్ళలో ఒకడు

"బయట గోడవగా వుంది. ఏం జరుగుతుందో తెలుసుకుందామని వచ్చాను" అంటూ సమాధానం ఇచ్చింది.

వాళ్ళుతిరిగి సమాధానం చెప్పేలోపు స్వామిజీ పి. ఏ శరత్ బయటకు వచ్చి "అసలు మిమ్మల్ని ఎవరు లోపలికి రమ్మన్నారు. అంటూ గట్టిగా అరవసాగాడు,

ఆ అరువులు విన్న డి. ఎస్ .పి అటుగా రావటం చూసిన ఉమ మారు మాట్లాడకుండా అక్కడనుంచి తప్పకుంది

డిఎస్పి, శరత్ దగ్గరకు వచ్చి "ఏం జరిగింది సార్" అంటు అడిగాడు.

"మీ పోలీసులను లోపలికి ఎవరు రమ్మన్నారు". అంటూ ప్రశ్నించాడు.

""లోపల అంత గందరగోళంగావుంటే, ఏమైందా " అంటూ నసిగాడు డి.ఎస్.పై

" ఏం జరగలేదు, ఎవరో భక్తుడి కాలికి పాము తగిలిందట, అది పామో లేక తాడో కూడా తెలియదు, భయంతో పరిగెడుతున్నారు. కొద్ది దెప్[ఉ ఆగితే అంతా సద్దు మనుగుతుంది మీరికి వెల్లవచ్చు అన్నాడు " శరత్

అతను చెపుతోంది అబద్ధం అని డిఎస్ పి కి తెలుసు కాని ఏమి చెయ్య లేని పరిస్థితి.ఇంకోసారి ఇంకోసారి అయితే నాలుగు తగిలించి స్టేషన్ కి లాక్కు పోయేవాడు

డి ఎస్ పి మాధానం కోసం

# పంచవటి ఓ పదిళ్ళ లోగిలి

చూడకుండా లోపలికి
వెళ్ళిపోయాడు.
శరత్

ఇక అక్కడ ఉంది
ప్రయోజనం లేదని ఉమా
పోలిస్టేషన్ దారి పట్టింది
★★

ఉమా పోలిస్టేషన్ లోకి
వెళ్ళగానే ఎదురుగా
వర్లుగారు ,తాతారావుగారు
కనపడ్డారు

" మావయ్య ..మీరేమిటి
ఇలా .."అంటూ
ఆశ్చర్యంగా అడిగింది ఉమా

"ఒక్క నిమిషం బయట
మాట్లాడుకుందాం ..."
అంటూ వారలు గారు
ఉమను బయటకు
తీసుకువెళ్ళారు

(ఇంకా ఉంది )

## ఎడమ చేతితో చేసే పనులు, పెట్టిన వస్తువులు గుర్తుండవా?

'ఎడమ చేత్తో పెట్టిన వస్తువులు గుర్తుండవు' అని మనం తరచూ వింటుంటాం. ఇది నిజమా? లేక అపోహనా? కుడి చేయిని ప్రధాన చేయిగా చూడటం చాలాకాలంగా ఉంది. తినడం, రాయడం, శుభకార్యాలు చేయడం... ఇవన్నీ ఎక్కువగా కుడి చేత్తోనే చేస్తుంటాం. అందుకే కుడి చేత్తో చేసే పనులు గొప్పవి, ఎడమ చేత్తో చేసే పనులు తక్కువ అన్న భావన పాతుకుపోయింది. ఈ నేపథ్యంలోనే ఎడమ చేత్తో పెట్టిన వస్తువులు మర్చిపోతామనే నమ్మకం కూడా ఏర్పడింది. మనలో కుడి చేతివాటం వారు ఎక్కువగా ఉంటారు. పదే పదే కుడి చేత్తో చేసే పనులు మైండ్‌లో రిజిస్టర్ అయిపోతాయి. రోజూ చేసే ఒక పనిపట్ల అంటే తాళాలు ఒకచోట పెట్టడం వంటివి చేసినప్పుడు... ఆ చేతికి, ఆ పనికి మధ్య మెదడులో బంధం ఏర్పడి, లాంగ్ టర్మ్ మెమరీ ఏర్పడుతుంది. కానీ, ఆ పనిని అనుకోకుండా ఎడమ చేత్తో చేసినప్పుడు... ఆ పనికి, ఆ చేతికి మధ్య మెదడులో బంధం ఉండదు. దాంతో, ఆ పని వెంటనే గుర్తుకు రాదు. దాన్ని గుర్తు పెట్టుకునేందుకు శ్రమను తీసుకోవాల్సి వస్తుంది. పెట్టిన వస్తువు తిరిగి వెతికినప్పుడు, దానిని గుర్తుకు తెచ్చుకునేందుకు మనం తీసుకునే సమయాన్నే... ఆ వస్తువుని 'మర్చిపోయిన సమయం'గా చెప్పవచ్చు. సహజంగా మనకు ఏ చేయి అలవాటు ఉంటుందో...ఆ చేతినే ఎక్కువగా వాడతాం. దాన్నే డామినెంట్ హ్యాండ్ అంటారు. కుడి చేతివాటం ఉన్నవాళ్లు కుడి చేత్తోనే.. ఎడమ చేతి వాటం ఉన్నవాళ్లు ఎడమ చేత్తోనే పనులు చేస్తుంటారు. అది సహజంగా జరుగుతుంది. ఏదైనా సందర్భంలో రోజూ కుడి చేతితో చేసే పనిని ఎడమ చేత్తో, ఎడమ చేతితో చేసే పనిని కుడి చేత్తో చేస్తే... తిరిగి ఆ పనిని గుర్తు తెచ్చుకోవడానికి సమయం పడుతుంది. కుడి చేతి వాటం ఉన్న వాళ్లు ఎడమ చేత్తో వస్తువు పెట్టినప్పుడు...తర్వాత దాన్ని వెతికితే 'ఏమయ్యిందో గుర్తు రావడం లేదు' అనే భావన కలుగుతుంది. దీనికి కారణం చేతివాటం కాదు. దృష్టి లోపం

# “నగ్న నగరం “



ఈ శ్రీనివాస రెడ్డి

నగరం ఇప్పుడు నగ్నంగా కనపడుతోంది
నది బజార్లో మనిషనేవాడు కానరావట్లేదు
చీకట్లో వళ్ళు మరచి తుళ్ళి పడే నిశాచరులు
కామంతో కళ్ళు మూసుకుని మీద పడే పిశాచాలు
వివేకం మరచి విచ్చల విడిగా ఉరేగుతున్నాయి

నగరం ఇప్పుడు అరణ్యం లా అనిపిస్తోంది
ఎటు చూసినా నాగరికత మరచిన మృగాలే
సభ్యతా సంస్కారం మరచిన కుక్కలు
వంచనలు మోసాలు నేర్చిన నక్కలు
నిశ్శబ్దంగా నిర్భయంగా తిరుగాడుతున్నాయి

నగరం ఇప్పుడు ఎడారిలా అగుపిస్తోంది
ఎండిపోయి నెర్రిలిచ్చిన మనుషులే కనపడుతున్నారు
గొంతు బావులు ఎండిపోయిన మౌన మునులు
గుండెల్లో తడి ఆరిపోయిన తోలు బొమ్మలు
కళ్ళల్లో చీకట్లు కూరుకున్న ధృతరాష్ట్రులే
ఇప్పుడు రాజ్యం ఏలుతున్నారు

# " చిరుగు బతుకులు "

**బహుమతి పొందిన కవిత**

బ్రహ్మ మూహూర్తాన పని మొదలెడుతారు
వెతుకుతాయి వారి కళ్ళు
టార్చ్ లైట్ వెలుగుల్లా
వృధాగా పడివున్న ప్రతీ ప్లాస్టిక్ వస్తువులపై
భుజానికి తగిలించుకున్న చిరుగుల సంచి
చిరుగుల బట్టలు చుట్టుకున్న దేహం
మురికి పట్టిన దీనమైన ముఖవర్చస్సు
డొక్క వెన్నెముకను తాకుతున్న వైనం
వీధి వీధి తిరుగుతూ మూలమూల వెతుకుతూ
కాసింత కూడా అలసట లేని నడకతో
అమ్మితే నాలుగు రూకలు వస్తే
సోలెడు నూకలతో మెతుకులు చేసి
లోపల దాక్కున్న డొక్కకు
నాలుగు మెతుకులు కాసిన్ని కుళాయి నీళ్లు
అమ్మా నాన్నలు జన్మనిచ్చిన పాపం
చెత్త కుండీలో బతికిన శోకం
బిడ్డకు పాలిస్తే తల్లిని చూస్తే క్షణం ఆనందం
బిడ్డను ఎత్తుకున్న తండ్రిని చూస్తే
మరో క్షణం ఆనందం
ప్లాస్టిక్ ఏరివేతతో పర్యావరణాన్ని కాపాడుతుంటే
వారి మీద మానవత్వం చూపని సమాజం
కనీసం మనుషులుగా గుర్తించని ప్రభుత్వాలు
కనీస వసతులు ఉండేవారికి పథకాలు
ఇప్పటికైన ఈ చిరిగిన బతుకులు గుర్తించండి
చిరుగుతున్న బతుకులకు ఆసరా ఇవ్వండి ,,!!!

★★★★★★★★★★★★

తుపాకుల వెంకటేశ్వర రావు



# బెండ కాయ తింటే తెలివితేటలు పెరుగుతాయా?

పాఠకులు తమ సందేహాలు ,ప్రశ్నలును
sumathi.doctorsalahalu@gmail.com కు పంపవచ్చు.

డా.. మణికంఠ రెడ్డి

బెండకాయ(వంటల)తో మెదడు చురుకు గా పనిచేస్తుంది. బెండకాయలో 90 శాతం నీరు, 6.4 శాతం పిండి పదార్థాలు, 1.9 శాతం మాంసకృత్తులు, 0.2 శాతం కొవ్వు పదార్థాలు, 1.2 శాతం పీచు, 0.7 శాతం ఖనిజ లవణాలు ఉండి, 33 కిలోకేలరీలు శక్తిని ఇస్తారు. 66 మి.గ్రా. సున్నం, 56 మి.గ్రా. భాస్వరం, 0.30 మి.గ్రా. ఇనుము ఉన్నారు. కెరోటిన్ 52 మైక్రోగ్రాములు, 0.07 మి.గ్రా. థయమిన్, 0.1 మి.గ్రా. రైబోఫ్లేవిన్, 0.6 మి.గ్రా. నియసిన్, పోలిక్ ఆమ్లం 105 మైక్రో గ్రాములు, 'సి' విటమిను 13 మి.గ్రా.లు ఉన్నారు. ఇవేగాక సూక్ష్మధాతువులైన మెగ్నీషియం (53 మి.గ్రా.), సోడియం (6.9 మి.గ్రా.), పొటాషియం (103 మి.గ్రా.), రాగి (113 మి.గ్రా.), మాంగనీస్ (149 మి.గ్రా.), జింక్ (417 మి.గ్రా.) లాంటి సూక్ష్మ పరిమాణంలో ఉంటాయి్య.సుభి ఆరొగ్యకర ఉపయోగాలు సుభి బెండకాయలోని మ్యూకస్ వంటి పదార్థము కడుపులో మంట నుంచి ఉపశమనాన్ని ఇస్తుంది.

పీచు, విటమిన్ 'సి' దీనిలో చాలా ఎక్కువ

మ్యూకస్ పదార్థం గాస్ట్రిక్ సమస్యలను, ఎసిడిటీకి చక్కని పరిష్కారం. దీనిలోగల డయూరిటిక్ లక్షణాల వల్ల, యూనరీ ట్రాక్ట్ ఇంఫెక్షన్‌ను నయం చేయడంలో సహకరిస్తుంది. సుభి బెండకాయ డికాక్షన్ తాగితే జ్వరం తగ్గుతుంది, చిన్న చిన్న ముక్కలుగా కోసి నీటిలో మరిగించి చల్లారేక తాగితే టెంపరేచర్ తగ్గుతుంది చెక్కెర(డయాబిటీస్) నియంత్రణలోనూ సుగుణం చూపుతుంది, బెండకాయ నిలువుగా చీల్చి రెండు సగాల్ని గ్లాసు నీటిలో రాత్రంతా ఉంచి, మరునాటి ఉదయము ముక్కలు తీసివేసి ఆ నీటిని తాగాలి, ఇలా రెండు వారాలు పాటు తాగితే సుగర్ స్థాయిలు తగ్గుతాయి, దీనిలో ఉండే పెక్టిన్ బ్లడ్ కొలెస్టిరాల్‌ను తగ్గించును.

అనేక పోషక విలువలు వున్న కారణం గా మన పెద్దలు యివి తింటే లెక్కలు బాగా వస్తాయి్య అనటం పరిపాటి .

బెండకాయ రుచిగా ఉన్నా బంకగా ఉంటుందని కొందరు తినేందుకు ఇష్టపడరు. అయితే దాంతోనే ఎన్నో లాభాలున్నాయని, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఓ పరిశోధనలో వెల్లడైంది. బ్రెజిల్‌లోని పరైబా స్టేట్ యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తలు ఫ్లావియో కరోలినా అలోన్సా బరిటి, థామెరిస్ లాసినండా దెంటాస్, ఎలియాన్ రోలిమ్ ఫ్లోరెంటినోలు సెంటర్ ఆఫ్ రీసెర్చ్ ఆన్ ఫుడ్ ప్రాజెక్టు పేరుతో జరిపిన అధ్యయనంలో బెండకాయలోని



తేమ జిగురు లేదా బంక (ఓక్రా మ్యూసిలేజ్) మానవ శరీరంలోని పలు రుగ్మతల నివారణకు ఎంతో ఉపయోగపడుతుందని తేలింది. నానబెట్టిన పచ్చి బెండకాయ తేమ జిగురును తాగితే రోగాలను నివారించవచ్చని తేలింది.

బెండకాయ జిగురు అనేది సహజ పాలీశాకరైడ్‌ల మిశ్రమం. ఇందులో ఎల్-రామ్‌నోస్, డీ-గెలాక్టోస్, ప్రొటీన్లు, ఖనిజాలతో సంబంధం ఉన్న గెలాక్టురోనిక్ ఆమ్లం ఉంటాయి. బెండకాయ కంటే దాని నుంచి వచ్చే జిగురులో క్యాల్షియం, జింకు ఎక్కువ. ముఖ్యంగా యాంటీ ఆక్సిడెంట్, యాంటీట్యూమర్, హైపోగ్లైసీమిక్, యాంటీమైక్రోబయల్, యాంటీఅల్సరోజెనిక్ లక్షణాలు ఉంటాయి. నానబెట్టిన బెండకాయ నీటిలో విటమిన్-ఏ, సీ, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అందులోని పోషకాలు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. దీనివల్ల రక్తప్రసరణ కూడా బాగా పెరుగుతుంది. హైబీపీ తగ్గడంతో పాటు రక్తంలోని చక్కెర స్థాయినీ తగ్గించవచ్చు.

జీర్ణశక్తిని, గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో, బరువు తగ్గడంలోనూ సాయపడుతుంది. ఈ నీటిని కంటి చూపు సమస్య ఉన్న వారు తాగితే ఎంతో మంచిది. అంతేకాకుండా పేగు ఆరోగ్యానికి దోహదం చేసి మలబద్ధకం, గ్యాస్ట్రిక్ సమస్యలు నివారిస్తుంది. చర్మ సంరక్షణకు కూడా ఎంతో ఉపయోగపడుతుంది. శరీరంలోని టాక్సిన్లు బయటకు వెళ్తాయి. చర్మ సంబంధిత సమస్యలు సైతం తగ్గిపోతాయి. ఈ బెండకాయ జిగురు జుట్టు పెరుగుదలకు సైతం దోహదపడుతుంది. బెండకాయల్లో ఉండే లెక్టిన్ అనే ప్రొటీన్ రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

★★★

**సాధారణ ప్రచురణకు ఎన్నికైన**
## కవిత

### నా గది కిటికీ

నా గది కిటికీ మూసి ఉంటే
మూడు అడుగుల కంత
నా గది కిటికీ తెరిస్తే
బాలకృష్ణుని నోరంత

నా గది కిటికీ లోంచి చూస్తే
ప్రపంచం ఒక వింత
అలా సాగిపోతూనే ఉంటుంది
బహు విధాల సంత

నా కిటికీ లోంచే చూచా
ఉదయ భానుని కిరణాలను
నిశి రేయి లో చుక్కల్ని, చంద్రుడిని
భూమి మీద మంచు దుప్పటిని
వేడి వేడి వడ గాల్పుల్ని
దడ దడ లాడించే వానల్ని

నా కిటికీ లోంచే చూచా
ఉదయం పక్షుల కిల కిల రావాల్ని
మేత కి వెళ్లే పశువుల్ని
సంచులతో బడికి వెళ్లే బాలల్ని
సాయంత్రం గూటికి చేరే కాకుల్ని
దూడల వద్దకు చేరే గోవుల్ని

నా గది కిటికీ నాకు
ఒక తియ్యని జ్ఞాపకాల చిట్టా
ఒక మధురానుభూతుల పెట్టె
మూసి ఉంటే మూడు అడుగుల
కంత
తెరిస్తే బాల కృష్ణుని నోరంత

**బి .నాగేశ్వర రావు**

# నెట్టింటి రామాయణం

సెటైర్

## “షాజై డైకో”



-ఈ. సాయి అలేఖ్య

**మనం ఎవరి పట్ల అన్న దురుసుగా ప్రవర్తించినా , తప్పు చేసినా క్షమాపణ అడుగుతామా ...ఉహు**

ఎందుకంటే డబ్బుకు ఇచ్చిన విలువ మనము మనుషులకు ఇవ్వం .ప్రతి ఒక్కరు డబ్బు సంపాదనలో పడి మనుషులని సంపాదించుకోవటం మరచిపోతున్నాము . అందుకనే ఈ రోజు మనిషి మరణించాక శవాన్ని మోయటానికి కుడా నలుగురు మనుషులు దొరకట్లేదు అవసరం ఎక్కడ ఉంటుందో వ్యాపారం అక్కడ ఉంటుంది అన్నట్టు , మనిషి మరణిస్తే , కన్నీళ్లు కార్చటానికి , శవాన్ని కాటికి మోయటానికి చివారకు అస్థికలు గంగలో కలపటానికి కుడా వ్యాపర సంస్థలు నేడు బయలు దేరాయి .

నిజానికి మన దేవాలయాల్లో మన గ్రహస్థి బాగా లేక పోతే పాప పరిహార్థం జపాలు చేయించమని చెబుతారు. మనకు అంత ఓపిక సమయం లేకపోతే మన బదులు జపాలు చేసేవాళ్ళు ఉంటారు .వాళ్ళు మన పేరుతో జపాలు చేసి గ్రహాలను ప్రసన్నం చేసుకుంటారు .

మనం చేసిన పాపానికి పరిహారం చెల్లించటానికి ఇంకొకరి సాయం తీసుకునే మనం , మనం చేసిన తప్పుకు ఇంకొకరిని క్షమాపణ కోరుతామా ...అసలే మనం అందరం అహం తో కూడుకున్న బ్రహ్మ పదార్థాలం కదా ..అందుకనే మనలాంటి వాళ్ళ కోసం వేరొకరు క్షమాపణ కోరుతారు ..కాకపోతే కాస్తంత డబ్బు తీసుకుని .

ఇదే కోవలో ఓ అడుగు ముందుకేసి , మనం ఎవరి పట్ల అన్నా తప్పు చేస్తే, వారికి క్షమాపణ చెప్పటానికి మోఖమాటం అడ్డం వస్తే , మన బదులు వేరొకరు క్షమాపణ చెపుతారు .తప్పు చేస్తే క్షమాపణ చెప్పడానికి కూడా మనుషులు ఉంటారా? అవును, మీరు విన్నది నిజమే. మన దేశం లో లో ఇటువంటి వాటికి పెద్దగా ప్రాముఖ్యత ఇవ్వక పోయినా జపాన్ సంప్రదాయంలో గౌరవానికి, క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు.

ఈ క్రమంలోనే అక్కడ ★'షాజై డైకో' (Shajai Daiko)★ అనే వినూత్నమైన క్షమాపణ సేవలు అందుబాటులో ఉన్నాయి. కొన్ని క్లిష్ట పరిస్థితుల్లో లేదా అత్యంత ఇబ్బందికరమైన సందర్భాల్లో ఒక వ్యక్తి స్వయంగా వెళ్లి క్షమించమని అడగలేనప్పుడు, వారి తరపున

ఈ సంస్థ ప్రతినిధులు వెళ్లి ఎదుటివారికి వినమ్రంగా క్షమాపణలు చెబుతారు. ఇది కేవలం ఒక వ్యాపారం మాత్రమే కాదు, ఎదుటివారి భావాలను గౌరవించే ఒక విశిష్ట పద్ధతిగా అక్కడి వారు భావిస్తారు.

ఒక వ్యక్తి ఎంతో వినయంగా వంగి నమస్కరిస్తూ క్షమాపణ కోరడం వారి సంస్కృతిలోని లోతును తెలియజేస్తుంది. తప్పు జరిగినప్పుడు అహంకారాన్ని పక్కన పెట్టి, బాధ్యతాయుతంగా వ్యవహరించడం మరియు ఎదుటివారి మనోభావాలను దెబ్బతీయకుండా ఉండటమే దీని ప్రధాన ఉద్దేశ్యం.

జపాన్ ప్రజల యొక్క ఈ నిబద్ధత మరియు ఇతరుల పట్ల వారు చూపే అపారమైన గౌరవం నిజంగా మనందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే జపాన్ ఎందుకు ప్రత్యేకమో చెప్పడానికి

# సెటైర్

ఇటువంటి ఆచారాలే నిదర్శనం. మానవ సంబంధాలలో క్షమాపణకు ఉన్న విలువను, ఆ విలువను కాపాడటానికి వారు చేసే ప్రయత్నాన్ని చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఇటువంటి గొప్ప సంస్కృతి మరియు విలువలు కలిగిన దేశం కాబట్టే జపాన్ నేడు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోంది .

ఆనందం వస్తే గుండె సంతోష పడాలి , బాధ వేస్తే కళ్ళు కన్నీరు కార్చాలి , ఎవరి పట్ల అన్న మనం తప్పు చేస్తే అపరాధ భావం తో క్షామ్పన అడగాలి ఆపుదే మనసు తేలిక పడుతుంది .ఇవన్నీ ప్రకృతి సహజంగా జరగాలి .అల జరగని నాడు మనిషి బండ రాయికి తేడా ఏమి ఉంటుంది . ముందు ముందు మనకోసం నవ్విపెట్టేవాళ్ళు , కనీరు కార్చేవాళ్ళు ,బాధపడే వాళ్ళు కుడా బయలు దేరతారేమో చూడాలి ..అంతా డబ్బు మహిమ.





★★★★



# వారణాసి



## యాత్ర



కాశీలోని కొన్ని వింతలు..
విశేషాలు............!!

1. కాశీలో గ్రద్దలు ఎగరవు, గోవులు పొడవవు, బల్లులు అరవవు, శవాలు కంపుకొట్టవు, కాశీలో మరణించిన ప్రతి జీవి కుడి చెవి పైకి లేచి ఉంటుంది.

2. కాశీలో మందిరం చుట్టూ అనేక చిన్న తోవ సందులు కలిగి అట్టి సందులు అనేక వలయాకారాల్లో చుట్టినట్టు ఉండి ఒక పద్మవ్యూహం లాగా కొత్త వారికీ జాడ దొరకకుండా ఉంటుంది.

3. కానీ పూర్వం ఇక్కడ అనేక సుందర వనాలు, పూలచెట్ల మధ్య ఉన్న మందిరాన్ని విదేశీ దండ యాత్రికుల దాడుల నుండి కాపాడుకోవడానికి ప్రజలంతా గుడి చుట్టూ పెద్ద పెద్ద బంగళాలు కట్టి శత్రు సైనికులకు దారి లేకుండా చేసినారు.

4. అనేక దేశాల నుండి పెద్ద పెద్ద శాస్త్ర వేత్తలు వచ్చి కాశీలో అనేక రీసెర్చ్ లు జరిపి ఆశ్చర్యపోయ్యారు.

5. అస్సలు ఈ కాస్మోర్స్ ఎక్కడి నిండి వస్తున్నాయి?

6. అప్పటి పూర్వికులు శక్తి చలనం వున్న చోటల్లా మందిరాలు నిర్మించారు.

7. అంత పరిజ్ఞానం ఆ రోజుల్లో వారికీ ఎక్కడిది అని ఆశ్చర్యానికి గురైనారు.

8. కాశీవిశ్వేశ్వరునికి శవభస్మలేపనంతో పూజ ప్రారంభిస్తారు.

9. కాశీలోని పరాన్న భుక్తేశ్వరుణ్ణి దర్శిస్తే జీవికి పరుల అన్నం తిన్న ఋణం నుండి ముక్తి లభిస్తుంది.

10. కాశీ క్షేత్రంలో పుణ్యం చేస్తే కోటి రెట్ల ఫలితం ఉంటుంది; పాపం చేసినా కోటి రెట్ల పాపం అంటుతుంది.

11. విశ్వనాథుణ్ణి అభిషేకించిన తరవాత చేతి రేఖలు మారిపోతాయి.


12. ఇక్కడి శక్తి పీఠం విశాలాక్షి అమ్మవారు జగత్ అంతటికీ అన్నం పెట్టే అన్నపూర్ణ దేవి నివాస స్థలం కాశీ.

13. ప్రపంచంలోని అన్ని భాషలకు తల్లి అయిన అతి ప్రాచీన సంస్కృత పీఠం కాశీలోనే వున్నది.

కాశీలో గంగమ్మ తీరాన 84 ఘాట్లు వున్నాయి......

# యాత్ర





ఇందులో దేవతలు, ఋషులు, రాజుల తో పాటు ఎందరో తమ తపశ్శక్తితో నిర్మించినవి ఎన్నో వున్నాయి. అందులో కొన్ని :

1) దశాశ్వమేధ ఘాట్ :
బ్రహ్మ దేవుడు 10 సార్లు అశ్వమేధ యాగం చేసినది ఇక్కడే. రోజూ సాయకాలం విశేషమైన గంగా హారతి జరుగుతున్నది.

2) ప్రయాగ్ ఘాట్ :
ఇక్కడ భూగర్భంలో గంగతో యమునా,సరస్వతిలు కలుస్తాయి.

3) సోమేశ్వర్ ఘాట్ :
చంద్రుని చేత నిర్మితమైనది.

4) మీర్ ఘాట్ :
సతీదేవీ కన్ను పడిన స్థలం. విశాలాక్షి దేవి శక్తి పీఠం. ఇక్కడే యముడు ప్రతిష్టించిన లింగం ఉంటుంది.

5) నేపాలీ ఘాట్ :
పశుపతి నాథ్ మందిరం బంగారు కలశంతో నేపాల్ రాజు కట్టినాడు.

6) మణి కర్ణికా ఘాట్ :
ఇది కాశీలో మొట్ట మొదటిది. దీనిని విష్ణు దేవుడు స్వయంగా సుదర్శన చక్రంతో తవ్వి నిర్మించాడు. ఇక్కడ సకల దేవతలు స్నానం చేస్తారు ఇక్కడ గంగ నిర్మలంగా పారుతుంది. ఇక్కడ మధ్యాహ్నం సమయంలో ఎవరైనా సుచేల స్నానం చేస్తే వారికి జన్మ జన్మల పాపాలు తొలిగి పోతాయి. జీవికి ఎంత పుణ్యం ప్రాప్తిస్తుందో చతుర్ ముఖ బ్రహ్మ దేవుడు కూడా వర్ణించలేడట.

7) విష్వేవర్ ఘాట్ :
ఇప్పుడు సింధియా ఘాట్ అంటారు. ఇక్కడే అహల్యా బాయి తప్పసు చేసింది. ఇక్కడ స్నానం చేసే బిందు మాధవుణ్ణి దర్శిస్తారు.

8) పంచ గంగా ఘాట్ :
ఇక్కడే భూగర్భం నుండి గంగలో 5 నదులు కలుస్తాయి.


9) గాయ్ ఘాట్ :
గోపూజ జరుగుతున్నది.







# యాత్ర



10) తులసి ఘాట్:
తులసి దాస్ సాధన చేసి రామాచరిత మానస్ లిఖించమని శివుని ఆదేశం పొందినది.

11) హనుమాన్ ఘాట్:
ఇక్కడ జరిగే రామ కథ వినడానికి హనుమంతుడు వస్తుంటాడు.
ఇక్కడే సూర్యుడు తపస్సు చేసి అనేక శక్తులు పొందిన లోలార్క్ కుండం వున్నది
ఇక్కడే శ్రీ వల్లభాచార్యులు జన్మించారు.

12) అస్సి ఘాట్:
పూర్వం దుర్గా దేవి శుంభ, నిశుంభ అను రాక్షసులను చంపి అట్టి ఖడ్గంను వెయ్యడం వల్ల ఇక్కడ ఒక తీర్థం ఉద్భవించింది.

13) హరిశ్చంద్ర ఘాట్:
సర్వం పోగొట్టుకొని హరిశ్చంద్రుడు ఇక్కడ శవ దహన కూలీగా పని చేసి దైవ పరీక్షలో నెగ్గి తన రాజ్యాన్ని పొందినాడు.





క్రైం సీరియల్





# రక్షకుడు

డా.సి.ఎస్.జి .కృష్ణమాచార్యులు

క్రిమినల్ లాయరు విశ్వనాధశాస్త్రి ఇంట్లో ఒక సమావేశ గది వుంది. ముద్దాయి తాలూకు మనుష్యులు గుంపులుగా వచ్చి మీద పడి మాట్లాడే అవకాశం లేకుండా, వారిని అదుపులో వుంచి వారి మాట వినేందుకు వీలుగా, ఆయన ఒక ఇరవై మంది కూర్చునే విధంగా ఒక గది నేర్పాటు చేసుకున్నాడు. ఆ గదిలోనే ఆయన కేసుల గురించి, జూనియర్లతో చర్చలు జరుపుతాడు. అక్కడే కూర్చుని పాత కేసులు తిరగేస్తాడు. ఎవరూ లేనప్పుడు, భార్యా పిల్లలతో కాఫీ సేవిస్తూ, కబుర్లు చెబుతాడు.

ఇప్పుడు, ఆ గదిలోనే, నీహారిక, మాధవ్, రమణి, శేషగిరి కూర్చుని విశ్వనాథ్ రాక కోసం యెదురు చూస్తున్నారు. వారిలో ఉత్కంఠ వున్నది ఇద్దరికే. వారు రమణి, శేషగిరి. నిజానికి పిత్రార్జితమైన ఇల్లు ఒక్కటే వుంది. అది కూడా ఒకప్పుడు వాటాలు వేసుకున్నారు. అందువల్ల రమణికి గాని, శేషగిరికి కానీ వీలునామా గురించిన ఆలోచనలు అనవసరం. కానీ వారు వారి అవసరాల కోసం వారి అన్నగారికి విన్నపాలు చేసుకున్నారు. వాటిని దృష్టిలో వుంచుకుని, ఆయన తమకేం వ్రాసాడో అని వారి ఆదుర్దా.

వారి నిరీక్షణను అంతం చేస్తూ, విశ్వనాధశాస్త్రి వచ్చాడు. ఆయన వెంట చేగోడీలు, మైసూర్ పాక్, వున్న ప్లేట్లు, వచ్చాయి.

" ఇంట్లో చేసినవే, రుచి చూడండి" అని చెప్పి ఆయన తన బల్లకున్న డ్రాయరును తెరిచి ఒక కాగితాల కట్ట బయటికి తీసాడు. ఒక పత్రం చూపించి, "ఇది రమణ వ్రాసిన వీలునామా. దాని సారాంశమిది" అని ఇలా చెప్పాడు.

"పుదుచ్చేరీ నగరంలోని నా స్థిర చర ఆస్తులన్నీ నీహారికకు చెందుతాయి. ఆమె మృదుస్వభావి,భావుకత వున్న కవయిత్రి కావడం వల్లను, ఆమెకు వ్యవహార జ్ఞానం, లేకపోవడం వల్లను, ఆమె అస్థిని మాధవ్ పేరున వ్రాస్తున్నాను. అతడు ఆమె తనకు నచ్చిన విధంగా జీవించడానికి సహకరిస్తూ, ఆస్తుల నిర్వహణ ఆమె తరపున చేస్తాడని విశ్వసిస్తున్నాను.

మాధవ్ ఇంకో రెండు బాధ్యతలు నిర్వహించాలి.

మొదటిది. రామా పురం గ్రామంలోని మా పిత్రార్జితమైన భవంతిలోని నా వాటా. ఇది అమ్మివేయగా వచ్చిన

# క్రైం సీరియల్

**జరిగిన కథ:**
నీహారిక , మాధవ్ ను తన స్నేహితురాళ్ళకు పరిచయం చేస్తుంది .మాధవ్ తన గురువు గారి మాట కాదనలేక నిహారిక మెడలో తాళి కడతాడు . కాని నీహారికకకు ఆ పెళ్లి ఇష్టం ఉండదు,ఆక్షయ్ ని ప్రేమిస్తుంది .నీహారిక ఆస్తికి మాధవ్ రక్షుడిగా నియమిస్తాడు అతని మాస్టారు .నిహారిక తాను ప్రేమించిన ఆక్షయ్ స్వార్థపరుడని తెలిసి అతన్ని వదిలేస్తుంది . నిహారిక మాధవ్ ణి పెళ్లి చేసుకోటానికి ఒప్పుకుంటుంది.

**ఇక చదవండి**

డబ్బును మూడు సమభాగాలుగా చేసి, నీహారికకు, రమణీ కూతురు కావ్యకు, శేషగిరి కొడుకు ఆనంద్ కి అందచేయాలి.
రెండవది. మూడెకరాల పొలం. ఇది అమ్మగా వచ్చిన డబ్బును నాలుగు భాగాలు చెయ్యాలి. ఒక భాగం నీహరికకు, రెండవ భాగం, నా చెల్లెలు రమణికి, మూడవ భాగం నా తమ్ముడు శేషగిరికి యిచ్చి, నాలుగో భాగం తో పేద విద్యార్థుల ఉపకారవేతనాలకు ట్రస్టును యేర్పాటు చేసి నీహారికకు నిర్వహణ బాధ్యతను అప్పగించాలి.
కిరణ్మయి నా అభిమాన పుత్రిక. నేను ఆమెకు యేదైనా ఇవ్వాలని అనుకున్నాను. కానీ ఆమె డబ్బుతో మన బంధాన్ని కలుషితం చెయ్యకు, నాన్న అని పిలిచే అధికారం యిచ్చావు, అది చాలు అంది.
నీహారిక, ఆమెను సోదరిగా స్వీకరించి ఆమె యోగక్షేమాలు గమనించుకోవాలని కోరుతున్నాను.
ఇదండీ, ఆయన కోరుకున్నది. దీనిని అమలు చేసే బాధ్యత మీది. అని చెప్పి, మాధవ్ "ఇలా రావయ్యా, నా కూతురు నిన్నేవో డౌట్లు అడగాలని అంది" అంటూ మాధవ్ చేయి పట్టుకుని లోపలికి తీసుకుని వెళ్ళాడు.
ఆయన అలా అటు వెళ్ళగానే రమణి, శేషగిరి తమ అసంతృప్తిని వెళ్ళగ్రక్కారు.
" చూడు నీహారికా, గ్రామంలో ఆస్తులకు విలువేముంటుంది? అందులో వాటాలు, ఒక వాటా ట్రస్ట్ కని వ్రాసాడు. దానం ఇంట చేసి కదా బయట చేసేది? నోరు తెరిచి నా జీవితానికి ఒక మంచి ఆధారం కల్పించమని యెన్నోసార్లు మొత్తుకున్నాను. పూర్తిగా పెడ చెవిన పెట్టాడు. " అని ఆక్రోశించింది రమణి.
" మా అన్నయ్య, నేను చేసిన మేలు మర్చిపోయాడు. పాండీలో ఆస్తులు దగ్గరుండి కొనిపించినది నేను. తోట పాడుబడిపోతే కొన్ని సంవత్సరాలు దానిని కనిపెట్టుకున్నది నేను. అందులో సగం నాకు వ్రాసి యిస్తానని ఇప్పుడు మొండి చేయి చూపించాడు. నేనూరుకోను. ఎవ్వరైన అస్తి కూతురికి గాకుండా పరాయి వాడికి రాస్తారా? ఇది మాధవ్ సృష్టించిన దొంగ వీలునామా. అతడిని కోర్టుకు లాగుతా."
అని అగ్రహంతో వూగిపోయాడు శేషగిరి.
నీహారిక వారి మాటలు వినడం లేదు. అమె దృష్టి లోపల సోఫాలో కూర్చున్న మాధవ్ మీద, అతని కాళ్ళకు వంగి ఒక చేతో నమస్కరించి కనులకు అద్దుకుని, ఆ తర్వాత అతని ప్రక్కనే కూర్చున్న అమ్మాయి మీద వుంది. ఆ అమ్మాయి అందంగా, నాజూకుగా వుంది. పొట్టి నిక్కరు, భుజాలు లేని టాప్ తో ఆమె చూడడానికి చిన్న పిల్లలా వుంది.
ఇంతలో యేమయిందో ఆ అమ్మాయి చటుక్కున లేచి, నీహారిక దగ్గరకు వచ్చి " అక్కా, అమ్మ రమ్మంటోంది. ఆంటీ మీరు కూడా రండి" అంది.
నీహారిక, రమణి ఆ అమ్మాయి వెంట నడిచారు. హాలులో విశ్వనాథ శాస్త్రి భార్య యెదురొచ్చి, " రండి. కూర్చోండి నా పేరు లలిత. అది నా కూతురు మిలి. ఎంబియే చేస్తోంది. కాఫీ ఇద్దామని పిలిచాను".
నీహారిక మిలి వైపు చూసింది.
ఆ అమ్మాయి మాధవ్ భుజం మీద చేయి వుంచి బాగా దగ్గరగా కూర్చుంది. మాధవ్ ఆమె వ్రాసినది చదువుతున్నాడు.
మాధవ్ తలెత్తి, " మిలీ, నీహారిక కవయిత్రి, గాయని. ఆమె వీడియో ఒకటి యూట్యూబ్ లో వుంది. నీహారికా, మిలి ఒక కథా రచయిత్రి. ఆమె వ్రాసిన కథ చదువుతున్నాను," అని వారినొకరి కొకరికి పరిచయం

# క్రైం సీరియల్

చేసాడు. మిలి, నీహారిక వైపు భావరహితంగా చూసి," నా కథ తొందరగా చదువు" అని అంటూ మరింత దగ్గరగా జరిగింది.

నీహారికకు మిలి మానసిక స్థితి అర్థమైంది. అది " మాధవ్ నాది " అనీ వాదించే శిశుత్వంతో కూడిన యవ్వన దశ. ఆ దశ తనకు బాగా తెలుసు. ఎందుకంటే అది తను దాటి వచ్చినదే. ఆ దశలోనే, అమ్మ నాది, నన్ను వదిలి ఎవరికోసమో వెళ్ళిందన్న ఉక్రోషం తనను బాధించేది.

ఇంతలో లలిత కాఫీ ట్రే తో వచ్చి, " మాధవ్ ని పెళ్ళి చేసుకున్నావని మిలి కి నీ మీద కోపం వుంది."

నీహారిక నిర్మలంగా నవ్వింది.

" అది మా నాన్నగారి పని. నేను మాత్రం యేం చేయగలను. మిలి కిది తెలియాలి," అంది.

మిలి నీహారిక వైపు చూసి," నో ప్రోబ్లం. నువ్వు నా సీనియర్ కదా! సహజంగా చాన్సు నీదే" అంది నవ్వుతూ.

"అవును. పెద్దవాళ్ళు అలాగే ఆలోచిస్తారు. వయసు వచ్చిందని పెళ్ళి చేస్తారు గాని ప్రేమించిందని చెయ్యరు. ప్రేమించాక, పెళ్ళికి వయసుతో పనేమిటి?"

"కరక్టుగా చెప్పావు అక్కా! అలాగే మాధవ్ ని నాకు దూరం చేసారు. నాది ఆరేళ్ల లవ్."

" సారీ! మరి ఇప్పుడేం చేస్తావు?"

"చేసేందుకు యేం మిగిలింది? నీతో పోటీ పడను ఎందుకంటే, నాకు సెకండ్ హీరోయిన్ పాత్ర యిష్టం లేదు. మరొక్కడికి లైన్ వేస్తా"

"ఆల్ ది బెస్ట్" "అంది నీహారిక త్రాగిన కాఫీ కప్పు టీ పాయ్ మీద పెడుతూ.

రమణికి చికాకుగా వుంది.

వీలునామా లో ఆశించిన విషయాలు లేకపోవడంతో, అసహనంగా వున్న ఆమెకు, తలా తోకాలేని ఆ ఆడ పిల్లల సంభాషణ కోపం కలిగించింది.

ఎంత తొందరగా వీలైతే, అంత తొందరగా ఇంటికి వెళ్ళిపోయి, మాధవ్ ని రోడ్డున పడెయ్యాలి అని అమె ఆలోచిస్తుండగా, లలిత ఇద్దరికీ బొట్టు పెట్టి, తాంబూలమిచ్చింది.

అది గమనించిన మాధవ్ మిలితో " ఫ్లాష్ బాక్ సన్నివేశాలు తగ్గించు. అప్పుడింకా బాగుంటుంది " అని చెప్పి లలిత దగ్గర సెలవు తీసుకున్నాడు.

" నీహారికా! తప్పకుండా మాధవ్ తో కలిసి డిన్నర్ కి రావాలి. నేనొక రోజు ఫోన్ చేసి పిలుస్తాను," అంటూ లలిత, వారికి వీడ్కోలుపలికింది .

సమావేశ గదిలో శేషగిరి లేడు. వెళ్ళిపోయినట్లున్నాడు. అతనికి ఫోను చేయడం, అనవసరం అనుకొని వారు ఇంటికి బయలు దేరారు.

రమణి మాధవ్ తో, " నన్ను బస్ స్టాండ్ దగ్గర దింపెయ్యి. నేను మా వూరు వెళ్ళిపోతాను" అంది.

"రేపు ప్రొద్దున్నే వెళ్ళ వచ్చుగదా! రాత్రి ప్రయాణమెందుకు?" అని ఆమెకు నచ్చ చెప్పబోయాడు మాధవ్.

" లేదు లేదు. నాకు అర్జెంటు పనులున్నాయి" అంది రమణి

చేసేది లేక మాధవ్ ఆమెను బస్ స్టాండులో దించి, ఇంటి వైపు కారుని పోనిచ్చాడు

"వాళ్ళకు కోపం వచ్చింది. నీతో యుద్ధం చేయడానికి వెళ్ళారు. మా బాబాయి బస్ స్టాండులో వుండి వుంటాడు." అని అంది నీహరిక.

" ఊహించాను. వారు ఒక దొంగ వీలునామా సృష్టిస్తారు. పొలం అమ్మకుండా అడ్డుకుంటారు. బహుశా ఇల్లు అమ్మకం ఆగదు. ఒక్కొక్కరికి వాటా లాభం ఉంది కదా! ఇక పోతే, ట్రస్టుకి ఛైర్మన్ గా, తనని నియమించాలని మీ బాబాయి కోరతాడు."

"ఇవన్నీనీకెలా తెలుసు."

"కొంత వూహ, కొంత సమాచారం. మీ బాబాయి లాయరు పేరు రామచంద్ర. దొంగ సాక్ష్యాలు పుట్టించడం లో అతను నేర్పరి."

" చిన్నప్పుడు మూడు చేపల కథ చదివాను. వాటి పేర్లు దీర్ఘ దర్శి, సమ దర్శి, హ్రస్వ దర్శి. నువ్వు మొదటి చేపవి. ఏం జరుగుతుందో ముందే తెలుసుకుని రెడీగా వుంటావు,"

" మేనేజ్మెంటులో దీనిని ప్రొయాక్టివ్ అంటారు. ఇలా వున్న కంపనీలే లాభాలు గడిస్తాయి."

"భాగస్వామిని ముంచెయ్యడం కూడా ఒక వ్యూహమేమో"

" అలా చేయడం వ్యాపార మనిపించుకోదు. మంచి వ్యాపారానికి నిజాయితీ వల్ల యేర్పడిన నమ్మకం, పునాది వంటిది. మోసం చేసే సంస్థ ఒక రోజు పేకమేడలా కుప్పకూలిపోతుంది.

"నేను నిన్ను నమ్మనా? లేక అత్తయ్యతో చేతులు కలపనా?"

"కోటలో యువ రాణి, తిరుగు



# క్రైం సీరియల్

బాటు దారులతో చేయి కలిపితే, ఆమె ప్రాణానికి ప్రమాదం. నీ సైన్యాధిపతి, యువరాణిని పోగొట్టుకునే అసమర్థుడు కాదు."
"నన్ను చంపితే ఆస్థి రాదు. జైలు శిక్ష పడుతుంది. ఇది కామన్ సెన్సు. అందువల్ల నీది అనవసర భయం."
"రోజూ ఎన్ని కేసులు వినడం లేదు, ప్రియురాలిని వేసేసిన ప్రియుడు, భార్యని ముక్కలుగా నరికిన భర్త. తప్పించుకోగలమని నమ్మి నేరం చేస్తారు. కానీ దొరికి పోతారు. అలాగే అవుతుంది నీ కేసు."
"అయితే జాగ్రతగా వుండాల్సింది నువ్వు. యుద్ధం చేసే సైన్యాధిపతివి కదా! "
"అదీ నిజమే. నువ్వు కూడా నీ జాగ్రత్తలో వుండు."
"అది నీ బాధ్యత" అని నీహారిక నవ్వింది. రమణి, శేషగిరిల గురించి తన తండ్రి చెప్పినది నిజమవడంతో ఆమెకు మాధవ్ సన్నిహితుడిగా కనిపిస్తున్నాడు. అతని నిజ స్వభావం తెలియనివ్వని మంచు తెరలు ఒక్కటొక్కటిగా మాయమవుతున్నాయి.
ఎందుకో రమణి, శేషగిరిల తాపత్రయం ఆమెకి ఒక నవ్వులాటగా వుంది.
ఆస్థి దాహం కొందరిది. అధికార దాహం మరి కొందరిది. అందరికి ఏదో దాహం. ఏదో తపన. ఏదో వ్యూహం.

@@@@

నీహారిక రాత్రి పడుకోబోతూ, అక్షయ్ కి ఫోన్ చేద్దామా వద్దా అని తర్కిస్తూండగా, అక్షయ్ వీడియో కాల్ చేసాడు.
"నీకు వెయ్యేళ్ళు ఆయుష్షు. నీ గురించే ఆలోచిస్తున్నాను."
"నువ్వు తోడుండాలే గాని ఎన్నేళ్ళయినా బ్రతికేస్తా. ఇంతకీ ఈ రోజు కార్యక్రమం యెలా జరిగింది?"
"బాగా జరిగింది. నువ్వు నా పాట వీడియో చూసావా?"
"ఆహా! చిన్న పిల్లల వీడియోలా వుంది. నువ్వు చాలా సాధన చెయ్యాలి."
అతను చెప్పిన విధానం నీహారికకు అంతగా రుచించలేదు. మొదట మెచ్చుకుని, తరువాత బలహీనతలను ఎత్తి చూపడం రసజ్ఞులైన విమర్శకులు అనుసరించవలసిన పద్ధతి. ఆ ఇంగితం లేని ఒక అహంకారి అని ఆమె అనుకుంది. మళ్ళీ తనే, ఎక్కువ మంది కళాకరులింతే అని మనసుకు నచ్చచెప్పుకుంది.
"ఈ రోజు వీలునామా చూసాము. ఆస్తి మాధవ్ పేరిట వుంది. నేను పెళ్ళి చేసుకుని సంతోషంగా వున్నప్పుడు, మాధవ్ ఆస్థి నా పేర బదలాయిస్తాడు"
"అలా వ్రాతపూర్వకంగా అగ్రిమెంట్ వుందా?"
"లేదు. నాన్న అతడిని నమ్మాడు. అంతే."
"నీ నాన్నఒక మూర్ఖుడు" అని అనబోయి నిగ్రహించుకున్నాడు. అలా అంటే, లేని పోని చిక్కులు యేర్పడతాయన్న విజ్ఞత అతన్ని నిలువరించింది. "సరే, ఇంకో మూడు నెలలు. ప్రస్తుతం కొన్ని సమ్మర్ కోర్సుల్లో చేరాను. ఆగస్ట్ లో అక్కడ వుంటాను. ఓకేనా బై"
అక్షయ్ ఫోన్ కట్ చేసాడు.
ఒకోసారి ప్రపంచం అంతా నీవే అన్నట్లు మాట్లాడుతాడు. కొన్ని సార్లు, నువ్వెవరో అన్నట్లు నాలుగు మాటలు మాట్లాడి మాయమవుతాడు.ఇతని ప్రవర్తన లో ఒక నిలకడ లేదని ఆమె చికాకు పడింది. ఆ చికాకుకును వదిలించుకోవడానికి, ఆమె తన పాట వీడియో చూడాలనుకుంది. అదే సమయంలో, ఆమెకు కావ్య ఫోన్ చేసింది.
" వదినా! ఎలా వున్నావు? మాధవ్ అన్నయ్య బాగున్నారా?"
"ఇద్దరం బాగున్నాం. నీ సంగతులేమిటి?"
" త్వరలో మీ యూనివర్సిటీలో అన్నయ్య శిష్యురాలినవుతా"
"మంచిదే! నాకు దగ్గరగా వుంటావు. నేహా అని పిలిచేదానివి కదా, అలాగే పిలు. క్రొత్త పేర్లెందుకు?"
" వదినా అంటే బాగుంటుంది. అయినా నీ ఇష్టం. నేహా అనే పిలుస్తాలే. ఒక రహస్యం చెప్పాలని ఫోన్ చేసా. మా అమ్మ, మావయ్యా నిన్నూ మాధవ్ ని లక్ష్యం చేసుకుని దెబ్బకు దెయ్యం దిగి రావాలి అంటున్నారు. మాధవ్ కి నీ స్నేహితురాలు ఇందిర, శశికళ అనే అమ్మాయి ప్రియురాళ్ళని నిరూపిస్తారట. నీవు అక్షయ్ అనే

# క్రైం సీరియల్

సింగర్ తో ప్రేమలోవున్నావని, అది యిష్టం లేక , మావయ్య ఆస్తి పెత్తనం మాధవ్ కిచ్చాడని అంటున్నారు. అక్షయ్ తో త్వరలో మాట్లాడి, మాధవ్ సంగతి తేలుస్తారట. ఇంకో నాలుగు రోజుల్లో, వీలునామా మీద కోర్టులోదావా వేస్తారట. నువ్వూ అన్నయ్యా జాగ్రత్తగా వుండండి" అని చెప్పి కావ్య ఫోన్ పెట్టేసింది. ఎంత ఘనుడు బాబాయి! ఇదీ మన మంచికే! అక్షయ్ తో ప్రేమ నలుగురికి తెలిసినదే. అయితే పెళ్ళి ఆపద్ధర్మ పెళ్ళి అని తెలియదు. ఇది కూడా నలుగురికీ తెలియనీ. భయమెందుకు? నేడు ఆడపిల్లలు, భయపడి, నగలు, డబ్బు, చివరికి శరీరం అన్నీ అర్పించి, మోసగాళ్ళ దాహానికి బలైన సంఘటనలు, కోకొల్లలు. భయపడితే, నరకం చూపిస్తారు. పోరాటమే సరైన మార్గమని అనుకుంది.

(ఇంకా ఉంది )



క్రైం కథ




# " అడవిలో ఆర్తనాదం "

## పారుపల్లి అజయ్ కుమార్

ఊరికి దూరంగా వున్న గెస్ట్ హౌస్ తలుపు ఒక్కసారిగా తెరుచుకుంది. తెరుచుకున్న తలుపు గుండా ఒక యువతి పరుగెత్తుకుంటూ బయటకు వచ్చింది. భయాందోళనలతో ఆమె శరీరమంతా ఒణికి పోతున్నది. కాళ్ళు తడబడుతున్నాయి. వెంటబడి తరుముతున్న అతని నుండి తనను తాను రక్షించుకోవాలనే ఆతృతతో తను ఎటు పోతున్నది కూడా గమనించకుండా పరుగెడుతూనే వుంది. గెస్ట్ హౌస్ చుట్టూ పెద్ద పెద్ద చెట్లు పెరిగి వున్నాయి. దాంతో ఆ ప్రాంతమంతా ఓ చిట్టడవిలా తయారయింది. ఆ సమయంలో నింగిలోని చుక్కలు కూడా కనిపించకుండా ఆకాశం నిండా కారు మేఘాలు అలుముకున్నాయి. వాతావరణం ఒక్కసారిగా చల్లబడి పెనుగాలులు వీచసాగాయి. వర్షం వచ్చే సూచనలు కనపడుతున్నాయి. ఆ కారు చీకటిలో ఆమెకు దారి తెలియడం లేదు. అయినా ఆమె పరుగు ఆపడం లేదు. ఆ చిక్కటి చీకటిలో గమ్యం తెలియనిదానిలా ఎటుపడితే అటు పరుగెత్తుతున్నది.

చాలా దూరం పరుగెత్తి, పరుగెత్తి ఆయాసంతో ఒగురుస్తూ ఓ చెట్టు చాటుకు వెళ్ళి అలసటతో కూర్చుండి పోయింది. గుండె లోపలి నుండి దుఃఖం పెల్లుబికి ఏడుపు రూపంలో బయటకు తన్నుకుని వస్తున్నది. ఏడుపు బయటకు వినిపిస్తే తన ఆచూకీ అతనికి తెలిసి పోతుందని మోకాళ్ళు ముడుచుకుని తలను మోకాళ్ళలో దూర్చి నిశ్శబ్దంగా ఏడవ సాగింది. ఆమె ఏడుపు హృదయ విదారకంగా వుంది. ఆమె ఎంత నిశ్శబ్దంగా ఏడుస్తున్నా, వెక్కి వెక్కి పడటం ఆ నిర్జన నిశ్శబ్ద నిశీధిలో భయంకరంగా వినిపించసాగింది.

హఠాత్తుగా ఆమె భుజంపై ఏదో పడినట్లనిపించి ఉలిక్కిపడి తలను పైకెత్తి చుట్టూ చూసింది. చెట్టుపై నుండి ఎండిన చిన్న కొమ్మ రాలి ఆమె భుజంపై పడింది. వెనక్కు తిరిగి చూసింది. ఎవరూ కనపడలేదు. కళ్ళల్లో నీళ్ళు కారుతూనే వున్నాయి. వాటిని తుడుచుకోవాలనే ధ్యాస కూడా లేకుండా చిన్నగా లేచి ముందుకు నడవసాగింది. ఇంకా గుండె దడ పూర్తిగా తగ్గలేదు.

దూరంగా ఏదో మంట కనిపించి అటువైపుగా త్వరత్వరగా అడుగులు వేసింది. దగ్గరకు వెళ్ళేసరికి ఆమె భయంతో చేష్టలుడిగి

## కథ

నిలుచుండిపోయింది. అడుగు ముందుకు సాగలేదు.

అది ఓ స్మశానం. ఆమెకు కనిపించిన వెలుగు చితి మంటలది. కాలుతున్న చితిలో నుండి శవం లేచి ఆమె వైపు చూసి దగ్గరకు రమ్మని చేయి వూపింది. ఆమె కెవ్వున కేకవేసి కళ్ళు పెద్దవి చేసుకుని పిచ్చిదానిలా చూసింది. మరుక్షణం కళ్ళు మూసుకుని వెనక్కు తిరిగి పరుగు తీసింది.
“తొందరలోనే నన్ను కలుసుకుంటావు.” చెవిలో ఎవరో అరచి చెప్పినట్లనిపించింది. పరుగెడుతూనే రెండు చేతులతో చెవులను గట్టిగా మూసుకుంది. స్పృహలో లేని దానిలా పరుగెడుతున్న ఆమె దేనిమీదో కాలు వేసి జర్రున జారబోయి నిలదొక్కుకుంది. అప్పుడే మెరిసిన మెరుపులో జరజరా పాకిపోతున్న పొడుగాటి పాము కనిపించింది. గుండె ఆగినంత పనయింది. ఆయాసంతో రొప్పుతూ కొద్దిసేపు అలానే నిలబడి పోయింది.

“నువ్వెంత దూరం పరుగెత్తినా నన్ను తప్పించుకుని పోలేవు.”

మాటలు వినిపించి ఆమె చటుక్కున వెనుకకు తిరిగి చూసింది. భీకరమైన ముఖంతో అతను సైతానులా నిలబడి ఆమె ముఖంలోకి చూస్తున్నాడు. చీకట్లో సైతం అతని కళ్ళు ఎరుపుదనాన్ని పులుముకుని భీకరంగా కనిపిస్తున్నాయి. మెరుపుల వెలుగులో అతని చేతిలో కత్తి తళుక్కున మెరిసింది.

ఆమె భయ విహ్వల అయ్యి అతని వైపు చూసింది.
“వద్దు! నన్ను చంపొద్దు.” దీనంగా అంటూ రెండు చేతులతో అతనికి దండం పెట్టింది.

“ఇంత జరిగాక, నిన్ను ప్రాణాలతో వుండనిస్తే నాకే ప్రమాదం.” కర్కశంగా పలుకుతూ ఆమెను ఒకచేత్తో ఒడిసి పట్టుకుని కత్తితో ఆమె కడుపులో నాలుగు పోట్లు పొడిచాడు.

రక్తం ఒక్కసారిగా పైకి ఎగజిమ్మింది. బాధతో ఆమె చేసిన ఆర్తనాదం ఆ ప్రాంతమంతా ప్రతిధ్వనించ సాగింది. స్మశానంలో కాలుతున్న శవం ఉలిక్కిపడి లేచి చూసింది. ఆకాశంలో మేఘాలన్నీ ఆ దృశ్యాన్ని చూసి చలించిపోయి, కరిగి నీరయి వాన ధారగా కురవసాగాయి.

“ఒరేయ్! ఇంతకు ఇంత అనుభవిస్తావ్.
నా ఉసురు నీకు తగులుతుంది.
నువ్వు సర్వనాశనమై పోతావు.
నేను చచ్చినా, నేను నిన్ను వదిలిపెట్టను. దెయ్యమై వచ్చి నిన్ను పీక్కు తింటాను.” పెద్దగా అరుస్తూ క్రింద పడిపోయింది ఆమె. ఆమెలో కదలికలు ఆగిపోవడం చూసి అతను అక్కడ నుండి వెళ్ళిపోయాడు.

★★★★

మోహనరావు ఉలికిపాటుతో కళ్ళు తెరిచి చుట్టూ చూశాడు. బెడ్ రూంలో మంచంపై పడుకుని వున్నాడు. గదిలో ఏసీ వున్నా వొళ్ళంతా దిగ చెమటలు పట్టాయి. శరీరంలో వొణుకు తగ్గలేదు. ఇన్ని సంవత్సరాల తరువాత మధులత కలలో కనపడటం విచిత్రంగా అనిపించింది.

ఉదయం ఆఫీసులో భాస్కర్ తో గొడవ పడటం గుర్తుకొచ్చింది.

“భాస్కర్, నన్నే మోసం చేయాలని చూస్తున్నావా? పాతిక కోట్లు నువ్వు మాయం చేసి, కంపెనీలో నష్టాలు వచ్చాయని బుకాయిస్తున్నావా? ఏదో నా భార్యకు దగ్గరి బంధువువని నిన్ను నమ్మి ఫ్యాక్టరీ బాధ్యతలు నీ కప్పగిస్తే ఇంత నమ్మకద్రోహం చేస్తావా?” మోహనరావు ఆవేశంగా ప్రశ్నించాడు.

ఎదురుగా కూర్చున్న భాస్కర్ వెటకారంగా నవ్వాడు. అది చూసి మోహనరావు కళ్ళు కోపంతో ఎరుపెక్కాయి.

“గురూ, నమ్మక ద్రోహం గురించి నువ్వు నన్ను ప్రశ్నిస్తున్నావా? అది నీ దగ్గరినుండే నేను నేర్చుకున్నది.” అన్నాడు భాస్కర్.

"ఏమిటి నువ్వు అనేది? నేనెవరినీ మోసం చేయలేదు. నీలాగా నేను ఎవరి డబ్బులు దోచుకోలేదు." కోపంగా అన్నాడు మోహనరావు.

భాస్కర్ పెద్దగా నవ్వాడు. ఆ నవ్వుతో మరింత రెచ్చిపోయాడు మోహనరావు.

"ఎందుకా నవ్వు. మర్యాదగా నువ్వు కొట్టేసిన డబ్బులన్నీ తిరిగి ఇచ్చేయి. లేకపోతే పోలీస్ కంప్లైంట్ ఇవ్వాల్సి వుంటుంది." హెచ్చరికగా అన్నాడు.

"ఇవ్వు. అప్పుడు నీ గత చరిత్ర అంతా నేను పోలీసుల ముందు విప్పుతా. అప్పుడెవరు కటకటాల వెనక్కు పోతారో తెలుస్తుంది." వంకరగా నవ్వుతూ అన్నాడు.

"నా గత చరిత్రా? ఏం మాట్లాడుతున్నావు నువ్వు." విస్తుపోతూ అడిగాడు.

"అదే... పాతిక సంవత్సరాల క్రితం నువ్వు గొయ్యితీసి పాతరేసిన నీ ప్రేమకథ. ఆమె పేరేమిటి? ఆ... మధులత కదూ. నిన్ను ప్రేమించి, నీ కపట ప్రేమను నమ్మి తన సర్వస్వం నీ కప్పగిస్తే నువ్వు చేసిందేమిటి? మర్చిపోయావా?"

మోహనరావు కళ్ళు పెద్దవి చేసుకుని భాస్కర్ వంక చూస్తుండిపోయాడు.
'ఎప్పుడో తాగిన మైకంలో తాను వాగిన వాగుడు భాస్కర్ ఇంతకాలం గుర్తుంచుకున్నాడా? దానికి రుజువులు, సాక్ష్యాలు ఏమీ లేవు. ఆ విషయంలో తనని ఎవరూ ఏమీ చేయలేరు.'
అని మనసులో అనుకుని
"నువ్వు ఆ విషయాలు ఇప్పుడు చెప్పినా ఎవ్వరూ నమ్మరు. నా డబ్బు, నా పరపతి నన్ను కాపాడుతుంది." బింకంగా అన్నాడు.

"అలా అనుకోవడమే పెద్ద పొరపాటు. విషయం బయటపడితే నీ బార్యా, పిల్లల ముందు నీ పరువు పోతుంది. నలుగురూ నిన్ను నానా రకాలుగా అనుకుంటారు. పోలీస్ స్టేషన్ ల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరగాల్సి వుంటుంది. నిజాన్ని నిరూపణ చేసి చట్టం నిన్ను శిక్షించినా, శిక్షించలేకపోయినా, మానసిక వ్యధ మాత్రం నీకు కలుగుతుంది. ఈ వయసులో ఇవన్నీ అనుభవించడం నీకు ఇష్టమేనా?" తాపీగా అడిగాడు భాస్కర్.

ఆ మాటలకు మోహనరావు తల తిరిగి పోయింది. వొళ్ళు తెలియని ఆవేశం ముంచుకొచ్చింది.
"ఒరేయ్ భాస్కర్! నిన్నూ... నిన్నూ... బ్రతకనీయను. చంపి పారేస్తాను." పెద్దగా అరిచాడు.

ఆ అరుపులకు ఆఫీసులో వున్న వారంతా మేనేజర్ క్యాబిన్ దగ్గర గుమిగూడారు. "నువ్వు నన్నేమీ చేయలేవు." సిగరెట్ వెలిగించుకుంటూ ధీమాగా అన్నాడు భాస్కర్.

ఆ మాటలకు మరింత రెచ్చిపోయాడు మోహనరావు.
"తెల్లారేసరికి నువ్వు ఈ భూమ్మీద ప్రాణాలతో వుండవు. ఖబడ్దార్." చూపుడు వేలు చూపిస్తూ హెచ్చరించాడు.

పాతిక సంవత్సరాల క్రితం మరచిపోయిన గతాన్ని కెలికాడు భాస్కర్. అందుకే కలలో మధులత కనిపించి కలవర పెట్టింది అనుకున్నాడు.

ఆ కల గుర్తుకు రాగానే వొళ్ళు ఒక్కసారిగా జలదరించింది. భయంతో నోరంతా ఎండిపోయినట్లుగా అనిపించింది. లేచి కూర్చుని మంచం పక్కనున్న స్టూల్ మీద వున్న వాటర్ బాటిల్ అందుకున్నాడు. అందులో నీళ్ళు లేవు.

ఇంట్లో ప్రస్తుతం తనొక్కడే వున్నాడు. మోహనరావు భార్య అమెరికాలో వున్న పిల్లల దగ్గరకు వెళ్ళింది.

నెమ్మదిగా మంచం దిగి బెడ్ రూం తలుపు తీసి హాల్లోకి నడిచాడు.



# కథ

ఫ్రిజ్ లో నుండి వాటర్ బాటిల్ తీసుకుని నీళ్ళు తాగాడు. ఫ్రిజ్ తలుపు మూస్తుండగా కిచెన్ లో ఏదో అలికిడి వినిపించింది. హాల్లో లైట్ వేసి కిచెన్ వైపు అడుగులు వేశాడు. వంటగది తలుపు తీసుకుని ఎవరో బయటకు పరుగెత్తినట్లు అనిపించింది.

“ఎవరు? ఎవరది?” అంటూ మోహనరావు తలుపు దగ్గరకు వెళ్ళి చూశాడు.
చీకట్లో ఎవ్వరూ కనపడలేదు. బయటకు వెళ్ళి చూడాలని వున్నా భయంతో వెళ్ళలేక పోయాడు. నిజంగా ఎవరన్నా పరుగెత్తారా? లేక తను భ్రమ పడ్డాడా? ఆలోచిస్తూ కిచెన్ తలుపు మూసి గడి పెట్టాడు.

తిరిగి హాల్లోకి వచ్చాడు. ఫ్రిజ్ తలుపు తెరిచి వుంది. మూసిన తలుపు ఎలా తెరుచుకుంది అని విస్తుపోతూ ఫ్రిజ్ తలుపు గట్టిగా వేశాడు. ఎక్కడో పంపు నుండి నీళ్ళు బకెట్ లో పడుతున్న శబ్దం వినిపించింది. మోహనరావులో నిలువెల్లా భయం ఆవరించుకుంది.

‘ఇంట్లో ఎవరో వున్నారు. దొంగలేమైనా ఇంట్లోకి వచ్చారా? ఒకవేళ భాస్కర్ ఏమన్నా వచ్చాడా? భాస్కర్ ను చంపుతానని తను బెదిరించాడు. భాస్కరే తనని చంపడానికి ఇంట్లో దూరాడా?’
అనుకున్నాడు మనసులో.

ధైర్యం కూడదీసుకుని బాత్రూం తలుపు తీసి చూశాడు. లోపల ఎవరూ లేరు. కానీ పంపు తిప్పి వుంది. నీళ్ళు ధారగా బకెట్ లో పడుతున్నాయి. పంపు ఆపుచేసి బాత్రూం నుండి బయటకు వచ్చాడు. కిటికీ బయట ఎవరివో నీడలు అస్పష్టంగా కనపడి మాయమైపోయాయి.

కిటికీ వైపు కదలబోతుండగా “మోహన్! ఐ లవ్ యూ.” అన్న మాటలు వినిపించాయి హఠాత్తుగా.

మోహనరావు ఉలికిపాటుతో అటూ ఇటూ చూశాడు. ‘ఆ గొంతు... ఆ మాటలు...
మధులతవి. కానీ ఇది ఎలా సాధ్యం? ఎప్పుడో పాతికేళ్ళ క్రితం చనిపోయిన మధులత మాటలు ఇప్పుడు ఎలా వినిపిస్తున్నాయి.’ అని ఆలోచిస్తుండగానే

“మోహన్! నేను నీ ప్రియ మధుని. నన్ను మర్చిపోయావా? నేను మాత్రం నిన్ను మరచిపోలేదు. ఎలా వున్నావు డార్లింగ్.” అన్న మాటలు వినిపించాయి.
మోహనరావు గుండె బేజారెత్తిపోయింది.

“ఎవరు? ఎవరు మాట్లాడేది?” గట్టిగా అరిచాననుకున్నాడు. కానీ మాట మాత్రం చాలా పీలగా వచ్చింది.

సమాధానంగా మల్లెలు విరబూసినట్లుగా సన్నటి నవ్వు వినిపించింది.
మోహనరావు బెడ్ రూంలోని బీరువా దగ్గరకు పరుగెత్తి బీరువా లోపల దాచిన రివాల్వర్ బయటకు తీశాడు. దాన్ని కుడి చేతిలో బిగించి పట్టుకుని హాల్లోకి వచ్చాడు. హాల్లో లైట్ ఆరిపోయి వుంది.
గోడను తడుముకుంటూ వెళ్ళి స్విచ్ వేశాడు.

“ఎవరు నాతో దాగుడుమూతలు ఆడుతున్నది. ఇంట్లో ఎవరో వున్నారు. మర్యాదగా బయటకు రండి.”
ధైర్యం కూడగట్టుకుని అన్నాడు.

“నేనే మోహన్. నీ ప్రియ మధుని. నీ ప్రియ మధుని. మధుని...”
మధులత స్వరం ఆ హాల్లో ప్రతిధ్వనించసాగింది.

మోహనరావు ఆ స్వరం వినిపించిన వైపు చేతిలోని రివాల్వర్ ను గురిపెట్టి కాల్చాడు. ఆ నిశిరాత్రి కాల్పుల శబ్దం భయంకరంగా వినిపించింది. బులెట్ గోడకు తగిలి కిందకు పడిపోయింది. కళ్ళు చిట్లించుకుని చూశాడు. అక్కడ ఎవరూ లేరు.

“మోహన్, చనిపోయిన వారిని

# కథ

మళ్ళీ చంపాలని చూస్తున్నావా? ఎన్నిసార్లు చంపుతావు?" మధులత స్వరం మరోవైపు నుండి వినవచ్చింది.

గిరుక్కున అటు తిరిగి చూశాడు. అక్కడా ఎవరూ కనపడలేదు. మరో దిక్కునుండి మధులత నవ్వు వినిపించసాగింది.

"మోహన్, నన్ను చంపొద్దని నిన్ను కాళ్ళా వేళ్ళా ప్రాధేయ పడ్డాను. నువ్వు వినిపించుకోలేదు. నేను ఆనాడే చెప్పాను. దెయ్యమై వచ్చి నిన్ను పీక్కు తింటానని. ఇప్పుడు అందుకే వచ్చాను."

మాటలు వినవచ్చిన వైపు భయం భయంగా నిలువు గుడ్లేసుకుని చూశాడు. చేతిలోని రివార్వర్ జారి కిందపడి పోయింది.

ఒక్కసారిగా కరెంటు పోయి ఇల్లంతా చీకటిమయమై పోయింది. ఎక్కడినుంచో ఒక టార్చ్ ఫోకస్ చేయబడింది. ఆ టార్చ్ వెలుగులో మధులత తెల్ల చీరకట్టుకుని, జుట్టు విరబోసుకుని మోహనరావు వైపు చేతులు చాపుతూ అతని వైపు కదిలి వస్తూ కనిపించింది. అది చూస్తూనే మోహనరావు స్పృహ తప్పి కింద పడిపోయాడు.

★★★

"అయ్యగారు...అయ్యగారు..." దూరంగా ఎవరో పిలుస్తున్నారు. ఆ పిలుపు లీలగా చెవిలోకి దూరింది. కిటికీలో నుండి సూర్యకిరణాలు ముఖంపై పడటంతో మోహనరావు కళ్ళు తెరిచి చూశాడు. వేగంగా తిరుగుతున్న సీలింగ్ ఫాన్ కనిపించింది. చుట్టూ చూశాడు. కటిక నేలపై పడుకుని వున్నాడు. చటుక్కున లేచి కూర్చున్నాడు.

కుడిచేతిలో రక్తంతో తడిసివున్న కత్తి వుంది. దాన్ని అటూ ఇటూ తిప్పి చూశాడు. ఆ కత్తి తన చేతిలో ఎందుకు వుందో అర్థం కాలేదు. తలుపులు బాదుతున్న శబ్దం వినిపించి యాంత్రికంగా లేచి వెళ్ళి తలుపులు తీశాడు. ఎదురుగా పని అమ్మాయి రత్న నిలబడి వుంది.

మోహనరావును, అతని చేతిలోని కత్తిని చూసి భయపడుతూ "అయ్యగారు, ఆ కత్తి ఏంది? మీ చొక్కా నిండా ఆ రక్తం ఏంది?" రత్న అడిగింది.

రత్న మాటలకు విస్తుపోతూ మోహనరావు తన చొక్కావైపు చూసుకున్నాడు. చొక్కా సగానికి పైగా రక్తపు మరకలతో నిండిపోయి కనిపించింది. మోహనరావు ముఖంలో ఆందోళన నిండిపోయింది.

రత్న హాల్లో నుండి కిచెన్ లోకి వెళుతూనే కెవ్వున కేకలు పెట్టింది. మోహనరావు ఒక్క ఉదుటున అక్కడికి చేరుకున్నాడు. కిచెన్ లో నేల మీద భాస్కర్ వెల్లికిలా పడిపోయి వున్నాడు. అతని కడుపులో నుండి రక్తం కారి గచ్చును తడిపింది. భాస్కర్ ను, తన చేతిలోని కత్తిని పిచ్చిపట్టిన వాడిలా మార్చి మార్చి చూశాడు మోహనరావు

★★★★

చేతులకు వేసిన బేడీలతో ఇనస్పెక్టర్ పరశురాం ముందు కూర్చుని వున్నాడు మోహనరావు.

"మీరు నిజం చెప్పడంలేదు. ఏదో దాస్తున్నారు. ఆఫీసులో భాస్కర్ గారితో గొడవపడ్డారు. అతన్ని చంపుతానని బెదిరించారు. అది ఆఫీసులో చాలామంది చూశారు. అర్ధరాత్రి మీ ఇంట్లో నుండి రివార్వర్ కాల్పులు వినిపించాయని మీ ఇంటి చుట్టుపక్కల వాళ్ళు చెపుతున్నారు. మీరు చేతిలో కత్తి పట్టుకుని ఉండడం చూసింది మీ పనమ్మాయి రత్న. కత్తిమీద మీ వేలిముద్రలు వున్నాయి. మీ చొక్కా మీద చనిపోయిన భాస్కర్ రక్తపు మరకలు వున్నాయి. మీరు అర్ధరాత్రి అర్జంటుగా రమ్మన్నారని భాస్కర్ వాళ్ళ ఇంట్లో చెప్పాడట. రివాల్వర్ లైసెన్స్ మీ పేరుమీదే వుంది. రివాల్వర్ మీద మీ వేలిముద్రలు వున్నాయి. హాలు గోడ దగ్గర బులెట్స్ దొరికాయి. ఇన్ని సాక్ష్యాలు మీరే హంతకుడు అని రుజువు చేసేలా వున్నాయి. రివాల్వర్ తో కాల్చినపుడు భాస్కర్ తప్పించుకుంటే కత్తితో పొడిచారా?

కథ

ఏం జరిగిందో నిజం చెపితే మీకే మంచిది. లేకపోతే నిజం చెప్పించే పద్ధతులు కొన్ని మాకున్నాయి." లాఠీని మోహనరావు కళ్ళ ముందు వూపుతూ కర్కశంగా అన్నాడు పరశురాం.

"నేను చెప్పేది నిజం సార్. నేను భాస్కర్ ను చంపలేదు. రాత్రి జరిగింది ఏమిటంటే..." అంటూ తనకు వచ్చిన కల గురించి చెప్పి తరువాత రాత్రి జరిగిన సంఘటనల గురించి చెప్పాడు.

"మధులత దెయ్యమై వచ్చింది. అది చూసి నేను భయంతో స్పృహ తప్పి పడిపోయాను. మెలుకువ వచ్చేసరికి చేతిలో కత్తి వుంది."

పరశురాం బిగ్గరగా నవ్వుతూ "కట్టుకథలు భలే చెపుతున్నారు. రచయితగా బాగా రాణిస్తారు. ఈ కాలంలో దెయ్యం, భూతం అని చెప్పి నన్ను నమ్మించాలని చూడకు."
అని పక్కనున్న కానిస్టేబుల్ వైపు చూస్తూ
"మన టూల్ బాక్స్ తీసుకురా. వాటిని పరీక్షించక చాలా రోజులయింది. అవి ఎలా పనిచేస్తున్నాయో చూద్దాం." అని సైగ చేశాడు.

కానిస్టేబుల్ వెళ్ళి ఒక చెక్క పెట్టె తెచ్చి ఇనస్పెక్టర్ టేబుల్ మీద ఉంచాడు. పరశురాం ఆ పెట్టెలో నుండి ఒక్కో వస్తువును తీసి బయట పెట్టసాగాడు.
వాటిని చూస్తున్న మోహనరావు భయంతో
వొణికి పోసాగాడు.

పరశురాం మోహనరావు వైపు తిరిగి
"ఇంతకూ మధులత ఎవరు? మధులత ఎలా చనిపోయింది? ఎవరు చంపారు?"
అని అడిగాడు.

అప్పటికే మోహనరావు భయంతో స్పృహ తప్పి పడిపోయేలా వున్నాడు.
ఒక్కసారిగా బరస్ట్ అయి ఏడ్చేశాడు.
"మధులతను చంపింది నేనే... నేనే" బిగ్గరగా అరుస్తూ చెప్పాడు.

రెండు నిమిషాల మౌనం తరువాత నెమ్మదిగా నోరువిప్పాడు మోహనరావు.
ఇనస్పెక్టర్ సైగతో అతను చెప్పేది వీడియో తీయసాగాడు కానిస్టేబుల్.

"ఇంజనీరింగ్ లో మధులత నా క్లాస్ మేట్. మంచి అందగత్తె. తనను చూడగానే మనసు పడ్డాను. ఆమె వెంటబడి నన్ను ప్రేమించేలా చేసుకున్నాను. తనను ప్రేమించానని, పెళ్ళి చేసుకుంటానని బాసలు చేసి మూడు సంవత్సరాలు మేమిద్దరం కలసి మెలసి తిరిగాం. నేను చెప్పే మాటలు నమ్మి నాకు దాసోహం అయింది. తన సర్వస్వం నాకు అర్పించింది. ఎన్నో సార్లు మేము ప్రణయ సుఖాలను అనుభవించాం. మా నాన్న బాగా ఆస్తులు వున్న అమ్మాయితో నా పెళ్ళి కుదిర్చాడు. ఆ సంగతి తెలిసి మధులత నన్ను నిలదీసింది. తను ప్రెగ్నెంట్ అయ్యానని తనను మోసం చేయవద్దని ప్రాధేయపడింది. నేను తనని పెళ్ళి చేసుకోనని ఖరాఖండిగా చెప్పేశాను.
మధులత నేను రాసిన ఉత్తరాలు బయటపెట్టి నలుగురి ముందు న్యాయం కోసం పోరాడుతానని చెప్పింది. తనవల్ల నాకు ముప్పు ఏర్పడుతుందని తనను అడ్డు తొలగించుకోవాలని వూరి చివర వున్న గెస్ట్ హౌస్ కు తీసుకెళ్ళి అక్కడ ఆమెను చంపబోతుంటే నన్ను విడిపించుకుని పారిపోయింది. నేను వెంటబడి తరుముతూ వెళ్ళి కత్తితో పొడిచి చంపేశాను." అంటూ టేబుల్ పై తల వాల్చేశాడు.

"వెరీ గుడ్. ఇన్ని సంవత్సరాల తర్వాత మీరు చేసిన నేరం ఒప్పుకున్నారు." అంటూ ఇనస్పెక్టర్ అతని ముఖం మీద కొద్దిగా నీళ్ళు చిలకరించాడు.

మోహనరావు తల పైకెత్తి చూశాడు. "అంకుల్ మీరిక రావచ్చు" అని పెద్దగా అన్నాడు.

పక్క రూంలోనుండి వచ్చిన వ్యక్తిని "భాస్కర్ నువ్వా?" అంటూ దిగ్భ్రాంతితో చూసాడు మోహనరావు.

"ఎస్! మిస్టర్ మోహనరావు. భాస్కర్ గారు చనిపోలేదు. మా కోరిక మేరకు అలా నటించారు."

తల గిర్రున తిరిగినట్లయింది మోహనరావుకు. "ఎందుకీ నాటకమంతా?"
జీవంలేని గొంతుతో అడిగాడు.

"పాతిక సంవత్సరాల క్రితం నువ్వు చేసిన నేరానికి చట్టపరంగా నీకు శిక్ష విధించటానికి. నీకు ఇంకో షాకింగ్ అండ్ బ్రేకింగ్ న్యూస్ చెప్పనా? నీ కత్తిపోట్ల బారిన పడ్డ మధులత చనిపోలేదు. ఆ సమయాన కురిసిన వర్షం వల్ల ఆమె బ్రతికి బయటపడింది. ఆమె ఆర్తనాదాలు ఆ ప్రాంతంలో నివసించే ఆదివాసి మహిళలు విని ఆమెను వారి గూడెంకు తీసుకెళ్ళి వైద్యం చేయించారు. మధులత ఆ గూడెం పెద్దకు తన కథ వినిపించింది. తిరిగి నాగరిక ప్రపంచంలోకి పోవటానికి ఇష్టపడక ఆ గూడెంలోనే ఉండిపోయింది. కొద్ది రోజులకు ఆమె ఒక మగ బిడ్డకు జన్మనిచ్చి తనువు చాలించింది. ఆ బిడ్డను గూడెం వాళ్లందరూ కలసి పెంచి పెద్దచేసి ఉన్నత విద్యావంతుడిగా తీర్చిదిద్దారు. ఆ బిడ్డను నేనే. గూడెం పెద్ద చనిపోతూ మా అమ్మ మధులత గతాన్ని నాకు చెప్పాడు. నన్ను కాలేజీలో భాస్కర్ గారి అమ్మాయి ప్రేమించింది. భాస్కర్ గారి వివరాలు తెలుసుకునేటప్పుడు అనుకోకుండా మీ వివరాలు కూడా తెలిసాయి. మీరు చేసిన నేరానికి మీకు శిక్ష పడేలా చేయాలనుకున్నాను. భాస్కర్ గారు ఆఫీసులో నీకు కోపం వచ్చేలా కవ్వించే ప్రయత్నం చేశాడు. అమ్మ గురించిన కల రాత్రి మీకు రావడం యాదృచ్ఛికం. భాస్కర్ అంకుల్, వారి అమ్మాయి, సౌండ్ ఎఫెక్ట్స్, మిమిక్రీ, కొంత AI టెక్నాలజీ సాయంతో మిమ్ములను భయభ్రాంతులకు గురిచేయడం జరిగింది. చివరకు మీరు మీ నేరాన్ని ఒప్పుకున్నారు. పాతిక సంవత్సరాల క్రితం మిస్సింగ్ కేసు కింద నమోదు అయిన కేసు మళ్ళీ రీ ఓపెన్ చేసి మీ నేరానికి శిక్షపడేలా చేసి, కొడుకుగా అమ్మ ఆత్మకు శాంతి కలిగిస్తాను." అంటూ కానిస్టేబుల్ వైపు చూసి సైగ చేశాడు.
తల దించుకుని నిలుచున్న మోహనరావు ను లాకప్ రూమ్ లోకి పంపి లాక్ చేశాడు కానిస్టేబుల్.

——సమాప్తం——





సీరియల్

# ఓడిన గెలుపు



వాడపల్లి పూర్ణ కామేశ్వరి

అంతెందుకు, ఇప్పుడు నాకు ఆరవైయ్యో ఏడు వస్తోంది. మొబైల్ ఫోన్లు వచ్చిన దగ్గర నుంచి, అంటే ఇంచుమించు నాకు సుమారు యాభై ఏళ్ళ నాటి వయసులో కూడా అనేక చికాకులను ఎదుర్కోవలసిన పరిస్థితిలో నేనే ఉన్నానంటే నువ్వు నమ్ముతావా. వయసుతో నిమిత్తం లేకుండా ఎదో రకంగా లైంగిక వేధింపులకు నేనూ లోనవుతూనే వున్నాను. ఐతే ఇరవైల్లోలాగా గాబరా పడకుండా అలాంటివి ఎలా డీల్ చెయ్యాలో నలభైలు దాటగా తెలుస్తుంది. వయసు, అనుభవం నేర్పే పాఠాలవి.

కుటుంబమనే ఒక రక్షణ కవచంలోనే ఇన్నేళ్ళూ గడిపిన నీలాంటి వారికి ఇంట బయట అడుగు పెడితే ఎదుర్కొనే సమస్యలు అర్ధమవ్వడానికే కొంత సమయం పడుతుంది. ఈ పాటికే, గోవర్ధన్ నీడనే నీకు అలాంటి అనుభవాలు చూడవలసి వచ్చి వుంటే ఇప్పుడు ఇంత ఉపోద్ఘాతం అనవసరం. కానీ, నువ్వు చాలా స్వచ్ఛమైన మనసు గల దానివి. నిన్ను అలాంటి సమస్యలు ఎదుర్కొనే అవకాశంలేకుండానే గోవర్ధన్ చేసాడు. ఆ సురక్షితమైన వట్టంలో ఉండడం వల్ల లోకం పోకడలు ఇంకా తెలియకుండానే వున్నావు.

ఇప్పుడు భర్త అనే రక్షణ కవచం లేకుండా, ఒంటరిగా పోరాడాలి. ఇప్పుడు నువ్వున్న పరిస్థితి చాలా సున్నితమైన పరిస్థితి. అంచేత నువ్వు మరింత సురక్షితమైన చోట ఉండాలి, అప్పుడే పిల్లలను చక్కగా పెంచగలవు అని నాకు అనిపించింది. వెతుకుతున్న తీగ కాలికి తగిలినట్టు మనస్విని గారి వద్ద ఖాళీ వుందని తెలిసింది.

కళ్ళకింపుగా పొందిగ్గా ఉండే నీకు ఎలాంటి చికాకులూ ఎదురవ్వవు. ఉద్యోగానికి వెళుతున్న స్త్రీలు అన్నిటికీ సిద్ధమేనన్న కుసంస్కారమున్న కొందరు రాళ్ళు విసురుతూనే ఉంటారు. చట్టాలెన్ని వచ్చినా వాటిని ఆశ్రయించే సదుపాయం కూడా మనకు ఉండదు. జీవితంలో మనకు మన కుటుంబం, పిల్లల చదువులూ భవిష్యత్తు ముఖ్యం. ఐదు వేళ్ళు నోట్లోకి వెళ్ళడానికి చేస్తున్న ఈ పోరాటం లో ఇలాంటి పనికి మాలిన స్వల్ప విషయాలకి సమయాన్నో,

# సీరియల్

**జరిగిన కథ:**
హరిత బ్రిగేడియర్ జనరల్ మనస్విని దగ్గర పి ఏ గా పనిచేస్తూ ఉంటుంది.హిమ మనస్విని ఇంట్లో అన్ని పనులు చుసుకోటానికి హిమ చేరుతుంది .మనస్విని తల్లి డా అమృత మరణిస్తుంది . పలకరించటానికి హరిత వెళుతుంది .

**ఇక చదవండి**

బుద్ధినో పెట్టగలిగే పరిస్థితి కూడా మనకు ఉండదు.
మొన్ననే మా ఆఫీస్ లో ఒక నలభై ఏళ్ళ అమ్మాయికి ఎదురైన లైంగిక వేధింపుల సమస్యతో కుటుంబంలోనే కలతలు వచ్చాయి. అలా జరగడమే కాకుండా మానసికంగా కుంగి పోయింది. ఆ తరువాత ధైర్యం చేసి డిపార్ట్మెంటల్ కంప్లైంట్ ఇచ్చింది. ఆ దెబ్బకు కానీ తన బాధ తీరలేదు. కానీ ఆమెకు తోచిన ఉపాయంలా అందరికీ పని జరగదు. ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు.

గుడ్ మార్నింగ్ మేడం తో మొదలు పెట్టి మెల్లి-మెల్లిగా ఒక్కో అడుగూ వేస్తూ కడకు అక్కడికే వచ్చే లోకం. నీకు నా కథా చెప్పాలి. నేను డిపార్ట్మెంట్ లో చేరిన కొన్నాళ్ళ నాటి కథ. సుమారు పది సంవత్సరాల క్రితం కథ ఇది. సూపరింటెండెంట్ గా పని చేస్తున్న భూషణ్ ప్రతి రోజు నాకు పొద్దున్నే గుడ్ మార్నింగ్ మెసేజ్ పెట్టేవాడు. సీనియర్ ఉద్యోగి. వయసులో పెద్దవాడవడంతో బదులు మర్యాదకు నేనూ గుడ్ మార్నింగ్ సర్ మెసేజ్ తో రిప్లై ఇచ్చే దాన్ని. అలా పలకరింపుగా ప్రారంభించినది ఒక్కో మెట్టుగా పెరుగుతూ నాకే తెలియకుండా నా చుట్టూ విషవలయం పన్నాడు. సాధారణంగా మాట్లాడిన మాటలకు చిలువలూ పలువలూ చేర్చి ప్రచారం చేశాడు. దాంతో నా చుట్టూ పుకార్లు రేగాయి. మర్యాదకు పోయి మాట్లాడితే తప్పుడుగా ప్రవర్తించే వాడు ఒకడైతే, భూషణ్ కు నేనేం తీసిపోయాననే వాడు మరొకడు. మానసికంగా ఎంతో క్షోభను అనుభవించాను. మా వారు ఎంతో ధైర్యం నూరి పోసినా నా మనోవ్యాధిని పోగొట్టలేనంతగా నన్ను ఆ సంఘటన మనోవ్యధకు గురి చేసింది. అందరికీ అట్టి అర్థం చేసుకునే భర్తలు ఉండరు. మా జూనియర్ అమ్మాయి ఇలాంటి పుకార్ల వల్ల కాపురం పోగొట్టుకుంది. ఆ తరువాత ఆత్మహత్యకు పాల్పడింది.

కవంచంలా వుంటుంది. అంచేత నా సలహా ఏంటంటే నువ్వు ఆ మనస్విని గారింట పనికి సెలెక్టై అక్కడ చేరితే ఆమె నీకు కంచు మనస్విని. ఆమెది ఒక పేరు కాదు. ఆ పేరే ఒక శక్తి. ఒంటరిగా పోరాడే శక్తి. ఎప్పుడూ సతర్కమై వుండే స్వభావం. ఎవ్వరూ మోసం చేయకుండా తనను తాను రక్షించుకునే విధానం.
ఆ పేరు కంటే శక్తివంతమైన స్వభావమే తనదైన శైలి అవుతుందని అప్పటికి హిమను చూసిన విజయ గారికి తెలియదు.

“అవతల మనిషి మన దగ్గర నుంచి ఏదయినా ఆశిస్తున్నాడేమో, ఉన్నది దోచేసుకుంటాడేమో అన్నట్టుగా ఎప్పుడూ అతి జాగ్రత్తగా ఉండడం నా వల్ల కాదు బాబూ. అనవసర విషయాల్లో సతర్కులై ఉండడం ఎందుకో నాకెప్పుడూ అర్థం కాలేదు. లైఫ్ అంత కంప్లికేటెడ్ కాదు. మనం దాన్ని కాంప్లికేట్ చేసుకుంటున్నాము. జీవితం అందమైనది. ప్రతి క్షణం దాన్ని ఆస్వాదిస్తూ ఆనందంగా ఉండడానికి ఎందుకు దీర్ఘాలోచనా?” హనీ అంది.

“నీదంతా టేకిట్ ఈజీ వ్యవహారం. లైఫ్ అంటే ఎప్పుడూ నవ్వులాట కాదు. కాస్త సీరియస్ గా వుండాలి” చిరాకు పడుతూ అంది మినీ.
ట్రైనింగులో మనస్విని, హాసిని చక్కని చిక్కని స్నేహితురాళ్ళు.



# సీరియల్

మనస్వినిని మినీ అనీ, హాసినిని హనీ అనీ పలిచేవారు స్నేహితులంతా. వారిద్దరికీ మంచి స్నేహితుడు శ్రేయస్. శ్రేయస్ తోటి ఎప్పుడూ ఉండే సుభాష్ తో సహా నలుగురూ జెట్టుగా ఉండేవారు. అమాయకంగా ఉన్నదున్నట్టు మాట్లాడేసే హాసినీ, గంభీరంగా వుండే మనస్వినీ, మిత భాషి సుభాష్, జీవితాన్ని ఉల్లాసంగా గడిపే శ్రేయస్. నలుగురూ నాలుగు రకాలు. ఐనా ఒకటే జట్టు. ఐతే, హాసిని అమాయికత్వము కంటే మినీ గాంభీర్యమే శ్రేయస్ ను ఎక్కువగా ఆకట్టుకునేది.

ట్రైనింగు ఆరంభమైన అతి స్వల్ప కాలంలోనే శ్రేయస్ మనసు పదేపదే మినీ చుట్టూ తిరుగాడసాగింది. ఆమెనే తలుచుకుంటోంది. ఏవేవో అందమైన ఊహా సౌధాల్లోకి ఆతడి మనసు దారులు తీస్తోంది. ఆమెను చూడాలని ఎప్పుడూ ఆరాటపడుతూనే వుంటుంది. ఆమె రూపం అతణ్ణి పిచ్చివాణ్ణి చేస్తోంటే ఆమె మాటలు అతడికి గలగల పారే సెలయేటిలా చల్లగా అనిపించేవి. మినీ ప్రేమలో పడ్డానన్నది మెల్లిగా శ్రేయస్ అర్థం చేసుకుంటున్నాడు. ఆమెను చూడకుండా వుండలేక పోతున్నాడు. చూసి మనసులోని మాట చెప్పలేడు. చెప్పక ఉండనూ లేడు. ఆమె కూడా తనను అలానే అనుకుంటోందా అని తెలుసుకోలేక సతమతమై పోతున్నాడు. ఆ అసహాయ స్థితిలో తికమక పడుతున్న శ్రేయస్ని ఆట పట్టించేది హనీ.

"హాసిని, అసలు ఐదు నిముషాలు నువ్వు మాట్లాడకుండా ఉండలేవా" వలవలా వాగుతున్న హనీని విసుక్కుంది మినీ.

"ఎందుకే, ఎప్పుడూ ఏదో పోగొట్టుకున్నట్టు సీరియస్ గా ఉండాలంటావు. నేనలా ఉండలేను బాబూ. నవ్వుతూ మాట్లాడి ఆనందంగా గడిపేయడమే నా ఫండా. బే ఫికర్ రహో మేరీ జాన్" అంది నవ్వేస్తూ.

"మీని, నువ్వు ఒకటి గమనించావా? ఎవరినైనా ఎలావున్నావు అని కుశలము అడిగితే, బాగున్నాను అని ఆనందంగా చెప్పేవాళ్ళు కరువైపోతున్నారు. ఏదో ఉన్నాను. ఏదో కాలక్షేపం చేస్తున్నాను అంటూ అసంతృప్తికరమైన సమాధానాలే. ఇది సరైనదంటావా?"

"నేను ఎంతో హ్యాపీ గా ఆనందంగా ఉన్నాను అనడానికి కావలసినదిల్లా, అలా ఉన్నాను అనుకోగల మనసు ఒక్కటే. అలాంటి మనసున్నవాడే భాగ్యశీలి. ఆనందంగా వున్నాను అని కనీసం అనుకోని వాడు ఎలా ఆనందంగా ఉండగలడు. నా మటుకు నేను ఎంతో హాయిగా ఉన్నాననే చెపుతాను" గలగలా చెప్పేసింది హాసిని.

శ్రేయాస్. "హాసినీ, నువ్వంటే నీకు ఎంతో ఇష్టం కదా. నిన్ను నువ్వు చాల ప్రేమిస్తావు కదా" ఆసక్తి గా అడిగాడు

"అవును శ్రేయస్, నా బెస్ట్ ఫేవరెట్ నేనే, నేనంటే నాకు చాలా ఇష్టం" నవ్వులు చిందిస్తూ అంది హాసిని. హాసినిని చూసి ముచ్చటగా అనిపించే శ్రేయస్ కి మినీ అంటే మాత్రం ఎక్కడో మనసు లోతుల్లోంచి ఒక అపురూపమైన భావన. ఆమె తనకోసమే పుట్టిందేమో అన్నట్టుగా. మనసు మబ్బుల్లో తేలిపోతున్నట్టుడేది.

మినీ మనసులో కూడా తన పట్ల అలాంటి భావాలే ఉన్నాయని ఆమెను చూసినప్పుడల్లా అనిపించేది శ్రేయస్ కి. ఐతే, ఇలాంటి విషయం మనసు విప్పి చెప్పడం ఐఏఎస్ పాసైనంత తేలిక కాదుసుమా. శ్రేయస్ నలుగురు అన్నదమ్ములలో నాల్గవవాడు. పెద్దన్నయ్యను చదివించే స్తోమత అప్పట్లో వాళ్ళ నాన్నగారికి లేక వారి దుకాణాన్నే చూసుకుంటూ ఉండిపోయాడు. రెండో అన్నయ్య డిగ్రీ వరకూ చదివి బ్యాంకు ఉద్యోగంలో చేరాడు.

మూడో అన్నయ్యకి సాఫ్ట్వేర్ కంపెనీ ఉద్యోగం. చిన్నప్పటి నుంచి ఎప్పుడూ ఫస్ట్ రాంక్ తెచ్చుకునే శ్రేయస్ ను మాత్రం పెద్ద చదువులు చదివించాలన్నది ఇంటిల్లిపాదికి ఉన్న ఆశ. ఐతే ఇంజనీరింగ్ అయ్యాక శ్రేయస్ ఎంచుకున్న మార్గం ఐఏఎస్ అవ్వాలని.

# సీరియల్

దేశంలోకెల్లా ఉన్నతమైన ప్రభుత్వ పదవి. దాన్ని చేపట్టి తద్వారా ఎన్నో మార్పులు తీసుకురావాలన్నదే అతడి ఆకాంక్ష.

రెండవ ప్రయత్నంలోనే ప్రిలిమినరీ, మైన్స్ పాసవ్వడమే కాకుండా అతి క్లిష్టమైన వైవా కూడా క్లియర్ చేసి ఈ ట్రైనింగ్ లో చేరాడు. తననుకున్నది సాధించాడు అని కుటుంబమంతా ఎంతగానో సంబర పడిపోయారు.

మనస్విని చూసిన అతికొద్ది కాలంలోనే ఆమెపై మనసు పారేసుకున్నాడు. శిక్షణ కాలమంతా ఆమె ఆరాధనలోనే గడిపాడు. ఆమెకు తన గుండెలోని భావాలను చెప్పాలని ఎంతగానో అనిపించినా, కాదంటుందేమోనన్న భయం ఎప్పటికప్పుడు వెనక్కి లాగేస్తూనే వుండేది.

మనసు విప్పి ఆమెకు తన ప్రేమను చెప్పడానికి సంభాషణ ఎలా మొదలు పెట్టాలో తెలియక తనలో తానూ సతమతమై పోతుయాడు. భయ సంకోచాలు అతడిని వెనక్కి లాగుతున్నాయి.

“మినీ, లెట్స్ గో... ప్లీజ్ ప్లీజ్..... ఈ రోజు మనం ట్రైనింగ్ బంక్ అలా ఎక్కడికైనా వెళదామా. ప్లీజ్” బతిమాలుతున్నాడు శ్రేయాస్.

“శ్రేయా, కాస్సైనా ఆలోచించు. మనం ట్రైనింగ్ లో ఉన్నాము. రేపు పోస్టింగ్స్ అయ్యాక కావలసినవన్నీ నేర్పబడే అత్యవసరమైన ట్రైనింగ్ ఇది. ఇప్పుడు సినిమాలు షికార్లు ఏంటి?” మందలించింది మనస్విని. ఇంక విశ్వసించడం అనవసరం. ఆలస్యం, అమృతం, విషం అన్నారు పెద్దలు. ధైర్యం కూడగట్టుకుని కోపంగా చూస్తున్న మినీ తో, “మినీ, ఐ లవ్ యు!!” అన్నాడు. మరింత కళ్ళెర్ర చేసింది.

“ఐ లవ్ యు, నీ మాట నెమ్మదిగా చెప్పు. బాగా ఆలోచించుకో. నేను నీకు మంచి పార్ట్నర్ అవ్వగలను. ఆ కాన్ఫిడెన్స్ నాకు ఉంది. నీకూ ఉంటే, నన్ను నమ్మితే.... మంచి సమాధానం చెపుతావని ఆశగా ఎదురుచూస్తూ ఉంటాను” మనసులో అనిపించినవన్నీ ఒక్క మాటగా అనేసి అక్కడినుంచి నిష్క్రమించాడు.

అతడి మాటలకు మొదట ఆశ్చర్యం వేసింది. నెమ్మదిగా ఆలోచింప చేసింది. ఆమెకీ తెలియకుండా అతని పై ఎన్నో మధురమైన భావాలు మనసులో ప్రసరిస్తూనే వున్నాయి. ప్రేమ పుట్టింది.

ఐతే ఆమె అతడి ప్రేమను ఆమోదిస్తూ ఒప్పుకోవడానికి మరో ఆరు నెలలు పట్టింది. నాకు కొంచం వ్యవధి కావాలని కోరిన ఆమె మాటను గౌరవిస్తూ, ఆమె సమాధానం కోసం ఎన్నాళ్ళైనా వేచి వుంటానని, ఆమె తొందిర పడనవసరం లేదనీ చెప్పాడు శ్రేయస్.

ఆరు నెలలు ఆరు యుగాలు గానే గడిచాయి శ్రేయస్ కి. రోజూ తన కళ్లెదుటే కదలాడే మినీని మనసంతా నింపేసుకున్నా, చకోర పక్షిలా ఆమె సమాధానం కోసం ఎదురు చూస్తూనే వున్నాడు. ప్రొబెషనర్ల ట్రైనింగ్ పూర్తి కావడానికి ఇంకా నెల రోజులు మాత్రమే వుంది. ట్రైనీలు అందరూ పరీక్షలకు ముమ్మరంగా చదువుకుంటున్నారు. మినీ కూడా ఫైనల్ పరీక్ష కోసం బాగా చదువుతోంది.

“మినీ, నీ కోసం ఎంత కాలమైనా ఎదురు చూస్తూనే వుంటాను. మన పరీక్ష అయ్యాక మనకు అల్లోట్మెంట్ చేస్తారు. నువ్వు నేను ఒకే మినిస్ట్రీ కి అలాట్ అవ్వగలమో లేదు. ఏది ఏమైనా ఈ చివరి రోజున నీకు నేను చెపుతున్న మొదటి చివరి మాటా అదే. నువ్వు నా నరనరాల్లోనూ నిండి పోయావు. నా కళ్ళ ముందు నీ రూపం మెదులుతుంటే కోటి దీపాల వెలుగులతో మనసంతా నిండిపోతుంది. నీ వెలుగులతో శాశ్వతంగా మా లోగిలిని దీపావళి చేస్తావని ఆశిస్తూనే వుంటాను, అర్థిస్తూనే వుంటాను, ఆకాంక్షిస్తూనే వుంటాను” ఆమె చేతిలో ఒక గులాబీ వుంచి

# సీరియల్

వెళ్ళిపోయాడు.

వెనుదిరిగిన శ్రేయస్ చేతిని తన చేతితో పట్టుకుంది. అతడు వెనక్కి తిరిగి ఆమె కళ్ళల్లోకి చూసాడు. ఆమె కళ్ళను శ్రేయస్ పూర్తిగా చదవగలిగాడు. ఆ కళ్ళు ఆమె పెదవులతో చెప్పనివన్నీ చెప్పాయి. వారిద్దరి మధ్యా నిశ్శబ్దం చోటు చేసుకుంది. వెయ్యి వీణలు మ్రోగినట్లైయ్యింది మినీ మనసులో. ఆమె చెంపలు కెంపులసలముకున్నాయి. ఇక ఆగలేక, "శ్రేయా, ఐ లవ్ యు. ఐ లవ్ యూ ఎ లాట్" అతడిని చుటేసుకుంటూ చెప్పింది.

ఐఎఎస్ గెలుపుకు నాలుగింతల గెలుపు పొందిన ఉత్సాహం కలిగింది శ్రేయస్ కు. ఆమెను ఎత్తుకుని గిరగిరా తిప్పేసాడు. ఆనంద డోలల్లో తేలిపోయారిద్దరూ.

ర్యాంకు ప్రకారం శ్రేయస్ కు ఐఏఎస్ లో అలాట్మెంటు వచ్చినా, మినీకి వచ్చిన ఐ.డీ.ఏ.ఎస్ లోనే ఇవ్వమని అభ్యర్థించాడు. అంతకంటే ఎక్కువైనది వద్దనుకుని ఐ డీ ఏ ఎస్సే అడుగుతున్న శ్రేయాస్ కు అది ఇవ్వడం పెద్ద కష్టమవ్వలేదు. ఇద్దరూ విధుల నిర్వహణల్లో తమ తమ కార్యాలయాలకు వెళ్ళారు. ఇరు కుటుంబాల ఆశీస్సులతో చిన్నపాటి విందు ఏర్పాటు చేసి రెజిస్టర్డ్ వివాహం చేసుకున్నారు. ఆనందంగా ఆరంభించిన జీవితం సుజావుగానే సాగిపోతున్నది.

(ఇంకా ఉంది )



## నాలుగో కోతి



# సామాజిక మాధ్యమాల్లో ఎక్కువ సేపు .. !

'సోషల్ మీడియా.. గత దశాబ్దంన్నర కాలంలో బాగా వినిపిస్తున్న పదం! సర్వం సోషల్ మయం అయిపోయింది. రోజులో కనీసం ఐదారు గంటల పాటు సోషల్ మీడియాలో గడిపేస్తున్న వారి జనాభా కూడా గణనీయంగా ఉంటుంది. ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, గ్రామాల్లో పనులు చేసుకునే వారు.. ఇలా తేడా ఏమీ లేదు! గంటల కొద్దీ సోషల్ మీడియాలో సమయాన్ని ఇట్టే గడిపేస్తూ ఉన్నారు. మరి దీని ఫలితంగా సామాజిక పరిస్థితుల్లో కూడా చాలా తేడాలొచ్చాయి! తాము చేస్తోంది సోషల్ మీడియాలో చూపించుకోవడం ఒకటైతే, సోషల్ మీడియాలో చూపించుకోవడానికి చేయడం కూడా వృత్తిగా మారింది. వృత్తిగా మారిన వారిదైనా ఒక ఎత్తు అయితే, ఇతరుల పోస్టులను చూసి పోటీ పడే వారి పరిస్థితి మరో ఎత్తు! సోషల్ మీడియా మనుషుల మానసిక ఆరోగ్యాలను దెబ్బతీస్తోందని చెప్పడానికి పెద్ద పెద్ద అధ్యయనాలు అవసరం లేదు. ఇతరుల పోస్టుల మీద ఆలోచనలు సాగడమే పెద్ద మానసిక జబ్బు అని స్పష్టంగా చెప్పవచ్చు!

కేవలం టూర్లు, షికార్లే కాదు.. చాలా మంది తమ లైఫ్ స్టైల్లో గ్లామరస్ అనిపించిన వాటినల్లా సోషల్ మీడియాలో పోస్టు చూస్తూ ఉంటారు. తాగే ఖరీదైన మద్యాన్ని, పబ్బుల్లో – బార్లలో గడిపే సమయాన్ని, సిటీలో తాము తిరిగే వాటి గురించి అందంగా ఫోటోలు తీసి, వీడియోలు తీసి పెడతారు. మామూలుగా అయితే అది వారి వరకే! ఎప్పుడైతే అదంతా సోషల్ మీడియాలో పోస్టవుతుందో.. అది వారి సర్కిల్ లోని వారిలో జలసీని పుట్టించే అవకాశాలుంటాయి. అసలు తమ సర్కిల్ లో ఈ తరహా జలసీని పుట్టించాలనే తీరుతోనే కావాలని ఇలాంటి ఫోటోలను పోస్టు చేసే వాళ్లూ చాలా మంది ఉంటారు కూడా!

వేరే వాళ్ల పోస్టులను చూస్తే.. తమ జీవితంలో పెద్ద లోటు ఉన్నట్టుగా, జలసీ కలగడం ఒక ఎత్తు అయితే, మనమే పోస్టులు పెడుతూ ఉంటే, ఎంతమంది చూస్తున్నారు, ఎన్ని లైకులు వస్తున్నాయి. గతంలో పోస్టులకు ఎన్ని? ఇప్పుడు పోస్టులకు ఎన్ని? ఇలాంటి లెక్కలతో మరి కొందరు ఒత్తిడికి గురవుతూ ఉంటారు. వచ్చే లైకులను, షేర్లను లెక్కబెట్టుకుంటూ వారు యాంగ్జైటీకి గురవుతూ ఉంటారు. తక్కువ లైకులు వస్తే





## నాలుగో కోతి

ప్రాణం పోయినంత పని అవుతూ ఉంటుంది. వీరి కష్టాలు అన్నీ ఇన్నీ కావు, పడే వాళ్లకే వాటి ప్రభావం తెలుస్తుంది!

సోషల్ మీడియా ద్వారా కలిగే స్ట్రెస్, యాంగ్జైటీ, జలసీల పుణ్యమా అని అంతిమంగా డిప్రెషన్ లో కూరుకుపోయే అవకాశాలు ఉంటాయి. స్థాయిల్లో తేడాలు ఉండవచ్చు కానీ, విపరీతం అయిన సోషల్ మీడియా పుణ్యాన డిప్రెషన్ కలిగే అవకాశాలు 45 శాతం వరకూ ఉంటాయని అధ్యయనాలు చెబుతూ ఉన్నాయి. ఇతరులతో పోల్చుకోవడం, తమ పాపులారిటీని లైకుల్లో లెక్కేసుకోవడం, అతిగా తాపత్రయడపడటం.. ఇవన్నీ డిప్రెషన్ కు దారి తీసేలా చేయవచ్చు!

పెళ్లైన వారు కావొచ్చు, బ్యాచిలర్లుగా ప్రపంచాన్ని తిరిగే వారు కావొచ్చు.. తాము సోషల్ మీడియాలో పోస్టు చేసేది ప్రతి ఒక్కటీ ఫిల్టర్ చేసిందే అని అర్థం చేసుకున్న వారు జ్ఞానులు! ప్రతి రోజూ కొన్ని కోట్ల మంది సోషల్ మీడియాలో పోస్టు చేసే తమ గ్లామరస్ పిక్చర్లలో కావొచ్చు, తమ ఎంజాయ్ మెంట్ కు సంబంధించిన ఫోటోలు కావొచ్చు.. అన్నీ ఫిల్టర్డ్ ఎమోషన్సే! అందులో వాస్తవికత చాలా చాలా తక్కువ.
ఒక్క ఫోటో పోస్టు చేయడానికి వందల ఫొటోల అవసరం ఏర్పడవచ్చు వారికి కూడా! టూర్లలో ఎన్నో స్ట్రెస్ లను ఎదుర్కొంటూ చివరకు అది బాగా జరిగిందనిపించేలా ఒక పోస్టు పెడతారు తప్ప, అక్కడ తమ ఇబ్బందులను నూటికి తొంబై తొమ్మిది మందీ సోషల్ మీడియాలో అయితే చెప్పరంతే! ప్రతి పోస్టు వెనుకా ప్రతి ఒక్కరికీ ఏదో ఒక టార్గెట్టే ఉంటుంది తప్ప, వాస్తవం అయితే ఏదీ కాదు! ఇది తెలిసిన వారు.. సోషల్ మీడియాను ఎంత లైట్ తీసుకుంటారో చెప్పనక్కర్లేదు!

★★★



హాస్య కథ



# అమెరికాకు ఆహ్వానం ......

బహుమతి పొందిన హాస్య కథ

ఎం.వి.చంద్రశేఖరరావు

హైదరాబాద్.

హైట్స్ గేటెడ్ కమ్యూనిటి.

ఉదయం ఎనిమిది గంటలు.

రామారావు ఫోన్ ట్రింగ్,ట్రింగ్ మని మోగింది.

రామారావు భార్య సీత ఫోనుతీసి "హలో"అంది."ఒసే, అమ్మా,నువ్వు ఫోనులో మాట్లాడుతున్నావా,లేకపోతే అమెరికా వచ్చి, నా పక్కనే నుంచొని మాట్లాడుతున్నావా, అంత గట్టిగా మాట్లాడుతున్నావు"

అంది,దీప నవ్వుతూ.

"ఏదో ఒకటి,నీకు వినిపిస్తోందిగదా, ఆద్య,ఆకాష్ ఎలావున్నారు?"

అడిగింది,సీత.

"బానే ఉన్నారు, అమ్మమ్మ,తాతయ్య అమెరికా ఎప్పుడొస్తారంటున్నారు.

అమ్మా,అమెరికాకు మీకిదే మా ఆహ్వానం..." అంది,దీప.

"నాబొంద ఆహ్వానం. కూర్చుంటే నుంచోలేం, నుంచుంటే కూర్చోలేం, అంతసేపు విమానంలో ఉండలేం,ఇదిగో మీనాన్న వచ్చారు,అమెరికా ప్రయాణానికి నువ్వే ఒప్పించుకో"అని సెల్ రామారావు కిచ్చింది సీత.

" అమ్మా, ఎలావున్నావ్?

అల్లుడు,పిల్లలు అంతా కులాసానా?"అని అడిగాడు,రామారావు.

"ఆ అంతా కులాసాయే,మిమ్మల్ని అమెరికా రమ్మంటున్నారు,ఇదే మీకు, మా అమెరికా ఆహ్వానం"అంది,దీప.

"ఎందుకమ్మా,

ఇప్పుడు అమెరికా?

మొన్ననే మన పక్కింటి

కథ

సుబ్బారావుగారు అమెరికా వెళ్ళొచ్చారు,

ఇక్కడిలా స్వేచ్ఛగా ఉండదు,వారంలో ఆరు రోజులు జైయిల్...

ఒక్కరోజు బెయిల్... వారం రోజులు ఫ్రిజ్ లో దాచిపెట్టి రోజూ అవే తినడాలు,అని చెప్పారు"అన్నాడు.

"నాన్న,రకరకాలవాళ్ళు

రకరకాలుగా చెప్తారు.

మేము ఉండేదే, ఇంకో

రెండేళ్ళు. మా ప్రాజెక్ట్

వర్క్ అయిపోతే,మేము

ఇండియా తిరిగి వచ్చేస్తాం. మేము వచ్చేలోపల మీరు వస్తే, నయాగర వాటర్ ఫాల్స్ ,ట్రేడ్ సెంటర్ ఇలా అమెరికా మొత్తం చూపిస్తాం"

అంది,దీప.

అయిష్టంగానే "సరేఅయితే"అన్నాడు,

రామారావు...

★ ★ ★

దీప వారం రోజులు

అమెరికా వీసా స్పెషల్ కోచింగ్ ఇచ్చింది, సీతా,రామారావులకు.

రామారావు,సీత అమెరికా కాన్సులేట్ కు వీసా కోసం వెళ్ళారు. అక్కడ చాలా

మంది తల్లిదండ్రులు ఉన్నారు...

"ఏమిటీ,ప్రతీ ఏడాదీ

ఇంతమంది ఇండియా నుంచి అమెరికా వెడుతున్నారా"ఆశ్చర్యంగా అంది సీత.

"అవును,అమెరికాలో

ఎక్కువమంది మాట్లాడే భాషల్లో రెండొవస్థానం తెలుగు భాషే. మన తెలుగువాళ్ళే

ఎక్కువ."అన్నాడు రామారావు.

"ప్రపంచంలో ఎక్కడచూసినా మనవాళ్ళే. ఇంట్లో ఉన్నంతకాలం, మన అమ్మాయి జన్మానికో శివరాత్రినాడైనా గుడికి

వెళ్ళేది కాదు,మొహాన బొట్టుపెట్టేది కాదు, అమెరికాకు వెళ్ళిన తర్వాత ఇంత బొట్టుపెట్టుకొని, ప్రతీవారం గుడికెడుతోంది, మనకన్నా

అమెరికావాళ్ళే నయం,ఓ పూజా,ఓ భక్తి అన్నీ వున్నాయి అంది"సీత.

"మనమ్మాయిది దేముడి భక్తికాదు, ప్రసాదం భక్తి,ఒకరోజు వంట

తప్పినా, తప్పినట్లేగదా"నవ్వుతూ

అన్నాడు రామారావు.

ఈలోపల అమెరికా కాన్సులేట్ ఆఫీసు వాళ్ళు

"ఎందుకు అమెరికా వెడుతున్నారు?"అని అడిగారు. దానికి రామారావు "అది,అది"అని తడబడుతుంటే,సీత

"విజిటింగ్ గెస్ట్"అని ఠపీమని సమాధానం చెప్పింది. "ఎవరింటికి వెడుతున్నారు"అని అడిగితే

"డాటర్ ,సన్ ఇన్ లా"అని ఠపీమని చెప్పింది...రామారావుకు,సీతకు

వీసా మంజూరు అయ్యింది...సీత పరిజ్ఞానికి రామారావు

అవాక్కై"నీకింత నాలెడ్జి ఎక్కడిదోయ్?"అని ఆశ్చర్యంగా అడిగాడు.

"ప్రతీరోజు మధ్యాహ్నం

మా మహిళామండలిలో మాట్లాడుకునే విషయాలివే"అంది నవ్వుతూ సీత.

★ ★ ★

ఎయిర్ పోర్ట్ కిటకిటలాడుతోంది.

ఎక్కువమంది తలనెరిసిన

అమ్మా నాన్నలే ---

"ఇంతమంది ప్రతీరోజు

అమెరికా వెడుతున్నారా, ఇండియా నుంచి" ఆశ్చర్యపోయింది,

సీత.

"ఏముందీ,

పిల్లలంతా అమెరికాలో ఉద్యోగాలు

చేస్తూ ఉంటారు, తల్లిదండ్రులేమో ఇక్కడ, మనలాగా వాళ్ళ అపార్ట్

మెంట్లకి కాపలా, పిల్లలకు ఆలనాపాలనా---అందుకే ఆరునెలలు, ఇక్కడ,ఆరునెలలు అక్కడ" అన్నాడు రామారావు.

పక్కన కూర్చున్న ఆయనతో రామారావు"మాస్టారు మీరు అమెరికాకేనా?"అని అడిగాడు.

దానికాయన పకపకనవ్వుతూ"ఇక్కడ

అందరూ అమెరికాకే, అందరూ ఐ.ఏ.ఎస్ లు లు,ఐ.పీ.ఎస్. లే" అన్నాడు.

"ఏమిటీ వీళ్ళల్లో అంతమంది కలెక్టర్లు,పోలీసాఫీసర్లు ఉన్నారా"ఆశ్చర్యపోతూ

అంది సీత.

దానికాయన మళ్ళీ

పకపకనవ్వుతూ,

"ఐ.ఏ.ఎస్,ఐ.పీ.ఎస్ లు

అంటే పోలీసు ఆఫీసర్లు,

కలెక్టర్లు కాదు---ఐ.ఏ.ఎస్ అంటే

ఇండియా ఆయా సర్వీసు

అంటే తల్లులు. ఐ.పీ.ఎస్ అంటే ఇండియన్ పారెంట్ సర్వీస్ అంటే అమ్మానాన్నలు. ప్రతీ ఆర్నెల్లకు అమ్మానాన్నలు అమెరికా వెళ్ళడం, అక్కడ మనవరాళ్ళకు,

మనవళ్ళకు చాకిరి చేయటం,చలిగాలులకు

వణకడం,వెళ్ళిన దగ్గర నుంచి చూసి ఊరుకోలేక బాత్ రూంలతో సహా అన్నీ కడగటం , వారం రోజులకు సరిపడా ఒకేసారి వండుకోవడం, ఫ్రిజ్ ల్లో దాచిపెట్టి వారమంతా తినడం---

ఆ తర్వాత వాంతులు చేసుకోవడం,అలవాటు పడటం,ఇదే అమెరికాలో , అమ్మాయి,అల్లుడు,

కొడుకు,కోడలు,

మనవళ్ళు,మనవరాళ్ళచుట్టూ, ప్రతీ ఆర్నెల్లకోసారి భూప్రదక్షిణం చేసే అమ్మానాన్నల జీవితచక్రం"అంటూ,

"ఏమిటీ ,మీరు ఇదే మొదటిసారా,అంత కొత్తగా అడుగుతున్నారు" అన్నాడు ఆయన.

"కొత్తే అయ్యుంటుంది,

అందుకే ,అమెరికాకేనా అని అడిగారు"అంది

ఆయన భార్య నవ్వుతూ.

రామారావు సీతవంక

అనుమానంగా చూస్తూ,

"మన సంగతీ ఇంతేనా"

అన్నాడు.

"తినబోతు రుచులెందుకు,

వివరాలెందుకు,మీ ముద్దుల కూతురు అమెరికా అనంగానే ఎగిరిగంతేశారుగా,

ఎంజాయ్"అంది సీత.

★ ★ ★

ఎయిర్ పోర్ట్ లో విమానం

లాండ్ అయ్యింది.

"మమ్మీ,డాడీ"అంటూ, పరిగెత్తుకొచ్చింది,దీప.

"మమ్మీ ఏంటీ మమ్మీ,

అమ్మా,నాన్న అని అనవచ్చుగదా,మన తెలుగుభాషలో"అన్నాడు

రామారావు.

"ఇక్కడంతా ఇంగ్లీష్.పధ్నాలుగు గంటలు ప్రయాణం చేశారు కదా,విసుగ్గానే

ఉంటుంది"నవ్వుతూ

అంది దీప.

ఇంట్లో అడుగుపెడుతునే "ఒసే,

ఏమిటే ఈ ఇల్లు సర్దుకోవడం,ఇల్లంతా ఇంత చిందరవందరగా ఉంది"అంది సీత.

"మిస్ పర్ఫెక్ట్,అందుకే

నిన్ను పిలిచా,నేను వర్క్

బాగా చేస్తున్నానని,టీమ్

లీడరనని, నాకు ఇంకో

ప్రాజెక్టు కూడా ఇచ్చారు.ఇంకా నాలుగేళ్ళు ఇక్కడే...

అస్సలు ఇల్లు సర్దడానికి,

పిల్లలను చూడటానికి కూడా టైములేదు...అందుకే మిమ్మల్ని అమెరికా పిలిచాం, ఇప్పుడు నాక్కొంచెం రిలీఫ్ గా ఉంటుంది...

ముఖ్యంగా ,ఇక్కడ పనివాళ్ళు లేకపోవడంతో

చాలా ఇబ్బందిగా ఉంది"

అంది దీప.

అంతే,రామారావు,సీత

ఢామని మూర్ఛపొయ్యారు.

★★★

# రేపటి కోసం-మేలుకొలుపు

## నమ్మకాలు- నిజాలు

## నిమ్మకాయలు తొక్కితే ప్రమాదమా ?



ఒక మనిషికి ఇమ్యూన్ పవర్ తగ్గి రోగం వస్తే వాడు భయపడి ఏదో పెద్ద రోగం వచ్చి చాచ్చిపోతాము అని భయపడి టెస్టు లు చేయించుకొని టెస్టు లో ఏమీ లేదు అని హాయి గా నిద్దుర పోతాడు ఇలా వంద లో చాలా మంది కి జరుగుతోంది కానీ నిజం గా భయంకరం గా రోగం ఉన్న వాళ్లు కూడా ఉంటారు

1. రోగం (Disease) vs చేతబడి (Black Magic):
మీరు చెప్పినట్టు భయంతో టెస్టులు చేయించుకుని ప్రశాంతంగా పడుకునే వాళ్ళు ఉన్నారు, నిజంగా రోగంతో బాధపడేవాళ్ళూ ఉన్నారు. ఇది నూటికి నూరు శాతం కరెక్ట్. కానీ, వ్యాధి అనేది భౌతికంగా రుజువు చేయగలిగే ఒక వాస్తవం. శరీరంలో రోగం ఉంటే బ్లడ్ టెస్టులోనో, స్కానింగ్‌లోనో పక్కాగా ఆధారాలతో సహా బయటపడుతుంది. కంటికి కనిపించని వైరస్/బ్యాక్టీరియాను కూడా మైక్రోస్కోప్ కింద చూడగలం.

కానీ చేతబడి, మంత్ర శక్తుల విషయానికి వస్తే... దాన్ని కొలవడానికి, చూడటానికి ఎలాంటి భౌతిక ఆధారాలు లేవు.

2. "లేవు అని ఎలా చెప్పగలరు.. ఆధారాలు చూపించండి":
సాధారణంగా లాజిక్ ప్రకారం లేదా సైన్స్ ప్రకారం ఒక నియమం ఉంది: "బార్డెన్ ఆఫ్ ప్రూఫ్" (Burden of Proof). అంటే... ఏదైనా ఒక అదృశ్య శక్తి "ఉంది" అని వాదించేవారే అది ఉందని నిరూపించాలి తప్ప, "లేదు" అనేవాళ్లు అది లేదని నిరూపించాల్సిన అవసరం లేదు. (ఉదాహరణకు: ఆకాశంలో ఒక అదృశ్య గుర్రం ఎగురుతోంది అని నేను అంటే, దాన్ని చూపించాల్సిన బాధ్యత నాదే.. అదృశ్య గుర్రాలు

# రేపటి కోసం-మేలుకొలుపు

లేవు అని మీరు నిరూపించలేరు కదా!).

ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా, మన ఇండియాలో కూడా ఎంతోమంది రేషనలిస్టులు "నిజంగా చేతబడి ఉంటే నా మీద చేసి నిరూపించండి, లక్షల రూపాయలు బహుమతి ఇస్తాం" అని ఓపెన్ ఛాలెంజ్‌లు చేశారు. కానీ ఇప్పటివరకూ ఏ ఒక్క మాంత్రికుడూ సైంటిఫిక్ పద్ధతిలో చేతబడిని నిరూపించలేకపోయాడు.

3. "కొన్ని వాస్తవాలు కూడా ఉన్నాయి కదా?":
చేతబడి చేసేవాళ్లు (మాంత్రికులు/క్షుద్ర పూజలు చేసేవాళ్లు) కచ్చితంగా ఉన్నారు... వాళ్లు రకరకాల ప్రయోగాలు చేస్తారు అన్నది "వాస్తవం". అందులో ఎలాంటి డౌట్ లేదు. కానీ వాళ్లు చదివే ఆ మంత్రాలకు గానీ, కోసే ఆ నిమ్మకాయలకు గానీ ఎదుటి మనిషి ప్రాణాలు తీసే "అతీత శక్తులు" లేవు అన్నదే ఇక్కడ మనం గమనించాల్సిన మరో వాస్తవం.

ఒకవేళ నిజంగానే మంత్రాలకు గాల్లో నుంచి వెళ్లి ప్రాణాలు తీసే శక్తే ఉంటే... ఇక్కడ కూర్చుని అమెరికాలో ఉన్న ఒక వ్యక్తి మీద (వాడికి తెలియకుండా) ప్రయోగం చేస్తే పనిచేస్తుందా? కచ్చితంగా చేయదు. ఎందుకంటే ఆ వ్యక్తికి ఇలాంటి వాటి మీద నమ్మకం, భయం రెండూ లేవు.

మంత్రాలు చేసే వ్యక్తి ఉన్నాడు, వాటి వల్ల నష్టపోయే వ్యక్తి ఉన్నాడు. కానీ ఆ నష్టం జరుగుతున్నది మంత్ర శక్తుల వల్ల కాదు... ఆ వ్యక్తిలో ఏర్పడిన మానసిక భయం

మీరన్నట్టు రోడ్డు మీద పడేసిన ప్రతి నిమ్మకాయా చేతబడికి సంబంధించింది కాకపోవచ్చు. కానీ కచ్చితంగా చేతబడి కోసమే పడేసిన నిమ్మకాయను మీరు తొక్కినా కూడా (మీకు ఆ విషయం తెలియకపోతే లేదా మీకు ఆ భయం లేకపోతే) మీకు ఏమీ కాదు.

మనం భయపడిన చోటే వాళ్ళ మంత్రాలు పనిచేస్తాయి (అంటే మన భయమే మనల్ని చంపుతుంది). మనం భయపడనంత వరకు వాళ్ళ మంత్రాలు గాల్లో కలిసే శబ్దాలు మాత్రమే

★★★

# నగరజీవి

**బహుమతి పొందిన కవిత**

## కొంచెం విరామం ★

నీలాకాశం కొద్ది కొద్దిగా
తన రంగును మార్చుకుంటోంది.
ఆశకు అత్యాశకు నడుమ చెరిగిపోతున్న
కాలుష్యపు సరిహద్దుల సాక్షిగా !

అంతెరుగని ఆ నీలి సంద్రం
భారంగా వెల వెలబోతోంది .
తన గర్భాన మురిగిపోతున్న
వ్యర్థాలను ఇక మోయలేక !

మన మనుగడకు మూలమైన ధరిత్రి
తన గోడును వినే తోడు లేరంటూ
సిమెంటు అరణ్యాల నడుమ
నీటిని తాగే దారిని వెతుకుతోంది!

అయినా, ఇవ్వడమే తెలిసిన ప్రకృతి
కాంతినందుకొని అలరించే పుష్పాలుగా...
చినుకు చినుకుగా వర్షాన్ని పొదివిపట్టి
ఆకలిని తీర్చే ఆహారంగా మారుతోంది !

కూర్చునే కొమ్మను నరికే మూర్ఖత్వంతో
ఎన్నాళ్లిలా ఆ భూతల్లి భారాన్ని పెంచుతాం?
ప్రకృతిలో మనమూ ఓ భాగమై
వనరుల విధ్వంసానికి కాస్త విరామమిద్దాం !

ఒకే మాటగా, ఒకే బాటగా
మన తల్లి పుడమిని కాపాడుకుంటూ
రాబోయే రేపటి తరాలకు
తల ఎత్తుకుని ఆహ్వానం పలుకుదాం .

**ఆచంట సుధా కల్యాణి**




# మారుతున్న యుద్ధ తంత్రాలు ...

మారుతున్న కాలంతో పాటు యుద్ధ తంత్రాలు కూడా శరవేగంగా రూపాంతరం చెందుతున్నాయి. నేడు సైన్స్ మరియు టెక్నాలజీలు రెండు వైపులా పదునైన కత్తిలా మారి, రణక్షేత్రపు వ్యూహాలను సమూలంగా మార్చేస్తున్నాయి. ఈ ఆధునిక పోరాట పటిమలో కృత్రిమ మేధ (AI) ఇప్పుడు అత్యంత కీలకమైన శక్తిగా ఆవిర్భవించింది. నిన్నటి వెనిజులా అధ్యక్షుడి నిర్బంధం నుంచి, కొమేనీపై జరిగిన దాడి వరకు, మరియు నేటి ఇరాన్ అధినాయకుడు అయతుల్లా అరాఫీ హననం వరకు ప్రతి సంఘటన వెనుక AI అదృశ్య హస్తం స్పష్టంగా కనిపిస్తోంది.

అంతుచిక్కని వేగం, గురి తప్పని ఖచ్చితత్వం మరియు శత్రువు ఊహకు కూడా అందని 'పిన్ పాయింటెడ్' దాడులతో, యుద్ధ గమనాన్ని శాసించడంలో కృత్రిమ మేధ తన విశ్వరూపాన్ని ప్రదర్శిస్తోంది.

2026 ఫిబ్రవరి. కాలం తన గమనాన్ని మార్చుకున్న క్షణం అది. నిన్నటి వరకు యుద్ధం అంటే రక్తం, కన్నీరు, నేల రాలిన ప్రాణాలు. కానీ ఇప్పుడు యుద్ధం అంటే నిశ్శబ్దంగా సాగే డేటా ప్రవాహం. ఒక అల్గారిథమ్ తీసుకునే నిర్ణయం ఒక దేశ చరిత్రను మార్చేస్తోంది. నేటి అయతుల్లా అరాఫీ హననం చూస్తుంటే ఒకటి స్పష్టమవుతోంది. అధికారం మారిన గంటల వ్యవధిలోనే ఆయువు పగిలిపోవడం వెనుక ఉన్నది కేవలం ఆయుధం కాదు, ఒక అజేయమైన కృత్రిమ మేధస్సు (AI).

మనిషి సృష్టించిన విజ్ఞానం, ఇప్పుడు మనిషికే ఒక అంతుచిక్కని ప్రశ్నలా మారింది. యుద్ధం ఇప్పుడు కేవలం సరిహద్దుల్లో కాదు, మన ఆలోచనల లోతుల్లో, కంప్యూటర్ మెదళ్లలో జరుగుతోంది.

యుద్ధం వెనుక దాగిన 'దివ్య' దృష్టి... సైన్స్ చెప్పే సత్యం మనం గొప్పగా చెప్పుకునే సైన్స్ ఇప్పుడు యుద్ధ రంగంలో



# కరెంట్ అఫైర్స్

'సర్వాంతర్యామి'లా మారింది. దీనినే శాస్త్రవేత్తలు 'అల్గారిథమిక్ వార్‌ఫేర్' అంటున్నారు. ఇందులో మొదటిది 'పాటర్న్ ఆఫ్ లైఫ్' విశ్లేషణ. ఒక మనిషి ఎప్పుడు నిద్రలేస్తాడు, ఏ దారిలో వెళ్తాడు, ఎవరితో మాట్లాడుతాడు అనే అంశాలను ఏఐ నెలల తరబడి గమనిస్తుంది. వెనిజులా అధ్యక్షుడు మదురో పట్టుబడటానికి కారణం ఆయన వేసిన తప్పుడు అడుగు కాదు, ఆయన అలవాట్లను ఏఐ అత్యంత ఖచ్చితంగా లెక్కగట్టడమే.

రెండవది 'సెన్సార్ ఫ్యూజన్'. ఇది ప్రకృతిలోని పంచేంద్రియాల లాంటిది. వేల కిలోమీటర్ల పైనుండే ఉపగ్రహ చిత్రాలను, డ్రోన్ల ఫుటేజీని, చివరకు గాలిలోని శబ్దాలను కూడా ఒకేసారి విశ్లేషించి లక్ష్యాన్ని గుర్తిస్తుంది. ఈ శక్తి వల్లే ఇరాన్ కొత్త నాయకుడిని సెకన్ల వ్యవధిలో గుర్తించి అంతం చేయడం సాధ్యమైంది. ఇది మనిషి మేధస్సుకు అందని ఒక అతీత వేగం.

అధికారం, నైతికత... ఆంత్రోపిక్ మరియు ట్రంప్ మధ్య ఘర్షణ. విజ్ఞానం ఎప్పుడూ వివేకంతో, మానవతా దృక్పథంతో కూడి ఉండాలని నమ్మిన ఆంత్రోపిక్ (Anthropic) కంపెనీ సీఈఓ డారియో అమోడెయ్, తన క్లాడ్ (Claude) ఏఐ సాఫ్ట్‌వేర్‌ను మనుషుల ప్రాణాలు తీసే 'కిల్లర్ రోబోల' తయారీకి గానీ, సామూహిక నిఘాకు గానీ వాడకూడదని దృఢ నిశ్చయంతో నిరాకరించారు. అయితే, యుద్ధంలో గెలవడమే పరమావధిగా భావించే అమెరికా ప్రభుత్వం దీనిని ఏమాత్రం సహించలేదు; తమ మిలిటరీ అవసరాల కోసం ఎటువంటి ఆంక్షలు లేని 'అన్‌రెస్ట్రిక్టెడ్ యాక్సెస్' ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, అమోడెయ్ మొండితనాన్ని దేశ భద్రతకు విఘాతంగా భావించింది. ఆంత్రోపిక్‌ను "రాడికల్ లెఫ్ట్", "వోక్" కంపెనీగా అభివర్ణించడమే కాకుండా, ఒక ప్రైవేట్ సంస్థ మిలిటరీకి నిబంధనలు విధించడాన్ని తప్పుబడుతూ ఆ సంస్థను 'సప్లై చైన్ రిస్క్' జాబితాలోకి నెట్టి బ్లాక్‌లిస్ట్ చేసింది. ప్రభుత్వం మాట వినకపోతే సివిల్, క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరిస్తూ అన్ని ప్రభుత్వ సంస్థల్లో ఆంత్రోపిక్ టెక్నాలజీ వాడకాన్ని నిలిపివేయడం, ఆధునిక సాంకేతికత మరియు నైతిక విలువల మధ్య జరుగుతున్న పెనుగులాటను స్పష్టం చేస్తోంది.

ఫిబ్రవరి 27న ట్రంప్ ఆంత్రోపిక్ కంపెనీపై నిషేధం విధించడం వెనుక ఒక చేదు నిజం దాగి ఉంది. ఉబెర్ మాజీ ఎగ్జిక్యూటివ్, ప్రస్తుత అండర్ సెక్రటరీ ఎమిల్ మైఖేల్ ఏకంగా డారియో అమోడెయ్‌కు "గాడ్ కాంప్లెక్స్" (God complex) ఉందంటూ మండిపడ్డారు. తన సాఫ్ట్‌వేర్‌ను సైన్యం ఎలా వాడాలో తానే నిర్ణయిస్తానన్న అమోడెయ్ వైఖరిని ఒక నియంతృత్వ ధోరణిగా అభివర్ణిస్తూ, దేశ భద్రత కంటే వ్యక్తిగత సిద్ధాంతాలకే ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారని మైఖేల్ విమర్శించారు. ఒక ప్రైవేట్ వ్యక్తి దేశ రక్షణ వ్యూహాలను శాసించాలని చూడటం ఆమోదయోగ్యం కాదని ప్రభుత్వం భావించడం గమనార్హం. సృష్టికర్త కంటే తాను సృష్టించిన యంత్రానికే ఎక్కువ విలువ ఇచ్చే వింత కాలంలో మనం ఉన్నామని ఈ పరిణామం నిరూపిస్తోంది. ఇక్కడ ఏఐని కేవలం ఒక వ్యాపార ఉత్పత్తిగా కాకుండా, "జాతీయ భద్రతా ఆస్తి"గా (National Security Asset) పరిగణించడం అంతర్జాతీయ రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక మలుపుగా నిలిచిపోతుంది.

సామ్ ఆల్ట్‌మాన్ మరియు నైతికత ముసుగు మరోవైపు, సామ్ ఆల్ట్‌మాన్ నేతృత్వంలోని OpenAI ఆంత్రోపిక్ కంటే భిన్నమైన మార్గాన్ని ఎంచుకుని, పెంటగాన్‌తో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. అయితే, ఈ ప్రక్రియలో ఆయన

# కరెంట్ అఫైర్స్

'నైతికత' అనే ముసుగును మాత్రం వీడలేదు; యుద్ధ క్షేత్రంలో ఏఐ స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోకుండా, ఏదైనా దాడి లేదా కీలక చర్యకు పాల్పడే ముందు ఖచ్చితంగా ఒక మనిషి ఆమోదం ఉండాలనే (Human-in-the-loop) 'రెడ్ లైన్స్'ను ఆయన నిబంధనలుగా పెట్టారు. జాతీయ భద్రతకు సహకరిస్తూనే, ఏఐ ప్రాణాంతకమైన 'కిల్లర్ రోబో'గా మారకుండా తనదైన శైలిలో రక్షణ కవచాలను ఏర్పాటు చేశామని వారు చెబుతున్నప్పటికీ, ఇందులో ఒక మౌలికమైన సందేహం మిగిలే ఉంది. యుద్ధం జరిగే ఆ అత్యంత వేగవంతమైన మిల్లీ సెకన్ల వ్యవధిలో, అసలు మనిషికి ఆలోచించే అవకాశం ఎంతవరకు ఉంటుంది? యంత్రం చూపించిన బాటలో మనిషి కేవలం ఒక బటన్ నొక్కే పరికరంలా మారిపోవడం లేదా? అనేది మనల్ని మనం వేసుకోవాల్సిన అసలైన ప్రశ్న.

అంతిమ సత్యం... మనం ఎటు వెళ్తున్నాం?

ప్రకృతిలో చీమల సమూహం (Swarm Intelligence) ఏకతాటిపై ఎలాగైతే పని చేస్తుందో, నేడు యుద్ధ క్షేత్రంలో డ్రోన్లు కూడా అదే రీతిలో శత్రువుపై విరుచుకుపడుతున్నాయి. ఇటీవల ఇరాన్‌పై జరిగిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'లో ఈ డ్రోన్ల సమూహాలు శత్రువు రక్షణ వ్యవస్థలను ఉక్కిరిబిక్కిరి చేస్తూ ఊహించని విధ్వంసాన్ని సృష్టించాయి. ఇరాన్ అణు కేంద్రాలే లక్ష్యంగా సాగిన ఈ భారీ సైనిక చర్యలో అలీ ఖమేనీ వంటి అగ్రనేతలు మరణించడం ఒక ఎత్తైతే, ఆంత్రోపిక్ కంపెనీతో విభేదాలు ఉన్నప్పటికీ పెంటగాన్ వారి 'క్లాడ్' ఏఐ మోడల్స్‌ను ఈ ఆపరేషన్‌లో వాడిందనే వార్తలు రావడం గమనార్హం. అయితే, ఈ సాంకేతిక ప్రగతి వెనుక ఒక భయంకరమైన నైతిక సంక్షోభం పొంచి ఉంది; యుద్ధాన్ని ఒక వీడియో గేమ్ స్థాయికి దిగజార్చడం వల్ల ప్రాణం విలువ పాతాళానికి పడిపోతోంది. రక్తం చిందించే యుద్ధం కాస్తా స్క్రీన్ మీద ఒక యంత్రం చేసే పనిగా మారిపోవడంతో, అవతలి వైపున్న మనిషి కేవలం ఒక ప్రాణం లేని బిందువులా (Pixel) మిగిలిపోవడం మానవత్వానికే ఒక పెద్ద సవాలు.

మనుషులు నియంత్రించలేని 'ఫ్లాష్ వార్స్' కనుక సంభవిస్తే, దానివల్ల ప్రపంచం ఏ గతికి చేరుకుంటుందో ఊహించడం కూడా అసాధ్యం. ఏఐ వ్యవస్థలు మిల్లీ సెకన్ల వ్యవధిలో తీసుకునే నిర్ణయాలు యుద్ధంలో గెలుపును అందించవచ్చు కానీ, ఆ ప్రక్రియలో మానవత్వం పూర్తిగా ఓడిపోకూడదు. 2026 నాటి ఈ పరిణామాలు కేవలం సాంకేతిక విజయాలు మాత్రమే కాదు, అవి మానవాళికి ఒక గంభీరమైన హెచ్చరిక. స్టాక్ మార్కెట్ కూలిపోయినట్లుగా ఒక దేశపు రక్షణ వ్యవస్థలు క్షణాల్లో కుప్పకూలి, నియంత్రణ కోల్పోయిన యంత్రాలు అణు యుద్ధానికి దారితీస్తే, ఆ విధ్వంసానికి బాధ్యులెవరు? విజ్ఞానం ఎప్పుడూ మనిషికి బానిసగా ఉండి మేలు చేయాలి కానీ, అంతుచిక్కని ఆ సాంకేతికతకే మనిషి బలి కాకూడదు. అంతిమంగా, యంత్రాల వేగం కంటే మనిషి వివేకానికే ప్రాధాన్యత ఉండాలి.

యుద్ధం ఇప్పుడు రక్తం నుండి కోడింగ్‌కు మారింది. ఈ నవయుగ యుద్ధంలో మనం గెలుస్తున్నామా లేక మన ఉనికినే కోల్పోతున్నామా?

★★★

కథ



# నిమజ్జనం

## మళ్ళ కారుణ్యకుమార్

బహుమతి పొందిన కథ

"బారులు తీరిన జనం, ఎక్కడ చూసినా కోలాహలం. ట్రాఫిక్ పోలీసులు ఒకవైపు, పోలీసు దళాలు ఇంకోవైపు, విద్యుత్తు అధికారులు మరోవైపు, మిగిలిన అధికారులంతా తమ విధి నిర్వహణలో మునిగి తేలుతున్నారు.

సీసీ కెమెరాల్లా తన కళ్లను అటూఇటూ తిప్పుతూ, మొత్తం ప్రాంతాన్ని పరిశీలిస్తూ. అవసరం వున్న చోట భద్రత కట్టుదిట్టం చేయండి అని తన దగ్గర వున్న వైర్లెస్ యంత్రం లో తన స్టాఫ్ కు సూచనలు ఇస్తున్నాడు డిఎస్పీ భద్రాచలం.

ట్రాక్టర్, లారీ, ద్విచక్ర వాహనాలు మీద కుబ్జరూప దారుడై గంగమ్మ ఒడిలోకి చేరుకోవడానికి బారులు తీరాడు ఉమా సుతుడు. వందలు, వేలు సూక్ష్మ భీమ రూపాలు ధరించి.

ఆనందంతో కేరింతలు కొడుతూ, ఉత్సాహంతో నెమ్మదిగా ముందు సాగుతున్నారు భక్త జనం. ఉప్పొంగిన సంతోషం తో రంగులు పూసుకుంటూ, నింగికి ఎగిసిన ఉల్లాసం తో చిందులు వేస్తున్నారు కొంతమంది భక్త జనం. మూషిక వాహనుడు అధిరోహించిన వాహనాల పై చుట్టూ చేరి డ్యాన్సులు వేస్తూ, పక్కన వున్న వారిని కవ్విస్తూ, రాక్షస ఆనందం పొందుతున్నారు కొందరు యువకులు...

వాళ్ళ వైపు భద్ర దృష్టి సారించాడు, "ఏమిటి విపరీతం!. పవిత్ర మైన ఈ కార్యక్రమంలో, మద్యం సేవించి మతి లేకుండా ఎలా గెంతులేస్తున్నారో.' అసహనంతో రగిలిపోతూ వున్నాడు. కానీ, తనని తాను నిగ్రహించు కొని అలానే నిలబడి చూస్తూ వున్నాడు.

ఇంతలో తమ పక్కనే వున్న యువతులు పై రంగులు జల్లుతూ, ఆటపట్టిస్తూ అరుస్తున్నారు ఒక వాహనం పై వున్న యువకులు.

అగ్నికి ఆజ్యం పోసినట్టు గా వాళ్ళ చర్యలు భద్ర కోపానికి ఆజ్యం పోశాయి. తనని తాను నియంత్రించుకోవడానికి ప్రయత్నం చేసి, చేసి చివరకు బద్దలైన అగ్ని పర్వతం లా ఊగి పోతూ, అక్కడ నుండి వేగంగా కదిలాడు. ఆ వాహనం దగ్గరకు చేరుకొని, ఆ వాహనంలో వున్న ఒకరిద్దరి ని కిందకు లాగాడు. వాళ్ళు నిశ్చేష్టులై,



కథ

గడగడలడుతూ చూస్తున్నారు.

"ఏమిట్రా మీరు చేస్తున్న పని. చాలా సమయం నుండి మిమ్మల్ని గమనిస్తూనే ఉన్నాను. ఇక్కడ జరుగుతున్న పవిత్ర కార్యక్రమం లో మీ మతి లేని పనులు ఏమిటి?. మిమ్మల్ని ఇలా కాదు..." ఆవేశం తో తన లాఠీ అందుకొని, వాళ్ళ మీద విరుచుకు పడటానికి సిద్దమయ్యాడు భద్ర.

ఇంతలోనే భద్ర నడుం పట్టుకొని, వెనక్కి లాగుతూ, "సర్, మీరు కాస్త శాంతం వహించండి. ఇక్కడ ఇలాంటి సంఘటనలు సర్వసాధారణం. మీరు ఇప్పుడు వీళ్ళను కొట్టారంటే ఇక్కడ లేనిపోని గొడవలు వస్తాయి. ప్రశాంతంగా జరుగుతున్న కార్యక్రమం లో కొట్లాటలు జరుగుతాయి. ఇప్పటికే ఇక్కడ చిచ్చు రేపాలని కొన్ని వర్గాలు చూస్తున్నాయి. వాళ్లకు ఈ సంఘటన అవకాశం కాకూడదు." హెడ్ కానిస్టేబుల్ శాంతయ్య భద్రం ను నిలువరిస్తూ అన్నాడు.

శాంతయ్య ముఖం వైపుకు చూసి, నెమ్మదించి, "శాంతయ్య గారు!, చూశారా వీళ్ళు ఏం చేస్తున్నారో?." తనలో తగ్గని ఆవేశం కారణంగా ఇంకా తన మాటలు తీవ్రంగానే వున్నాయి.

"సర్, ప్లీజ్ మీరు శాంతం వహించండి. రండి, మీరు ..." అని భద్ర ను అక్కడే ఏర్పాటు చేసి వున్న టెంట్ దగ్గరకు తీసుకు వెళ్ళాడు.

తన తండ్రి వయస్సు కావడం, పైగా డిపార్ట్మెంట్ లో ఎక్కువ అనుభవం వున్న శాంతయ్య ను ఎప్పుడూ గౌరవంగానే చూస్తాడు భద్ర. ఓర్పుగా, నేర్పుగా మాట్లాడే అతని మాటలంటే భద్రాచలం కు ఇష్టం. పైగా అతని మాట కూడా వింటాడు. తన కింద పనిచేస్తున్నాడన్న భవన ఎప్పుడూ ఉండదు తనకి. మనిషిని మనిషిలా చూడాలనే మనస్తత్వం భద్రా ది.

అక్కడే వున్న కుర్చీ సరి చేస్తూ, "సర్, మీరు ఇక్కడ కూర్చోండి." అని భద్ర ను శాంత పరిచి, అక్కడ కూర్చో బెట్టాడు.

కాస్త నెమ్మదించి, "ఇప్పుడు మీ చేయి బాగుంది కదా. మూర్ఖులు మీ మీద దాడి చేశారు. అయినా మీరు రెస్ట్ తీసుకోకుండా ఎందుకు వచ్చారు?." శాంతయ్య వైపు చూస్తూ అడిగాడు.

"నాకు ఇప్పుడు బాగానే వుంది సర్. అందుకే డ్యూటీ కి వచ్చాను. ఇక వాళ్ల మాట అంటారా, ఏం చేస్తాం సర్, నా విధి నేను నిర్వర్తించాను. వాళ్ళు చేయాల్సింది వాళ్ళు చేశారు. నేను వాళ్లను ఏమీ అనలేదు. గుండెలు అదిరేలా వినిపిస్తున్న డి జె శబ్దాన్ని కాస్త తగ్గించమని చెప్పాను. ఆవేశం తో నా మీద విరుచుకు పడ్డారు." అతని స్వరంలో సుస్పష్టంగా దిగులు ప్రతిధ్వనిస్తుంది.

"తెలుసు శాంతయ్య గారు!. మీరు బాధ పడకండి. కానీ, వాళ్లకు శిక్ష పడకుండా మీరే కదా అడ్డుకున్నారు."

"వాళ్ళ తల్లితండ్రులు ముఖం చూసి వాళ్లను విడిచి పెట్టాను. పిల్లల కోసం తల్లితండ్రులు ఎంతలా తపిస్తారో మీకు తెలియంది కాదు. వాళ్ళు కేసులో ఇరుక్కుంటే వాళ్ళ భవిష్యత్తు ఇబ్బందిలో పడుతుంది కదా సర్?."

"కానీ, ఇంకో సారి వాళ్ళు అలా చేయరని గ్యారంటీ ఏమిటి?." అసహనం తో అన్నాడు భద్ర.

"ఆ విషయం గురించి మర్చిపోండి సర్, అదుగో అటు చూడండి. ఆ లంబోదరుడు... విశ్వం మొత్తం తన బొజ్జలో నింపుకొని, విశ్వమంతా వ్యాపించి వస్తున్నట్టు గా వుంది కదా ఆ ఆజానుబాహుని విగ్రహం. చూడండి ఆ ప్రసన్న వదనం..." ఆ ఇరవై అడుగుల ఎత్తు గల విగ్రహం వైపు చూపిస్తూ అన్నాడు శాంతయ్య.

శాంతయ్య మాటలు మహిమో, లేక ఆ విగ్రహం ఆకర్షనో తెలియదు. కానీ, ఆ విగ్రహం వైపు చూస్తూ అలానే ఉండి పోయాడు భద్ర... మెల్లమెల్లగా తన ఆలోచనలు తనని తన బాల్యం లోకి తీసుకు వెళ్తున్నాయి. తెరలు తెరలుగా జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నాయి.

"ఇప్పుడు ఏం చేద్దాం రా?. మనం అనుకున్న సొమ్ము కూడబెట్టలేక పోయాం. వినాయక చవితి చేసేది ఎలా?. ఈ ఐదువందలు తో పూజ నిర్వహించడం ఎలా?." నిట్టూర్చుతూ అన్నాడు ప్రదీప్.

"అవును రా! ఈ సొమ్ముతో ఏ ఏర్పాట్లు చేయలేం. సౌండ్ బాక్సులు, ప్రసాదం, బొమ్మ, మండపం నిర్మించడం, పూజా సామాన్లు. వామ్మో, ఇంకా చాలా వున్నాయి. మనం ఐదుగురం తలో వందా వేసుకున్నా సరిపోదు." కాస్త నిరాశ పడుతూ అన్నాడు సందీప్.

"ఎలాగూ మనం అనుకున్నది జరగలేదు కదా. ఈ డబ్బులు మనం ఖర్చుపెట్టు కుందాం. ఏమంటారు?." మధ్యలో కల్పించుకుంటూ అన్నాడు భద్రాచలం.

"వద్దు రా, వద్దు. అలా చేస్తే మహా పాపం." భయపడుతూ అన్నాడు సూర్య.

"ఏమి కాదు లేరా! ఆది గాడు చెప్పిందే బాగుంది. ఈ వినాయక చవితికి మనం ఆ సొమ్మును ఖర్చు చేసుకుందాం." అని అందరినీ ఒప్పిస్తూ అన్నాడు రఘు.

ఐదుగురు ఒక నిర్ణయం కు వచ్చారు. వాళ్ళకు దొరికిన ఐదు వందలను తమకోసం ఖర్చు పెట్టుకోవడానికి సిద్ధమయ్యి, అక్కడ నుండి వెనుతిరిగారు. ఎదురుగా వున్న వ్యక్తిని చూసి, ఒక్కసారిగా కంగారు పడి, బిగుసుకు పోయారు.

"ఏమిత్రా, మీ పంపకాలు అయిపోయాయా?." గంభీరమైన స్వరం తో అడిగారు విశ్వం మాష్టారు గారు.

మాష్టారు ఎదురుగా వుండడం తో ఏ సమాధానం చెప్పాలో తెలియక మౌనం దాల్చుతూ, తల కిందకు వేలాడేస్తూ నిలబడ్డారు.

"మొత్తానికి ఒక దైవ కార్యక్రమం చేయడానికి సన్నద్ధమై, ఊరూరూ తిరుగుతూ, చందా వసూలు చేశారు. బాగానే వుంది. కానీ వచ్చిన దాన్ని మీకోసం ఖర్చు పెట్టుకోవడం బాగాలేదు రా." పెదవి విరుస్తూ అన్నారు విశ్వం మాష్టారు.

"మా!.. మాష్టారు!. కాస్త వైభవంగా చేయాలనుకున్నాం. కానీ, అంత సొమ్ము మా దగ్గర లేదు. అందుకే ఈ నిర్ణయం." తడబడుతూ చెప్పాడు భద్రాచలం.

భద్రాచలం మాటలు విని తర్వాత మెల్లగా భద్రాచలం దగ్గరకు చేరుకున్నారు విశ్వం మాష్టారు.

విశ్వం మాష్టారు తన వైపుకు రావడం తో, వణుకుతూ, భయంతో కళ్ళు మూసుకున్నాడు భద్రాచలం.

"ఒడవ!. భయమెందుకు రా. నేనేమీ నిన్ను దండించడం లేదు." భుజం తడుతూ అన్నారు మాష్టారు.

"క్షమించండి మాష్టారు!." ఐదుగురు ఒకేసారి మాష్టారు కి క్షమాపణ లు కోరారు.

"మీరు చేసిన తప్పుకు ఒక ప్రాయశ్చిత్తం చేసుకోవాలి రా."

ఆశ్చర్యంతో మాష్టారు వైపు చూస్తున్నారు.

"భయపడకండి, మీరు తలపెట్టిన కార్యం పూర్తి చేయాలి. మీలో కలిగిన ఈ దుర్బుద్ధి ఇక మీదట కలగకూడదని ఆ విఘ్న నాయకుడుని శరణు వేడాలి."

"కానీ, మాష్టారు, వినాయక చవితి మేము చేయడం ఎలా సాధ్యం అవుతుంది?."

"ఎవరు చెప్పారు రా, స్వామి వారికి ఆర్భాటంగా చవితి చేయాలని. భక్తి కొలది మట్టి విగ్రహం చేసి, 21 రకాల పత్రి తో, మనకు అందుబాటులో వున్న నైవేద్యం పెట్టి, పూజిస్తే చాలు స్వామి ప్రసన్నుడవుతాడు. మీలాంటి విద్యార్థులు పూజిస్తే ఇంకా సంతోషిస్తాడు. వినాయక చవితి అంటే ఐక్యత కు ప్రతీక. పరదేశి అధిపత్యం నుండి దేశాన్ని

విడిపించేందుకు, స్వేచ్ఛ కోసం సాగిన సమరంలో, జాతి ఐక్యత కోసం వీధి వీధినా ప్రారంభమైన పండుగ. ఆనాడు బాలగంగాధర్ తిలక్ విధిలో మండపం వేసి ఈ పండుగ ప్రారంభించాడు. అప్పుడు అందరూ కలిసి చేసుకున్నారు. నిండు మనసు తో భక్తి తో సాగాల్సిన పండుగ. ఇప్పుడు నువ్వా నేనా అనే తీరున సాగుతుంది. అంతా కలి కాలం. అందరం కలిసి ఐకమత్యం తో ఈ పండుగ చేసుకోవాలి. అంతే కానీ హంగులు, ఆర్భాటాలు కు పోయి లేని పోని ఖర్చులు పెట్టకూడదు. ఎక్కువ శబ్దాలు చేసి ఇతరులను ఇబ్బంది పెట్టకూడదు." అని వాళ్లలో వెలుగును నింపుతూ హితబోధ చేశారు విశ్వం మాష్టారు.

మాష్టరే ముందుండి వాళ్ళతో అన్ని పనులు చేయించి, ఘనంగా మండపం వేసి, అలంకరించి, మట్టితో స్వామి విగ్రహం చేసి, ముచ్చటగా మూడు రోజులు స్వామిని కొలువులో ఉంచి. తర్వాత రోజు ఘనంగా స్వామికి వీడ్కోలు పలకడానికి సిద్ధమయ్యారు.

మిగతా పిల్లల్ని కూడా ఆ నిమజ్జనం లో భాగం చేసి, వాళ్ళతో సాంప్రదాయ నృత్యాలు, దేశం కోసం పోరాడి ప్రాణాలు వదిలిన వ్యక్తుల వేషాలు వేయించి. వినాయక రథం ముందు వాళ్లను నడుపుతూ, రంగులు ఏవీ కూడా వాడకుండా ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమం ముందుకు నడిపించారు.

చివరిగా కొలను దగ్గరకు చేరుకొని, అందరినీ ఉద్దేశించి మాట్లాడుతూ, "పిల్లలూ, స్వామి నిజానికి ఎక్కడికి వెళ్ళడం లేదు. అతను మనతోనే వున్నారు. అయితే ఈ నిమజ్జనం చేయడానికి ఒక విశిష్టత వుంది. మనం వివిధ పత్రి లతో స్వామిని పూజ చేసి ఉంటాం కదా. ఇప్పుడు ఆ పత్రిక జలాల్లో కలపడం ద్వారా పర్యావరణానికి మంచి జరుగుతుంది. అలాగే ఈ నిమజ్జనం ద్వారా మనం గుర్తించాల్సిన విషయం ఇంకోటి ఏమిటంటే, మనలో వున్న చెడు గుణాలు నీటిలో కలిపి, మంచి లక్షణాలు అలవాటు చేసుకోవాలి." చివరి మాటగా చెప్పి, "జై గణేశ, జై గణేశ" అంటూ నీళ్లలో స్వామి వారి విగ్రహం ను నిమజ్జనం చేశారు.

పిల్లలు అందరూ ఎంతో సంతోషించారు. వినాయక చవితి వాళ్లలో సత్ప్రవర్తన వైపుకు బాటలు వేసింది. వినాయక చవితి ఇలా కూడా చేయ వచ్చా అన్న ఆలోచన వాళ్లలో కలిగింది.

రోజులు గడుస్తున్నాయి, వినాయక నవరాత్రులు ముగిసి, నిమజ్జనం కూడా ముగిసింది.

తర్వాత రోజు ఒక వార్త విని విశ్వం మాష్టారు దిగ్భ్రాంతికి గురయ్యారు. భద్రాచలం తండ్రి ఎవరితో గొడవ పడుతూ, నిమజ్జనం సమయంలో తొక్కిసలాటలో గాయాలు పాలయ్యాడన్న వార్త మాష్టారు కు తెలిసింది. మాష్టారు గుండె తరుక్కుపోయింది.

మాష్టారికి ముఖ్యమైన పని వుండడం తో భద్రాచలం దగ్గరకు వెళ్లడానికి వీలు కాలేదు.

మరుసటి రోజు కంగారుగా భద్రాచలం దగ్గరకు చేరుకున్నారు. మాష్టారిని చూసి భద్రాచలం పరిగెత్తుకుంటూ వచ్చి, భోరుమని విలపించాడు.

"మాష్టారు!, భక్తి శ్రద్ధలతో వినాయక స్వామిని వేడుకుంటే ఎటువంటి ప్రమాదాలు లేకుండా చూస్తారని చెప్పారు కదా. మరి నాన్నకు ఎందుకు ఇలా జరిగింది?." వెక్కి వెక్కి ఏడుస్తూ తన తండ్రి దుస్థితి వివరించాడు భద్రాచలం.

భద్రాచలం మాటలకు మౌనం దాల్చారు మాష్టారు, కాసేపటి తర్వాత , "భద్ర!, మీ నాన్న రోజువారీ కూలీ, కష్టపడి పని చేస్తే గాని ఇల్లు గడవదు. అలాంటి అతనికి ఇలా కావడం చాలా బాధాకరం. పైగా ఒక చెయ్యి

ఫ్రాక్చర్ అయ్యింది. అయితే, స్వామి అనుగ్రహం తోనే మీ నాన్న ప్రాణాలతో బయట పడ్డారు. జరిగినదానికి బాధ్యుడు మీ నాన్న. అలాంటి పవిత్ర కార్యక్రమంలో మద్యం సేవించడం ఎంత వరకు సమంజసం. ఇంతకు ముందు నేను ఎన్నో సార్లు మీ నాన్నకు చెప్పాను మందు మానేయమని. కానీ వినిపించుకోలేదు. దేవుడు ప్రతిక్షణం మనకు హిత బోధ చేస్తుంటాడు. అది కూడా నేరుగా కాదు, ఎవరి ద్వారానో మనకు సలహా ఇవ్వడం, సాయం చేయడం చేస్తుంటాడు. మనమే గ్రహించి జాగ్రత్తగా మసలుకోవాలి. " అని హిత బోధ చేసి భద్రాచలం ను ఓదార్చారు.

భద్రాచలం మనసులో ఆ మాటలు చిర స్థాయిగా నాటుకు పోయాయి. తర్వాత కూడా భద్రాచలం కు తోడుగా ఉండి, ప్రతి విషయంలో సలహా ఇస్తూ భద్రాచలంకు మార్గదర్శనం చేశారు.

పెద్దగా శబ్దం వినిపించడం తో తన ఆలోచనలు నుండి బయటకు వచ్చాడు భద్ర. ఆశ్చర్యం కలిగేలా, ఎప్పటి నుండో తనలో నిక్షిప్తం అయిన ఆలోచనకు ఊపిరి పోసేలా తన ఎదురుగా దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన దేశ భక్తుల వేషాలుతో, చిన్న పిల్లలు శాస్త్రీయ నృత్య వస్త్రాలతో, దేవతా మూర్తుల వేషాలతో , భక్తి గీతాలతో సాగుతుంది ఒక ఊరేగింపు. ముందు వాళ్ళు నడుస్తున్నారు. వెనుక వాహనంలో భూమాత సారాన్ని నింపుకొని, ఎటువంటి రంగులు లేకుండా దేదీప్యమానంగా వెలిగిపోతున్న మట్టి గణపతి ఆశీర్వదిస్తూ వున్నాడు. అవన్నీ చూసి భద్రాచలం మనస్సు ఉప్పొంగి పోయింది. భావి తరాలకు వెలుగు ప్రసరించే చైతన్య రథం లా కనిపిస్తుంది ఆ ఊరేగింపు.

ప్రతి సంవత్సరం ఏదోక ప్రాంతంలో పిల్లల్ని కలిసి వినాయక చవితి గురించి వివరంగా చెప్పి ఇలా జరపాలని చెప్పేవాడు భద్ర. కానీ బలవంతంగా తన ఆలోచనల్ని వాళ్ళ మీద రుద్దాలని అనుకునేవాడు కాదు. తన కర్తవ్యం వాళ్లకు అవగాహన కల్పించడం మాత్రమే. ఇక అనుసరించడం వాళ్ళ ఇష్టం మీద ఆధార పడి వుందని అనుకునే వాడు. ప్రతి సంవత్సరం తనకు నిరాశే మిగిలేది. కానీ ఈ సంవత్సరం తన ప్రయత్నం కు బీజం పడింది.


సంతోషం తో వాళ్ళ వైపు చూస్తూ దగ్గరకు వెళ్లబోయాడు. అనుకోకుండా తన చూపు ఒక దగ్గర ఆగింది. ఆశ్చర్యంతో చూస్తూ ఉండి పోయాడు. మళ్ళీ తేరిపార చూసి, ఒకటి రెండు సార్లు ఆలోచించిన తర్వాత నిర్ధారణకు వచ్చాడు. ఎదురుగా వీల్ చైర్ లో కూర్చొని వున్నారు ఆ వ్యక్తి. పక్కనే కొంత మంది యువకులు అతనికి రక్షణగా వున్నారు. వెళ్తున్న ఆ వాహనం వైపే చూస్తూ వున్నారతను. అతని కళ్ళు వేలవేల వెలుగులతో వెలిగిపోతున్నాయి. 'అవును, మా మాష్టరే, ఈ శుభ సమయంలో నా ఆలోచనకు మొదటి అడుగు పడటం, అది కూడా మాష్టారు చూడటం. మరిచిపోలేని రోజు ఈ రోజు.' చెమర్చిన కళ్లను తుడుచుకుంటూ, మాష్టారు వైపుకు పరుగుతీశాడు అమితమైన ఉత్సాహం తో.

సమాప్తం.

------ శుభం ---

# " అంతర్ముఖం"






శ్రీ యండమూరిగారు రచించిన అంతర్ముఖం

---

ఒక సామాన్యుని జీవితంలో జరిగే అసామాన్యమైన సంఘర్షణ తాలూకు అనంతానంత తత్వ దర్శనం యండమూరి వారి రచన అంతర్ముఖం. "అనుబంధాలు అన్నీ భ్రమలే" అంటూ ఈ రచయిత మనిషిలోని మనిషిని చూపించేరు. ఈ నవల వ్రాసేనాటికి రచయిత వయస్సు ఒక నలభై ఐదేళ్ళ వయసు ఉండవచ్చునేమో. ఆ వయసులోనే ఇంత తత్వజ్ఞానాన్ని అందించారంటే ఆయనలో ఎంతో మేథో మధనం జరిగి ఉంటుంది.

నిజం చెప్పాలంటే ఒక డ్రై సబ్జక్ట్ తీసుకొని కథను నడిపించిన తీరు వైవిధ్య భరితమే. ఈ నవలలో నాయకుని పేరు కూడా చెప్పలేదు. హీరోకి నాయకత్వ లక్షణాలు ఏమీ ఉండవు. దేనికీ స్పందించడు. ఆఖరికి కన్నతల్లి చనిపోయినప్పుడు కూడా ఏ భావావేశానికి లోను కాడు.

ఇతనిది ఒక పెక్యులియర్ క్యారెక్టరు. ఆశావాది కాదు నిరాశావాది కూడా కాదు. నిర్లిప్తతతో కూడిన నిరాసక్తత. లోకంలోని కుళ్ళును, కపటాన్ని చూసి బాధ పడతాడు. వ్యక్తుల ప్రవర్తనలను చూసి విస్తుపోతూ, వాళ్ళ మనో వికారాలకు ఏవగింపు కలిగి 'నిర్లిప్తత' అనే ముసుగు వేసుకుంటాడు.

చనిపోయి స్వర్గానికి వెళ్ళిన హీరోతో దేవుని సంవాదం చిత్రంగా ఉంటుంది. "మనిషికీ మనిషికీ మధ్య నిస్వార్ధమైన బంధం ఉండడానికి వీల్లేదు నాయనా! నువ్వొక మనిషిని ప్రేమిస్తే అది తిరిగి అవతలి వారి దృష్టిలో గుర్తింపబడడం కోసమే. ఒక బిచ్చగాడికి ధర్మం చేయటంలో కూడా పుణ్యమనే స్వార్ధం ఉంటుంది" అన్న దేవుడితో ఏకీభవించని అతడు '... భవబంధాలు గొప్పవి' అంటూ వాదిస్తాడు. భగవంతుడు అతడిని ;చిరంజీవిని చేస్తాడు.

పాడే పై ఉన్న విగతజీవి మళ్ళీ ప్రాణంతో కదలడంతో కథ ప్రారంభమవుతుంది. ప్రాణమైతే ఉంది కానీ చలనం లేని శరీరం. చనిపోయేటప్పుడు ఎలా అచేతనంగా ఉన్నాడో అలాగే అచేతనంగా బ్రతుకుతాడు. ఇక అప్పుడు అతనిలో పరివర్తన

## చదవాల్సిన పుస్తకం

మొదలౌతుంది. మనుషులలో నిండిపోయిన స్వార్థం గురించి. కన్నబిడ్డలే 'తను ఇంకా చనిపోవడం లేదని' మధన పడడం.

నేటి సమాజంలో చావు రాక చావలేక వృద్ధులు పడుతున్న ఆవేదనను. బిడ్డల నిరాదరిస్తే, చరమాంకము ఇంత దైన్యంగా ఉంటుందా అనే భావన ఈ రచనలో ప్రతిబింబిస్తారు రచయిత.

యవ్వన కాలంలో హీరోకి ఎప్పుడూ సంతోషం లేదు. అతని పెదవులపై చిరునవ్వు ఉండదు. ఆ మనసు దేనికీ స్పందించదు. ఇంత నెగెటివ్ థాట్స్ తో రసవిహీనంగా మానవ సంబంధాలపై ఏవగింపు పెంచుకున్న హీరో చివరకు మనిషిలోని (హీరోయిన్) త్యాగాన్ని ప్రేమను నిస్వార్థాన్ని గుర్తించడంతో కథ ముగుస్తుంది. అంటే మనిషిలో నిబిడీకృతమై మంచితనం మానవత్వం ఉంటాయన్న విషయాన్ని ఒప్పుకున్న తీరు వైవిధ్య భరితమే. హీరో చుట్టూ ఉండే మనుషుల భిన్నమనస్థత్వాలు అన్నీ, మనచుట్టూ ఉన్న మనుషులే..! అమాయకుడైన శ్రీనాథ్. భర్తను మోసం చేసే మల్లిక, ఆడవాళ్ళ పొందు కోసం తపనపడే మన్మథరావులు. తమ బలహీనతలను కూడా గొప్పగా కలరింగిచ్చి చెప్పుకొనే పరంధామయ్యలు, తండ్రి మరణం కోసం ఎదురు చూసే కూతురు, కొడుకులు, కోడళ్ళు... (చచ్చి బ్రతికిన మనిషిలో దేవుడి అంశ వచ్చి చేరిందని ప్రచారం చేసి) డబ్బు సంపాదించాలనుకునే జ్యోతిష్కుదు,... రచయిత ఎవ్వరినీ వదిలిపెట్టలేదు. మానసిక రుగ్మతలున్న ప్రతీ వ్యక్తి లోపలి కోణాన్నీ బహిర్గతం చేశారు.

"ఒక దేవదూత ఈగ రూపంలో గాలిలో ఎగురుకుంటూ వచ్చి నా ముక్కుమీద వాలింది. ఇకళ్ళు తప్ప మరేమీ కదల్చలేను. వేల లక్షల సంవత్సరాలు నేనిలాగే అచేతనంగా పడి ఉండాలన్న నా ఆలోచనతో కంటనీరు కారింది. నేనూ. నాగదిలో సాలెపురుగు. నా ముక్కుమీద ఈగ మాత్రం మిగిలేయి".

"ఏకుల సాహెబు వింటినారిని కొట్టగానే ఝుంకారశబ్దంతో దూది ఎలా ఎగురుతుందో అలా నామనసు పెచ్చులు పెచ్చులుగా ఎగిరింది. నా మిత్రుడైన సాలె పురుగుని బల్లి తినేసింది. నామీద విరక్తి పెంచుకుని నా శత్రువైన ఈగ కూడా వెళ్ళిపోయింది. వర్షం నన్ను తడుపుతోంది కనీసం కనురెప్పలు మూయగలిగే శక్తి మిగిల్చి దేవుడు నాకు సాయం చేసేదు లేకపోతే చినుకులు శూలాల్లా నా కళ్ళను పొడిచేవి. నాకంటూ ఎవరూ లేరని ఆ అర్ధరాత్రి అర్థమైంది. వయసులో వృద్ధ శవాన్ని. జ్ఞానంలో శైశవాన్ని"

ఒక అభాగ్యుని దీనావస్థను ఇంత ఎమోషనల్ గా చెప్పడం అందరికీ సాధ్యం కాదు. గుండెల్ని పిండేసే మాటలు ఇవి. ఇది వ్రాయడం ఒక్క యండమూరి వారికే సాధ్యం. రచయిత పాత్రలో పరకాయ ప్రవేశం చేసినట్లు అనిపిస్తుంది.

అర్ధరాత్రి కొడుకులు హాస్పిటల్ లో వదిలేయడం. ఆ జీవచ్ఛవాన్ని డాక్టర్లు గోడవతల పడేయ్యటం, వార్డ్ బోయ్ హీరో చొక్కాని విప్పి అమ్మడం. హీరో శరీరాన్ని చూపించి బిచ్చగాడు అడుక్కోవడం అన్నీ దయనీయమైన సంఘటనలే.

ఒక కుక్క వచ్చి విరిగిన నామోచేతి క్రింద భాగాన్ని నాకుతోంది. ఒక డేగ నా చేతి కండరాన్ని ముక్కుతో పొడిచి మరింత చీల్చింది. మరొక డేగ విరిగిన నా ముక్కుదూలాన్ని తినసాగింది'మరో డేగ నా కంట్లో పొడిచింది.

"ఏ బంధమూ శాశ్వతం కాదనీ. అసలు బంధమన్నదే లేదనీ తెలుసుకున్నాను. నేను ఓడిపోయాను భగవంతుడా! నువ్వే గెల్చావు స్వామీ. నాకీ

యాతన వద్దు నన్ను తీసుకెళ్ళు దేవదేవా" అని మరణం కోసం దేవుణ్ణి ఎలుగెత్తి ప్రార్థించడంతో భౌతికంగా విముక్తి లభిస్తుంది. కానీ అక్కడ స్వర్గంలో ప్రణవి (ఆత్మ) మాటలతో, తన అభిప్రాయం మళ్ళీ మార్చుకుని, "ప్రేమే గొప్పదనీ, తనే గెలిచే"నంటాడు భగవంతుడితో. చివరగా భగవంతునికి "అందరిలో ప్రేమ త్యాగం అభిమానం ఆత్మీయతలను నింపమని తన విన్నపాన్ని నివేదిస్తాడు. చివరగా మనుషులను అంతర్ముఖులను చేసే విలువైన మాటలు.

"ఓ తథాగతా!మేం అల్పులం. మాలాగే మా మనసులు చిన్నవి. వాటిని విశాలం చెయ్యాల్సిన బాధ్యత నీదే. వాటితో ఆడుకోకు. వాటిని సంస్కరించు. నేను కోరే వరం ఇదే. ఎంత ఉదాత్తమైన భావన. నిజంగా దేవుడుంటే, మనకు కనిపిస్తే మనం కోరుకోవలసిన వరాలు ఇవేనేమో.

ఆ మాటలకి "స్థబ్దంగా ఉన్న ప్రకృతి పులకించింది. నదులు కదిలి స్వర్గ ద్వారాలకి ప్రేమ పారాణి పూసాయి. లతలు బంధాలై ఆకుల సందుల్లోంచి గాలి శబ్దాలు వేదాలై. ఆమని కోయిల పాటలు ఆశీర్వాదాలై నన్ను అభిషిక్తుణ్ణి చేశాయి" అంటూ నవల ముగిస్తారు రచయిత. ఎంతటి హృద్యమైన భావుకతను వెదజల్లేరు రచయిత చివరలో. మనిషి జీవితంలో తెలుసుకోదగిన విషయాలను స్పృశించారు. ప్రతీ మనిషీ చదవాల్సిన రచన కనుకనే ఇరవై ఎనిమిది సంవత్సరాలలో ఇరవై ఐదవసారి ముద్రించబడింది



# చూడాల్సిన సినిమాలు ఆణిముత్యాలు





**ఈదర శ్రీవిద్య**

నర్తనశాల సినిమాలో విరాటరాజు కొలువులో ధర్మరాజు ఇద్దరు బిడ్డలదిగొడవలో తీర్పు చాలామందికి గుర్తుండే ఉంటుంది . ఆ కేసు లాంటి కేసు చుట్టూ తిరుగుతుంది 1990 సంక్రాంతి సీజన్లో విడుదలయిన ఈ జడ్జిమెంట్ సినిమా .

అయితే రెండు ఉదంతాలలో తేడా ఏంటంటే నర్తనశాల కథలో బిడ్డ ఒక్కతే . కానీ , ఈ 1990 సినిమాలో క్లైమాక్సులో ఇద్దరు ఒకే పోలికతో ఉండటం , అసలు కన్న తల్లి ఉదారం పెంచిన తల్లికే ఒక బిడ్డను ఇచ్చేందుకు అంగీకరించడంతో సమస్య పరిష్కారం అవుతుంది

రామోజీరావు గారి ఉషాకిరణ్ మూవీస్ బేనర్లో వచ్చిన ఈ సినిమా కథను ఉషాకిరణ్ మూవీస్ వారి కథగా టైటిల్సులో వేసారు . డైలాగులను పరుచూరి బ్రదర్స్ వ్రాసారు . పాటల్ని వేటూరి , సిరివెన్నెల వ్రాయగా బాలసుబ్రమణ్యం , జానకమ్మ , చిత్రలు పాడారు .

సినిమాలో మూడు పడుచు జంటలు , ఒక ప్రౌఢ జంట ఉంటాయి .పడుచు జంటలు శివకృష్ణ , యమున ; సుధాకర్ , ముచ్చెర్ల అరుణ ; వినోద్ కుమార్ , కల్పన . ప్రౌఢ జంట అన్నపూర్ణ , మన్నవ బాలయ్య . అన్నపూర్ణ డాక్టర్ , బాలయ్య మేజిస్ట్రేట్ . వినోద్ కుమార్ ఇనస్పెక్టర్ , కల్పన లాయర్ . ప్రేమించి పెళ్లి చేసుకుంటారు . శివకృష్ణ , యమున గారడీ ఆటగాళ్లు . సుధాకర్ వ్యాపారస్తుడు , ముచ్చెర్ల అరుణ గృహిణి .

కథ టూకీగా ఏంటంటే : సుధాకర్ , అరుణ జంటల బిడ్డ లక్ష్మి తప్పిపోతుంది . వాస్తవానికి రౌడీ చలపతిరావు ఎత్తుకుపోతాడు . మిస్సయిన బిడ్డ కోసం వెతుకుతున్న

సుధాకర్ , అరుణలకు శివకృష్ణ , యమునల వద్ద గారడీ ఫీట్లు చేస్తున్న గౌరి అదే పోలికలతో కనిపిస్తుంది .

ఈ గొడవ కోర్టుకు చేరుతుంది . మలుపులు తిరిగి చివరకు డాక్టర్ సాక్ష్యంతో సమస్య పరిష్కారం అవుతుంది . యమున , అరుణ ఇద్దరూ ఒకేసారి అన్నపూర్ణమ్మ హాస్పిటల్లో ప్రసవిస్తారు . అరుణ బిడ్డను కుక్క ఎత్తుకుపోతుంది . హాస్పిటల్ పరువు పోతుందని యమునకు పుట్టిన ఇద్దరు కవలల్లో ఒకరిని అరుణ పక్కలో పడుకోబెడుతుంది .

అంటే సినిమాలో ఇద్దరు బిడ్డలు ఉన్నారు . సుధాకర్ , అరుణల బిడ్డ దొరకటంతో సమస్య పరిష్కారం ఇంకా సులభం అవుతుంది . యమున ఒక బిడ్డను అరుణకు ఇచ్చేయమని మెజిస్ట్రేట్ గారికి చెప్పి అందరి మెప్పు పొందటంతో సినిమా శుభాంతం అవుతుంది .

కథకు ఆయువుపట్టయిన లక్ష్మి , గౌరిల పాత్రల్ని అప్పుడు బేబీ సుజిత వేసింది . పసివాడి ప్రాణంలో నటించిన బేబీ సుజాత . జంటలన్నీ బాగా నటించాయి . నిర్మలమ్మ , మా గుంటూరు జయలలిత , చలపతిరావు , రాళ్ళపల్లి , మల్లికార్జున రావు , వంకాయల , తదితరులు నటించారు .

సినిమా బాగుంటుంది . చూడతగ్గ సినిమాయే . చూడబుల్ సినిమాగా తీర్చిదిద్దిన ఘనత దర్శకుడు మోహన్ గాంధీదే .

★★★

సామాజిక కథ




# భార్యలూ, బివేర్!

## పి వి వి సత్యన్నారాయణ

“

“మనం అర్జెంటుగా భాబాసం స్థాపించాలి” అన్నాడు భద్రాచలం, స్నేహితుల ఎదుట పచ్చగడ్డిలో చతికిలపడుతూ.

“భాబాసం ఏంటోయ్, చైబాసం లాగ!” అడిగాడు తిరుపతి.

“భాబాసం అంటే – భార్యా బాధితుల సంఘం అన్నమాట!” వివరించాడు భద్రాచలం.

“ఆలోచన బాగానే ఉంది కాని, ఆచరణ రసాభాస ఔతుందేమో!” సందేహం వ్యక్తపరచాడు సింహాచలం.

“అన్నా హజారేలాగ అర్జెంటుగా అంత బ్రిలియంట్ ఐడియా నీకు వచ్చిందంటే... ఇంటరెస్టింగ్ బ్యాక్ గ్రౌండ్ ఏదో ఉండే ఉంటుంది” అన్నాడు శ్రీశైలం మందహాసంతో.

భద్రాచలం, తిరుపతి, సింహాచలం, శ్రీశైలం – నలుగురూ పార్క్ దోస్తులు.

తిరుపతికి అరవై రెండేళ్ళుంటాయి. ఎత్తుగా, దృఢంగా, కోరమీసాలతో, ఫెల్ట్ హ్యాట్ తో, చేతిలో స్టిక్ తో మిలిటరీ మేజర్ లా కనిపిస్తాడు. స్టేట్ సర్వీసు నుంచి రిటైరై నాలుగేళ్ళయింది... భద్రాచలం అతనికంటె రెండేళ్ళు చిన్నవాడు. పొడవూ పొట్టీ కాని ఓ మాదిరి విగ్రహం. దుబ్బు మీసాలు. కేంద్ర ప్రభుత్వోద్యోగం నుంచి ముందు రోజే పదవీ విరమణ చేసాడు... చిరుబొజ్జతో పొట్టిగా ఉండే సింహాచలానికి ముప్పై ఐదేళ్ళుంటాయి... గాలి వీస్తే పడిపోయేలా గెడకర్రలా పొడవుగా సన్నగా ఉండే శ్రీశైలం అతనికంటె నాలుగేళ్ళు చిన్నవాడు... ఇద్దరూ సాఫ్ట్ వేర్ ఇంజనీర్లే.

ఆ నలుగురూ భార్యాబాధితులే కావడం విశేషం! ఆదివారాలు సాయంత్రపు వేళ సంజీవయ్య పార్కులో కలుసుకుంటూంటారు వాళ్ళు. భార్యలు తమను పెట్టే బాధల్ని పంచుకుని ఊరట చెందుతూంటారు. భార్యలను తలచుకుంటూ ధూమ్ ధాములాడతారు. మరీ బాధగా ఉంటే, భార్యల పైన జోకులు వేసుకుని కసి తీర్చుకుంటారు.

“రాత్రి మా ఆవిడ నన్ను పక్కలోకి రానివ్వలేదు” ఫిర్యాదుగా

అన్నాడు భద్రాచలం. అతని వంక కుతూహలంగా చూసాయి మూడు జతల కళ్ళు.

“రిటైరయ్యాక కూడా ఈ పాడుబుద్ధి ఏమిటి? ఇవాళ్టి నుండి నీ పడక నా పక్కలో కాదు... అంటూ తలగడ, దుప్పటి తీసి నేల మీదకు విసిరేసింది” ఏడ్పు స్వరంతో చెప్పాడు భద్రాచలం. “నాకు తెలియక అడుగుతాను, నేను రిటైరైతే కోర్కెలు కూడా నాతోపాటే రిటైరౌతాయా? ఐనా నేను రిటైరయింది ఎప్పుడు? నిన్ననేగా! ఇంతలోనే ముసలాణ్ణి అయిపోయానా?” ఉక్రోషంతో ఉద్వేగంగా అడిగాడు.

“అలా పులిలా మా మీద గాండ్రించకపోతే, మీ ఆవిణ్ణే దులిపేయకపోయారా?” అన్నాడు శ్రీశైలం.

“అమ్మో! ఎదురు చెప్పడమే? దిండుతో నా బెండు తీయదూ?” భయంగా అన్నాడు భద్రాచలం.

“రిటైరయింది సర్వీసు లోంచి కాని, శృంగారం లోంచి కాదుగా!” ఆశ్చర్యం వెలిబుచ్చాడు సింహాచలం.

“మా ఆవిడే నయం. మూడొచ్చినపుడల్లా నాలుగెక్కమంటుంది” అన్నాడు తిరుపతి.

“నాలుగేమిటీ!?” నోళ్ళు వెళ్ళబెట్టారంతా.

“అదేనయ్యా, నాలుక్కాళ్ళ మంచం!” నవ్వేసాడు తిరుపతి. అతనితో శ్రుతి కలిపారంతా.

“కాకపోతే, నేను రిటైరయ్యాక పనిమనిషిని మానిపించేసింది మా ఆవిడ, ఇక రోజంతా ఖాళీయేగా నువ్వు అంటూ” అన్నాడు మళ్ళీ.

“రోజూ ఆఫీసు నుండి రాగానే అంట్లు తోమాలి నేను. సెలవు రోజుల్లో బట్టలు ఉతకాలి” వాపోయాడు శ్రీశైలం. “ఏమన్నా అంటే, లక్షలు పోసి నిన్ను కొనుక్కున్నది ఎందుకంటావ్, అంటూ విరుచుకుపడుతుంది. సంసారంలో సౌకర్యానికి మిక్సీ, గ్రయిండర్, వాషింగ్ మెషీన్ వగైరాలు కొనుక్కున్నట్టే...సుఖ జీవితానికి మొగుణ్ణి కూడా కొనుక్కుందట!”

“మా ఆవిడైతే చెప్పనవసరమే లేదు. శోభనం నాడే మా ఇద్దరి బాధ్యతలూ నిర్ణయించేసింది. పిల్లల్ని కనడం తన వంతు, ఇంటెడు చాకిరీ చేయడం నా వంతూనట!” తన గోడు వెళ్ళబోసుకున్నాడు సింహాచలం. “అదేమిటే అంటే, కట్నం పుచ్చుకున్న మొగుడు కూలోడితో సమానమంటుంది”.

రాను రాను భార్యలు తమ బ్రతుకుల్ని చిత్రిక పడుతూంటే భరించలేక, ఏదో ఒకటి చేయాలని నిర్ణయించుకున్నారు ఆ మిత్రులు. అలా ప్రతిసారీ నిర్ణయించుకుంటూనే ఉన్నారు. అమలులో పెట్టడం మాత్రమే చేతకావడంలేదు... బైట పడడంలేదు కాని, తమబోటి అభాగ్యులు లోకంలో చాలామందే ఉంటారనిపించింది. తెగించి, ఓ శుభముహూర్తాన 'భార్యా బాధితుల సంఘం' ఆరంభించారు. ఇంటర్నెట్ లో 'హరాస్డ్ హజ్బెండ్స్ అసోషియేషన్' పేరిట ఓ వెబ్ సైట్ కూడా సృష్టించారు.

వారం తిరక్కుండానే దేశం నలుమూలల నుండీ విశేష స్పందన లభించింది. భార్యా బాధితులు వేల సంఖ్యలో నమోదు చేసుకున్నారు. అంతా తమ తమ అనుభవాలను, పెళ్ళాల చేతుల్లో పడుతూన్న ఇక్కట్లను ఎటువంటి భేషజమూ లేకుండా అందరితో పంచుకోసాగారు.

అదంతా చూస్తూంటే ఏనుగు అంబారీ ఎక్కినంత సంబరంగా ఉంది మిత్ర చతుష్టయానికి. భార్యా బాధితులు తామొక్కరే కాదన్న సంతృప్తి, వేల సంఖ్యలో తమకు తోడు ఉన్నారన్న సంతోషమూ కలిగాయి.

తిరుపతి అధ్యక్షుడిగా,

భద్రాచలం ఉపాధ్యక్షుడిగా, సింహాచలం కోశాధికారిగా, శ్రీశైలం కార్యదర్శిగా, మరో ఆరుగురు సాధారణ సభ్యులతో ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పడింది. 'భాబాసం' సభ్యుల కేసులను టేకప్ చేసి, వాటి పరిష్కారాల కోసం దీక్షలు, ధర్నాలు, సత్యాగ్రహాలు చేయడం, ప్రభుత్వంతో చర్చలు జరపడం వగైరా కార్యక్రమాలను చేపట్టడం ఆ కమిటీ యొక్క ప్రధానోద్దేశ్యం. అంతేకాక, సభ్యులకు వెబ్ సైట్ ద్వారా సలహాలివ్వడం కూడా ఆరంభించారు మిత్రులు.

"భాబాసం సభ్యులు చాలమంది గెట్ టుగెదర్ ఏర్పాటుచేయమని కోరుతున్నారు. మన అసోషియేషన్ యొక్క కన్వెన్షన్ ఏర్పాటుచేస్తే బావుంటుందనుకుంటున్నాను" అంటూ ఇ.సి. మీటింగులో ప్రతిపాదించాడు శ్రీశైలం. కమిటీ ఆమోదముద్ర వేసింది. ఆ కన్వెన్షన్ లో ప్రవేశపెట్టేందుకని, సభ్యుల హక్కుల ముసాయిదాను తయారుచేయాలని నిర్ణయింపబడింది.

"ఇది భాబాసం మొదటి సమావేశం కనుక నగరంలోని ప్రముఖ వ్యక్తి నెవరినైనా ముఖ్య అతిథిగా ఆహ్వానిద్దాం" అన్నాడు సింహాచలం.

"రిటైర్డ్ జడ్జ్ కోదండం గారిని ఆహ్వానిద్దాం. ఇటీవలే తన యాభయ్యేళ్ళ వైవాహిక జీవితాన్ని ఘనంగా సెలెబ్రేట్ చేసుకున్నాడు ఆయన. సుఖశాంతుల సంసారానికి మన సభ్యులకు ఆయన ఏవైనా టిప్స్ కూడా ఇవ్వొచ్చును" అన్నాడు శ్రీశైలం.

ఆ ప్రతిపాదనను కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించింది. సమావేశానికి తేది, సమయం, స్థలం నిర్ణయింపబడ్డాయి. డెలిగేట్ ఫీ కూడా నిర్ణయింపబడింది.

విషయం తెలియగానే ఎందరో ఔత్సాహికులు డెలిగేట్స్ గా పేర్లు నమోదు చేసుకోవడం జరిగింది. రెటైర్డ్ జస్టిస్ కోదండం మొదట సంశయించినా, తరువాత ముఖ్య అతిథిగా వారి ఆహ్వానాన్ని అంగీకరించాడు. తమ పెళ్ళాలకు తెలియకూడదని పబ్లిసిటీ ఇవ్వకుండా అంతా నెట్ ద్వారానే సైలెంట్ గా ఏర్పాట్లు చేసారు మిత్రులు.

★

రాత్రి ఏడు గంటలకు క్లోజ్డ్ డోర్స్ లో ప్రారంభమయింది 'భాబాసం' సమావేశం. వివిధ ప్రాంతాల నుండి ఐదు వందల మంది డెలిగేట్స్ హాజరుకావడం ఆశ్చర్యము, ఆనందమూ కలిగించాయి నిర్వాహకులకు. అది ఫస్ట్ కన్వెన్షన్ కనుక ఓ అప్-కమింగ్ హీరోయిన్ చేత ప్రారంభోత్సవం చేయించారు, గ్లామరస్ గా ఉంటుందని.

వేదికను ముఖ్య అతిథి రిటైర్డ్ జస్టిస్ కోదండంతో పాటు ఎగ్జెక్యూటివ్ కమిటీ సభ్యులంతా అలంకరించారు. సినీతారను సగౌరవంగా సాగనంపాక, ప్రొసీడింగ్స్ ఆరంభమయ్యాయి.

మొదట 'భాబాసం' ఉపాధ్యక్షుడు భద్రాచలం డెలిగేట్స్ కు స్వాగతం పలికితే... కార్యదర్శి శ్రీశైలం 'భాబాసం' ఆవిర్భావం వెనుకనున్న స్థితిగతులను, ఆశయాలను, చేబట్టబోతూన్న కార్యక్రమాలనూ వివరించాడు.

జస్టిస్ కోదండం ఆ సమావేశానికి తనను ముఖ్య అతిథిగా ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ, మొదటినుండీ భార్యను చెప్పుచేతలలో ఉంచుకున్న తాను నిజానికి ఆ గుంపులో ఇమడనంటూ చమత్కరించాడు. దేశంలో అంతమంది భార్యా బాధితులు ఉన్నట్టు తనకు తెలియదంటూ, వారిపట్ల తన సానుభూతిని వ్యక్తం చేసాడు. అనంతరం 'భార్యల్ని అదుపులో ఉంచుకోవడం ఎలా?' అన్న అంశం పైన 'కీ నోట్' అడ్రెస్ ఇచ్చాడు.

కథ

ఆ తరువాత ఎగ్జెక్యూటివ్ కమిటీ తయారుచేసిన హక్కుల డ్రాఫ్ట్ ముసాయిదా చర్చకు వచ్చింది. అందలి ముఖ్యాంశాలివి –

1. పెళ్ళాలు జడుసుకునేటట్టు భర్తలంతా అలనాటి శాండల్ వుడ్ డెకాయిట్ వీరప్పన్ స్టైల్ మీసాలను పెంచాలి.

2. పెళ్ళాలను భయపెట్టడం కోసం భర్తలంతా డొక్కు గన్ లను దగ్గర పెట్టుకోవాలి. (నిజం గన్ లైతే, వాటితో పెళ్ళాలే మొగుళ్ళను కాల్చిపడేసే ప్రమాదం ఉంది మరి!)

3. ఇంటి పని, వంట పనీ చేయడాన్ని భర్తలు ధైర్యంగా వ్యతిరేకించాలి.

4. భార్యా బాధితుల అగచాట్లను హై లైట్ చేసేందుకు 'భాబాసం' స్వయంగా 'కావలి కుక్క' అనే మాసపత్రికను ప్రారంభిస్తుంది.

5. భార్యల హరాస్మెంట్ గూర్చి సభ్యుల నుండి ఫిర్యాదులు అందగానే 'భాబాసం' రంగంలోకి దిగుతుంది. అవసరమైతే వారి ఇళ్ళ ముందు డిమాన్ స్ట్రేషన్లు, ధర్నాలు, సత్యాగ్రహాలూ నిర్వహిస్తుంది.

6. నెలకోసారి 'భాబాసం' ఎగ్జెక్యూటివ్ కమిటీ సమావేశమై సభ్యుల సమస్యలను పరిశీలించి పరిష్కార మార్గాలను సూచిస్తుంది.

7. ఏడాదికోసారి 'భాబాసం' కన్వెన్షన్ జరుగుతుంది.

8. ప్రభుత్వం పైన 'భాబాసం' చేయబోయే డిమాండ్స్:

ఎ) 'భాబాసం' కు ప్రభుత్వం గుర్తింపునివ్వాలి.

బి) ప్రభుత్వం 'భర్తల హక్కుల పరిరక్షణ చట్టం' సత్వరం తేవాలి.

సి) రాష్ట్ర శాసనసభలలో, పార్లమెంటులో 'భాబాసం' సభ్యులకు సీట్లు రిజర్వ్ చేయాలి.

డి) 'జన్మభూమి' కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 'భాబాసం' కార్యాలయానికి ఓ భవనం కట్టించి ఇవ్వాలి'.

ఆ ముసాయిదాను, ప్రతిపాదనలను సభ్యులంతా హర్షధ్వానాలతో ఏకగ్రీవంగా ఆమోదించారు.

చివరగా అధ్యక్షుడు తిరుపతి తన ప్రసంగం ఆరంభించాడు– "ప్రియ భార్యాబాధితులారా! అందరూ చెప్పిందే చెప్పకుండా కొత్తగా ఓ రెండు ముక్కలు చెప్పి పక్కకు తప్పుకుంటాను నేను. ఆనక మనమంతా ఈ ఒక్క రాత్రైనా మనశ్శాంతితో కడుపారా డిన్నర్ చేయవచ్చును..." చప్పట్లు చరిచారంతా.

"...మిత్రులారా! మనమంతా ఒకే పడవలోని ప్రయాణీకులం. పడవలో జనం ఎక్కువైతే మునిగిపోయేటట్టే, దేశంలో భార్యా బాధితుల సంఖ్య పెరిగిపోతే సమాజానికే అరిష్టం..." మళ్ళీ చప్పట్లు.

"...అసలు మనం మన పెళ్ళాలకు ఎందుకు భయపడాలి? భర్తంటే ఎవరు? భరించేవాడు. అంటే, తాళి కట్టిన భార్యను జీవితాంతమూ బాగా చూసుకోవడమన్నమాట. కాని, ఆ అర్థాన్ని వక్రీకరించిన అతితెలివి ఆడవాళ్ళు కొందరు భర్తంటే భార్యలు పెట్టే ఆరళ్ళను భరించేవాడు అని భాష్యం చెప్పుకుని... కట్టుకున్నవాణ్ణి కొట్టడానిక్కూడా వెనకాడడంలేదు..." ఓ క్షణం ఆగి మళ్ళీ అన్నాడు, "మరి, భరించేది మనమైనప్పుడు మనం వాళ్ళకు ఎందుకు భయపడాలి?" మరోమారు హాలంతా చప్పట్లతో మార్మోగిపోయింది.

అదే సమయంలో వేదికపైకి పరుగెత్తుకొచ్చి శ్రీశైలం చెవిలో ఏదో ఊదాడు ఓ వాలంటీరు. అతను లేచి వెళ్ళి తిరుపతి చెవి కొరికాడు.

# కథ

"బ్రేకింగ్ న్యూస్, మై ఫ్రెండ్స్!...భాబాసం సంఘర్షణ ఇప్పుడే మొదలైంది. మన సమావేశం గురించి తెలుసుకున్న- ఇక్కడ హాజరైనవారిలో కొందరి భార్యలు - చేతికందిన ఆయుధాన్ని దొరకబుచ్చుకుని తమ మొగుళ్ళకు బుద్ధి చెప్పడానికని ఇక్కడకు తరలి వస్తున్నట్టు తెలిసింది..." ఎక్సైటింగ్ గా చెప్పాడు తిరుపతి. సభలో కలకలం రేగింది.

"డియర్ ఫ్రెండ్స్! దోంట్ ఫియర్. ఈ క్షణం నుండే మనమంతా ధైర్యం సంతరించుకోవాలి. గుండె నిబ్బరం అబ్బించుకోవాలి. అవే మన వినూత్న ఉద్యమానికి పునాదులు, పెట్టుబడులూను..." వారిని ఉత్తేజపరచడానికి ప్రయత్నించాడు తిరుపతి.

శ్రీశైలం ముందుకు వచ్చి తిరుపతిని పక్కకు త్రోసి మైక్ అందుకున్నాడు - "డియర్ ఫ్రెండ్స్! మన ఈ ప్రయత్నం ఆరంభమేకాని, అంతం కాదు. మన గోల్స్ ను క్రమంగా సాధించుకోవాలి. అంటే సహనం కావాలి. మన నోరూరించే బీరైనా ఒకేసారి గొంతుకలో పోసుకోకుండా, కొద్ది కొద్దిగా త్రాగుతాం కదా! ఇదీ అంతే... తొలి యత్నంలోనే పెళ్ళాలను హెడ్డాన్ ఢీకొనడం అందరికీ సాధ్యం కాకపోవచ్చును... ఆ వచ్చే ఆడంగుల మొగుళ్ళు ఇక్కడ ఎవరో మనకు తెలియదు. వారి భార్యలు ఇంతమందిలో తమపైన పబ్లిగ్గా దాడి చేస్తే వారు అవమానకరంగా ఫీలవవచ్చును. ఆఫ్టరాల్, ఇంట్లో చాటుగా పెళ్ళాం చేత చీపురు దెబ్బలు తినడం వేరు, పదిమందిలో పబ్లిగ్గా తన్నించుకోవడం వేరూ కదా!... అందుకే, రెండు నిముషాలపాటు ఈ హాల్లో లైట్స్ ఆర్పివేయడానికి నిర్ణయింపబడింది. వస్తూన్నది తమ భార్యలేమోనని అనుమానంగా ఉన్న సభ్యులు చీకట్లో చల్లగా బైటకు జారుకోవచ్చును. భార్యల దాడిని తట్టుకోగలమన్న గుండె నిబ్బరం కలవారు మాత్రం ఇక్కడే ఉండొచ్చును..."

చెప్పడం ముగించి ఎవరికో సైగ చేసాడు శ్రీశైలం. తృటిలో ఆ ప్రదేశమంతా అంధకారంతో నిండి పోయింది...

సరిగా రెండు నిముషాల తరువాత మళ్ళీ లైట్లు వెలిగాయి. సభలో సగం కుర్చీలు ఖాళీ అయిపోయాయి!

అది గమనించి నోరు వెళ్ళబెడుతూ వేదిక వైపు చూసిన డబ్బై ఐదేళ్ళ ఆ హాల్ మేనేజర్ పెద్దగా ఉలిక్కిపడ్డాడు.

వేదిక ఖాళీగా ఉంది...!

'ముఖ్య అతిథి' తో సహా ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్సంతా కట్టకట్టుకుని మాయలఫకీరు మంత్రం వేసినట్టు మాయమైపోయారు...!!

'హారి నీ! రొయ్యకూ ఉన్నాయి మీసాలు. ఏం ప్రయోజనం?... వీరప్పన్ లా మీసాలు పెంచడం ముఖ్యం కాదు. కలేజా బలపరచుకోవడం అవసరం! పెద్ద పెద్ద కబుర్లు కాకరకాయలూ చెప్పినోళ్ళే గాయబ్ ఐపోయారు. ఔరా!' అనుకుంటూ విస్తుపోయాడు అతను, చప్పిడి ముక్కు మీద చూపుడువ్రేలు వేసుకుంటూ.

@@@@@

★★★




# ఒకే ఒక తప్పు




## జిరాక్స్ చేసిన తప్పు

1959లో, జిరాక్స్ మొదటి ఆటోమేటిక్ కాపీయర్ అయిన జిరాక్స్ 914ను ప్రవేశపెట్టింది.

ప్రజలు కాపీకి 5 సెంట్లు చెల్లించడానికి ఇష్టపడటం లేదని వారి పరిశోధనలో తేలింది, అయితే జిరాక్స్ 914ను ఎలాగూ ప్రారంభించింది,మిగిలినది ఫోటోకాపియర్ చరిత్ర. జిరాక్స్ తన పరిశోధనను లక్ష్యపెట్టి ఉంటే, ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రకటించిన విధంగా ప్రపంచంలోనే గొప్ప ఫోటోకాపియర్ బ్రాండ్ అమెరికాలో ఇప్పటివరకు మార్కెట్ చేయబడిన అత్యంత విజయవంతమైన ఉత్పత్తిగా మిగిలిపోయేది

1968 నాటికి, అమ్మకాలు $1 బిలియన్లకు చేరుకున్నాయి. రెండవ బ్రాండ్‌ను ప్రారంభించడానికి ఉత్తమ సమయం బ్రాండ్ బలంగా అభివృద్ధి చెందుతున్నప్పుడు. కానీ అప్పుడే జిరాక్స్ నాయకత్వం వ్యతిరేక దిశలో వెళ్ళింది. వారు తమ విజయం సొంతం చేసుకున్నారనే ఆలోచనకు మించి తమ లైన్‌ను విస్తరించారు. పొజిషనింగ్ పితామహుడు జాక్ ట్రౌట్ దీనిని FW-MTF సింద్రోమ్ అని పిలుస్తారు.

జిరాక్స్ బ్రాండ్ వైఫల్యాలు తరచుగా ఈ తప్పులను చేస్తూ వెళ్ళాయి .అపజయాలు తరచుగా జరిగేవి. 1970ల ప్రారంభంలో, జిరాక్స్ సమాచార




# ఒకే ఒక తప్పు

వ్యవస్థలు మరియు డేటా ప్రాసెసింగ్ వ్యాపారంలో అగ్రగామిగా ఎదగాలని నిర్ణయించుకుంది.

1975 నాటికి, మరియు మిలియన్ల డాలర్ల తర్వాత, జిరాక్స్ డేటా సిస్టమ్స్ వెనక బడ్డాయి 1979లో, జిరాక్స్ దాని టెలికాపియర్ ఉత్పత్తుల శ్రేణితో నకిలీ వ్యాపారంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించింది

కొంచెం ఆలస్యంగా మరియు తక్కువ విజయంతో. తరువాత, జిరాక్స్ తన XTEN నెట్‌వర్క్‌తో కంప్యూటర్ కంపెనీగా మారడానికి ప్రయత్నించింది. గొప్ప ప్రణాళిక మరియు ఆర్భాటాలతో కూడా, అది ఒక బిలియన్ డాలర్లను కోల్పోయింది. జిరాక్స్ ఈథర్నెట్‌తో ఆఫీస్ పరికరాల వ్యాపారంలో విస్తరించడానికి ప్రయత్నించింది. ఇది కూడా విఫలమైంది. జిరాక్స్ తన టీమ్ జిరాక్స్ విధానంతో "ఆఫీసులలో నంబర్ 1"గా ఉండటానికి మళ్ళీ ప్రయత్నించింది. అది కూడా విఫలమైంది.

2010కి చేరుకుంటే, వాల్ స్ట్రీట్ జర్నల్ కథనంలో "జిరాక్స్ కార్ప్ రెండు దశాబ్దాలలో అత్యంత ఖరీదైన ప్రకటనల ప్రచారాన్ని ప్రారంభిస్తోంది, ఎందుకంటే చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఉర్సులా బర్న్స్ కంపెనీని కేవలం కాపీయర్ తయారీదారుగా కాకుండా తిరిగి మార్కెట్లో తన స్థానాన్ని సంపాదించాలని చూస్తోంది అని

కొత్త ప్రకటనలు జిరాక్స్ బ్రాండ్ యొక్క పాత అవగాహనలను భంగపరచడం మరియు కొత్త జిరాక్స్‌ను డాక్యుమెంట్ నిర్వహణ మరియు వ్యాపార ప్రక్రియ కోసం ప్రపంచంలోని ప్రముఖ సంస్థగా ఉంచడం లక్ష్యంగా పెట్టుకున్నా adi vijayavఅంతంగా కోన సాగాలా అప్పటి కీ మార్కెట్లో ఎన్నో సంస్థలు ప్రవేశించటం తో జిరాక్స్ పతనం తార స్థాయి కి చేరింది

# జీవన చిత్రాలు



## "ఆటో బామ్మ .."

సమ్ థింగ్ స్పెషల్

'నువ్వు నాకు ఆటో డ్రై వింగ్

నేర్పించాలిరా కన్నా " అని ఆటో డ్రైవర్ కుమారుడిని ఆడిగింది 65 ఏళ్ల మంగళ.

ఈ సరదా ఏమిటి? ఆశ్చ ర్యంగా అడిగాను కుమారుడు

'సరదా కోసం కాదు. ఆటో నడిపి నాలుగు డబ్బులు సంపాదించాలనుకుంటున్నాను" అని చెప్పింది

తల్లి మనసులో ఏముందో ఏమో అని ఏమనుకున్నాడో తెలియదుగానీ తల్లి కోరెనట్లే ఆటో నడవడం నేర్పిం చాడు కుమారుడు.

పదిహేను రోజుల్లో పర్ఫెక్ట్ ఆటోనడవడం నేర్చుకుంది మంగళ

తరువాత ఆటోరిక్షా డ్రైవర్ గా కొత్త ప్రయాణం మొదలుపెట్టింది.

మహారాష్ట్ర సతార జిల్లాలో కూడ్ ఉండాలి రోడ్డులో రోజూ ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు ఆటో నడుపు తుంది. నెలకు అయిదు నుంచి వీరు వేల వరకు సంపాదిస్తుంది. ఇది తక్కువ మొత్తమే కావచ్చు. ఆమెకు మాత్రం కోట్లతో సమానం! ఎందుకంటే ఆ మ్ముల్లో శ్రమ ఫలం ఉంది ఆత్మగౌరవం ఉంది..

.'నేను చాలారోజులు ఇంట్లోనే ఉన్నాడు. దీని వల్ల ఎవరికీ ఉపయోగం లేదు అనిపించింది. ఏదో ఒక పని చేయాలనుకున్నాను. కొడుకు ప్రోత్సాహంతో ఆటో నడవడం నేర్చుకున్నాను. ఇంటి ఖర్చు లకు, నా వైద్య అవసరాలకు నేను సంపాదించిన డబ్బు ఉపయోగపడుతుంది. డ్రైవింగ్ అంటే నాకు రాబట్టి ఎలాంటి భయం ఉండదు. ఇతర డ్రైవర్లు నన్ను గౌరవంగా చూస్తారు. ముందు అమ్మను వెళ్లన్వండి అంటారు" అని ఆనందంగా చెబుతోంది 65 సంవత్సరాల మంగళ




# ఏజెంట్ 007

## ఏకలింగం

**ఏప్రిల్ సంచిక నుండి .......**

## వ్యక్తి నుంచి ..వ్యవస్థగా



# ప్రతాప్ చంద్రారెడ్డి

అపోలో హాస్పిటల్స్ గ్రూప్ వ్యవస్థాపక–ఛైర్మన్ అయిన డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి, ఆధునిక భారతీయ ఆరోగ్య సంరక్షణ యొక్క దార్శనిక రూపశిల్పి. ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణను లక్షలాది మందికి ఆర్థికంగా మరియు భౌగోళికంగా అందుబాటులోకి తీసుకురావడానికి తన జీవితాన్ని అంకితం చేసిన కరుణామయ మానవతావాదిగా ఆయనను ఉత్తమంగా అభివర్ణిస్తారు.

పద్మవిభూషణ ప్రతాప్ చంద్రారెడ్డి 1933సంవత్సరం ఫిబ్రవరి 5వ తేదీన చిత్తూరు జిల్లాలోని అరగొండ గ్రామం లో జన్మించారు ప్రపంచం లో అత్యుత్తమ హృదయరోగ నిపుణి గా పేరొంది మాతృ భూమి ఋణం తీర్చుకోవాలని భారత దేశం లో ప్రపంచ శ్రేణి వైద్య సదుపాయాలను అపోలో హాస్పిటల్ నందు ఏర్పరచి ఆత్యున్నత వైద్య సేవా సదుపాయం కలిపించే లింక్ హాస్పిటల్స్ భారతదేశ ముఖ్యపట్టణాలలో నిరంతరం రోగులకు తక్కువ వ్యయం తొ ఆరోగ్య సదుపాయాలను కలిపించారు వీరి సేవలను గుర్తించిన కేంద్రప్రభుత్వం 1991 లో దేశం లోని ఆత్యున్నత సేవా అవార్డ్స పద్మభూషన్ అవార్డు తొ భారత రాష్ట్రపతి సత్కరించారు  2010వసంవత్సరం దేశం ఆత్యున్నత రెండవ అవార్డు అయిన పద్మ విభూషణ సత్కరం చేసారు వైద్యరంగం లో సేవలు కొనసాగిస్తున్న అపోలో హాస్పిటల్ కు వివిధ దేశాలనుంచి విదేశీయులు రోగ చికిత్సకు రావటం స్వస్థత నొంది వారిదేశాలకు వెళ్ళటం భారతీయులు గా మనం గర్వించదగ్గ విషయం.


డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి, అపోలో హాస్పిటల్స్ గ్రూప్ వ్యవస్థాపక–ఛైర్మన్, ఆధునిక భారతీయ ఆరోగ్య సంరక్షణ యొక్క దూరదృష్టి గల రూపశిల్పి. మిలియన్ల మంది ఆర్థిక భౌగోళిక పరిధిలో ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణను తీసుకురావడానికి తన జీవితాన్ని అంకితం చేసిన దయగల మానవతావాది.1983లో, డాక్టర్ రెడ్డి అపోలో హాస్పిటల్స్‌ని స్థాపించడం ద్వారా అసాధారణమైన ప్రయాణాన్ని ప్రారంభించారు, ఇది భారతదేశంలో ఆరోగ్య సంరక్షణలో విప్లవాత్మక మార్పులు చేయడమే కాకుండా భారతదేశంలోని ప్రైవేట్ హెల్త్‌కేర్ పరిశ్రమకు మార్గదర్శకంగా నిలిచింది. అపోలో కేర్ మోడల్ చాలా మందికి స్ఫూర్తినిచ్చింది మరియు ప్రస్తుతం, 300కి పైగా ఇతర పెద్ద, అధిక–నాణ్యత గల ఆసుపత్రులు భారతదేశంలో సంరక్షణ నాణ్యతను పెంచాయి,

ఈ రోజు వరకు, తన వయస్సు ఎంత ఉన్నా, ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే తన దార్శనికతను సాకారం చేసుకోవడానికి డాక్టర్ రెడ్డి ప్రతిరోజూ 20 గంటలకు పైగా అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు. సామాజిక బాధ్యత యొక్క లోతైన భావనతో, డాక్టర్ రెడ్డి దార్శనికత పట్టణ కేంద్రాల సరిహద్దులను దాటి విస్తరించింది. భారతదేశంలో టెలిమెడిసిన్ సాధించిన అద్భుతమైన విజయం

# వ్యక్తి నుంచి ..వ్యవస్థగా

ద్వారా వివరించబడినట్లుగా, దేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా అధిక–నాణ్యత వైద్య సంరక్షణను అందించడానికి ఆయన సాంకేతికతను ఉపయోగించుకున్నారు. అన్నింటికంటే మించి, గతంలో ఎవరూ లేని ప్రపంచవ్యాప్తంగా 150 కి పైగా దేశాలలో రోగులకు డాక్టర్ రెడ్డి ఆశను అందించారు. తన కాలానికి చాలా ముందున్న ఆలోచనాపరుడు, 70వ దశకం మధ్యలో, డాక్టర్ రెడ్డి భారతదేశంలో మాస్టర్ హెల్త్ చెక్‌ను ప్రవేశపెట్టారు మరియు నివారణ ఆరోగ్య సంరక్షణను ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు. అపోలో హాస్పిటల్స్ గ్రూప్ ఈ రోజు వరకు 30 మిలియన్లకు పైగా ఆరోగ్య తనిఖీలను నిర్వహించింది . గుండె ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి భారతీయులను ప్రోత్సహించిన బిలియన్ హార్ట్స్ బీటింగ్ ఫౌండేషన్‌కు అతని నాయకత్వంలో వ్యాధితో పోరాడడంలో అతని నిబద్ధత స్పష్టంగా కనిపిస్తుంది. అంకితభావం కలిగిన పరోపకారి అయిన డాక్టర్ రెడ్డి అడ్డంకులను అధిగమించడంలో సహాయపడే సామాజిక కార్యక్రమాలను ప్రవేశపెట్టారు . భారతదేశంలో విస్తృతంగా వ్యాపించిన పుట్టుకతో వచ్చే గుండె జబ్బుల సమస్యను పరిష్కరిస్తున్న సేవ్ ఎ చైల్డ్స్ హార్ట్ ఇనిషియేటివ్ ఒక ముఖ్యమైన ఉదాహరణ.










## వ్యక్తిత వికాసం

# యువత తెలుసుకో
# నిన్ను నువ్వు మలుచుకో



## బానిసలా బ్రతకకండి ..

ప్రపంచం మీ గురించి చెప్పేది మీరు గుడ్డిగా అంగీకరించినప్పుడు, మీరు దానికి అధికారం అప్పగిస్తారు. మీరు ప్రపంచాన్ని మీ న్యాయమూర్తిగా మరియు మీ యజమానిగా చేసుకుంటారు.

మన జాతి ఎలా అభివృద్ధి చెందిందో, మనం ఎలా జన్మించామో, మన గురించి మనకు ప్రత్యక్ష దృష్టి లేదు. మనం మనల్ని మనం అంతర్గతంగా చూడలేము. కాబట్టి మనం ఇతరులపై ఆధారపడతాము.

మనం వారి కళ్ళ ద్వారా మనల్ని మనం చూసుకుంటాము. మరియు మనం అలా చేసిన క్షణం, మనం బానిసలుగా మారతాము. మన ఉనికి యొక్క భావం ఇప్పుడు వారిపై ఆధారపడి ఉంటుంది.

భయంకరమైనదా? అవును. కానీ నిజం.

ఆధారపడటం ఉన్న చోట, భయం ఉండాలి.

మనం ఇతరులకు ఎందుకు భయపడుతున్నామో ఇప్పటికీ ఒక రహస్యంగా ఉందా? ఇది వ్యక్తిగత లోపం కాదు. ఇది మానసిక ఆధారపడటం యొక్క సార్వత్రిక పరిణామం.

మీరు భయం లేకుండా జీవించాలనుకుంటే, మీరు మీ ఆధారపడటాలను పరిశోధించాలి.

అడగండి: నేను నా విలువ భావాన్ని ఎక్కడ అవుట్సోర్స్ చేసాను?

సహకారం అందంగా ఉంది. సహకారం అవసరం. కానీ అస్తిత్వ ఆధారపడటం బంధం. ముడి పదార్థాలు అవసరమయ్యే వ్యాపారానికి సహజం. కానీ విలువైనదిగా భావించడానికి మనస్సుకు ఆమోదం అవసరం? అది అనారోగ్యం.

శరీరం సమాజంలో భాగం కావచ్చు. మీరు ప్రజల మధ్య జీవించవచ్చు, వారితో కలిసి పనిచేయవచ్చు, వారితో మాట్లాడవచ్చు. కానీ మీరు అంతర్గతంగా స్వేచ్ఛగా ఉన్నప్పుడు ఇవన్నీ చేయగలరా?

ఎందుకు చేయకూడదు?

మీ సార్వభౌమత్వాన్ని త్యాగం చేస్తూ బంధుత్వం ఎందుకు రావాలి?

ప్రేమ భయంతో ఎందుకు కలిసి రావాలి?

ఇతరులలో ఉండటం సాధ్యమే, అయినప్పటికీ వారికి చెందినది కాదు. వినడం సాధ్యమే, అయినప్పటికీ ఊగిసలాడకూడదు. వినయంతో అభిప్రాయాన్ని కోరడం సాధ్యమే, అయినప్పటికీ కాదు

★★★★

## మీ పిల్లల అల్లరి మాటలు మాకు పంపండి

-ప్రచురిస్తాము

చిన్నతనంలో అందరం అల్లరి చేసిన వాళ్ళమే .తెలిసి తెలియని వయసులో అర్థం పర్థం లేని ఎన్నో అల్లరి పనులు చేస్తూ ఉంటాము, వాటిని ఒకసారి గుర్తుచేసుకుంటే మనకే నవ్వు వస్తు ఉంటుంది . అలాగే మన ఇంట్లో చిన్నపిల్లలు కూడా తెలిసి తెలియని మాటలు మాట్లాడుతూ అందరిని నవ్విస్తూ ఉంటారు .ఇటువంటి సంఘటనలు మీ ఇంట్లో జరిగితే, అవి ఇంకా మీకు గుర్తుండి ఉంటె , కాగితం మీద రాసి మాకు పంపండి ప్రచురిస్తాము. అందరం కలసి హాయిగా నవ్వుకుందాము . మీ పిల్లల ఫోటోలు పంపటం మాత్రం మరిచిపోవద్దు .ఉత్తమైన వాటికి బహుమతి కుడా ఉంటుంది .

పంపాల్సిన మెయిల్ అడ్రస్ :

sumathibalapatrika@gmail.com



# ఊడలమర్రి ఉపన్యాసాలు

## లడ్డు మహిమ !



పట్టు వదలని విక) మార్కుడు ఎప్పటిలాగే మరి) చెట్టు పై నుంచి భేతాళ్ళుడిన దించి భుజం మీద వేసుకుని, శ్మశానం గుండా నడవ సాగాడు

తమ నాయకుడు భేతాళుడిని విక్రమార్కుడు తీసుకు వెళ్ళటం చూసిన పిల్ల దెయాలన్నీ సమాధుల్లో నుంచి బయట కొచ్చి విక్ర మార్కుడి దారికి అడ్డంగా నిలబడ్డాయి.

ఆ పిల్ల దెయ్యాలను చూడంగానే విక్రమార్కుడికి ఎక్కడి లేని కోపం ముంచుకొచ్చింది.

భేతాలా ..ఇన్ని పిల్ల దెయ్యాలని ఎక్కడ నుంచి పోగేసావ్ “అన్నాడు కోపంగా

“ ఏమో విక్రమార్కా నాకే అర్థం కావట్లేదు. ఇన్ని పిల్లదెయాలు ఎక్కడ నుంచి వచ్చాయో . “అంటూ భేతాళుడు కూడా ఆశ్చ ర్య పోయాడు

‘అసలు వీళ్ళందరూ ఈ స్మశానం తాలుకా నేనా లేక పక్క స్మ శానం నుండి వలస వచ్చారా?’ అంటూ అనుమానం వెలిబుచ్చాడు విక్రమార్కుడు.

“అదేం అనుమానం విక్రమార్కా మీ మనుషులు చొర బడినట్టు , మా దెయ్యాలు వేరే వాళ్ళ స్మశానాలలో చొరబడవు “ అన్నడు భేతాళుడు కాస్త కోపంగా

## bhethaala

"అందుకేగా దొంగతనంగా చొరబడినవాళ్ళను ఓటర్ల లిస్టులో నుంచి తీసేస్తూన్నాము " జవాబిచ్చాడు విక్ర మార్కుడు

" మీకు లాగా మాకు ఓటర్ల లిస్టులు వుండవు మీ మనుషులు చస్తేనే గదా దెయ్యాలుగ అయ్యేది. అసలు, మనుశులనే పుట్టకుండా చేస్తే మా దెయ్యాల గోల వుండదుగా

"'అవును నిజమే, నువ్వు చెప్పింది అక్షరాల సత్యమే .అందుకే మా రాజ్యం లో జనాభా పెరగకుండా అందరికీ తిరుపతి లడ్డు పంచి పెడుతున్నాము "వివరంగా చెప్పాడు విక్రముడు.

"తిరుపతి లడ్డా... అసలు తిరుపతి లడ్డూ కు, జనాభా పెరుగు దలకు ఏమి సంబంధం" అర్థంకాక అడిగాడు భేతాళుడు

";అదంతా చెప్పాలంటే చాలా సమయం పడుతుంది , అదో పెద్ద కథలే.. !"అంటూ విక్రమార్కుడు " దాట వేయబోయాడు

"పెద్దదో చిన్నదో ఆకథ ఏదో ముందు చెప్పు" అంటూ భతళుడు విక్ర మార్కుడి భుజం దగి పక్కనే ఉన్న ఓ రాయి మీద కూర్చున్నాడు

"ఈ మధ్య మా తిరుపతి లడ్డులో కల్తి జరిగిందని పెద్ద గొడవ జరిగింది . దాని గురించి ప్రతి పక్షాలు, అధికార పక్షాలు ఒకళ్ళనొ ఒకళ్ళు దుమ్ము , ధూళి మట్టి మసానం ఎత్తిపోసుకున్నారు" అంటు అగాడు విక్ర మార్కుడు

"నేను కూడా విన్నాను. తర్వాత ఏమయ్యింది" కుతూహలంగా అడిగాడు భేతాళుడు

" వీళ్ళ గొడవ అలా ఉంటె మరో మహానుభావుడు లడ్డు మీద పరిశోధన చేసాడో ఏమో ?అసలు లడ్డూ లో కల్తి కలిపింది హిందువుల జనాభా తగ్గించటానికి అని తేల్చాడు "విక్రమార్కుడు చెప్పుతూ వుండగానే

" లడ్డు తింటే జనాభా తగ్గుతుందా .అదెలా అర్థం గాక అడిగాడు "భేతాళుడు

'అదే ఆ లడ్డు లో కలిసిన కల్తి రసాయానాల వల్ల పిల్లలు పుట్టించే శక్తి ని కోల్పోతారట " ముగించాడు విక్ర మార్కుడు.


''నిజమా.. అయితే ఆ లడ్డేవో దేశం మొత్తం పంచితే సరి...ఇక కుటుంబ నియంత్రణ ఆపరేషను లేకుండానే జనభాని నియంత్రించ వచ్చు కదా.


"నిజమే నీ సలహా ఏదో బాగుంది .. మా రాజకీయ నాయకులకు చెప్పి చుస్తా.. " అంటూ జవాబిచ్చాడు విక్ర మార్కుడు. ..

"ముందు ఆ పని చూడు " అంటూ భేతాళుడు మళ్ళీ ఊడల మర్రిపైకి ఎగిరి పోయాడు

★★★

# మన "కథా"నాయికలు






## " రవణ "

'వివాహం' చలం రాసిన నాలుగో నవల. ఈ నవల కథానాయకి రవణ. ఆమె తండ్రి రామ్మూర్తి సంస్కరణవాది. అప్పట్లో సంఘ సంస్కరణ, స్త్రీ జనోద్ధరణ అంటే బాలికా విద్య, రజస్వలానంతర వివాహం, వితంతు వివాహాలే. చలం రాసిన ఇతర నవలల మాదిరే ఇందులో కూడా బ్రహ్మ సమాజం, దివ్యజ్ఞాన సమాజం (థియోసఫికల్ సొసైటీ) ల పరోక్ష ప్రస్తావన, ఆయా సమాజాల సంస్కరణోద్యమాలచే ప్రభావితమైన పాత్రలూ వుంటాయి. రామ్మూర్తి కూడా అలాంటి సంస్కరణవాదే. నిజానికి ఈ నవల రామ్మూర్తి చావుతోనే ప్రారంభమవుతుంది. రామ్మూర్తి అన్న వెంకన్న పంతులు బ్రిటీష్ ప్రభుత్వంలో డిప్టీ కలెక్టర్గా పని చేస్తుంటాడు. ఈయన తమ్ముడికి పూర్తి విరుద్ధంగా సనాతనవాది. లోకం దృష్టిలో "సదాచార సంపన్నుడు". ఆయన దృష్టిలో రామ్మూర్తి "ఇంపాసిబుల్ ' వ్యక్తి. రామ్మూర్తి తనేదైనా ఆదర్శ వివాహం చేద్దామంటే తన కుటుంబంలో వితంతువులెవరూ లేరు. అంచేత కూతురు రవణకి రజస్వలానంతర వివాహం సంకల్పించాడు. తమ్ముడి సంస్కరణ వాదం తట్టుకోలేని వెంకన్న పంతులు అతనితో భోజన సంబంధం మానేస్తాడు. ఐతే రామ్మూర్తి హఠాత్తుగా చనిపోవడంతో సంఘ భయంతో అతని దహన సంస్కారాలు చేయించిన అనంతరం మరదలిని, రవణని తనతో తీసుకెళ్లక తప్పలేదతనికి.

పదమూడేళ్ల రవణ చాలా చలాకీ పిల్ల. అందమైనదే కాదు, చాలా తెలివైనది కూడా. వెంకన్న పంతులింట్లో ఇట్టే కలిసిపోతుంది. తండ్రి నుండి విషయ జ్ఞానాన్ని, సాహిత్యాభి రుచిని వంటబట్టించుకుంటుంది. తాను చలం రచనల్ని చదివానని వెంకన్న పంతులుతో చెబుతుంది. ఆ రకంగా చలం రచయితగా తన ప్రస్తావన తీసుకొస్తాడు నవలలో. ఆమె వెంకన్న పంతులు ఇంటి నిర్వహణ బాధ్యత అంతా నెత్తినేసుకుంటుంది. ప్రతిదీ ఒక పద్ధతిలో సర్దడం చేస్తుంది. వెంకన్న పంతులు ఇంట్లో ఆఫీసు గదిని కూడా సౌకర్యవంతంగా అమరుస్తుంది. వెంకన్న పంతులుకి, ఆయన భార్యకి ఆమె అంటే అమితమైన ఇష్టం కలుగుతుంది.

వెంకన్న పంతులుకి భార్య తరపున బంధువైన వెంకట్రావనే జిల్లా జడ్జి రవణ కోసం ఓ సంబంధం తీసుకొస్తాడు. వరుడి పేరు గోపాల్రావు. అతని తల్లి వెంకంట్రావింట్లో వంట చేస్తుంటుంది. రవణని గోపాల్రావుకిచ్చి పెళ్లి చేస్తే అతని చదువు బాధ్యత అంతా వెంకన్న పంతులే స్వీకరించాల్సి వస్తుందని చెబుతాడు వెంకట్రావు. ఆమె వివాహ బాధ్యత తన మీద వున్నందుకు, పెళ్లి ఎలా చేయాలా ఈ 'రిఫారం' పిల్లకి అని గింజుకుంటున్నప్పుడు కట్నం



# మన "కథా"నాయికలు

లేకుండా సంబంధం వస్తున్నందుకు వెంకన్న పంతులు సంతోషించి ఓ గుళ్లో ఆమె వివాహం సింపుల్గా జరిపించేస్తాడు. పేదరికం వల్ల బాల్యం నుండి ఎవరో ఒకరి ఇంట్లో పరాధీనంగా బతకడం అలవాటైన గోపాల్రావులో విపరీతమైన ఆత్మ న్యూనతా భావం వుంటాయి. అతనికి లోకువ పడే తత్వం, దాస్యమూ అలవాటై వుంటాయి. అతని మాటలో, నడకలో నిరంతర యాచకత్వం కనబడుతుంటుంది. ఎంత ప్రయత్నించినా అతనికి 'అల్లుడి దర్జా' అలవడలేదు. దానితో అతనికి ఎవరూ విలువిచ్చే వారు కాదు.

అతన్ని సరుకులు, కూరగాయలు తీసుకొచ్చే పనివాడిగా చూడటం మొదలెడతారు వెంకన్న పంతులు, అతని భార్య. ఇంక గోపాల్రావు తల్లి అప్పమ్మ వంట మనిషిగా, రవణని ఇంటి పని చేసేదానిగా, వెంకన్న పంతులు పిల్లలిద్దరికి చదువు చెప్పడంతో పాటు బైటి పనులు చేసేదానికి గోపాల్రావు అలవాటైపోతారు. వాళ్లనలా వాడేసుకుంటుంటారు వెంకన్నపంతులు దంపతులు. గోపాల్రావు స్కూలు ఫైనల్ పాస్ కాగానే అతన్ని వెంకన్న పంతులు 'ఓవర్సీర్' (అంటే ఇప్పటి పాలిటెక్నిక్ సివిల్ వంటిది కావొచ్చు) పరీక్షకి చెన్నపట్నం పంపిస్తాడు. ఎండాకాలం సెలవులకు గోపాల్రావు చెన్నపట్నం నుండి వచ్చే లోపు రవణ పెద్దమనిషవుతుంది. గోపాల్రావు సెలవులకు వచ్చినపుడు కొంత తన ప్రవర్తన మార్చుకొని దర్జాతనం తెచ్చుకున్నా కూడా గోపాల్రావుకి ఇంట్లో గౌరవం దక్కదు. చివరికి వెంకన్న పంతులు కొడుకులు కూడా అతన్ని వేధిస్తుంటారు. అతని బాధ చూడలేకపోతుంది రవణ. అతని కారణంగా రవణ తమకి దూరమై పోతుందని కోపం వెంకన్నపంతులుది. అవమానాల పాలైన గోపాల్రావు మళ్లీ చదువుకోడానికి వెళ్లిపోతాడు.

వుండు మీద పుట్రలా వెంకన్న పంతులు బావమరిది సుబ్బారావు ఊడిపడతాడు. అతనో కవి. వివాహితుడు. రవణకి తన కవిత్వమంతా వినిపిస్తూ వెంటపడుతుంటాడు. అతని గురించి చలం ఇలా అంటాడు "ఈ కవి కుమారుడికి అంతరాత్మ తక్కువ. సంఘ బంధనాలు అంటవు. స్వేచ్ఛా విహారం వల్ల కలిగే బాధ్యతలను మాత్రం సహించడు. పర స్త్రీ హృదయాన్ని జయించి, శరీరాన్ని అనుభవించి, సంతానాన్ని కటాక్షించే వరకే యితని బాధ్యత." అతని చూపులు రవణని కలవర పెడుతుంటాయి. అతను చేయగలిగే అపాయాలేవీ ఆమెకి తెలియదు. అలాగని ఆమె అతని మాయలో పడదు. కానీ అతను ఆమెని కలవర పెట్టగలుగుతాడు. అతను తిరిగి తమ ఊరికి వెళ్లిపోయే ముందు రోజు రాత్రి వేళ ఆమె పడుకొని వుండగా ఆమె మీద పడతాడు కానీ ఆమె "ఎవరూ?" అనగానే భయంతో పారిపోతాడు.

చదువు మధ్యలో మరోసారి సెలవులకి వచ్చిన గోపాల్రావుకి వేధింపులు మరీ ఎక్కువవుతాయి? వెంకన్న పంతులు పిల్లలిద్దరూ అతన్ని మరీ అవమానిస్తుంటారు. పెద్దలకి చెప్పబోతే పట్టించుకోరు. తిరిగి ఇతన్నే నిందిస్తారు. చివరికి అతని మీద దొంగతనం నేరం కూడా మోపుతారు.

అతని అసహాయత పట్ల రవణ కుమిలిపోతుంది. వెంకన్నపంతులికి చెప్పినా ప్రయోజనం వుండదు. ఆ ఇంట్లో సుబ్బారావులానే వెంకన్నపంతులు కూడా ఆమె పట్ల అనుచితంగా ప్రవర్తిస్తాడు ఒక రాత్రి. ఇంక అక్కడ వుండలేక వెంకట్రావుగారితో కలిసి బందరు వెళ్లిపోతారు గోపాల్రావు, రవణ. బందరు అంతకుముందు రవణ వాళ్ల ఊరే. అక్కడ రవణ పాత నేస్తాలైన పిల్లలు రావడంతో గోపాలం కలవరపడతాడు. ఆమె మగపిల్లలతో చనువుగా వుండటాన్ని భరించలేక పోతాడు. వెంకట్రావుకి ఫిర్యాదు చేసినా ప్రయోజనముండదు. వెంకట్రావు అధునాతన భావాలున్న వ్యక్తి. ఇతని ఫిర్యాదుల్ని పట్టించుకోడు. "చూడు,

# మన "కథా"నాయికలు

రవణ చాలా అమూల్యమైన పిల్ల. జీవితమంతా కూడా నీకు నిక్షేపం వంటిది. స్వతంత్రపు టాలోచనలు గలది. ఉపయోగించుకున్నావా, స్వర్గమనుభవిస్తావు. చెరుపుకున్నావా? నీ అంత దౌర్భాగ్యుడుండడు. రవణ ఏమౌతుందో అని నీకేమీ భయం వద్దు. అవసరం యేమీ లేదు. దాన్ని బంధించావా, చస్తుందో, ఎగిరిపోతుందో జాగ్రత్త!" అని గోపాల్రావుని హెచ్చరిస్తాడాయన.


గోపాల్రావుకి రవణ సౌందర్యం కనబడదు. అతను రవణ తన సొత్తు అనుకుంటాడే కానీ తన సుఖానికి, సంతోషానికి, జీవిత ప్రయాణానికి ఆమె భాగస్వామిగా గుర్తించలేదు. ఎవరితోనూ మాట్లాడవద్దని ఆమెని నిర్బంధపూర్వకంగా హెచ్చరించేందుకు తనకి సమయం ఇవ్వనందుకు అతను ఆమె పట్ల మోటుగా ప్రవర్తిస్తాడు. ఇంతలో వెంకట్రావు కూతురు అరవింద చదువు నుండి సెలవులకు వస్తుంది. ఆమె స్నేహంలో పడి రవణ గోపాల్రావుని పట్టించుకోదు. ఆమె ఆలోచనలు వేరే తీరుగా వుంటాయి. తాను గోపాల్రావుకి చవకగా లోబడకూడదనే సంకల్పం ఆమెది. "మూర్ఖులైన వారు అధికారం చూపి, నలిపి, చంపి, శవాల్ని చేసి స్త్రీలను అవతల పారేస్తారు" అని చలం గోపాల్రావు వంటి వ్యక్తుల గురించి వ్యాఖ్యానిస్తాడు ఈ సందర్భంగా. ఏదో యోగ సమాజం (బహుశా అప్పటిలో ఒక రకంగా కల్ట్ జీవితాలు గడిపే థియొసఫికల్ సొసైటీ అంటే దివ్య జ్ఞాన సమాజంని ఉద్దేశించి చలం రాసుండొచ్చు) కి చెందిన అరవింద స్నేహితుడు వాగ్లీ అనే అతను ఆ ఇంటికి వస్తాడు. అతనికి అనేక మహిమలున్నాయని అరవింద నమ్ముతుంటుంది. అతని బోధనల్లో, స్నేహంలో అరవింద, రవణ గడుపుతుంటారు. ఇంక గోపాల్రావు తట్టుకోలేకపోతాడు. ఆ ముగ్గురితో తాను సన్నిహితం కాలేకపోగా తన సంకుచిత పురుషాధిపత్య అహంకార బుద్ధితో ఆమెని నియంత్రించాలని, అణగతొక్కాలని చూస్తాడు. ఆమెని కొడతాడు. ఇది గమనించిన వాగ్లీ గోపాల్రావుని చితక బాదేస్తాడు.

అతని బారి నుండి రవణ గోపాల్రావుని కాపాడుకుంటుంది. ఆ ఘర్షణలో గోపాల్రావు తెగించి రవణని వదిలేసి వెళ్లడానికి సిద్ధమైతే రవణ అతని పాద దాసిగా వుండిపోతానని హామీ ఇచ్చి, బతిమిలాడి, అతన్ని ఆపుతుంది. వాళ్లిద్దరికీ జిల్లా జడ్జి ఐన వెంకట్రావు వేరు కాపురానికి డబ్బులిచ్చి పంపటంతో నవల ముగుస్తుంది.

★★★

కార్టూన్ పేజి

# నవ్వండి ప్లీజ్



నవ్వటం ఒక యోగం ,


నవ్వలేక పోవటం ఒక రోగం ,


తరువాత మీ ఇష్టం



శ్రీనివాస్ కార్టూన్లు



# వార్తల్లో వ్యక్తి






## మొజ్తబా ఖమేనీ

‘ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా మొజ్తబా ఖమేనీని ఎన్నుకున్నట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా తెలిపింది.

గతవారం అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించారు. ఈ నేపథ్యంలో ఇరాన్ సుప్రీం బాధ్యతలను అలీ ఖమేనీ రెండో కొడుకు, 56 ఏళ్ల మొజ్తబాకు అప్పగిస్తూ ‘అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్’ నిర్ణయం తీసుకుంది.

ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఈ నియామక ప్రక్రియలో 88 మంది సభ్యులతో కూడిన ధార్మిక సంస్థ మొజ్తబాను ఎన్నుకున్నట్టు ప్రభుత్వ మీడియా నివేదించింది.

ఇరాన్ రాజకీయ చరిత్రలో ఒక సుప్రీం లీడర్ తర్వాత ఆయన కుమారుడే ఆ పదవిని చేపట్టడం ఇదే తొలిసారి. 1979 విప్లవం ద్వారా అంతమొందించిన ‘వారసత్వ పాలన’ తిరిగి ఏర్పడకుండా గతంలో అలీ ఖమేనీ తన కుమారుడిని వారసుడిగా తోసిపుచ్చినప్పటికీ, ప్రస్తుతం ఆ పాలన తన మనుగడ కోసం పోరాడుతోంది. దీంతో, ఆయన కుమారుడినే సుప్రీం లీడర్‌గా ఎన్నుకున్నారని బీబీసీ చీఫ్ ఇంటర్నేషనల్ కరస్పాండెంట్ లీస్ డుసెట్ తెలిపారు.

మొజ్తబా ఖమేనీకి ఇరాన్ శక్తిమంతమైన పారామిలిటరీ దళం రివల్యూషనరీ గార్డ్స్‌తో బలమైన సంబంధాలు ఉన్నాయి. బాధ్యతలు చేపట్టిన మొజ్తబా, తన నియామకాన్ని వ్యతిరేకిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు, ఇజ్రాయెల్‌కు ధిక్కార సందేశాన్ని పంపారు.

మరోవైపు, అమెరికా ఆమోదం లేని నాయకత్వం ఎక్కువ కాలం కొనసాగలేదని డోనల్డ్ ట్రంప్ హెచ్చరించారు. తీవ్ర యుద్ధ ఉద్రిక్తతల మధ్య మొజ్తబా ఖమేనీ పదవీ స్వీకారం అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. మోజ్తాబా ఖమేనీ ఎంపిక వివాదానికి దారితీయొచ్చు. రాచరిక వ్యవస్థను కూలగొట్టి 1979లో ఇస్లామిక్ రిపబ్లిక్ అవతరించింది.

సుప్రీం లీడర్ ఎంపిక వంశపారంపర్యంగా కాకుండా మతపరమైన విశ్వాసం, నాయకత్వ సమర్థత ఆధారంగా ఎంపిక చేయాలన్న సైద్ధాంతిక

## వార్తల్లో వ్యక్తి

భావజాలంపై ఆధారపడి ఉంటుంది.

ఇస్లామిక్ రిపబ్లిక్‌ను నడిపించే భవిష్యత్ నాయకుడిపై అలీ ఖమేనీ గతంలో కొన్ని వ్యాఖ్యలు చేశారు.రెండేళ్ల కిందట, ఎక్స్‌పర్ట్స్ ఆఫ్ అసెంబ్లీలోని ఒక సభ్యుడు మాట్లాడుతూ, తదుపరి ఇస్లామిక్ లీడర్ మోజ్తాబా అనే ఆలోచనను ఆయన వ్యతిరేకించారని అన్నారు.

మోజ్తాబా ఖమేనీ ఈశాన్య ఇరాన్‌లోని మషద్ నగరంలో, 1969 సెప్టెంబర్ 8న పుట్టారు. అలీ ఖమేనీ ఆరుగురు సంతానంలో మోజ్తాబా రెండవ సంతానం. తెహ్రాన్‌లోని మతపరమైన 'అలావీ స్కూల్'లో పాఠశాల విద్య అభ్యసించారు.

ఇరాన్ – ఇరాక్ యుద్ధం జరిగే సమయంలో 17 ఏళ్ల వయసులోనే మోజ్తాబా ఆర్మీలో కొంతకాలం పనిచేశారని ఇరాన్ మీడియా చెప్పింది.ఈ యుద్ధంలో పశ్చిమ దేశాలు బహిరంగంగా ఇరాక్‌కు మద్దతు ఇచ్చాయి. అప్పటి నుంచి అమెరికా, పశ్చిమ దేశాలపై ఇరాన్‌కున్న అపనమ్మకం మరింత పెరిగింది.

మోజ్తాబా 1999లో తన మతపరమైన అధ్యయనాలను కొనసాగించేందుకు షియా సిద్ధాంతాల అధ్యయనానికి ప్రధాన కేంద్రమైన, పవిత్ర నగరం ఖోమ్‌కు వెళ్లారు.

అప్పటి వరకు మోజ్తాబా మతపరమైన వస్త్రధారణ పాటించలేదు. ఆయన 30 ఏళ్ల వయసులో చదువుకోవడానికి మదర్సాకు ఎందుకు వెళ్లారో స్పష్టత లేదు. సాధారణంగా, ఈ విద్య చిన్నవయసులోనే ప్రారంభమవుతుంది.

ఇటీవల, కొన్ని మీడియా అవుట్‌లెట్లు, ఇరాన్ అధికారిక కేంద్రాలకు దగ్గరగా ఉండే అధికారులు మోజ్తాబా ఖమేనీని ''అయతొల్లా'' అని పిలవడం మొదలుపెట్టారు.ఈ మార్పును ఆయన మతపరమైన స్థాయిని పెంచి, దేశ అత్యున్నత నాయకత్వానికి విశ్వసనీయ అభ్యర్థిగా చూపించే ప్రయత్నంగా కొంతమంది పరిశీలకులు చూస్తున్నారు. మోజ్తాబా పేరు తొలిసారి 2005 అధ్యక్ష ఎన్నికల సమయంలో చర్చకు వచ్చింది. అప్పుడు, బలమైన నేత మహమూద్ అహ్మదీనేజాద్ అధ్యక్ష పదవిని కైవసం చేసుకున్నారు.

సంస్కరణవాద (రీఫార్మిస్ట్) అభ్యర్థి మెహదీ కరౌబీ.. ఖమేనీపై ఆరోపణలు చేస్తూ రాసిన బహిరంగ లేఖలో ఐఆర్‌జీసీ, బసీజ్ మిలిషియాకు చెందిన కొన్ని గ్రూపుల ద్వారా మోజ్తాబా ఎన్నికల్లో జోక్యం చేసుకున్నారని పేర్కొన్నారు.

అహ్మదీనేజాద్ గెలుపు కోసం ఈ గ్రూప్‌లు మతసంస్థలకు డబ్బులు పంపిణీ చేశాయని ఆరోపించారు.

నాలుగేళ్ల తర్వాత.. మోజ్తాబాపై ఇలాంటి ఆరోపణలే వచ్చాయి.

అహ్మదీనేజాద్ మరోసారి ఎన్నికైన అనంతరం భారీయెత్తున నిరసనలు చెలరేగాయి, దీనినే గ్రీన్ మూమెంట్‌గా వ్యవహరిస్తారు.

ఖమేనీ తర్వాత మోజ్తాబాను ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఎంపిక చేయాలనే ఆలోచనను వ్యతిరేకిస్తూ కొంతమంది నిరసనకారులు నినాదాలు చేశారు.

అప్పటి డిప్యూటీ హోం మంత్రి మొస్తఫా తాజ్జాదే ఈ ఎన్నికల ఫలితాలను ''ఎలక్టోరల్ కూప్'' (ఎన్నికల తిరుగుబాటుగా) వర్ణించారు. ఆ తర్వాత ఆయనకు ఏడేళ్ల జైలు శిక్ష పడింది. మోజ్తాబా వల్లే ఇలా జరిగిందని ఆయన అన్నారు.

2009 ఎన్నికల తర్వాత ఇద్దరు సంస్కరణవాద నాయకులు మీర్ హుసేన్ ముసావీ, మెహదీ కరౌబీలను గృహ నిర్బంధం చేశారు. ఒకవేళ మోజ్తాబా సుప్రీం లీడర్‌గా ఎంపికైతే, తన తండ్రి అనుసరించిన కఠినమైన విధానాలనే కొనసాగిస్తారని చాలామంది విశ్వసిస్తున్నారు.

★★★

## కొత్త సీరియల్

చారిత్రాత్మక సీరియల్



# గడప దీపం

అవధానుల విజయ

సభ మొదలయింది...

మొదటగా ఒక పండు ముసలి అవ్వ తన కర్ర తాటించుకొంటూ సభాభవనం లోకి అడుగు పెట్టింది..

రాణి సైగ అందుకొని ఒక భటుడు ఆమె చెయ్యిపట్టుకొని రాణిగారి దగ్గరకు తీసుకు వచ్చాడు.

పండు ముసలి వారు, వికలాంగుల కోసం ప్రత్యేకించబడిన చిన్న ఆసనంపై ఆమెను కూర్చో పెట్టాడు.

"చెప్పు అవ్వా, ఏమిటి నీ సమస్య?" మృదువుగా అడిగింది రాణి.

"రాణీ వారూ, నాకు ఇద్దరు కొడుకులు, ఆరుగురు కుమార్తెలు...

## చారిత్రాత్మిక సీరియల్

ఇన్ని రోజులూ నేను ఊరి విపణి వీధిలో పూలు అమ్ముకుంటూ నా పొట్ట నేను పోసుకొనే దాన్ని. ఇప్పుడు వయసు పైబడడంతో అస్తమానం కళ్ళు తిరుగుతూ ఆ పని చెయ్యలేక పోతున్నాను.

నా కొడుకులు ఇద్దరూ నన్ను పట్టించుకోవడం మానేశారు" ఒణుకుతున్న గొంతుతో చెప్పింది అవ్వ.

"అవ్వా, ఇంక నుండి నీకు మా రాజ్యంలోని వృద్ధ స్త్రీల ఆశ్రమంలో ఆశ్రయం దొరుకుతుంది.

విజయుడా నువ్వు ఆ ఏర్పాట్లు చూడు. ఇంకా ఈ అవ్వ కొడుకులు ప్రతీ మాసం రాజ్యంలోని సేవాసంస్థలకు, వారి ఆదాయాన్ని బట్టి కొంత సుంకం చెల్లించేటట్టు చూడు. నా రాజ్యంలోని ప్రజలకు బాధ్యత తెలియాలి" గంభీరంగా అంది రుద్రమ.

"ఆజ్ఞ!" అన్నాడు విజయుడనే ఆ ఉద్యోగి.

ఆ తరువాత నలుగురు రైతులు కలిసి సభా మందిరంలోకి వచ్చారు.

"మీరు రైతులా? ఏమిటి మీ సమస్య?"

"రాణీ వారూ , మేము ఇద్దరం కొండూరు వాసులం. వీళ్లు ఇద్దరూ పెద్దపల్లి వాసులు. 0 ఈ సారి మా ఊరిలో అతిగా వర్షాలు పడడం వలన చెరువులు అన్నీ నిండిపోయి నీరు బయటకు వచ్చి పంటకు వస్తున్న పొలాలు అన్నీ మునిగిపోయాయి.

వీళ్ల ఊరిలో అసలు వర్షాలు లేక చెరువులు ఎండిపోయి, నీరు లేక పొలాలు ఎండిపోయాయి.

ఈ విధంగా రెండు ఊర్ల వాళ్ళము నష్టపోయాము."

రుద్రమ దేవి సాలోచనగా తన మంత్రుల వైపు చూసింది.

"ఏమంటారు మంత్రివర్యా? చెరువులు తవ్వించితే ప్రజలకు నీటి కొరత ఉండదని ప్రతి ఊర్లోనూ చెరువులు తవ్వించాము.

లక్నవరం, పాకాల, రామప్ప వంటి పెద్ద జలాశయాలను కూడా నిర్మించాము.

కానీ ఇప్పుడు కొత్త సమస్యలు వస్తున్నాయి. ఇప్పుడు ఈ రెండు ఊర్ల వారికీ పన్నులు రద్దు చేద్దాం. వారి ఊర్లకు ధాన్యం బస్తాలు పంపిద్దాం. కానీ అది తాత్కాలిక పరిష్కారం మాత్రమే. మనకు శాశ్వత పరిష్కారం కావాలి. ఏం చెయ్యవచ్చో ఆలోచించండి"

సభలో నిశబ్దం రాజ్యమేలింది...

కొన్ని నిమిషాల తర్వాత ఒక రాజోద్యోగి చెయ్యెత్తాడు.

"చెప్పు మహీంద్రా, ఏమిటి నీ ఉపాయము?"

"మహా రాణీ, మనము ఒక పని చెయ్యవచ్చు. ప్రతీ ఊరిలోనూ ఉన్న చెరువులను అన్నిటిని కలుపుతూ చిన్నచిన్న కాలువలు తవ్వించుదాం.

అప్పుడు ఒక చెరువు నిండి పోయినప్పుడు అది ఊరిని ముంచేయకుండా అధికమైన నీరు తక్కువ నీరు ఉన్న చెరువులకు చేరుతుంది. ఆ విధముగా అన్ని చెరువులలోనూ నీరు సమానంగా ఉంటుంది."

"శభాష్ మహీంద్రా నీ ఉపాయము. బహు చక్కగా ఉంది. ఈ కాలువలు తవ్వించే బాధ్యత నీకే అప్పగిస్తున్నాను." అంది రాణి మహేంద్రుని వైపు మెచ్చుకోలుగా చూస్తూ.

ఆ రైతులు నలుగురు కూడా నిశ్చింతగా బయటకు నడిచారు.

ఆ తర్వాత కొందరు గ్రామ ప్రజలు సభామందిరంలోకి అడుగు పెట్టారు.

"ఏమిటి మీ సమస్య?"" అడిగింది రాణి.

"రాణీ వారూ, క్రిందటి సారి మా ఊరిలో మసూచి వ్యాపించినప్పుడు తమరు దయతో, అందరికీ మందులూ, తృణ ధాన్యాలూ, పప్పు ధాన్యాలూ పంపారు.

మా ఊరి గౌడ్ ( గ్రామాధికారి) మందులు మాకు సక్రమంగానే

## చారిత్రాత్మిక సీరియల్

అందజేశాడు కానీ ఆహార పదార్థాలు మాకు కొంచం కొంచెమే ఇచ్చి మిగిలినవి తన ఇంటి గిడ్డంగిలో దాచేసుకొన్నాడు.”

వింటున్న రాణి కళ్ళు ఎర్రబడ్డాయి...

“ఎవరు మీ ఊరి గౌడ్?” రౌద్రంగా అడిగింది.

వాళ్ళు పేరు చెప్పారు...

“సురేంద్రా, నువ్వు వీళ్ల ఊరికి వెళ్ళి గౌడ్ దాచేసిన ఆహార పదార్థాలు ఊరివారు అందరికీ సమానంగా అందేటట్లు చూడు. అతనిని గౌడ్ పదవినుండి తొలగిస్తున్నట్లు ఉత్తర్వు ఇయ్యి. ఆ ఊరిలో గౌడ్ పదవికి తగినవారు ఎవరున్నారో కనుక్కొని నాకు సమాచారం ఇయ్యి. ఇవన్నీ రెండు రోజుల్లో జరిగిపోవాలి” సురేంద్ర అన్న ఉద్యోగివైపు తిరిగి అంది రాణి.

“ఆజ్ఞ!” అన్నాడు సురేంద్ర.

ఆ తర్వాత ఒక నడి వయసు స్త్రీ సంభామందిరంలోకి అడుగుపెట్టింది.

“ఏమిటి నీ సమస్య?”

“రాణీ వారూ, కొన్ని మాసముల నుండి నా పెనిమిటి ఇంట్లోకి మరొక స్త్రీని తీసుకొని వచ్చి నన్నూ, నా పిల్లలనూ పట్టించుకోవడం మానేశాడు. మేము ఒక రోజు తిని, ఒకరోజు తినక బతుకు ఈడుస్తున్నాము”

రాణి ఆ స్త్రీ మొహం వైపు పట్టి పట్టి చూసింది..

“నీకు ఎటువంటి న్యాయం కావాలి?” సూటిగా చూస్తూ అడిగింది.

“రాణీ వారూ, మీరు నా భర్తకు మమ్మల్ని బాగా చూసుకోమని ఆజ్ఞ ఇవ్వండి”

“ఇటువంటి కోరిక కోరడానికి నీకు సిగ్గుగా లేదా?” తీక్షణంగా అడిగింది.

బిత్తరపోతూ చూసిందా స్త్రీ.

“మరి మరో మార్గం లేదుకదా రాణీ వారూ” భయంభయంగా అన్నదా స్త్రీ.

“ఎందుకు లేదు? నీకు డబ్బు సంపాదన తెలియదా? నీకు వంట వచ్చా?”

“వచ్చు రాణి వారూ”

“నీకు పూలమాలలు అల్లడం వచ్చా?”

“వచ్చు రాణీ వారూ”

“నీకు బట్టలు కుట్టడం వచ్చా?”

“వచ్చు రాణీ వారూ “

“తోటల దగ్గర కూరలు కొని విపణి వీధిలో అమ్మగలవా?”

“అమ్మగలను రాణీ వారూ “

“మరి నీకు ఇన్ని విద్యలు వచ్చు. అయినా సరే నువ్వు అక్కర్లేదు అనుకున్న మనిషి దగ్గరికే నువ్వు మళ్లా వెళ్ళాలని చూస్తున్నావు. నా రాజ్యంలో స్త్రీలు ఆత్మ విశ్వాసంలేకుండా ఉండడం నేను సహించలేను. రేపటి నుండి నీకు మా వంటింట్లో సహాయకురాలిగా పని దొరుకుతుంది. మీ నివాసం కూడా కోట ఆవరణలోనే. పిల్లలను తీసుకొని వచ్చేయి”

“అలాగే రాణి వారూ “ అంటూ ఆ స్త్రీ రాణి వారి పాదాలపై పడి నమస్కరించింది.

రాణి ఆమె భుజాలు పట్టుకొని మృదువుగా లేపింది. ఆమె వెళ్ళిపోయింది.

ఆ స్త్రీ వెళ్ళాక ఒక ముప్ఫై ఏళ్ళ యువకుడు సభామందిరం లోకి ప్రవేశించాడు.

అతను ఏమీ మాట్లాడకుండా తన చేతిలో చుట్ట చుట్టి ఉన్న పత్రాన్ని రుద్రమకు అందించాడు...

అది చదువుతుండగానే రాణి కనుబొమలు ముడుచుకున్నాయి. కళ్ళు కోపంతో ఎరుపెక్కాయి.

“సరే నువ్వు వెళ్ళు” అంది రాణి.

## చారిత్రాత్మక సీరియల్

ఆ యువకుడు వంగి నమస్కరించి నిశబ్దంగా వెళ్లిపోయాడు.

రాణి ప్రధాన మంత్రిని తనదగ్గరకు పిలిచి చెవిలో రహస్యంగా ఏదో చెప్పింది. అతను తల ఊపి వెళ్ళి తన ఆసనంలో కూర్చున్నాడు.

★★★★★★★

ఓరుగల్లులో ఆ రోజు సాయంత్రం.

ఆకాశం మబ్బులతో నిండిపోయింది.

కోటగోడలపై గాలి వేగంగా వీచింది — అది కేవలం ఋతుమార్పు గాలి కాదు, యుద్ధగాలి.

ఒక వేగవంతుడు గుర్రపు స్వారీతో రాజమహల్ గుమ్మం వద్దకు చేరాడు.

ధూళిలో కప్పబడ్డ అతని గళం వణికింది.

"మహారాణీ! దేవగిరి యాదవ రాజు మహాదేవుడు దండయాత్రకు బయలుదేరాడు.

సరిహద్దు ఊర్లను ముట్టడించాడు!"

ఆ మాట విన్న వెంటనే రుద్రమదేవి కళ్ళు మెరిపించాయి.

అది భయపు మెరుపు కాదు, యోధురాలైన రాణి చూపు.

"అయితే సమయం వచ్చింది," అని గట్టిగా పలికింది.

"సేనాపతి, మంత్రులు వెంటనే అంతరంగిక సభను ఏర్పాటు చేయండి."

రుద్రమ దేవి ఆంతరంగిక సభా ప్రాంగణంలో

వరంగల్ కోటలోని ఆంతరంగిక సభామండపం ఆ రాత్రి దీపాలతో మెరిసిపోయింది.

గోడలపై కత్తులు, కవచాలు వేలాడుతున్నాయి.

మధ్యలో బలమైన రాతి సింహాసనం దానిమీద రాణి రుద్రమదేవి కూర్చుంది.

ఆమె వెనక కాకతీయ చిహ్నం... పులి గోళం, వజ్రం, చక్రం... బలానికి ప్రతీకలు.

మంత్రులు, సేనాధిపతులు ఒకరి తర్వాత ఒకరు ప్రవేశించారు.

సేనాపతి మల్లికార్జునుడు, వ్యూహకర్త సాయనమాత్యుడు, దక్షిణ సరిహద్దు అధికారి గౌతమసేన, మరియు ఆర్థిక మంత్రి మధుకర నాయుడు.

సభలో గంభీర నిశ్శబ్దం నెలకొంది.

దీపాల జ్వాలలు కూడా ఆగిపోయినట్లు కనిపించాయి.

రుద్రమదేవి గళం సింహధ్వనిలా వినిపించింది.

పది రోజుల క్రితం ప్రజా సభ నిర్వహిస్తున్నప్పుడు వేగుల వారి ద్వారా మహాదేవ యాదవుడు మనమీదకు దండయాత్రకు వస్తున్నట్లు కబురు అందింది. అందుకే నేను మన ప్రజలను కాపాడమని ఆ శివుణ్ని ప్రార్థించడానికి హనుమకొండ వెయ్యి స్తంభాల గుడికి వెళ్ళాను.

మహాదేవ యాదవుడు సరిహద్దులు దాటాడనీ ఇప్పుడే తెలిసింది. అది ఇంత త్వరలో జరుగుతుందని నేను ఊహించలేదు. మన ఊర్లను ముట్టడించాడు. మన ప్రజలు భయపడకూడదు. కానీ మన వ్యూహం జాగ్రత్తగా ఉండాలి. ఈ యుద్ధం కేవలం సైనిక పోరాటం కాదు. మన గౌరవం, మన పరిపాలనా ప్రతిష్ఠ మీద దాడి."

సభలోని మంత్రులు కళ్ళు కిందికి వంచారు.

ఎందుకంటే రాణి మాటల్లో ఉన్న కఠిన సత్యం గుండెల్లో దెబ్బతీసింది.

సేనాపతి మల్లికార్జునుడు ముందుకు వచ్చి నమస్కరించాడు.

"మహారాణీ, యాదవ సైన్యం పెద్దది. వారి గుర్రస్వారులు సంఖ్యలో ఎక్కువ. అయినా మనకుంది కోట బలం, ప్రజల విశ్వాసం. మనం మూడు దశల

## చారిత్రాత్మక సీరియల్

వ్యూహం అనుసరించవచ్చు —

సరిహద్దుల్లో చిన్న దళాలు ఏర్పాటు చేసి యాదవ దళాల గమనం ఆలస్యం చేయాలి.

చెరువులు, కాలువల నీటిని నిలిపి వారిని దాహంతో అలసిపోనివ్వాలి.

ప్రధాన దళం ఓరుగల్లులో కట్టుదిట్టంగా సిద్ధంగా ఉంచి వారిని వలలోకి దింపాలి."

రాణి తల ఊపింది.

"మంచి వ్యూహం. యుద్ధం కత్తులతోనే కాదు, సమయంతో గెలుస్తాం."

ఆర్థిక మంత్రి మధుకర నాయుడు మాట్లాడాడు.

"మహారాణీ, యుద్ధానికి ముందు ధాన్యం భద్రపరచాలి. ప్రజల గడపలు ఖాళీగా ఉండకూడదు. ఊరి బజార్లు, చెరువులు రక్షించాలి."

రాణి వెంటనే ఆజ్ఞాపించింది:

"ప్రతి ఊరికి గడపదీపం, ప్రతి చెరువుకు కాపలాదారు. ప్రజల పొయ్యి ఆరిపోతే మన కత్తులు పనికిరావు."

సభలో క్షణమైన మౌనం.

ఆమె మాటల్లో శత్రువులకంటే పెద్ద బలం ఉంది — ప్రజల పట్ల ఆప్యాయత ఉంది...

రుద్రమదేవి కత్తిని సింహాసనం పక్కన ఉంచి గంభీరంగా పలికింది:

"మన రాజ్యం కత్తుల మీద నిలుస్తుంది అనేది అబద్ధం. మన రాజ్యం ప్రజల హృదయాల మీద నిలుస్తుంది.

సేనాపతి, నీ దళాలు సిద్ధం చేయు.

మంత్రులారా, ప్రజల భయాన్ని తొలగించండి.ప్రతి గడప ముందు దీపం వెలిగించమని ఆజ్ఞాపించండి.

ఈ రాత్రి నుంచే ఓరుగల్లులో గడియారాల మోగులు, శంఖధ్వనులు నిండాలి.

మన భయాన్ని కాదు, మన ఉనికిని శత్రువుకు వినిపించాలి."

సభలో జయజయ ధ్వని వినిపించింది:

"జయహో రుద్రమదేవి! జయహో కాకతీయ రాజ్యం!"

ఆ శబ్దం గోడలపై ప్రతిధ్వనించి, కోటపైని ఆకాశంలో కలిసిపోయింది.

దీపాల జ్వాలలు వణికినా, ఆరిపోలేదు.

అవి కూడా రాణి సంకల్పానికి సాక్ష్యాల్లా నిలిచాయి.

ఆ రాత్రి రుద్రమదేవి సింహాసనం ముందు ఒంటరిగా నిలబడి ఆకాశం వైపు చూశింది.

"ఓ శివశక్తి, ఈ యుద్ధం గెలవడానికి నాకవసరమయ్యేది ఆయుధాలు కాదు... నా ప్రజల ధైర్యం. దానిని కాపాడు."

గాలి ఆమె కిరీటాన్ని తాకింది, కోటగోడలపై శంఖం మోగింది.

అదే క్షణం నుండి యుద్ధమంత్రం మ్రోగింది.

అలా రుద్రమదేవి దేవగిరి యాదవుల దండయాత్రను ఎదుర్కొనే ప్రథమ వ్యూహ సభ ప్రారంభమైంది.

ఆమె నిర్ణయాలు కత్తుల్లా స్పష్టంగా, ఆమె మాటలు ధైర్యంలా మెరుస్తూ ఓరుగల్లును ఒక అచంచల కోటగా మార్చాయి.

ఆ రాత్రి నుండి కాకతీయ రాజ్యంలో ప్రతి గడప ముందర ఒక దీపం వెలిగింది..

అది రాణి సంకల్ప జ్వాల.

రుద్రమదేవి సభ ఆ రాత్రి కేవలం యుద్ధ వ్యూహం కాదు, చరిత్రలో ఒక స్త్రీ శక్తి జాగరణ.

యాదవులు ముట్టడించినా, ఓరుగల్ల గడపలు మాత్రం ఆరిపోలేదు.

(ఇంకా ఉంది )

కథ



# కీర్తిశేషుల వారసులు

జొన్నలగడ్డ మార్కండేయులు

రమణయ్యకు,సన్నిదానంకు ఒకేఇంటికప్పుతో పెంకుటిల్లుంది.
ఆపెంకుటిల్లు. ఎవరినుంచి సంక్రమించిందో రాతకోతలున్న కాగితాలు లేవు. ఎప్పటినుంచో రెండు వాటాలుగా ఎవరినివాసం పోర్షను వారిదిగ హక్కు దారులు. కాని అమ్మేధైర్యముచేయలేకపోతున్నారు.

చుట్టరికముగాని, జ్ఞాతిసంబంధము లేని యజమానిత్వము మీద సవాలక్షప్రశ్నలు వేస్తారుమరి. వేరోచోట రమణయ్యకు ఇంకోయిల్లుంది. కానిపెంకుటింట్లో తనపోర్షనులోనే ఉంటున్నాడు.

రమణయ్య పిరికివాడు. ఆధునికంగాకట్టుకున్నయిల్లు పక్కా. పాతిల్లు వివాదంగా చేజారిపోకుండా పెంకుటిల్లు కాపాడుకోవాలిమరి.సన్నిధానాన్ని నమ్మడు. అమ్మేసి కొత్తింటికెళ్ళాలని ఉబలాటముంది

రమణయ్య ఉంటున్నాడు కాబట్టి సన్నిధానము మాత్రం తనపోర్షనుధైర్యంగా హనుమాన్లుకద్దె కిచ్చాడు. ఎందుకంటె రమణయ్యకేకాక సన్నిదానం కు కూడవేరే సొంతిల్లుంది. రమణయ్య అమ్మేయడానికి సిద్ధం అయేదాకా భయంలేదు. కాని పెంకుటిల్లు ఏకయింటిగా ఒకేఇంటికప్పు యిల్లుగానే ఇద్దరూ ఒప్పందానికి వచ్చి తనకు అమ్మెయ్యమని కొంటానని హనుమాన్లుమెలిక.

గ్రామంలోని దస్తావేజుల లేఖరి నాంచారయ్యకు ఆరెండిళ్ళువాటాలఏకకప్పు పెంకుటిల్లు మీద ఆశ ఉంది. పెంకుటిల్లు పడగొట్టేసి మొత్తంఖాలీస్థలంలో ప్లాట్లువిభజించి నాలుగంతస్థులుగా ఓ ఏడెనిమిది ఎపార్టు మెంటులు కట్టేఏరియాఅది. హనుమాన్లుకు సొంతిల్లుగకల అతనిలో ఆలోచన రేకెత్తించింది

ఒక రియలెస్టేటు వ్యాపారి నాంచారయ్యకు బంధువు. బుర్ర ఉపయోగిస్తే తమఇద్దరికీ ఉపయోగ పడేలాచేసుకో



వచ్చని సలహాయిచ్చాడు. రమణయ్య.సన్నిదానం, హనుమాన్లును కాలానుగుణ లౌకిక వ్యవహార ముగ దస్తావేజు రాయడం లేఖరివృత్తిధర్మంలో ఆరితేరిన నాంచారయ్యకు కష్టంకాదు. పాత్రల పరిచయం అవసరం

రమణయ్యది ఆగ్రామంలోసన్నకారు రైతుకన్న ఉన్నతస్థితి. తిరుమలతిరుపతివారి అధ్వర్యంలో నడుస్తున్న వేంకటేశ్వర ఆలయం ఉంది. ఆ ఆలయంలో టి.టి.,డిదేవస్థానము నియమించిన వేదపండితుడు సన్నిధానం. ఇద్దరిదీ ఒకేయింటికప్పుగ జ్ఞాతిచుట్టరికముగాని తగవులుగాని లేవు. ఇంటి అమ్మకముగ ఇరుగుపొరుగు స్నేహబంధంరాజీ అవసర ఒప్పందం తలాడించకతప్పదని నాంచారయ్య గ్రహించాడు..

సన్నిధానం వాటా పెంకుటింటి పోర్షనులో అద్దెకుంటున్న హనుమాన్లు ఆగ్రామంలో జిల్లాపరిషత్ హైస్కూల్లో ఉపాధ్యాయుడు. లెక్కలు బియిడి. నాలుగేళ్ళలో రిటైరైపోతాడు. రమణయ్య,సన్నిదానం ఇల్లు అమ్మేస్తామంటున్న ఏకకప్పు పెంకుటిల్లు కొనేసుకుని పని చేస్తున్న ఊళ్ళోనే స్థిరపడిపోవాలను కుంటున్నాడు.

ఉన్నఊరివాడుకాదు.

రమణయ్యకు సన్నిధానంలకు ఏఒక్కరికీకూడ యజమానిత్వము మీదవారసత్వపు హక్కుగా దానవిక్రయాధికారాధికారాల పత్రాలు సందేహాస్పదము పరిష్కారము లాభించాలని నమ్ముతున్నారు.

కాని నాంచారయ్యదేవాంతకుడు. దస్తావేజుల లేఖరిగ పలుకుబడితో రిజిస్ట్రేషను పాతరికార్డులులో యిల్లు ఎవరిపేరు మీదుందో దస్తావేజునకలు సంపాదించాడు. ఆయింట్లో తనకూ వాటాలభించగల రియలెస్టేటు లౌకిక దస్తావేజులేఖన చాతుర్యమునకు ప్రణాళిక వేసాడు.. గుడిప్రాంగణము సాక్షి.

సన్నిధానం టిటిడి నియమించిన వేదపండితుడు. కాబట్టి గుడిలో అర్చనాది కాలులో పాల్గొనడానికి గుడితెరిచి ఉన్నసమయంలో గుడిలో ఉన్నాడు. ఆరోజున మాత్రం రమణయ్య,హనుమాన్లు, సన్నిదానం ముగ్గురూకూడ గర్భగుడిలో ఉండడం తటస్థించింది. వీరికితోడు ధర్మకర్త కూడా ఆవేళ అప్పుడక్కడ గర్భగుడిలో ఉన్నాడు. ఒకేసారి నలుగురిదీ అర్చన. వారివారి గోత్రనామాలు తెలిసినవేగనక పూజారి అప్రయత్నంగా విగ్రహం ముందు  చదివేసాడు.

పూజచేసిన పువ్వుల నిర్మాల్యాలు ఉన్న పళ్ళెం పుచ్చుకుని వచ్చి శఠగోపం పెట్టి పువ్వులు నిర్మాల్యముగ యిచ్చాడు.“మీరు దేవుడిప్రతినిధి. దేవుడిదీవనలిప్పించిన గోత్రనామాల మంత్రపుష్పం దక్షిణ మీకేచెందాలి. హుండీలో వేయను. తీసుకోండి’’ అంటూ ఖంగుమని మ్రోగేలా రూపాయి బిళ్ళవేసాడు లెక్కల మాష్టారు హనుమాన్లు.

రమణయ్య, సన్నిధానము కూడ నిర్మాల్యంపుచ్చుకుని కళ్ళకద్దుకుని చిల్లరవేసారు. ధర్మకర్త వెయ్యలేదు. పూజారి పళ్ళెంపక్కన పెట్టి ‘బోడి చిల్లరకు పెద్దబడాయి’ అని మనసులో అనుకున్నాడు. చిల్లరతీసి చేత్తోపట్టుకుని” హుండీలో వేస్తేనే దేవుడికి చెందుతాయి’’ అంటూ ధర్మకర్తకేసి నిజాయితీ గల పూజారిని అన్నట్లుగా చూసాడు. గర్భగుడిలో మూలగా ఉన్న హుండీలో వేసేసాడు. పూజారిది తన అధికారంపట్లగల వెటకారం గమనించిన ధర్మకర్తపూజారికేసి గుర్రుగా చూసాడు.

అందరూబయటకు వచ్చారు. గుడిబయట కూర్చుందుకు ఎవరోదాతవేయించిన సిమెంటు బల్ల ఉంది. పూజారితప్పఅందరూ కూర్చున్నారు. పూజారి కూడ బయటకు వచ్చినిలబడ్డాడు.

ధర్మకర్తకు

## కథ

పూజారిదెప్పుడుమాటలు తిప్పి కొట్టాలనిపించింది."హనుమాన్లు గారు! దేవస్థానాద్యోగిగా పూజారిగారు జీతం తీసుకుంటున్నారు. హుండీలో కాక తనకు ప్రత్యేకముగ దక్షిణ ఆశించకూడ దన్నదిసబబు. ఎవరూ గమనించకపోతే బొడ్లో దోపుకునేరకము" మాటల్లో అధికారము,ఉక్రోషము ధ్వనించింది. రమణయ్య, హనుమాన్లు నవ్వారు. పూజారికి ఆవిసురుఅలవాటే! స్పందించలేదు.

"దేవుడిపాదాల వద్దచేరిన పూవుమీద భక్తుడి పేరుండదు. చెవిలో పెట్టుకున్నఈ నిర్మాల్యము మనము సమర్పించిన పువ్వో పత్రమో కాకపోవచ్చు.కాని దేవుడి పాదాల ఆశీస్సుగ శుభముగ మనకు చేరింది. హుండీలోని భక్తుడి ధనరూపకానుకకూడనిర్మాల్యము" ధర్మకర్త ఆవేశపడ్డాడు.

నిర్మాల్యములా ఎవరికి చేర్చి అనుగ్రహించాలో హుండీలో వేయాలన్నది ప్రజాస్వామ్య భగవన్నిర్ణయం. అయినా దైవప్రతినిధిగా పూజారిని భావించి కానుకలివ్వొచ్చు" ధర్మకర్త కాలానుగుణ భుజాలుతడిమించే మందలింపును జీతం తీసుకుంటూ ట్యూషన్లు ఉపాధ్యాయ సంపాదనకు గుమ్మడికాయలదొంగ హనుమాన్లు సమర్ధించాడు.

"కానితిరుపతి వెంకటేశ్వరస్వామివారికి హుండీలోవేసేకానుకలు పరమార్ధమువేరు! కానుకల సంపద వల్లనే దేవస్థానంస్కూళ్ళు, కల్యాణమంటపాలు, సన్నిధానంవంటి వేదపండితులుకు సన్నిధి గుర్తింపు. ఆర్ధిక సహాయం చేసే నిశ్శబ్ద మంత్రపుష్ప హుండీ కానుకలుగ భగవంతుడు భక్తులకు పెన్నిధి. పూజారికికాదు"రమణయ్య ఎందుకో సన్నిధానంకేసివెటకారముగ చూసాడు.

సన్నిధానంకు కోపమొచ్చింది. "లౌకికమువద్దు. భగవంతుని సేవకు అదృష్టం ఉండాలి. ఆరూపాయి తీసుకునే అర్హతనాకుంది. సన్నిధానం పేరునాది సార్ధకం. వేదపఠనాన్ని భగవంతుడుకి వినిపిస్తున్నాను. ఆభగవత్కృపకు ఆదాయము అర్ధాలు తో మీకెందుకు బాధ? యిల్లు అమ్మేద్దాము. మనది హక్కు నిర్మాల్యమోకాదో ముందు ఆలోచించు" అన్నాడు.

"పువ్వు చెవిలో పెట్టుకున్నా, ఆడవాళ్ళు కొప్పులో పెట్టుకున్నా అన్నీ నిర్మాల్యముగ, మనసు పవిత్ర మవాలి. నిర్మాల్యమంతపవిత్రమనిపించే ఏకకప్పు పెంకుటిల్లుగ నీదని, నాదనిచెప్పే ఆధారాలు లేవు. ముందుకువస్తేనే హనుమన్లుకు అమ్మగలము"అన్నాడు రమణయ్య.

దస్తావేజుల లేఖరి నాంచారయ్య సరిగ్గా అప్పుడే వచ్చాడు. గుడిలోకి వెళ్ళబోతు వీళ్ళను చూసి బెంచి దగ్గరకు వచ్చాడు. మాటలు విన్నట్లున్నాడు. మంచి అవకాశమిదనుకున్నాడు.

రమణయ్యకేసిచూస్తూ "మీరుంటున్న యిల్లు ఎవరిదో మీకు తెలియదు. సన్నిదానంగారికీ తెలియదు. లెక్కలువేస్తారు హనుమాన్లుగారిచేత కొనిపించే ఊహలు చేస్తున్నారు. నిర్మాల్యాలు భావాలుగ మనసు మాలిన్యముగ మీకుపాపభీతిఉంది" అన్నాడు.

దస్తావేజుల నాంచారయ్యకు ప్రభుత్వజిఓలా మెలికలుపెట్టగల సమర్ధుడు. తగవు లేనట్టు కనిపించినా మెలికలు పెట్టే నాంచారయ్యమాటలకు అందరికీ మౌనం శరణ్యమయింది. "నాదగ్గరో పరిష్కారముంది. గుళ్ళోకి వెళ్ళివస్తాను. వచ్చి చెబుతాను. వెళ్ళిపోకండి. దైవదర్శనము చేసుకుని వస్తాను" నాంచారయ్య గుళ్ళోకి వెళ్ళిపోయాడు. అతని ననుసరించి గర్భగుడిలోకి వెళ్ళిన పూజారి, నాంచారయ్యవి గోత్రనామాలు దేవుడికి వినిపిస్తున్నాడు.

హనుమాన్లుఉంటున్న సన్నిదానం భాగము, రమణయ్య ఉన్నభాగము

కథ

ఒకేఇంటికప్పు పెంకుటిల్లు భాస్కరంగారిదని వినికిడి.. డబ్భైఏళ్ళక్రితం ఆయన బొంబాయి వెళ్ళిపోయాడు! దీపంపెట్టుకుని ఉండమని ఇచ్చాడుట! రాతకోతలు అక్కరలేని కాలము నిర్మాల్యమది.. తరతరాలుగా రెండువాటాలుగా ఆపెంకుటిల్లులు తమతమ పేర్లమీద సొంతం అనిపించుకుందుకు ఏనాడు ప్రయత్నించని గొప్పకృతజ్ఞతాభావం గలవారు సన్నిదానం, రమణయ్యల పూర్వీకులు.

“నోటిమాటగా లభించిన స్థలాభోగమది. సొమ్ము చేసుకోవాలనే హక్కున్యాయమవుతుందా? నివేశన స్థలాల సర్వేనెంబరుతో పంచాయితీ లెక్కల్లోఉన్నయిల్లది. యింటిపన్ను రసీదు రమణయ్య, సన్నిదానం పేరుమీద యిస్తున్నారు. ముడుతున్నాయి. కొనుక్కునే వాడికి సాక్ష్యంగా రిజిస్ట్రేషనుకు అదిధ్రువపత్రమే!హక్కుదారులుగ రాతపత్రంలేదుకదాని అమ్మకం ప్రశ్నార్ధకమయేలా భాస్కరంగారి ఆత్మ దిగిరాలేదు మరి’’ ఇల్లుమీదే! ధర్మకర్త సన్నిదానం, రమణయ్యలతో సాలోచనగా అన్నాడు.

హనుమాన్లతో.”మీరు రిస్కుచేసి కొనుక్కున్నా భయంలేదు. నాంచారయ్య ఏదోచెబుతానంటున్నాడు వినాల్సిందే!” అన్నాడు. అందరూ అక్కడే బల్లమీదకూర్చుని ఉన్నారు. ఎవరూ మాట్లాడలేదు. గర్భగుడిలోంచి బయటకు వచ్చిన నాంచారయ్య వీరిపక్కనే వచ్చి కూర్చున్నాడు.

కొబ్బరిచిప్ప ప్రసాదాన్ని బల్లమీదకొట్టి చిన్న ముక్కలుగ అందరికీ పంచాడు. మాటలు హనుమాన్లు సొంతింటికలమీదకు మల్లాయి.పరస్పరం మౌనంగా కొబ్బరిముక్కలు కళ్ళకద్దుకుని తినడం ప్రారంభించారు. “మీకు ఆయిల్లు నుక్కోవాలనుందా?’’నాంచారయ్య హనుమాన్లని అడిగాడు.

“నాకు ఒక్కడె కొడుకు. అమెరికాలో ఉద్యోగం. అక్కడికి వెళ్ళి ఉండలేను. ఈఊరు నచ్చింది. నేను నాభార్య ఇక్కడే యిల్లు కొనుక్కుని ఉందామని అనుకుంటున్నాము. మాకుసొంతఊళ్ళో ఇల్లుంది. అదీపల్లెటూరె! రిస్కు లేదంటేరిటైరేపోయే ఈనాలుగేళ్ళలో ఈఊళ్ళో సొంతయిల్లు కొనుక్కోవాల నుంది’’ హనుమాన్లు ఒకక్షణం ఆగాడు..

ఇక్కడ అందరూ అలవాటైపోయారు.కాని రిస్కున్న యిల్లు కొనుక్కుని ముసలితనం టెంషను పడలేముగదా?సనిదానంగారు ఎలాగూ ఉండటములేదు. రమణయ్యగారు కూడ ఈ ఊళ్ళోనే ఇంకోడాబా కట్టుకున్నారు. రిస్కులేదంటే కొనుక్కుంటాను. ఇద్దరూ అమ్మేస్తారుకాబట్టి .ఏకభాగంగా అయితేనే కొనుక్కోవాలనుంది’’ అన్నాడు నాంచారయ్యతో.

“అందరూ మీవంటి మంచి వాళ్ళుండరు. అద్దెకొచ్చినవాళ్ళు లొసుగులుఆధారంగా యిల్లు ఖాళీ చేయకపోవచ్చు. రమణయ్య అందుకే సొంతడాబాయింటికి మారలేకపోతున్నాడు. పెంకుటిల్లు అద్దెకివ్వలేడు. అమ్మేస్తాడు. నేను చెప్పినట్లు చేస్తే ఇద్దరూ యిల్లు అమ్మగలరు. హనుమాన్లుగారికి సొంతింటికల నేను తీరుస్తాను’’ అన్నాడు. ”ఎలా?’’ అందరూ కుతూహలంగా చెప్పమన్నట్లు మొహాలు పెట్టారు.

“నాకు రియలెస్టేటు బిజినెస్ చేస్తున్నబంధువున్నాడు. సర్వేనెంబరు ఇంటిపన్నురసీదులు హక్కు ధ్రువీకరణకు చాలు. చెప్పినరేటుకు నేనుచెప్పిన నారియలెస్టేటు వ్యాపారిబంధువుకి అమ్మేయండి” అన్నాడు. అందువల్ల నాకు ఒరిగేదేమిటి? కుతూహలంగా అడిగాడు హనుమాన్లు.

“ఎటువంటిఇల్లుకట్టడములేని ఖాళీభూమి నివేశనస్థలంగ రిజిస్ట్రేషను సులువు. ఇళ్ళుపడగొట్టే



# కథ

స్తాము. మీపేర్లుహక్కున్న ఖాళీస్థలంఅవుతుంది. ఎటువంటి ఇంటి పన్ను బకాయిలులేని ఖాళీ నివేశన స్థలముగ కొనుక్కుంటాడు. మీరు అడిగిన ధర ఇచ్చేస్తాడు. సర్వేనెంబరు ఉన్ననివేశన ఖాళీ స్థలంగా భూమి బిల్డరుపేర రిజిష్టర వుతుంది. ప్లాట్లుగా విభజించడనికి హక్కుగ స్థలంచేతికి రాగానే హనుమాన్లుకి కూడ ఎపార్టుమెంటు కట్టేలా విభజించిన ప్లాట్లలో కట్టే ప్లాటులలో బిల్డరు ఒక ఎపార్టుమెంటు అమ్ముతాడు. కొనుక్కోవచ్చు'' అన్నాడు. సన్నిధానానికి కోపమొచ్చింది.

"మేమే ఎపార్టుమెంటులు కట్టి అమ్ముకుంటే లాభము. బిల్డరుకెందుకు? నువ్వే మాకు అండదండగా ఉండు. నీ ఐడియా బాగుంది. నువ్వోప్లాటు ఫ్రీగా తీసుకో. హనుమాన్లు గారు ఒకప్లాటు కొనుక్కుంటారు. ఏమంటారు?'' అని సన్నిధానం రమణయ్యతో చేతులు కలిపేసాడు. హనుమాన్లు విస్తుపోతున్నాడు.

"మీఫ్రీ ఎవరికి కావాలి?నిజమే చెబుతున్నా! నేనూ వారసుడినే''నాంచారయ్య ఆగకుండా నవ్వాడు.

"రిజిస్ట్రారు ఆఫీసులో రికార్డులు తిరగేయించి అసలు స్థలం యజమానిది దస్తావేజుకు నకలుతీయించాను. నాదగ్గరుంది. వాకబులు చేసి మొత్తానికి ముంబాయిలో వాళ్ళవారసులను కలిసాను'' నాంచారయ్య అందరికేసి చూసాడు. రమణయ్య,సన్నిదానం అవాక్కయ్యారు.

"వారసులు దొడ్డబుద్ది చూపారు. నకలు దస్తావేజు చూసినావాళ్ళు స్పందించలేదు. యిల్లు ఉన్నట్టుతెలుసుట! కాని ఊరు ఏనాడో వదిలేశాము. భాస్కరంగారు కూడ యిప్పుడు లేరు. పోరాడిసాధించే కక్కుర్తి లేదు. ఇప్పుడున్నవాళ్ళని హక్కుదారులు కాదని డబ్బుకాశపడ్డమనే నిందవద్దు. పూర్వికుల ఔదార్యమునకు మచ్చతేలేము'' అనిదొడ్డబుద్ధిచూపారు.

"దానవిక్రయాది హక్కులతో ఇప్పుడు అవసరమనుకుంటే రాసిచ్చేస్తాము. ఆఊరు రాలేము. మీరుకూడ ఇంటి ఖాళీస్థలానికి హక్కుదారులని రాసిస్తాము. ఇంతదూరము వచ్చిన మంచి ఆశయముగల మీకుమీద్వారా మా పూర్వీకుడు భాస్కరంగారికి పేరు నిలబడాలన్న స్వార్థం మాత్రం మాకు ఉంది. ఆయన జ్ఞాపకార్థముగ మీరుకూడ దస్తావేజుకు హక్కుదారులవండి అన్నారు. స్టాంపు పేపరుమీద రాసిచ్చి నాకిచ్చారు'' అన్నాడు.

నాంచారయ్య అసాధ్యానికి విస్తుబోయిన సన్నిదానం, రమణయ్య పక్కకు వెళ్ళి మాట్లాడుకున్నారు. ఇద్దరు ఒకటైపోయారు. ముందు మాటగా సన్నిధానం యిలా అన్నాడు.

''గజంనేలుంటే హక్కుకోసం కోర్టులచుట్టూ తిప్పేరోజులివి. భాస్కరంగారి వారసత్వగుణముగొప్పది. ఒకప్పుడు దాతలు వారసులను కాదని గుడికి మాన్యాలిచ్చారు. పాఠశాలలకు స్థలాలిచ్చారు. సత్రవులు, కల్యాణమంటపాలు ఆకీర్తిశేషులుపేరుమీద కట్టబడినవి మరుగుపడుతున్నాయి. వారసుల భూదానాలు కబ్జాలై పోతున్నాయి. హక్కుదారులు నిస్సహాయులు. ఎవరికధికారముంటే వారిపేరుమీద పెత్తనమంటున్న రోజులివి.. ఆకీర్తిశేషులుగుర్తింపబడాలి'' అన్నాడు

''అయాచిత హక్కుదారులము. కోర్టుకెక్కి వారసత్వము నిరూపించడం కష్టంకాదు. పూర్వికుల కృతజ్ఞతా భావమునకు ద్రోహమవుతుంది. అసలు హక్కుదారుల ఔదార్యమును కాదనడానికి మేము సిగ్గుపడాలి. మేమిద్దరమూ నాంచారయ్య చెప్పినట్లు చేస్తాము. గృహ దాత భాస్కరం గారు పేరు గౌరవించిన మాపెద్దల నిర్మాల్య ఆత్మల కుసుమ పరిమళం శిరోధార్యం. ఆయిల్లు భాస్కరంగారిదే!'' అన్నాడు రమణయ్య. నాచారయ్యకు హక్కులభించింది.

త్వరలోనే ఆపెంకుటిల్లు స్థానంలో
భాస్కర కోలని పేరుతో ఐదస్తంతుల
ఎపార్టుమెంటు వెలిసింది.
నాంచారయ్య, హనుమాన్లు,
సన్నిదానం,రమణయ్యలతోబాటు
మరో ఐదారుగురు హక్కుదారులతో
ఏకకప్పుపెంకుటిల్లనిపించే
భాస్కరకోలనీకిశిల్పిగ హక్కులేని
హక్కుదారు నాంచారయ్య చుట్టం
ఆ బిల్డరు జగన్మోహనావతారుడు.
ఎవరికివారిదే హక్కుదారు భ్రమను
పంచే అమృతనివాసజగతిశ్రీ.

లక్ష్మీదేవి, హాలాహలము
సముద్రంలో పుట్టాయి.
విష్ణువులక్ష్మీదేవిని స్వీకరించి
పీతాంబరుడని పించుకున్నాడు.
శివుడు దిగంబరుడు. దిక్కులే
అంబరమనుకునే శివుడు
దిగంబరుడుగ హాలా హాలము
స్వీకరించి నీలకంఠుడయ్యాడు.'సిద్దే
కార్యేసమంఫలం' లోకరక్షగ ఇద్దరూ
స్తవనీయులే!


'ఇల్లుకట్టిచూడుసమంఫలం'
కాలానుగుణ లౌకికము,
రియలెస్టేటు సముద్రమధనంలో
పీతాంబరులు
నీలకంఠులుంటారన్నది దిగంబర
సత్యము. కీర్తిశేషులహక్కు
కాలానుగుణ లౌకికస్తవము
గురివింద గౌరవము
దిగంబరమనిపిస్తుంది. కాలానుగుణ
సిద్దేస్వగృహంసమంఫలం
లౌకికము. కీర్తిశేషుల హక్కులేని
హక్కు రియలెస్టేటు సమంఫలం
నేటిలౌకికం. గృహప్రవేశ

హక్కుదారులుకు పూజారి
మంత్రపుష్ప స్వరము చెవిలోపువ్వు.
మౌనసాక్షి హుండీకానుకలుగ
వడ్డికాసులవాడి భక్తుల పెన్నిధి
సన్నిధి అభయ హస్తము.

@@@@@@@@@@







# అనుచితం

పి మంగారత్నం

రోజూ లాగే ఆరోజూ ..

బాల భాస్కరుడు తన దైనందిన కార్యక్రమంలోకి అడుగుపెట్టాడు.

తెల్లవారుతుందనడానికి గుర్తుగా ..

రాజమహేంద్రవరం తీరాన్న ఉన్న గోదావరిలో.. ఆ భానుని లేతకిరణాలు బంగారువర్ణంలో పరచుకుని పుడమికి కొత్త అందాలు అద్దుతుంటే ..

అలలు అలలుగా తీరాన్ని తాకే కెరటాల మీదుగా వీచే పిల్లగాలి మనసుని తట్టిలేపుతుంది.

ఆ ప్రశాంత ప్రకృతిలో పాదాచారులు ఉదయపు నడకను కొనసాగిస్తున్నారు.

నది ఒడ్డున వెలసిన గెస్టు హౌస్లూ, రెస్టారెంట్లను దాటుకుని..

మనిషి చివరి మజిలీ కోసం ఏర్పాటు చేసిన అందమైన ఉద్యానవనం లాంటి ‘ కైలాస భూమి ‘ సమీపంలోకి వచ్చేసరికి .. ఏదో కలకలం.

ఎత్తైన ప్రహరీగోడల నడుమ రాజప్రాసాదంలా ఉన్న ఆ సింహద్వారం వద్ద పోలీసులతో పాటు కొద్దిగా జనం కూడా గుమిగూడి ఉన్నారు.

గేటు లోపల ..

గోడవారగా ఉన్న తుప్పల్లో ఎవరిదో శవం దుర్వాసన వెదజల్లుతూ .. అనుమానాస్పద స్థితిలో పడి ఉంది. ఆ యువకుడి వయస్సు ఇరవై ఏళ్ళు పైబడి ఉంటుంది. అప్పటికే చనిపోయి రెండు మూడు రోజులు అయ్యిందేమో! అని అనిపించేలా ఉంది.

ముక్కులు మూసుకున్నారు జనాలు.

“ ఎక్కడో, చంపేసి అక్కడకు తీసుకువచ్చి పడవేసినట్లున్నారు” అనుమానించాడు ‘ టూ టౌన్ ‘ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరీష్ నటరాజు .

‘ అవునన్నట్లు ‘ తలూపాడు ప్రక్కనే ఉన్న స్టేషన్ హౌస్ ఆఫీసరు కళ్యాణ చక్రవర్తి.

మృతి చెందిన ఎవరన్నదీ తెలియరాలేదు.

శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పరిశోధన మొదలు పెట్టాడు స్టేషన్ హౌస్ ఆఫీసరు.

★★★

మూడు రోజుల పాటు ..

## కథ

ఎంత ప్రయత్నించినా హత్య తాలూకూ వివరాలు దొరకలేదు. ఆ ప్రదేశం సీ.సీ కెమెరాల కవరేజిలో లేదు. తీరం వెంబడి ఒక ఫ్లై ఓవర్ వచ్చేయ్యడంతో .. పగలైనా అటుగా పోయే వాహనాలు అంతగా ఉండవు. చీకటి పడితే అంతా నిర్మానుష్యం.

ఆ తరువాత రోజు ..

చేతిలో పేపరుతో స్టేషనులోకి అడుగు పెట్టాడు ఓ ఏభై ఏళ్ల వ్యక్తి.

సన్నగా బక్కపలచగా ఉండి, తెల్లటి గడ్డంతో, ఏదో మనోవ్యధకు గురి అవుతున్న వాడిలా కనిపించాడు.

వస్తూనే ..

“ సార్! నా పేరు హరిహరరాజు. ప్రక్కనే ఉన్న ధవళేశ్వరంలో ఉంటాను “ అంటూ చేతిలో ఉన్న పేపరు చూపిస్తూ..

“ ఇంటి దగ్గర వాళ్ళు అంటే తెలిసింది. ఈ రాజమండ్రి లోనే ‘ ఆల్కాట్ గార్డెన్స్’ లో ఉండే మా అబ్బాయిని ఎవరో! బొందల గడ్డకు తీసుకుపోయి, కొట్టి చంపేసారంట. ఈ పేపరులో ఉన్న ఫోటో మా అబ్బాయిదే. పేరు సతీష్ కుమార్ ” అంటూ కన్నీళ్ళు పెట్టుకున్నాడు.

“ అప్పుడే నాలుగు రోజులు అయ్యింది కదా! విషయం బయటకు వచ్చి. కొడుకు కనిపించకుండా పోతే, నీకు ఇప్పుడా తెలిసింది? ” ఆశ్చర్యం ప్రకటించాడు సాదిరాజు.

“ అవును సార్! నాకు తెలీలేదు .. ఇప్పుడే తెలిసింది. నేను పెద్దగా చదువుకోలేదు. ధవళేశ్వరంలో చిన్న పాన్ డబ్బీ పెట్టుకుని బ్రతుకుతుంటాను. ఎవరెవరో! ఏవేవో! అంటున్నారు. మా ప్రక్క ఇంటి వాళ్ళు పేపరులో ఉన్న ఫోటో చూపించి చెబితేనే తెలిసింది. అప్పటి నుంచీ వాడికి ఫోన్ చేస్తుంటే అది పనిచెయ్యడం లేదు. అది తెలిసి నా భార్య ఒకటే ఏడుస్తుంది ” చెప్పాడు.

“ ఇన్ని రోజులూ నీ కొడుకుతో మాట్లాడనే లేదా?”

“ లేదు సార్! నేను, నా కుటుంబంతో పాటు ఉంటాను. పెద్దవాడు ‘ సతీషు ‘ మూడు సంవత్సరాలుగా రాజమండ్రి రైల్వే స్టేషనులో ‘ సమోసాలు’ అమ్ముకుంటూ .. ఇక్కడే దోస్తులతో కలిసి ఉంటున్నాడు. అప్పుడప్పుడూ ఇంటికి వచ్చి పోతుంటాడు ”

“ ఈ నెల ఎనిమిదో తారీకు శుక్రవారం రాత్రి ..

మా ఇంటికి అంటే ‘ ధవళేశ్వరం ‘ వచ్చి ఉన్నాడు. వాళ్ళ అమ్మ అన్నం పెడితే తిన్నాడు. అప్పటినుంచీ టీ.వీ ముందే కూర్చున్నాడు. రాత్రి పన్నెండు గంటలు అయినా అట్లే చూస్తున్నాడు. అదీ సౌండు ఎక్కువగా పెట్టుకుని “

“ అప్పుడు మందలించాను. ఎంత సేపురా! ఆ టీ.వీ, తెల్లారి లేచేది లేదా? పనికి పోయేది లేదా?” అని. అంతే అలిగి ఇంట్లో నుంచి బయటికి బండి వేసుకుని వెళ్లిపోయాడు ”

“ ఎక్కడికి పోతాడు, వాడి రూముకే పోతాడు అనుకున్నా. ఇంతలో ఏమైందో! ఏమో! నా కొడుక్కు నిండు నూరేళ్ళు నిండిపోయాయి” అంటూ దుఃఖించాడు.

మృతుడి వివరాలు తెలియడంతో, ఆ దిశగా దర్యాప్తు ప్రారంభించాడు స్టేషన్ హౌస్ ఆఫీసరు.

★★★

ఆల్కాట్ గార్డెన్స్ లో ఉన్న అతని ఇంటి దగ్గర ఆరా తీయ్యగా ..

అతనికి అయిదుగురు స్నేహితులు ఉన్నట్లు తెలిసింది. అందరూ రోజు కూలీలే.

అడిగిన ప్రశ్నలకు పొంతన లేని సమాధానాలు చెప్పడంతో ..

అందర్నీ అదుపులోకి తీసుకున్నాడు కళ్యాణ చక్రవర్తి .

విచారణలో ..

తెలిసిన విషయాలను అనుసరించి ..

వారిలో ‘ భాగ్ విజయ కాంతు’, ‘ భాగ్ అజిత్ ’ అనేవాళ్ళు బెంగాల్ నుంచి వచ్చిన వాళ్ళు.

వాళ్ళు ఇద్దరూ అన్నదమ్ములు. వచ్చీరాని తెలుగులో మాట్లాడుతారు. వాళ్ళలో పెద్దవాడైన భాగ్ విజయ కాంతు వివాహమై భార్యతో సహా వచ్చి, తమ్ముడితో కలిసి ఉంటున్నాడు.

భాగ్ విజయ కాంతు భార్య ‘ రాధాభాయి ‘ కూడా అక్కడకు దగ్గరలో ఉన్న హోటల్లో పని చేస్తూ ఉంటుంది. ఆమెతో కూడా స్నేహం కలిసింది సతీష్ కుమార్కి.

దేనికో దానికి వేళాకోళం చేసి, తక్కువ చేసి మాట్లాడేవాడు ఆమెను.

అదే నచ్చలేదు భాగ్ విజయ కాంతుకు.

“ నా భార్యతో మాటలేమిటి నీకు? “ కోపం తెచ్చుకునే వాడు.

“ ఆమె నా ఒక్కడితోనే మాట్లాడుతుందా? ఆ హోటల్లో ఎంతమందితో మాట్లాడుతుందో!” అందర్నీ అలాగే అంటావా?” అంటూ ఎద్దేవా చేసాడు. అంతటితో ఆగలేదు. ఇంకా ఇంకా అనుచిత వ్యాఖ్యలు చేసాడు. అగౌరవం పరచేలా.

అందుకు ..

విజయ కాంతే కాదు, మిగిలిన స్నేహితులు అసహనానికి గురి అయ్యారు.

★★★

అలా ఎనిమిదో తారీకు ..

అర్ధరాత్రి దాటిన తరువాత .. ధవళేశ్వరం నుంచి తండ్రి మీద అలిగి వచ్చేసిన ..

సతీష్ కుమార్ ఆల్కాట్ గార్డెన్స్లో ఉన్న తన గదికే వెళ్ళాడు. పావుగంట ప్రయాణం చేసి.

అప్పటికి దాదాపు ఒంటిగంట అవుతున్నా ..

స్నేహితులు గౌతమ్, సూర్య తేజ, బాలాజీలు ఇంకా నిద్రపోలేదు. టీ.వీ చూస్తూ, కబుర్లు చెప్పుకుంటూ ఉన్నారు.

అనుకోకుండా ..

వెనక్కి తిరిగి వచ్చిన సతీష్ కుమార్ను చూడగానే, వాళ్ళకి ఉత్సాహం రెట్టింపయ్యింది. ఆ సందర్భాన్ని వేడుకగా చేసుకోవాలని అనుకున్నారు.

అందుకే, అప్పటికప్పుడు ‘మందు’ కొట్టాలని అనుకున్నారు.

దేనికైనా సమయం ఉన్నా .. ఉప్పొంగే ఉత్సాహానికి సమయపాలన పాటించాలని అనుకోలేదు వాళ్ళు.

వాళ్ళు అలా అనుకోవడమే కాదు.

రెండు ఇళ్ళ అవతల ఉన్న భాగ్ విజయ కాంతు తలుపు కూడా కొట్టారు. దాంతో .. ఆ ఇద్దరు అన్నదమ్ములు కూడా వీళ్ళతో కలిసారు.

అందరూ కలిసి మద్యం తాగడానికి ‘ కైలాస భూమి ’ లోపలికి వెళ్ళారు. అది ఊరికి దూరంగా ఉండడంతో అభ్యంతర పెట్టేవాళ్ళు ఉండరు.

అందమైన మొక్కలతో నిండి ఉన్న ఆ ప్రదేశానికి దిగువగా ఇసుక నిండిన ఖాళీ ప్రదేశం. దూరంగా గలగలా గోదావరి, దానిపై ఆ చివ్వరి నుంచి ఈ చివ్వరికి కలిపేలా వంతెనలు.

అలా త్రాగుతూ ఉండగానే ..

మళ్ళీ విజయ కాంతు భార్య రాధాభాయిని గురించి మాటలు వచ్చాయి.

“ అలా మాట్లాడడం తప్పు రా! వాడూ మనతోటి వాడే.. భాష తేడా అయినా గాని. ముందు ‘ విజయ కాంతు ‘ కి క్షమాపణ చెప్పు ఇంకో సారి అలా మాట్లాడానని” అంటూ నచ్చచెప్పాడు సూర్యతేజ.

“ అవును ” బలపరిచారు గౌతమ్, బాలాజీలు.

కథ

ఆ మాటల్ని లక్ష్యపెట్టలేదు సతీష్ కుమార్.

" నాకు అటువంటి అవసరం లేదు. నేను ఎవరికీ క్షమాపణ చెప్పను " అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడాడు. ఇంకా ఏవో ప్రేలాపనలు ప్రేలాడు.

మరొక్కసారి బ్రతిమాలాడు సూర్యతేజ.

సతీష్ కుమార్ ధోరణిలో మార్పులేదు 'క్షమాపణ చెప్పనంటే చెప్పనన్నాడు'.

ఇక ఉపేక్షించలేక పోయాడు సూర్యతేజ. హితవు చెబితే నోటికి వచ్చినట్లు వాగుతాడా? అన్నట్లు.

అక్కడే దొరికిన ..

కర్రతో సతీష్ కుమార్ తలపై గట్టిగా కొట్టాడు. ఆ దెబ్బకి " అమ్మా!" అంటూ అరచి క్రింద పడిపోయాడు సతీష్ కుమార్. అది ఆ ప్రకృతిలో ప్రతిధ్వనించిందే గాని ప్రతిస్పందన రాలేదు.

తల అంతా రక్తపుధారలు.

క్రమంగా మత్తు తలకెక్కడంతో .. కదలికలు ఆగిపోయి, అపస్మారక స్తితిలోకి వెళ్ళిపోయాడు.

అలా క్రింద పడిన ..

అతని మెడ పై కాలు వేసి గట్టిగా తొక్కాడు భాగ్ విజయ కాంతు. అలా అతను చనిపోయేంత వరకు తొక్కుతూనే ఉన్నాడు. తన ప్రతీకారం తీరేలా.

మిగిలిన వాళ్ళు అతనికి సహకరించారు.

పూర్తిగా చనిపోయాడనుకున్న తరువాతే కాలు తీసాడు. ఇది అంతా ఆ తెల్లవారుజాముకు ముందుగా జరిగింది.

అనుకున్న పని అయిపోయిన తరువాత ..

ఆ శవాన్ని' కైలాస భూమి గేటుకి దగ్గరకు మోసుకు వచ్చి .. గోడ వారగా ఉన్న తుప్పల్లో పడవేసి .. ఏమీ ఎరగనట్లు ఎవరి ఇళ్లకు వాళ్ళు వెళ్లిపోయారు.

అంటే..

' ఆగస్టు తొమ్మిదో తారీకు ' సతీష్ కుమార్ జీవితంలోకి సరిగ్గా తొంగి చూడకుండానే అస్తమించిపోయింది. ఎవరి మంచితనం వాళ్ళకే ఉపయోగం అంటే ఇదే మరి.

కేసు కోర్టుకి రావడంతో న్యాయమూర్తి అందరకూ రిమాండు విధించారు.

★★★★★★★

## కబుర్లు... ఉత్తినే



# “ రాజుగారి నోబుల్ బహుమతి “

అనగనగా ఓ రాజుగారు, ప్రపంచంలోనే అగ్ర రాజ్యంగా –పేరుపడ్డ రాజ్యమది. చీటికీ మాటికీ పక్క రాజ్యాల మీదకు కాలు దువ్వుతూ, వాళ్ళను తన కాళ్ళకింద పెట్టు కోవాలని చూస్తుంటాడు. కాదు కూడదంటే పక్క రాజ్యాల మీద పన్నులు వేసి భయపెడుతుంటాడు.

ఆయనగారి వాలకం మాసి చుట్టు పక్కల రాజ్యాల వాళ్ళ –కాదు, ఆయన రాజ్యాంలోని జుుు చీకొట్టటం మొదలు పెట్టారు ఈ విషయం వేగుల ద్వారా తెలుసుకుని, అర్జంటుగా తనకొచ్చిన చెడ్డ పేరును వేగట్టటానికి ఏదన్నా ఉపాయం చెప్పమని తన మంత్రులను అడిగాడు

ఆయనగారి కొచ్చిన చెడ్డ పేరు పోగట్టుటల ఎలా మంత్రులందరూ తమతలలు ఎంత బాదుకున్నా ఒక్క ఆలోచనా వచ్చి చావలేదు. చివరకు మంత్రులందరూ. కూడ బలుక్కుని, “రాజా ప్రపంచంలో ఏ మూల యుద్ధం జరిగినా అది నీవల్లే నని అందరూ అనుకుంటున్నారు. కాబట్టి నువ్వు ఆ యుద్ధాలను ఆపితే, శాంతి కాముకుడవు అవుతావు ప్రపంచం మొత్తం కీర్తించటమే కాక,నీకు అత్యంత ప్రతిష్టాత్మకమైన ‘నోబుల్ శాంతి బహుమతతి లభిస్తుందని’ చెప్పుకొచ్చారు

వాళ్ళ మాటలు చెవికెక్కించుకున్న రాజు గారు ఎక్కడేక్కడ యుద్ధం జరుగుతుండో అక్కడ ప్రత్యక్షమై యుద్ధం ఆపమని గౌంతు చించుకుని అరవటం మొదలు పెట్టాడు.

## కబుర్లు... ఉత్తినే

వాళ్ళెవరు కుడా ఆయన గారి మాటను లెక్క చెయ్యకుండా తమ మానన తాము యుద్దాలు చేసుకుంటూ పోయారు .అదేబ్బతో రాజు గారి కి ఏమి చెయ్యాలో తోచలేదు . కొన్నాళ్ళు పోయిన తరువాత అందరు యుద్దాలు ఆపేశారు .ఇదే అదునుగా చేసుకుని , యుద్ధలన్ని నేనే ఆపేసాను అని దేశమంతా చాటింపు వెయ్యటం మొదలుపెట్టాడు .


ఈ లోపు ఆ నోబుక్ల్ బహుమతిని వేరే రాజ్యానికి చెందినా ఓ సామాజిక కార్యకర్తకు బహుకరించారు నోబుల్ కమిటీ వాళ్ళు .దానితో ,నోబెల్ బహుమతి తనకు రాలేదని అక్కసుతో ,ఉన్మాదంతో ఊగిపోతున్న రాజుగారు ఆ బహుమతి వచ్చిన దేశం మీదకు దండ యాత్ర కు బయలుదేరాడు .ఆ దేశం మీద యుద్ధం చేసి , ఆ దెస రాజు గారినిబందీగా పట్టుకుని వెళ్లి పోయాడు .

ఆ దెబ్బతో ఇటీవల నోబుల్ శాంతి బహుమతి గ్రహీత తనకు వచ్చిన నోబెల్ బహుమతిని రాజు గారి దగ్గరకు వెళ్లి శ్వేతా సౌధం లో రాజు గారిని కలసి ఆయనకు నోబెల్ బహుమతిని తాను ఇస్తున్నానని కూడా ప్రకటించింది. ఆ మెమెంటో ఇచ్చేసి పోటో కూడా దిగింది. తనకు నోబెల్ బహుమతి ఇలా రావడం చాలా సంతోషంగా ఉందని రాజు గారు కూడా ఆనందపడ్డాడు. అయితే నోబెల్ బహుమతి బదిలీ కాదని కమిటీ చెప్పింది. ఇలాంటి వ్యతిరేక చర్యలు సమర్ధనీయం కాదని కమిటీ చెప్పింది. నోబెల్ బహుమతి తినుబండారాల మాదిరి ఒకరి నుంచి ఒకరికి ఇచ్చేది కాదని నోబుల్ పీస్ కమిటీ స్పష్టం చేసింది. నోబెల్ బహుమతి ఒకరికి ఇస్తే అది వారికే సొంతమని, కనీసం మర్యాదపూర్వకంగా కూడా దాన్ని వేరే వారికి ఇచ్చి వారితో ఫోటో దిగడం కూడా తమ విధానాలకు విరుద్ధమని నోబెల్ కమిటీ స్పష్టం చేసింది.

దానితో రాజు గారికి మల్లి పిచ్చి రేగి పోయి, వెంటనే ప్రపంచం మీద యుద్ధం ప్రకటించి , తన సైన్యాన్ని ముందుకు ఉరికించాడు .

ప్రపంచం లోని మిగిలిన దేశాలన్నీ రాజుగారి పిచ్చి ని గ్రహించి అందరు కల్సి యుద్దానికి పునుకున్నాయి ..చూడాలి రాజుగారు యుద్ధం లో గెలుస్తారో లేక వీర మరణం పొందుతారో

★★★★



# సక్తుప్రస్థ చరితం



ఆచార్య ఇరపని మాధవి

.

పుణ్యభూమిగా ప్రసిద్ధికెక్కిన కురుక్షేత్రంలో సక్తుప్రస్థుడనే గొప్ప బ్రాహ్మణుడున్నాడు. అతడు కోపతాపాలు లేనివాడు. కోరికలు లేనివాడు. పొలాలలో రాలిన గింజలు ఏరుకొని తినే మునిసత్తముడు. అతడికి తోడుగా అతడి భార్య, కొడుకు, కోడలు ఉండేవారు. తపస్సే ఆ ముని సంపద. ఇలా ఉండగా ఒకసారి వానలు కురవలేదు. వరి, గోధుమ పంటలన్నీ ఎండిపోయాయి. అతడికి తిండి దొరకటమే అసాధ్యమైంది. అతడు, అతడి భార్య, కొడుకు, కోడలు నలుగురూ వెళ్లి నివ్వరి ధాన్యం ఏ కొంచెమో ఏరుకొని వస్తారు. దానివల్ల వారి ఆకలి తీరటం లేదు. ఒకరోజు వారు నలుగురూ సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు తృణధాన్యం వెదకి తెచ్చారు. అది నాలుగు మానికల పేలపిండి అయింది. ప్రతిరోజూ చేసే శాస్త్రోక్త కర్మలన్నీ చేసిన తర్వాత నలుగురూ ఆ పిండిని తలకొక మానెడు సమానంగా పంచుకున్నారు.

వారు నలుగురూ ఆ పిండిని తినబోయే సమయంలో బాటసారి అయిన బ్రాహ్మణుడొకడు వచ్చాడు. వారు నలుగురూ సంతోషంగా అతడికి ఎదురువెళ్లి స్వాగతించి పర్ణశాలలోకి తీసుకెళ్లి పీట మీద కూర్చోబెట్టి అతడి పాదాలు కడిగి కుశల ప్రశ్నలు అడిగారు. అప్పుడు సక్తుప్రస్థుడు తన భాగానికి వచ్చిన పేలపిండిని అతిథికి చూపుతూ “ బ్రాహ్మణ శ్రేష్ఠా! ఈ పేలపిండి పాపం చేసి సంపాదించింది కాదు. దీనితో ఆకలి తీర్చుకోండి” అని తనవంతు పేలపిండిని సమర్పించాడు. ఆ బ్రాహ్మణుడు ఆ పిండిని తిన్నాడు కానీ అతడికి తృప్తి కలుగలేదు. దీనిని గమనించిన ఆ బ్రాహ్మణుడు ఇతడిని ఎలా సంతృప్తి పరచాలి అని మనసులో ఆందోళన పడ్డాడు. అప్పుడు అతడి భార్య అతడిని అర్థం చేసుకున్నదై “ నావంతు పేలపిండినిసమర్పిస్తాను, మీరు బ్రాహ్మణుడిని తృప్తిపరచండి” అన్నది. అప్పుడా ముని తన భార్య ఆకలిమంటను కన్నులారా చూస్తూ “ నోరులేని జంతువులు, పక్షులు వెదకి తెచ్చిన ఆహారాన్ని ప్రేమతో తమ భార్యలకు తినిపిస్తున్నాయి.

అలాంటప్పుడు నీవు తినవలసిన ఆహారం నేను తీసుకోవటం న్యాయమా? తన భార్య సంతోషం కోరని నీచుడు ఈ

# మన పురాణాలు

లోకంలో అప్రతిష్ఠ పాలవుతాడు. నరకంలో యమభటుల చేత హింసించబడతాడు" అన్నాడు. దానికామె " స్త్రీకి చుట్టమైనా, తోడైనా, స్నేహితుడైనా,తల్లిదండ్రులైనా, గురువు అయినా, దేవుడైనా భర్తే. అంతేగాక, నీవు ఆకలితో మలమల మాడుతుంటే నాకు భాగమేంటి? భాగం తీసుకోవటం పాపం కదా! అలా నేను తింటానా? నా వంతు పేలపిండిని ధర్మం ప్రకారం ఆ బ్రాహ్మణుడికి అర్పించు" అని తనవంతు పేలపిండిని ఇచ్చింది. ముని ఆ బ్రాహ్మణుడితో మీ ఆకలి తీరనట్లుంది, ఇది కూడా స్వీకరించండి అని అన్నాడు. ఆ పిండి తిని కూడా బ్రాహ్మణుడు తృప్తి పొందలేదు.

ముని అది చూసి మరలా విచారం పొందగా కొడుకు తండ్రి బాధ గ్రహించి తన పేలపిండిని తండ్రికి చూపి " ఈ పిండి చేత అతిథిని తృప్తిపరచు. తండ్రి చేయదలచిన పనిని చేయటం కుమారుడి ధర్మం" అన్నాడు. అప్పుడు ముని కుమారుడితో " కుమారుడు ఎంత పెద్దవాడైనా అతడు తండ్రికి బాలుడిలాగే కనిపిస్తాడు. బాలురకు ఆకలి ఎక్కువ. కనుక నీ పేలపిండి తీసుకోవటం తగనిపని" అన్నాడు. దానికా కుమారుడు " తండ్రియే కుమారుడని వేదం చెబుతున్నది కదా! ఆలోచించగా నన్ను కాపాడటం నిన్ను కాపాడుకోవటమే. దయతో ఈ పిండిని ఆ మహాత్ముడికిచ్చి నన్ను కాపాడు" అన్నాడు. ఇలా మాట్లాడిన కొడుకును చూసి ఆ ముని సంతోషిస్తూ అతడి పేలపిండిని అతిథికి సమర్పించాడు. అది తిన్న తర్వాత కూడా అతిథి ఆకలి తీరలేదు. అది చూసి మునీశ్వరుడు



మరలా బాధపడ్డాడు. ఆ బాధను సూచించే అతడి ముఖాన్ని చూసిన అతడి కోడలు ఆమె వంతు పిండిని మామగారి ముందు పెట్టి దానిని కూడా అతిథికి సమర్పించమంది. దానికతడు ఎంతో బాధపడుతూ " అయ్యో! ఆకలిచేత నీ అవయవాలు బలం లేక సడలిపొయ్యాయి. నీ మనసు వ్యాకులత చెందింది. ఈ పేలపిండిని తీసుకొని నీవు అలసిసొలసి ఉండగా నేను ఎలా చూడగలను" అన్నాడు. అప్పుడా కోడలు " మీరు నా గురువుకే గురువులు. ప్రాణాలు కానీ అవయవాలు కానీ మహాత్ముల సేవకే అంకితాలు కదా! ఈ పేలపిండి ఇవ్వటం నా విధి. మీరు దయతో నేను పెద్దలను అనుసరించే దానినని నిరూపించండి " అంది. ఆ ముని ఆమె మాటలు ఒప్పుకొని ఆ పేలపిండిని ప్రీతితో అతిథికి సమర్పించాడు. అది తినిన అతిథి ముఖంలో మెప్పు, తృప్తి కనిపించాయి.

అతిథి మునీశ్వరుడితో " సద్గుణశ్రేష్ఠా! నిన్ను చూడటానికి వచ్చాను, నేను యముడిని. నీ సదాచార ప్రవృతిని చూచి మెచ్చుకున్నాను. భక్తి, వినయం, శ్రద్ధ, ఓర్పుతో కూడిన మర్యాద, దయ,అతిథుల పట్ల ప్రేమ నీలో స్థిరంగా ఉన్నాయి. దేవతలు, యక్షులు, సిద్ధులు, నీ దానం చూచి ఆశ్చర్యపడి ఆకాశంలో గుంపులుగా కూడి ఎంతో అనురాగంతో నీ గొప్పతనాన్ని కీర్తిస్తున్నారు" అని యముడు చెప్పగానే ఇంద్రుడు పూలవాన కురిపించాడు, దేవదుందుభులు మనోహరంగా మోగాయి. "ఓ పుణ్యాత్మా! సప్త ఋషుల మనస్సులు నిన్ను చూడాలని ఉవ్విళ్లూరుతున్నాయి. నీవు నీ కుటుంబంతో కలిసి స్వర్గానికి రా. ఆకలి బుద్ధిని, తేజస్సును నశింపజేస్తుంది. ఈ లోకరీతి తెలిసి



# మన పురాణాలు

కూడా భార్యాబిడ్డలని చూడకుండా ఆకలిని, ఆశను జయించావు. ఈవిధంగా అతిథి పూజ చేసిన పుణ్యం చేత నీ పట్ల బ్రహ్మ అనుగ్రహం చూపాడు. బ్రహ్మ నీవు కుటుంబంతో సహా తన సభకు రావాలని నిర్ణయించాడు. బ్రహ్మ నీ కొరకు విమానం పంపుతాడు. అనేక దానాలు, ప్రఖ్యాత యజ్ఞాలు ధర్మబద్ధమైన ప్రశంసకు తగినవి కావు. సన్మార్గంలో సంపాదించి కూడబెట్టిందే శ్రేష్ఠం. యోగ్యుడైనవాడికి తగిన సమయంలో అల్పవస్తువైనా దానం చేయగలగటం ఉత్తమ ధర్మం" అని పలికి యముడు తన దివ్య రూపాన్ని చూపాడు. ఇంతలో ఆకాశాన సువర్ణమణి నిర్మితమైన విమానం కనిపించింది. దానిని చూచి మునులు ఆశ్చర్యపడ్డారు. అప్పుడు సక్తుప్రస్థుడు, అతడి భార్య, కొడుకు,కోడలు యముడికి సాష్టాంగ నమస్కారం చేసి నిలబడగా యముడు సక్తుప్రస్థుడితో "ధర్మపరాయణా! బ్రహ్మ పంపిన విమానాన్ని చూశావా" అని అంటుండగానే విమానం భూమి మీదకు దిగింది. ఆనందంతో యముడు విమానం ఎక్కమన్నాడు. సక్తుప్రస్థుడు తనవారితో పాటు విమానం ఎక్కి యముడు సాగనంపగా బ్రహ్మ లోకానికి వెళ్లిపొయ్యాడు.

ఈ సక్తుప్రస్థుడి కథను ధర్మరాజు అశ్వమేధ యాగం చేయగా అక్కడకు వచ్చిన ముంగిస " ఈ అశ్వమేధయాగం వీసమంత కూడా సక్తుప్రస్తుడి మహాధర్మానికి సాటిరాదు" అని అక్కడి బ్రాహ్మణులకు చెప్పింది. చెప్పి ఇంకా సక్తుప్రస్థుడు బ్రహ్మ లోకానికి




వెళ్లటం నేను చూశాను. ఆ తర్వాత కన్నం నుండి నేను బయటకు రాగా నా శరీరం మీద ఆ పేలపిండి సువాసన వ్యాపించి అతిథి కాళ్లు కడిగిన నీటి తడి అంటుకొని సక్తుప్రస్థుడు చేసిన ధర్మం మహిమ వల్ల నా తల, శరీరం ఒకవైపు బంగారం అయ్యాయి. అప్పటి నుండి నేను దానకార్యాలు జరిగే చోట్లకు, పవిత్రములైన ముని ఆశ్రమాలకు, వివిధ యజ్ఞాలు చేసే ప్రదేశాలకు వెళుతున్నాను. రెండవవైపు బంగారం అవుతుందేమో అనే అభిప్రాయంతో ఎన్నోచోట్లకు వెళ్లినప్పటికీ కానేకాలేదు. లోకంలోనే శ్రేష్ఠమైన ప్రవర్తన కల ధర్మరాజు అశ్వమేధ యాగం చేస్తున్నాడు. ఇక్కడ నా కోరిక తీరుతుందేమో అనే ఆశతో ఇక్కడకు వచ్చాను. కానీ నాకేమీ విశేషం కనిపించలేదు కాబట్టి సక్తుప్రస్థుడి ధర్మంతో ఈ యజ్ఞం సాటిరాదు అన్నాను" అని చెప్పి ఆ ముంగిస తాను ఎక్కడికి వెళ్లేది ఎవరికీ తెలియకుండా వెళ్లి పోయింది. అందుకే పశుహింసారూపమైన యజ్ఞం కంటే అహింసారూపమైన యజ్ఞం గొప్పదని చెప్పింది.

"ముంగిస మనుషులలాగా మాట్లాడటమేమిటి? ఎవరో మహాజ్ఞాని ముంగిస రూపంలో వచ్చి బ్రాహ్మణులతో మాట్లాడి ఉంటాడు. అతడెవరో చెప్ప వీలుంటే చెప్పండి" అని మహా భారత కథనంతా వింటున్న జనమేజయుడు కథ చెబుతున్న వైశంపాయనుడిని అడిగాడు. వైశంపాయనుడు ముంగిస వృత్తాంతాన్ని 11 తెలిపాడు. జమదగ్ని నిగ్రహచిత్తంతో శ్రాద్ధం చేయ సంకల్పించాడు. నిష్ఠతో అందమైన కొత్త కుండలో హోమధేనువు పాలు పిండి అనుకూల ప్రదేశంలో దానిని ఉంచాడు. అతడి మనస్సు పరీక్షించాలని క్రోధ భూతం నిశ్చయించింది. అది ఆకారం ధరించి వచ్చి

# మన పురాణాలు

చూచినవారు పొరపాటున జరిగిందని అనుకొనేటట్లుగా పాలకుండను పడదోసింది. పుణ్యాత్ముడైన జమదగ్ని చూచి కూడా కోపించలేదు. అప్పుడు ఆ భూతం మనస్సులో మెచ్చుకొని అతడితో పుణ్యాత్మా! భృగు సంతతి వారికి ముక్కు మీద కోపం ఉంటుందనే వదంతి లోకంలో ఉంది. అది అసత్యమని ఈరోజు తెలిసింది. నేను ఓడిపోయాను. ఆది అంతం లేని నీ తపస్సుకు నేను భయపడతాను. నా యందు దయచూపు. నా తప్పు సహించు" అన్నది. జమదగ్ని దానిని ప్రేమతో చూచి " నీవు ఏ తప్పు చేయలేదు, నీవు వెంటనే వెళ్లిపో, శ్రాద్ధ సంకల్పం భగ్నమవటం చేత పితృ దేవతలు నన్ను కోపిస్తారు" అనగానే భూతం అదృశ్యమైంది. తర్వాత పితృదేవతలు జమదగ్నిపై కోపంపూని సాక్షాత్కరించి అతడితో " నీవు శ్రాద్ధం చేయాలని తలచి దానికి లోపం కలిగినా ఊరకున్నావు కనుక ముంగిసవై పుట్టు" అని శపించారు. అప్పుడు జమదగ్ని వారికి నమస్కరించి "తపస్సు చేసేవారికి కోపం తగదని క్రోధభూతాన్ని కోపించలేదు. నా తప్పు సహించి దయతో శాపవిముక్తిని ప్రసాదించండి" అని ఎంతో వినయంతో ప్రార్థించాడు. " ఏనాడు నీవు పండితులైన బ్రాహ్మణులు ఒప్పుకొనేటట్లు మహాధర్మాన్ని అధమధర్మంగా నిరూపిస్తావో ఆనాడే నీకు శాపవిముక్తి అవుతుంది" అని పితృదేవతలు శాపవిముక్తి తెలియజేశారు. ఆ ముంగిస ఆవిధంగా పండితులతో సక్తుప్రస్థుడి కథ చెప్పి తగిన రీతిలో ధర్మరాజు అశ్వమేధ యాగాన్ని ఆక్షేపించి శాపవిముక్తి పొంది ఆనందంగా అదృశ్యమైంది.

★★★



## వాల్ పోస్టర్

### కొత్త సినిమా –కథా కమీషు




# “కపుల్ ఫ్రెండ్లీ ”

‘ఈ చిత్రం ట్రైలర్ విడుదలైనప్పుడే ఫీల్ గుడ్ కంటెంట్ ఉండే మూవీ అనే ఇంప్రెషన్ కలగచేసింది. సంతోష్ శోభన్ ప్రతిభగల నటుడు. హీరోయిన్ మానస కూడా ట్రైలర్ తోనే ఆకట్టుకుంది. ఇంతకీ విషయమేంటో చూద్దాం.

శివ (సంతోష్ శోభన్) ఒక బిల్డింగ్ ఆర్కిటెక్ట్. సొంతూరు నెల్లూరు. చెన్నైలో ప్రాజెక్ట్స్ కోసం ప్రయత్నిస్తుంటాడు, కానీ ఒక్కటీ క్లిక్ అవ్వదు. అన్నయ్య ఖర్చులకి డబ్బులు పంపిస్తుంటే ఒక చిన్న అద్దెగదిలో కాలం గడుపుతుంటాడు. ఖర్చులకోసం బైక్ పూలింగ్ చేస్తుంటాడు. అలా మిత్ర (మానస) అనే ఒక అమ్మాయి బైక్ రైడ్ లో పరిచయమవుతుంది. ఆమెది చిత్తూరు. చెన్నైలో లేడీస్ హాస్టల్లో ఉంటూ సాఫ్ట్ వేర్ జాబ్స్ కోసం ప్రయత్నాలు చేస్తుంటుంది. హాస్టల్ ఖాళీ చేయాల్సిరావడం వల్ల వేరే దారి లేక అప్పటికే కాస్త పరిచయమైన శివ రూములో సగం రెంట్ కట్టే కండిషన్ తో చేరుతుంది. అంతే కాకుండా శివకి ప్రాజెక్ట్స్ దక్కడానికి కృషి చేస్తుంది. అలా వారిద్దరి మధ్యన పరిచయం ప్రేమగా మారుతుంది. అయితే అటు ఇటు ఉన్న పెద్దవాళ్లు దానికి అంగీకరిస్తారా లేదా అనే సిచువేషన్లో ఉండగా కథలో పెద్ద ట్విస్ట్. ఆ ట్విస్ట్ ఏమిటి? వారిద్దరి బంధం ఏమౌతుంది..అనేది తక్కిన కథ. కథ, కథనం రెండూ అలా ఎంగేజ్ చేసి కూర్చోబెడతాయి. ఇద్దరు మెచ్యూర్డ్ యంగ్స్టర్స్ మధ్యన కెమెస్ట్రీ ఎలా మొదలయ్యి, ఎలా పరిణామం చెంది ఎలాంటి తప్పులు చేయిస్తుంది.. అంతలోనే మళ్లీ ఎలా కరెక్ట్ చేయిస్తుంది, కీలకమైన జీవితపు మలుపులో ఎలాంటి బాధ్యతను నేర్పుతుంది అనేది నెరేటివ్.

ప్రథమార్థంలో అరగంట వరకు హీరో హీరోయిన్లు బైక్ మీద తిరిగే సీన్లే. రిపీటెడ్ గా కనిపిస్తున్నా బోర్

కొట్టదు. దానికి కారణం నేచురల్ గా ఈజ్ చూపించగలిగే హీరో, కళ్లకి ప్లీజింగ్ గా ఉండే హీరోయిన్ కారణాలు. పాత్రధారుల స్క్రీన్ ప్రెజెన్స్ బాగుంటే కథ అక్కడక్కడే నడుస్తున్నట్టు ఉన్నా బోర్ కొట్టదనడానికి ఇదొక ఉదాహరణ.

కథనం పరంగా చూస్తే చెన్నై సీన్స్ తో పాటు, మరొక టైం లైన్లో కేరళ సీన్స్ కూడా చూపిస్తూ ఒకింత ఆసక్తిని కలిగించాడు దర్శకుడు. ఏదో సస్పెన్స్ ఉందని హింటిస్తూ, దానికోసం వేచి ఉండేలా చేసాడు.

అయితే బరువైన ఆ సస్పెన్స్ ని ఇంఫర్మేషన్ లా కాకుండా, ఇంటెన్స్ మొమెంట్స్ గా మలిస్తే బాగుండేది.

హీరోలో కల్మషం లేని ప్రేమికుడు కనిపించాడు. హీరోయిన్లో ఆర్ద్రమైన ఫీలింగ్ అర్థమయ్యింది. ఇద్దరూ ప్రాక్టికల్ మనుషులే. అంతవరకూ బాగుంది. కానీ వాళ్లల్లో ఎమోషనల్ కోణాన్ని మ్యూజికల్ గా, పర్ఫార్మెన్స్ పరంగా ఇంకా డ్రమటైజ్ చేసుంటే గొప్ప ప్రేమకావ్యం అయ్యుండేదేమో అనిపించింది.

ప్రేమ అంటే కేవలం శారీరక ఆకర్షణ, వయసు వేడి కాదు అంతకంటే పెద్దదైన బాధ్యత కూడా ఉంటుందని తెలిపిన చిత్రమిది.



★★

# వెబ్ పోస్టర్




మలయాళం నుంచి మరో థ్రిల్లర్ సిరీస్ ఇప్పుడు ఓటీటీకి వచ్చింది. మలయాళంతో పాటు ఇతర భాషల్లోను అందుబాటులోకి వచ్చింది. ఆ సిరీస్ పేరే 'రోస్లిన్'. సైకలాజికల్ థ్రిల్లర్ జోనర్లో రూపొందిన ఈ సిరీస్ కి 'షో రన్నర్' గా జీతూ జోసెఫ్ ఉండటంతో సహజంగానే, అందరిలో అంచనాలు పెరిగిపోయాయి. రోస్లిన్' (Secret Stories: Roslin) ఒక ఆసక్తికరమైన సైకలాజికల్ థ్రిల్లర్, ఇది మీనా మరియు సంజన దిపుల అద్భుతమైన నటన, దృశ్యం ఫేమ్ జీతూ జోసెఫ్ పర్యవేక్షణతో ఆకట్టుకుంటుంది. 17 ఏళ్ల అమ్మాయికి ఎదురయ్యే భయానక కలలు, వాటి వెనుక ఉన్న రహస్యాన్ని ఇతివృత్తంగా సాగే ఈ వెబ్ సిరీస్, నెమ్మదిగా సాగినా, చివర్లో ఊహించని మలుపులతో అలరిస్తుంది. రోస్లిన్ (సంజన దిపు) అనే టీనేజ్ అమ్మాయి నిత్యం భయంకరమైన కలలతో, ఆకుపచ్చ కళ్ల పీడకలలతో ఇబ్బంది పడుతుంటుంది. ఒక అపరిచితుడు ఆమె జీవితంలోకి ప్రవేశించిన తర్వాత, ఆ కలలు నిజమై, ఆమె కుటుంబాన్ని ఎలా ప్రభావితం చేశాయనేదే ఈ మిస్టరీ థ్రిల్లర్.

శోభ (మీనా) జాన్ (వినీత్) భార్యాభర్తలు. వారి పెద్ద కూతురే రోస్లిన్ (సంజన దీపు) పసివాడైన ఆరోన్. ఇదే వాళ్ల ఫ్యామిలీ. 'రోజ్ వ్యాలీ'కి సంబంధించిన వ్యవహారాలను చూసుకుంటూ అక్కడి బంగ్లాలో వాళ్లంతా నివసిస్తూ ఉంటారు. రోస్లిన్ తరువాత పుట్టిన 'అలెన్' చనిపోవడంతో, ఆ షాక్ నుంచి కోలుకోవడానికి వాళ్లకి చాలా సమయం పడుతుంది. అలెన్ కి సంబంధించిన జ్ఞాపకాలు రోస్లిన్ ను మరింత ఎక్కువగా వెంటాడుతూ ఉంటాయి.

17 ఏళ్ల రోస్లిన్ కి తరచూ ఒక కల వస్తుంటుంది. ఆకుపచ్చ వర్ణంతో కూడిన కళ్లు కలిగిన ఒక ముసుగు వ్యక్తి తనని తరుముతుండటమే ఆ కల. ఆ స్వప్నం గురించి తల్లిదండ్రులకు ఎన్నిమార్లు చెప్పినా వాళ్లు లైట్ తీసుకుంటారు. అలాంటి పరిస్థితులలో ఒక రీసెర్చ్ వర్క్ ఉందంటూ, జాన్ ఇంటికి 'జెర్రీ' అనే యువకుడు వస్తాడు. అతను శోభ స్నేహితురాలైన కవితకి దూరపు బంధువు. అందువలన పేయింగ్ గెస్ట్ గా ఉండటానికి శోభ – జాన్ అంగీకరిస్తారు.

తన కలలో తరచూ కనిపించే వ్యక్తి అతనేనని గ్రహించిన రోస్లిన్ భయపడిపోతుంది. ఆ విషయాన్ని తలిదండ్రులకు చెబుతుంది. అతని కదలికలు అనుమానంగా ఉన్నాయని అంటుంది. అతని కారణంగా ఏదో ప్రమాదం ముంచుకు రానుందనే సందేహాన్ని వ్యక్తం చేస్తుంది. అప్పుడు రోస్లిన్ తల్లిదండ్రులు ఏం చేస్తారు? జెర్రీ ఎవరు? అతని నేపథ్యం ఏమిటి? రోస్లిన్ ఎదుర్కోబోయే పరిణామాలు ఎలాంటివి? అనేది మిగతా కథ.

★★★




సీరియల్

# పడిలేచిన కెరటం



**యశోదా కైలాష్**

ఒకరోజున జైల్ సూపర్ వైజర్ విజిటింగ్ చేస్తూ శ్రీకాంత్ సెల్ దగ్గర నిలబడి చూసాడు. లోపల శ్రీకాంత్ చేతిలో రవీంద్రుని గీతాంజలి. కాస్త చప్పుడు చేసేసరికి శ్రీకాంత్ గమ్మున లేచి నిలబడ్డాడు. "నిన్ను చూడడానికి ఎవరూ రారా, లేకపోతే ఎవరూ లేరా అని అభిమానంగా పలకరించాడు." ఒక నిర్జీవమైన నవ్వు నవ్వి ఊరుకున్నాడు. అయ్యో పాపం అనుకుంటూ ఆ సూపర్ వైజర్ అక్కడనుండి వెళ్లిపోయాడు.

మనుషులలో మార్పు సహజంగా రావాలి. అలా ఎప్పుడైతే మార్పు వస్తుందో..? అప్పుడే జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకుంటాడు. తను ఏ ఏ తప్పులు చేసాడో, ఆ తప్పులవలన జీవితంలో ఏమి కోల్పోయాడో అర్థం అయ్యేసరికి అతని ఆవేదనకు అంతులేదు. బంగారం లాంటి తపస్విని ఎన్ని మాటలతో అవమానించాడు. ఇక్కడ తమయిద్దరినీ విడదీయడానికి డబ్బు అనే రెండక్షరాలు ప్రధాన పాత్రను పోషించాయి. డబ్బుమీద వ్యామోహం అతనికి విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయేటట్లు చేసింది. స్వంత భార్య దగ్గర అబద్ధాలాడుతూ ఆమెను మోసం చేస్తూ విలాసవంతంగా ఏ పనీ పాటా లేకుండా బ్రతికాడు. తను డబ్బు ఇవ్వననేసరికి డబ్బుకోసం అడ్డమైన దారులూ తొక్కి తాను సర్వనాశనం అయిపోయాడు. ఒకవేళ తపస్వి అమాయకత్వంతో తనను నమ్మి ఆమె ఆస్తినంతా ఇచ్చేసి ఉంటే తపస్వి, తన కూతురు జీవితం రోడ్డు పాలు అయి ఉండేది. చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకుంటే ఏమిలాభం అంటూ ఆక్రోశిస్తాడు.

---

మహీ కి ఆ యూనివర్సి టెంపరరీగా గా పొలిటికల్ సైన్స్ లో లెక్చరర్ పోస్ట్ ఆఫర్ చేసింది. ఇదీ ఒకందుకు మంచిదేననుకుంటూ కాలేజ్ లో టీచింగ్ చేస్తూనే సివిల్ సర్వీస్ ఎక్జామ్ కి ప్రిపేర్ అవసాగింది.. యూనివర్సిటీ లైబ్రరరీ లో కూర్చుని వివిధ రకాలైన పుస్తకాలను రిఫర్ చేస్తూ ముఖ్యమైన పాయింట్స్ నోట్ చేసుకుంటోంది.

# పడిలేచిన కెరటం

పేపర్ లో నోటిఫికేషన్ పడిన వెంటనే యూ..పి..ఎస్ .సి సివిల్ సర్వీస్ ఎక్జామ్ కి అప్లికేషన్ పెట్టుకుంది..మహీ తల్లికి ఫోన్ చేయడం తగ్గించింది. "పోనీ నేను వచ్చి కొంత కాలం నీ దగ్గర ఉండనా మహీ" అని అడిగింది. "వద్దు మమ్మీ, నీవు వస్తే నాకు ఏకాగ్రత ఉండదు. నీ ఒళ్లో పడుకుని నీతో బోలెడు కబుర్లు చెప్పాలనిపిస్తుంది. అంతా అయిపోయాకా రా. నిన్ను మొత్తం ఢిల్లీ తిప్పేస్తాను. ప్రధాని మోడీగారికి నిన్ను పరిచయం చేస్తాను."

"ఏమని చెపుతానో తెలుసా?" మా అమ్మ కేవలం అమ్మేకాదు. ఏక్సిడెంట్ లో తన కాలుని పోగొట్టుకుని కృత్రిమ కాలుతో జీవిస్తోంది. బేంక్ లో ఉద్యోగం చేస్తూ నన్ను పెంచి ఇంతదాన్ని చేసింది. మా నాన్న ఎలా ఉంటారో తెలియదు. నాకు రెండు, మూడేళ్ల వయస్సులో అమ్మతో విబేధాలు వచ్చి విడాకులు తీసుకుని వెళ్లిపోయాడు. "అయితేనేమి!" నాన్న అనే మాట నాకు గుర్తు ఉండదు. నా స్నేహితులు మీ నాన్న లేరానని అడిగితే ఉన్నారు కానీ, ఇద్దరూ విడిపోయారని ధైర్యంగా చెప్పేస్తాను. తండ్రి లేని లోటు లేకుండా నన్ని పెంచి పెద్దచేసిందని." మహీ మాటలకు తన గొంతుకలో దుఖం ఊరుతోంది. తనను తాను సర్దుకుంటూ, చాల్లేవే మహీ, ఉట్టి వసపిట్టవు అయిపోయావు. బై, ఆల్ ది బెస్ట్ అంటూ ఫోన్ పెట్టేసింది.

హరిణి, వినయ్ ఒకరినొకరు ఇష్టపడిన తరువాత, పెద్దలు పెళ్లి చేద్దామన్న నిర్ణయానికి వచ్చినప్పటి నుండి హరిణి, వినయ్ ల మధ్య నున్న బంధం దూరంగా ఉన్నా విడదీయలేని బంధం అన్నట్లుగా, ఒకటే ఫోన్లు, మెసేజ్ లు. వినయ్ వెళ్లి అప్పుడే ఆరునెలలు దాటిపోయాయి. తపస్వి ఆంటీ ఇంటికి హరిణి తరచుగా వస్తూ ఒకోసారి అక్కడే ఉండిపోతోంది. ఒకోసారి శాంతమ్మను అమ్మకు తోడుగా పంపి తను ఇక్కడ ఉండిపోతోంది.

మానస, సందీప్ లకు మనవడు పుట్టాడు. బారసాల వేడుకకు తపస్వి వెళ్లి వచ్చింది.

మరో రెండు నెలలు గడచిపోయాయి.

మహీ కష్టపడి న ఫలితమో, భగవంతుని అనుగ్రహమో లేక ఆ రెండూ కలబోసిన వరమో గానీ యూ..పిఎస్..సి.. పరీక్ష వ్రాయడం , ప్రెలిమినరీ, మెయిన్సు లోనూ సెలక్ట్ అవడం జరిగిపోయింది.. ఇంకా ఇంటర్వ్యూ ఉంది.

చాలా టెన్షన్ గా మహీకి. కానీ ఈ సమయంలో టెన్షన్ పడితే ఇన్నాళ్లూ పడిన కష్టం వృధా అయిపోతుందని తనకు తాను ధైర్యం తెచ్చుకుని ప్రిపేర్ అవుతోంది.

ఇంటర్వ్యూ రౌండ్ చాలా వైటల్ .. ప్రెలిమినరీ, మెయిన్స్ లో సెలక్ట్ అయినా ఇంటర్వ్యూలో సెలక్టు కాకపోతే అంతా వ్యర్థమే..

మహీ చాలా ఆత్మవిశ్వాసంతో ఉంది.. కష్టే ఫలి అన్న సూత్రాన్ని బాగా నమ్ముతుంది.. నా వరకు నేను కష్టపడతాను, తరువాత నా అదృష్టం, భగవంతుని కృప అనుకుంటుంది..

భారతదేశంలో లక్షల్లో యూ.పీ. ఎస్.సి సివిల్ సర్వీస్ పరీక్షకు అభ్యర్థులు హాజరౌతారు. ఐ.ఏ.ఎస్ ఆఫీసర్స్ జనరల్ కేటగిరీలో డభైమందివరకు రిక్రూట్ చేసుకుంటారు.

తెలంగాణా రాష్ట్రం నుండి నలుగురు అభ్యర్థులు ఇంటర్వ్యూ రౌండ్ వరకు షార్ట్ లిస్ట్ చేయబడ్డారు. అందులో ఇద్దరికి రెండోసారి, మహీతోబాటూ మరొకరికి కూడా మొదటి సారే. మహీ ఒక్కర్తే లేడీ కేండిడేట్. మహీతో అటెండ్ అవబోయే మరో ఫ్రెష్ స్టూడెంట్ ఐ.ఐ.టి మద్రాస్ లో ఎమ్.టెక్ చేసి, ఒక సంవత్సరం జాబ్ చేసిన తరువాత ఐ.ఏ.ఎస్ కి అటెండ్ అయ్యాడు.

అనుకున్న తేదీన ఇంటర్వ్యూ ముగిసింది. మహీ ఎకడమిక్ రికార్డ్ అంతా ఎక్స్ట్రాడినరీ గా ఉండడమే

# పడిలేచిన కెరటం

కాదు, కాలేజ్ నిర్వహించిన అనేక స్పోర్ట్స్ పోటీలలో విజేతగా నిలబడింది. బేస్కట్ బాల్ ఆటలో ఛాంపియన్. అలాగే అనేక వకృత్వపు పోటీలవో బహుమతులు గెలుచుకుంది. ఇంటర్వ్యూలో ఆమె చెప్పిన సమాధానాలు ఇంటర్వ్యూ పేనల్ ని ఇంప్రెస్ చేసింది.

తనతోబాటూ రాష్ట్రంలో మరో ఇద్దరిని కూడా పేనల్ సెలక్ట్ చేసింది.

ఈ వార్త విన్న వెంటనే, మహీ కుటుంబ సభ్యులు పట్టరాని ఆనందంతో పొంగిపోయారు. "ఎప్పుడూ ఐ.ఏ.ఎస్ ఆఫీసర్ ని అవుతానని ఇంట్లో అందరికీ చెప్పేది." ఏదో తెలియక అంటోంది, అదేమైనా వెంటనే బజారుకి వెళ్లి కొనుక్కుని తెచ్చుకునే వస్తువా" అనుకుంటూ నవ్వేవారు. కాని మహీ లాంటి అమ్మాయిలు తాము తలచుకుంటే ఏదైనా సాధించగలరని నిరూపించింది. వినయ్ అయితే " హార్టీ కంగ్రాట్యులేషన్స్ మై డియర్ లవ్లీ సిస్టర్, ఐయామ్ ప్రౌడ్ ఆఫ్ యూ" అంటూ మెసేజ్ ఇచ్చాడు. తపస్వి ఆఫీస్ లో అందరూ తపస్విని అభినందించారు. వివిధ మీడియా ఛానల్స్, తల్లీ, కూతుళ్ల ఇంటర్వ్యూస్ ని తీసుకున్నారు. తపస్విని ఆఫీస్ లో అందరూ అభినందించడమే. "అటువంటి కూతురునుకన్న మీరు అదృష్టవంతులంటూ!" తపస్వి అక్కా, బావా అయితే ఒకటే మురిసిపోయారు.

మహిమను ముసోరీ కి ట్రైనింగ్ కు వెళ్లమని ఆర్డర్స్ వచ్చాయి. వెంటనే వెళ్లిపోయింది. ట్రైనింగ్ తరువాత గవర్న్ మెంట్ ప్రొసీజర్స్ చాలా ఉంటాయి. గవర్న్ మెంట్ హై డిగ్నినటరీస్ ను కలవవలసివస్తుంది. ప్రెసిడెంట్ తో సహా. తరువాత పోస్టింగ్స్ ఉంటాయి. ట్రైనింగ్ పిరియడ్ కూడా చాలా క్లిష్టమైనది. ఎడ్మినిస్ట్రేటివ్ ఫీల్డ్స్ అన్నింటినీ స్టడీ చేయవలసి ఉంటుంది.

----

రోజూ ఉదయాన్నే వార్తా పత్రిక తప్పనిసరిగా చదువుతాడు శ్రీకాంత్. ఆరోజు జైలులో తను చేయాలసిన విధులన్నింటినీ ముగించుకున్నాడు. యోగా, మెడిటేషన్ కూడా పూర్తి అయింది. మధ్యాహ్నం వేళ రెండుగంటలు అక్కడున్న ఖైదీలకు కంప్యూటర్ నేర్పించడంలో శిక్షణ ఇస్తూ ఉంటాడు. అలా నేర్పించమని ఒకరోజు జైలు సూపరింటండెంట్ గారు తనను ఆదేశించారు. జైలులో నాలుగు డెస్క్ టాప్ కంప్యూటర్స్ ఉన్నాయి. జైలు లైబ్రరీ కి వెళ్లి న్యూస్ పేపర్ తీసుకుని ఒక బెంచ్ మీద కూర్చున్నాడు. రెండో పేజీలో ఒక వార్త అతన్ని ఆకర్షించింది. తెలంగాణా రాష్ట్రంలో అతి పిన్న వయస్సు లో ఫస్ట్ అటెమ్ట్ లో సెలక్ట్ అయిన ఐ.ఏ.ఎస్ ఆఫీసర్ మిస్. మహిమ అని పెద్ద పెద్ద అక్షరాలతో ఉంది.

మహిమ ఫొటో తోబాటూ, ఆమె తల్లిగారైన శ్రీమతి తపస్వి ఫొటో కూడా పేపర్ లో వేసారు. ఒక ఛానల్ వాళ్లు తీసుకున్న ఇంటర్వ్యూన్ని పేపర్ లో ప్రచురించారు. ఆ వార్త సారాంశాన్ని పూర్తిగా చదివిన శ్రీకాంత్ కళ్లు ఆశ్చర్యంతో పెద్దవైనాయి. పదే, పదే ఆ ఫొటోలకేసి చూసాడు. తన కూతురు మహిమ. అప్పుడే ఎంత పెద్దదైపోయింది. ఇరవై మూడు సంవత్సరాల మహిమ. అసలు తను ఎప్పుడైనా తన కూతురిని పుట్టినప్పుడు చేతుల్లోకి తీసుకున్నాడా?" కూతురు పుట్టిన రెండు సంవత్సరాలకే కదా తను శాశ్వతంగా తపస్వి నుండి బయటకు వచ్చేసాడు. చిట్టితల్లి అప్పుడే ఎంత పెద్దదైంది? ఐ.ఏ.ఎస్ ఆఫీసర్ గా సెలక్ట్ అయింది తన కూతురు. పొడుగ్గా, అందంగా ఎంత బాగుంది. తన ఉన్నతికి తన తల్లే ప్రధాన కారణమని, తండ్రికి దూరమైనా, ఆ బాధ తెలియనీయకుండా, తనకోసం

# పడిలేచిన కెరటం

ఎన్నో త్యాగాలు చేసిందని ఇంటర్వ్యూలో పేర్కొంది.

ఆ వార్త చదవగానే అతను సిగ్గుతో కుంచించుకుపోయాడు.

తను ఈ నాడు ఒక గొప్ప తండ్రి స్థానంలో ఉండి ఉంటే తన కూతురు సాధించిన ఘనతకి పట్టరాని సంతోషంతో సంబరాలు చేసేవాడు. కానీ ఒక దేశద్రోహిగా ఇలా జైలుకి అంకితమైన తను మహిమకు కన్న తండ్రినని చెప్పుకోలేని నిస్సహాయస్తితిలో ఉన్నాడు. ఎవరికైనా చెపితే "ఛూ అంటూ తనమీద ఉమ్మేస్తారు!" కళ్లనుండి నీళ్లు ధారగా కారిపోతూ ఆ అక్షరాలను తడిపివేస్తుంటే ఇంక అక్కడ ఉండలేక లేచి నిలబడి తన సెల్ దిక్కుగా వడి వడిగా సాగిపోయాడు. ఆరోజు తపస్వి బేంక్ నుండి వస్తూనే "శాంతమ్మగారూ అంటూ పిలిచింది!"

"ఏమ్మా, వచ్చేసారూ, ఉండండి ఒక్క క్షణం కాఫీ తెస్తానంటూ" వంటగదిలోకి వెళ్లింది.

శాంతమ్మగారు తన దగ్గరకు వచ్చి దాదాపు ఆరు సంవత్సరాలు పూర్తి అయ్యాయి. మహీ ఇంటర్ పూర్తి అయ్యాకా, డిగ్రీ చదువు నిమిత్తమై ఢిల్లీ వెళ్లబోయే సమయానికి అక్క పంపించింది. కేవలం వంటకి మాత్రమే అనుకున్న తను, శాంతమ్మ మొత్తం ఇంటి బాధ్యతను చూసుకుంటోంది. పనిమనిషి చేత దగ్గరుండి పనులు చేయించడం, ఇంటికి కావాలసిన వెచ్చాలు, కాయగూరలు లిస్ట్ ప్రకారం పనిమనిషి ని తీసుకుని కొనుక్కుని రావడం, ఇంటిని నీట్ గా పెట్టడం, ఎవరెవరికి ఫష్ట్ న డబ్బులివ్వాలో గుర్తుచేయడం లాంటివెన్నో.

ఆవిడ వచ్చినప్పటినుండి తపస్వికి ఎంతో హాయిగా ఉంటోంది. ఏ విషయంలోనూ టెన్షన్ లేకుండా, అరే, ఈ వస్తువు లేదే, మరచిపోయానే, తెప్పించుకోవాలన్న లాంటి విషయాలూ, సందర్భాలూ కలగడం లేదు. ఇంట్లో సొంత తల్లి ఉంటే ఎంత బాధ్యతగా చూసుకుంటారో అలాగ ఉంటున్నారు శాంతమ్మగారు. పదిమంది చుట్టాలొచ్చినా చిరునవ్వుతో రుచికరంగా వండి పెడుతుంది. ఆవిడ తో మొట్టమొదటిసారి మాట్లాడినపుడు నెలకు ఇరవై వేలు జీతం ఇస్తానంది. మీ జీతం బేంక్ లో వేస్తాను, పెద్దవయస్సులో అక్కరకు వస్తుందని ప్రతీనెల చేతిఖర్చులకంటూ కొంత తీసి ఇచ్చి మిగతాది ఆవిడ అకౌంట్ లో జమ చేస్తోంది. అదీగాకా, ప్రతీ సంవత్సరం రెండు వేల రూపాయలు జీతం పెంచుతోంది. ఆవిడకు అనారోగ్య సమస్యలేమీ లేవు ప్రస్తుతం వరకు. భవిష్యత్ లో ఆరోగ్య భీమా ఉంటే మంచిదని ఒక అయిదు లక్షలకు ఇన్స్యూరెన్స్ తీసుకుంది ఆవిడ పేరు మీద. బేంక్ ఖాతాలో డబ్బు చెక్ చేసి చూస్తే దాదాపు పదిహేను లక్షలవరకు ఉంది. ఈ విషయం ఆవిడకు చెప్పాలనే బేంక్ నుండి వస్తూనే ఆవిడ్ని పిలిచింది.

శాంతమ్మగారు వేడి కాఫీ తో బాటూ అప్పుడే ఫ్రెష్ గా చేసిన కారప్పూస ఒక ప్లేట్లో పెట్టి టీపాయ్ మీద పెట్టింది. మహీ శెలవులకు వచ్చి ఢిల్లీ వెడుతున్నప్పుడు రక రకాల పిండివంటలు, పొడులూ పచ్చళ్లూ, ఎవరూ చెప్పకుండానే చేసి పేక్ చేయించి సర్ది ఇస్తుంది.

"ఏమ్మా ఏదైనా చెప్పాలనుకుంటున్నారా?"

"హా, మీరూ కాఫీ తెచ్చుకుని అలా కూర్చోండి శాంతమ్మగారూ!"

"తాగుతానులేమ్మా, పనిమనిషి పద్మ వస్తుంది కదా, దానికి టీ పెట్టాలికదా, అప్పుడు తాగుతాను."

"మీకు ప్రతీనెలా ఇవ్వాలసిన జీతం బేంక్ లో డిపాజిట్ చేస్తున్నాను కదా. ఆ సంగతి మాట్లాడదామని."

"ఇప్పుడు ఆ లెక్కలెందుకమ్మా తపస్వీ!" మీదగ్గర డబ్బులెక్కడికి పోతాయ్?"

"పోతాయని కాదు. మీకూ అవగాహన ఉంటే మంచిది కదా!"

ఇప్పటివరకూ డిపాజిట్ అయిన డబ్బులు దాదాపు పదిహేను

# పడిలేచిన కెరటం

లక్షల పై చిలుక వరకూ జమ అయ్యాయి. మీకు చెప్పి దాని ఫిక్స్డ్ చేయాలనుకుంటున్నాను అయిదు సంవత్సరాలవరకు.

"ఆ మరో సంగతి, మీకు మెడలోనూ, చేతులకూ ఏమీ లేవు. బోసిగా తిరుగుతున్నారు. చేతికి రెండు జతలగాజులు, మెడలో ఒక రౌండు పేట్ల గొలుసు కొందామని అనుకుంటున్నాను మీ డబ్బులో నుండి. ఒక అయిదు లక్షలు ఖర్చు అయినా మిగతా పదిలక్షలకూ ఫిక్స్డ్ డిపాజిట్ చేస్తాను. రేపు మహీ పెళ్ళికి మీ ఒంటిమీద బంగారం మెరవవద్దా, కాస్త హాస్యంగా నవ్వుతూ అనేసరికి శాంతమ్మ "మీరేం చేసినా నా మంచికే కదమ్మా!" అలాగేనని నవ్వుతూ జవాబిచ్చింది.

"మీరు మా ఇంట్లో ఒక సభ్యులు శాంతమ్మగారూ. మీరు వంటమనిషి అన్న భావన మాకు లేదు. మీకు ఒక వేళ ఓపిక లేక వంట చేయలేకపోయినా మా ఇంట్లోనే ఉంటారు. మీరు మరెక్కడకూ వెళ్లనవసరం లేదని చెప్పేసరికి శాంతమ్మ గబుక్కున తపస్వి దగ్గరకు వచ్చేసి ఆమె రెండుచేతులను పట్టుకుని తన హృదయానికి హత్తుకుంది. ఆనందంతో ఆవిడ కళ్లల్లోనుండి దుఖాశృవులు రాలిపడ్డాయి. అన్ని లక్షల డబ్బు ఆవిడ ఇంతకముసుపు ఎప్పుడూ చూడనైనా లేదు.

తపస్వి లాంటి మంచి మనస్సున్న ఇంటిలో తనకింత చోటు దొరికినందుకు తనెప్పుడూ ఆ భగవంతుడికి కృతజ్ఞతలు సమర్పించుకుంటుంది.

మహీ మూడు నెలల ట్రైనింగ్ పూర్తి అయింది. మరో మూడు నెలలకు యూ.పీ లో ఒక డిస్ట్రిక్ట్ కు సబ్ డివిజనల్ ఆఫీసర్ గా టెంపరరీ ఎపాయింట్ మెంట్ ఇచ్చారు. మూడు నెలలు పూర్తి అయ్యాకా ఏ స్టేట్ లో ఏ కేటగిరీ లో నియామకం జరుగుతుందో తెలుస్తుంది. తపస్వి కి హైద్రాబాద్ లో పోస్టింగ్ దొరికితే బాగుండుననుకుంటోంది. కానీ, గవర్నమెంట్ ఉత్తర్వులు ఎలా ఉంటాయో దాన్ని అనుసరించక తప్పదు.

---

ఆరోజు ఆదివారం. ఉదయం ఎనిమిది గంటల సమయం. హరిణి వస్తానని ఫోన్ చేసింది. మీ అమ్మగారిని కూడా తీసుకుని రా. అలా ఏదైనా గుడికి వెళ్ళొద్దాం, మధ్యాహ్నం లంచ్ మా ఇంట్లో అని చెప్పింది. అంతకముందు రోజు రాత్రే శాంతమ్మగారితో చెప్పేసిందేమో, ఆవిడ వంట రెడీ చేసేస్తోంది. తను ఈ మధ్య గుడికి వెళ్లి చాలా రోజులైపోయింది. ఒక్కర్తీ వెళ్లడానికి బద్ధకిస్తుంది. ఇప్పుడైతే కనకు బోలెడంత కంపెనీ ఉంది. అందరూ కలసి వెడితే ఆ సరదానే వేరు.

మరో గంటకి అందరూ బయలదేరి గుడికి వెళ్లారు. ఆంజనేయస్వామి గుడి అది. ఎంతో ప్రశాంతంగా ఉంది తపస్వికి. మహీ కి జాబ్ వచ్చి ఎక్కడో సెటిల్ అవుతుంది. ఎక్కడో ఏమిటి? హైద్రాబాద్ లోనే పోస్టింగ్ రావాలని ఆ వెంకటేశ్వరస్వామి కి మొక్కుకుంది కూడా. కూతురు దగ్గరలో ఉంటే బాగుంటుందని మనసారా కోరుకుంటోంది. ఇంకో ఆరు సంవత్సరాల సర్వీస్ ఉంది తనకు. మహీ జాబ్ లో స్థిరపడిన వెంటనే మంచి సంబంధం చూసి పెళ్లి చేయాలి. ఇప్పటికే చాలా సంబంధాలు వస్తున్నాయి. మహీతో ఏమీ చెప్పకుండా తను నిర్ణయించలేదు. అక్క కూడా ఏవో రెండు సంబంధాల గురించి చెప్పింది. ఒక సంవత్సరమైనా పడుతుందేమో దానికి సంబంధం కుదిరి పెళ్లి అయ్యేసరికి. వినయ్ కూడా మహీ పెళ్లి కుదిరిన తరువాతే తను చేసుకుంటానంటున్నాడు. ఇద్దరి పెళ్లిళ్లూ కొన్ని రోజుల వ్యవధిలో జరుగుతాయేమోనని అందరూ ఊహాగానాలు చేస్తున్నారు. గుడిలో మహీ పేరు మీద అర్చన చేయించి ఇంటి దారి పట్టారు.

హరిణీ వాళ్లూ సాయంత్రం వరకూ సరదాగా కబుర్లు చెపుతూ ఉండిపోయారు. సరస్వతమ్మ అడిగింది "మీ అమ్మాయికి

# పడిలేచిన కెరటం

పెళ్లి సంబంధాలు వస్తున్నాయా తపస్విగారూ అంటూ.” ఇంకా సీరియస్ గా చూడడం లేదు సరస్వతి గారూ, కానీ ఆ మధ్య అక్క చెప్పింది. మహీకి సంబంధాలు ఉన్నాయని. మా కొలిగ్స్ కూడా ఏవో సంబంధాలు చెప్పారు. మహీ లేకుండా నేనేమీ సమాధానమివ్వలేను కదాండీ. అదింకా ట్రైనింగ్ పిరియడ్ లో ఉంది. ఎక్కడ పోస్టింగ్ చేస్తారో తెలియదు. ఆ విషయం తెలిసిందంటే సంబంధాలు చూడడం తేలికౌతుంది. హరిణి, వినయ్ ల పెళ్లి సంబంధం తేలికగా కుదిరిపోయింది. మా మహీ కి ఎంత కాలం పడుతుందో ఏమో?”

“అయ్యో మన మహీకేమి తక్కువ తపస్వి గారూ?” అందం, చదువు, వినయం అన్నీ పుణికి పుచ్చుకున్న బంగారుతల్లి. ఏ రాకుమారుడు రానున్నాడో!” ఆవిడ సరదాగా నవ్వుతూ అనేసరికి హరిణి, తపస్వి ఫక్కున నవ్వేసారు. “అవునమ్మా, పంచకల్యాణి గుర్రం ఎక్కి అందాల రాకుమారుడు మన మహీని వెతుక్కుంటూ రాబోతున్నాడు. అతని రాజ్యం నుండి బయలదేరాడుట. మరి మధ్యలో దట్టమైన అడివి. ఆ అడవిని దాటుకుంటూ రాడానికి కొంత సమయం పడుతుంది కదా. మనం వేచి చూడాలంటూ చెప్పేసరికి అక్కడ మరోసారి నవ్వుల వాన కురిసింది. శాంతమ్మగారు వేడి వేడి బజ్జీలు చేసింది. భలే రుచిగా ఉన్నాయంటూ అందరూ కలిసి సరదాగా తిని కాఫీతాగారు. ఆ తరువాత కొద్దిసమయం కూర్చుని వెళ్లిపోయారు.

ఆరోజు రాత్రి ఎనిమిది గంటలకు మానస ఫోన్ చేసింది మామూలుగా. మాటల సందర్భంలో అసలు వినయ్ యూ.ఎస్ వెడతాడని ఎవరమూ అనుకోలేదు. వాడు హైద్రాబాద్ లో సెటిల్ అవుతాడేమో అందరం అక్కడే ఉందామని అక్కడో ఫ్లాట్ కొందామని మీ బావగారన్నారు. వాడు సడన్ గా యూ.ఎస్ వెళ్లిపోయాడు. మీ బావగారు రిటైర్ అయినాకా ఖాళీగా కూర్చోలేక మళ్లీ కాలేజ్ లో పార్ట్ టైం క్లాస్ లు తీసుకుంటున్నారు. ఊళ్లో పొలాలూ అవీ చూసుకోలేక అమ్మే సారు కదా. మా వాటితోబాటూ నీవి కూడా. ఒకందుకు మంచిదే. పెద్దాడు అర్జున్ బెంగుళూర్ వచ్చేయమంటున్నాడు మమ్మలని. ఈయనకు బెంగుళూర్ ఇష్టంలేదు. హైద్రాబాద్ రావడం ఇష్టమే. అక్కడ ఫ్లాట్ కొనుక్కుని వచ్చేస్తే అన్న ఆలోచన వస్తోందే తపస్వీ. ఏమంటావంటూ తపస్విని అడిగింది.

“నిజమే అక్కా, అక్కడ ఇద్దరుండి ఏమిచేస్తారు?” వినయ్ పెళ్లి బాధ్యత అయిపోతే నీవు ఖాళీనే. అర్జున్ వాళ్లూ కూడా హైద్రాబాద్ వచ్చేస్తే బాగుంటుంది. ఇద్దరూ సాఫ్ట్ వేర్ లోనే కదా పనిచేసేది. వాళ్లకు అవకాశాలు ఎక్కువ ఇక్కడ రావడానికి. మహీ కి హైద్రాబాద్ లోనే పోస్టింగ్ అయితే బాగుండునని నేను అనుకుంటున్నాను. దానికీ పెళ్లి సంబంధాలు వస్తున్నాయి. ఇంతవరకు దానితో దాని పెళ్లి గురించి మాట్లాడనే లేదు. దాని ఇష్టాలూ, అభిరుచులు ఎలా ఉన్నాయో తెలుసుకోవాలికదా.

(ఇంకా ఉంది )

కథ



# నాన్నకు ఏమైంది ..?

ఈ శ్రీనివాస రెడ్డి

“ నాన్నా.. కాలేజీకి వెళ్ళున్నా....” హాల్లో కుర్చుని నింపాదిగా కాఫీ తాగుతూ న్యూస్ పేపర్ చదువుతున్న తండ్రి ఎదురుగా నిలబడి అన్నది మాహి.

మాహి తండ్రి విశ్వం నుంచి ఏ సమాధానం రాలేదు. కనీసం న్యూస్ పేపరు కూడా పక్కకు తీయలేదు ఒక్క నిమిషం మౌనంగా నిలబడి ఏమి చెయ్యాలో అర్థంకాక ముందుకు కదిలింది మహి

ఇంతలో “ వుండమ్మా...” అంటూ మాహి తల్లి స్వర్ణ తన హ్యాండ్ బ్యాగ్ తో మాహి దగ్గర వేచ్చింది.

హ్యాండ్ బ్యాగ్ లా ఓ రెండు నిమిషాలు వెతికాక, ఓ ఏభై రూపాయల నోటు చేతికి తగిలింది. దాని వంక ఓక్షణం చూసి ఏమనుకుందో ఏమో, దాన్ని మాహికిస్తూ ‘వచ్చేటప్పుడు ఆటోలోరా.. “అన్నది.

“రోజూ ఆటోలో రావటానికి మనమేమన్నా ఆగర్భ శ్రీమంతులమా.. అయినా ఆడపిల్లలకు బస్సు ఫ్రీ కదా ?ఎందుకు డబ్బులు ఖర్చు పెట్టటం ”న్యూస్ పేపర్లో నుంచి విశ్వం మాటలు కాస్త కఠవుగా వచ్చాయి.

“ ఆడపిల్లని ఆటోల్లో తిప్పటానికి ఆగర్భశ్రీమంతులే అయ్యిండక్కరలేదు. “ విశ్వం మాటలకు స్వర్ణ గట్టిగానే జవాబిచ్చింది.

విశ్వం మరి మాట్లాడలేదు .

మాహి మౌనంగా ఇంట్లో నుంచి కాలు బయట పెట్టింది.ఇంటి దగ్గర నుంచి బస్సు స్టాప్ దగ్గరే ..ఓ ఐదు నిమిషాలు నడిస్తే సరి పోతుంది .కాని సాయంత్రం వేళల్లో బస్సులు చాల రద్దీగా ఉంటున్నాయి .ప్రభుత్వం ఆడవాళ్లకు బస్సు ఫ్రీ అనగానే అందరు బస్సులకే ఎగబడుతున్నారు ,అందుకని అప్పుడప్పుడు రద్దీగా ఉన్న రోజు ఆటకి రావటం మాహికి అలవాటు .బస్సు స్టాప్ వైపు అడుగులు పడుతున్నాయి కాని మాహి ఆలోచనలన్నీ తండ్రి విశ్వం చుట్టూనే తిరుగుతున్నాయి .

తన పట్ల తండ్రి ప్రవర్తిస్తున్న తీరును ఒక పట్టాన మాహి జీర్ణించుకోలేక పోతోంది .ఎందుకు నాన్న ఇలా మాట్లాడుతున్నారు ,ఉన్నట్టుండి

కథ

అయనకు ఏమయ్యింది . అంతకుముందు స్కూల్లో ఉన్నప్పుడు ,స్వయంగా తానే కారులో తనతో వచ్చి , స్కూల్ లో దింపి మళ్ళి వెనక్కి తీసుకెళ్ళే వాడు . వచ్చేటప్పుడు ,వెళ్ళేటప్పుడు ఏది అడిగితే అది కొనిచ్చేవాడు .

కాని తను కాలేజి కి వచ్చిన దగ్గర నుంచి ఆయన తీరు మారి పోయింది .ఏది అడిగినా విసుక్కుంటున్నాడు .ప్రతి దానికి లెక్కలు వేసి ఎంత మిగులుతుందా అని చూస్తున్నాడు .

కూతురు మాహి కే కాదు ,భార్య స్వర్ణకు కూడా ఈ మధ్య భర్త విశ్వం తీరు అంతు బట్టటం లేదు .

★★★★

విశ్వం బ్యాంకు లో కాషియర్ గా పని చేస్తుంటే , స్వర్ణ ఓ కార్పోరేట్ స్కూల్లో టీచరుగా పనిచేస్తుంది . మహి ఒక్కతే కూతురు . ఏ చీకు చింత లేని కుటుంబం .

నిజం చెప్పాలంటే ,విశ్వం డబ్బు గురించి పెద్దగా ఆలోచించే మనిషి కాదు, పెళ్ళైన కొత్తలోనే బ్యాంకు లోన్ ఇస్తోందని , ఓ టూ బెడ్ రూమ్ ఇల్లు ,ఓ లక్జరి కారు కొనేసాడు .భార్య బిడ్డలకు ఏ లోటు లేకుండా చూసుకునేవాడు.

సినిమాలకు, షికార్లకు ..టూర్లకు ఖర్చుకు వెనకాడకుండా తిప్పేవాడు.బట్టలు,నగలు .. ఒకటేమిటి ..భార్య అడిగినవి , అడగనివి అన్నీ ముందుగానే కొనిచ్చేవాడు .

ఏ నాడు స్వర్ణ జీతం గురించి అడిగిన పాపన్న పోలేదు . తన జీతాన్ని తనే ఖర్చుపెట్టుకోమనేవాడు .స్వర్ణ , విశ్వం లాంటి భర్త దొరికినందుకు ఎంతో మురిసిపోయేది .

ఎప్పుడన్నా కూరగాయల కొట్ల దగ్గర , ఆటో వాళ్ళ దగ్గర విశ్వం భార్య స్వర్ణ ఓ సగటు మధ్య తరగతి ఇల్లలులా బెరాలాడుతూ ఉంటె

"బీదవాళ్ళ దగ్గర బెరాలేవిటి ...నువ్వు ఎంత బేరం ఆడినా పది పదిహేను కన్నా మిగల్చ లేవు..కాని ఆ బడుగు జీవులకు ఆ పది పదిహేను తోనే బతుకు వెళ్ళిపోతుంది వదిలేయ్ " అనేవాడు

" ఆ పది పదిహేను మా ఆడవాళ్ళకు ఎక్కువే . బెరమాడగా మిగిలిన డబ్బులు దాచుకుంటే, ఏ జాకెట్ ముక్కో కొనుక్కోవచ్చు .." అంటూ తనని తాను సమర్ధించుకునేది స్వర్ణ

"ఆ డబ్బు నేనిస్తాను ..నువ్వు ఇకనుంచి రోడ్డు మీద బెరాలాడకు ...ఒకవేళ అంతగా బెరాలాడాలని ఉంటె ఏ చీరాల షాపులోనో , నగలషాపులోనో బెరాలాడు ." అంటూ ఒప్పుకునేవాడు కాదు

"అటువంటి మనిషి ఇప్పుడు పావలాకి, అర్ధకి కుడా బెరాలాడుతున్నాడు. ఒకటో తారీకు రాగానే జీతం మొత్తం అణా పైసలతో లెక్క చెప్పలంటున్నాడు . ఏమిటి ఈ మనిషి ఇలా మారి పోయాడు .డబ్బు దగ్గర ఇంత ఖచ్చితంగా ఉంటున్నాడు " అని స్వర్ణ రోజుకి ఓ వందసార్లన్నా అనుకుని ఉంటుంది .

తన భర్త వ్యవహారం స్వర్ణ కేమి అంతు పట్టకుండా ఉంది.కట్టుకున్నందుకు తప్పదు కదా ..మొగుడైనా ..మానైనా ..భరించాల్సిందే అని సరి పెట్టుకునేది . తానే మొగుడికి తెలియకుండా పది పరకా దాచి ..మాహి అవసారలకు సర్దేది .

★★★

కాలం ఎవ్వరికోసం ఆగదు .ఇష్టం ఉన్నా లేకపోయినా కాలం తో,కట్టుకున్న వాళ్ళతో పరిగెట్టాలిసిందే .

మాహి డిగ్రీ పూర్తి చెయ్యటం , ఉద్యోగం సంపాదించటం చక చకా జరిగి పోయాయి .

తన మొదటి జీతం తో తల్లిదండ్రులిద్దరికి బట్టలు కొన్నది మాహి , తండ్రికి బట్టలు ఇచ్చి ఆశీర్వదించమంటే " సంపాదిస్తున్నాను కదా అని ఇష్టం వచ్చినట్టు ఖర్చు పెట్టకు ..వచ్చిన జీతం వచ్చినట్టు దాచుకో "అంటూ నాలుగు అక్షింతలు వేసాడు

మౌనంగా అక్కడనుంచి వంటగదిలోకి వచ్చి ..

కథ

" ఏమిటమ్మా ..నాన్న తీరు ...కొత్త బట్టలు కొని మూడేళ్ళు అయ్యింది . నేను కాలేజిలో చేరినప్పుడు కొన్నావే .ఇంకా నీకైతే ఎప్పుడ కొన్నాడో నాకు గుర్తు లేదు .కొత్త బట్టలకు కుడా ఇలా .."మాహి మాటలకు ఓ జీవం లేని నవ్వు నవ్వేసింది స్వర్ణ

"నిన్నటి దాకా ..నీ జీతం, ఆయన జీతం రెండు తానే తీసుకుని దాచుకున్నాడు .ప్రతి దానికి రేషన్ పెట్టాడు . మనమేమన్న సుఖపడ్డామా .ఇప్పుడు నేను సంపాదించే డబ్బు మీద కుడా ఆయాన అజమాయిషీ ఏమిటి .." అంటూ తండ్రిని నిష్టురాలాడింది

" ఏమో నమ్మ నాకు అదే అంతు పట్టటం లేదు . నువ్వు కాలేజి చేరేంత వరకు మీ నాన్న మనల్ని కాలు కింద పెట్టనివ్వకుండా చూసుకున్నాడు .కాని ఆ తరువాత ఏమయ్యిందో ఏమో ..నాకు తెలిసి నేనేమి తప్పు చెయ్యలేదు .."లోగొంతుకతో కుతురికి సమాధానం ఇచ్చింది

" నేను మాత్రం ఏ తప్పు చేసాను ...అంటే నన్ను చదివించటం నాన్నకు ఇష్టం లేదా ?"అనుమానంగా అడిగింది

" అదేమీ అయ్యుండదు ..చదివించటం ఇష్టం లేకపోతే అసలు కాలేజిలో నే చేర్చేవాళ్ళు కాదుగా ..పైపెచ్చు ఫీజు ఎక్కువైనా వెనుకాడకుండా నిన్ను మంచి కాలేజిలో చేర్చారు ....మంచి ఉద్యోగం వస్తుందని .."స్వర్ణ సముదాయించింది కూతుర్ని

"అందుకనే కదా నేను కుడా ఈ మూడేళ్ళు మౌనంగా తల వంచుకుని వెళ్ళిపోయాను .కాని ఇప్పుడు ఉద్యోగం వచ్చినా కుడా .." తన అసంతృప్తిని వెళ్ళ గాక్కింది

" ఉష్ ....పెద్దగా మాట్లాడకు ... విన్నారంటే రేపటి నుంచి నీ జీతం కుడా ఆయనే తీసుకుని ..నీ మొఖాన కుడా ,నా లాగ ఏ పదో పరకో తగలేస్తారు రోజు " అంటూ మాహి నోరు మూయించింది స్వర్ణ

★★★

'రేపు ఆఫీసు నుంచి త్వరగా రా?' లోపలికొస్తూ అన్నాడు విశ్వం మాహిని చూస్తూ 'ఎందుకు? ఆఫీసులో వర్క్ కూడా ఉంది'

'నీతో కొంచం పని ఉంది. ఎక్కువసేపు కాదు, మహా అయితే ఓ గంటన్నర అంతేలే''అది సరే కానీ ఆ గంటన్నర ఏం చేయాలి?' విసుగొచ్చింది మాహికి

'నోరు మూసుకుని, కుదురుగా కూర్చోవాలి'విశ్వం విసుక్కున్నాడు

'ఎక్కడ? ఎందుకు?' విసుగు ఎక్కువైంది మాహికి

'పెళ్లిచూపుల్లో' ముక్తసరిగా చెప్పి వెళ్ళిపోయాడు విశ్వం

పెళ్లి చూపులా ...ఆ మాట విన్న మాహికి ఉత్సాహం, కుతూహలం ఏవీ రాలేదు.

'ఇప్పుడప్పుడే ఇలాంటి ప్రోగ్రామ్స్ వద్దు ? జాబ్ వచ్చి రెండు నెలలు కుడా కాలేదు . మీకెందుకంత తొందర?'ఇలాంటి డైలాగ్స్ వల్ల ప్రయోజనమేం ఉండదు అని మాహికి తెలుసు . పైగా మాహికి వాళ్ళ నాన్న సంగతి తెలియంది కాదు.

అందుకనే వెంటనే మాహి తల్లి వంక చూస్తూ ,"అమ్మా ..నువ్వన్నా చెప్పు నాకు పెళ్లి ఇష్టం లేదు "అన్నది

మాహి కళ్ళలో సన్నటి నీటి తెర కనిపించింది స్వర్ణకు

కూతుర్ని దగ్గరకు తీసుకుంటూ ," ఇప్పుడు పెళ్లి చేసుకోవటం ఇష్టం లేదా ..ఎప్పటికి పెళ్లి చేసుకోవటం ఇష్టం లేదా ?" అంటూ అనునయించింది

" ఎప్పటికీ ఇష్టం లేదు ?"అంటూ నసిగింది మాహి

"ఎందుకని .."

"పెళ్లి చేసుకుని నువ్వేమి సుఖపడుతున్నావు .."

"అందరూ మీనాన్నలా ఉండరుగా ..అయినా మీ నాన్న మనల్నేమి రాచి రంపాన పెట్టట్లేదుగా "

సాధారణ

కథ

" ఏమో నమ్మ నాన్న వాలకం చూస్తుంటే నన్ను త్వరగా వదిలించు కోవాలని చూస్తున్నాడని పిస్తోంది ..."

" మంచిదేగా ..బయటకెళ్ళి హాయిగా బతకోచ్చుగా .."

" ఏమో ఆ వచ్చేవాడు ..నాన్న లాంటి వాడైతే ?"

" ఎందుకలా అనుకోవాలి ?"

"ఏమో నాన్న ..ఎక్కువ కట్నం ఇవ్వాల్సి వస్తుందని ..ఏ అనకారినో ...బికారినో తీసుకొచ్చి చేస్తే ..వాడు రేపటి నుండి నా జీతం కోసం నన్ను నానా తిప్పలు పెట్టాడని గ్యారెంటీ ఏమిటి .."

" అలా చేస్తే ..నేను ఉరుకుంటానా ?"

"ఇన్నాళ్ళు ఉరుకోలేదా ?"

" దేనికైనా ఒక హద్దు ఉంటుంది .ఆ హద్దు మీ నాన్న దాటితే ..నేను నా హద్దులు దాటుతా ..నువ్వేమి కంగారు పడకు " అంటూ ధైర్యం చెప్పింది స్వర్ణ కుతురికి . తల్లి మాటలతో అప్పడికైతే మాహి స్థిమిత పడింది కాని లోపల తండ్రి ఏ అనాకారి వాడిని తీవుకోచ్చి తాళి కట్టించుకో అంటాడేమో అని పీకుతూనే ఉంది.అందుకే అప్పటికప్పుడు ఓ గట్టి నిర్ణయం తీసుకుంది మాహి

★★★

' ఏరా? అమ్మాయితో ఏమైనా మాట్లాడతావా?' పెళ్లికొడుకు తండ్రి .. గొంతులో దర్పం తొంగి చూసింది !

"అక్కర్లేదు ..."పిల్లాడి నోటినుండి నెమ్మదిగా వచ్చాయి

"ఇటువంటి ..వాడితో నాకు పెళ్ళా ..అనుకున్నట్టే వ్యక్తిత్వం లేని ఓ గొర్రెను తీసుకొచ్చాడు నాన్న " అని మనసులో అనుకుంది మహి

"మాట్లాడకపోతే.. పోనీ నచ్చిందో? లేదో?' చెప్పు సీరియస్ గా అడిగాడాయన.

'మీ ఇష్టం నాన్నా' మంద్రంగా వినిపించింది పెళ్లి కొడుకు గొంతులోని స్వరం.

ఏం సమాధానం..? అవుననా? కాదనా? అసలెలా అర్థం చేసుకోవాలి? పిల్ల బంగారం లా ఉంది ...నేరుగా సమాధానం చెప్పు .."

"నచ్చింది నాన్నా .."సిగ్గు పడుతూ చెప్పాడు

"బావగారు మా వాడికి మీ అమ్మాయి నచ్చింది ..ఇక మీ అమ్మాయికి నచ్చితే..."

" ఏమ్మా అబ్బాయి నచ్చాడా .." మాహిని అడిగాడు విశ్వం

మాహి ముందుగానే ..తండ్రి ఏ సంబంధం తెచ్చినా నచ్చలేదు అని సమాధానం చెప్పేద్దామని నిర్ణయించుకుంది .పైపెచ్చు పెళ్లికొడుకి సమాధానం విన్న తరువాత ..అదే సమాధానం ఇవ్వాలని నిర్ణయించుకుంది .అనుకున్నట్లే ," నచ్చలేదు ..." అని మాహి నోటి నుండి వచ్చాయి మాటలు

" మావాడిలో ఏమి నచ్చాలేదమ్మ ..ఆసలు నువ్వు మావాడిని చూసావా ..ఇంతవరకు తలే ఎత్త లేదు ..నీకంటూ ఇస్తా ఇష్టాలు లేవా " కాస్త కోపంతో అన్నాడు పిల్లాడి తండ్రి ..బహుశా అహం దెబ్బతిన్నదో ఏమో

విశ్వానికి కుడా మాహి ఇచ్చిన సమాధానం నచ్చలేదు ."ఒకసారి అబ్బాయిని చూసి చెప్పమ్మా అన్నాడు "వస్తున్న కోపాన్ని ఆపుకుంటూ

తండ్రి సంగతి తెలిసిందే కాబట్టి ..మాహి తలెత్తి చూసి అదే జవాబు చెప్పాలని నిర్ణయించుకుంది

కాని తల ఎత్తి చుసిన తరువాత మాహి తన నిర్ణయం మార్చుకుంది .నిజంగా అబ్బాయి బాగున్నాడు .తాను కోరుకున్నట్టే ఉన్నాడు .తండ్రి తాను కోరుకున్నవాడిని తెస్తాడని అసలు ఉహించలేక పోయింది మాహి .ఇప్పుడు జవ్వబు ఏమి




కథ

చెప్పాలో తెలియక మౌనంగా ఉండి పోయింది .

మాహి పరిస్థితి అర్థం చేసుకున్న స్వర్ణ ..” అంతగా నీకు సిగ్గైతే లోపలి వచ్చి చెప్పమ్మా ..”అంటూ మాహికి ఇంకో అవకాశం ఇచ్చింది

మాహి మౌనంగా లేచి లోపలి వెళ్లి , తల్లికి తన అంగీకారం తెలిపింది

‘అబ్బాయిది అమెరికాలో సాఫ్ట్వేర్ ఉద్యోగం. నెలకు ఏడు లక్షల పైనే జీతం .ఉన్న ఆస్తికి ఒక్కడే వారసుడు. మీరెంత వరకు ఇద్దామనుకుంటున్నారు?’ మధ్యవర్తి బేరం మొదలు పెట్టాడు

విశ్వం నుంచి ఏ సమాధానం లేదు ,ఓ క్షణం తరువాత “అమ్మాయికి అబ్బాయి నచ్చాడో లేదో కనుక్కుని ఆ తరువాత పెట్టు పోతలు గురించి మాట్లాడుదాం “ అన్నాడు

“ అలాగే దానిదేముంది ..కనుక్కునే చెప్పండి ....” పిల్లాడి తండ్రి

విశ్వం ..లోపలికొచ్చి ”ఏ మంటోంది .. నచ్చాడా లేదా ....”భార్యను అడిగాడు

“నచ్చాడట..కాని కట్నం ఎక్కువ అడుగుతారేమో ?” అనుమానం వెలిబుచ్చింది స్వర్ణ

“అవన్నీ మీకెందుకు ...నేను చూసుకుంటాగా ..?”అంటూ బయటకు వచ్చాడు

బయటకు వచ్చి విశ్వం ..” అమ్మాయి అబ్బాయి నచ్చాడటండి ..ఇహ పెట్టు పోతలంటారా ..నాకున్నది ఒక్కతే కూతురు ..నా తదనంతరం ఆస్తి మొత్తం తనదే ..పోతే పెళ్లి ఖర్చులంటారా ..ఎంగేజి మెంట్ దగ్గర నుంచి , రిసెప్షన్ వరకు అన్నీ ఖర్చులు నావే ...”అంటూ పెళ్లి వాళ్ళతో అంటున్నాడు

ఆ మాటలు విన్న మాహికి భూకంపం వచ్చిన ఫీలింగ్ కలిగింది

“నాన్న ఏమిటి బేరమాడకుండా ..ఖర్చు మొత్తం తనే పెట్టుకుంటా నంటున్నాడు . ప్రతి చిన్న వస్తువు బేరమాడి కొనే నాన్న లక్షల ఖర్చుపెట్టే దగ్గర ఒక్క సారిగా సరే నన్నాడు ..ఇది కలా నిజమా ..ఆశ్చర్యంగా ఉంది మాహికి

“అంతా బాగానే ఉంది బావగారు ..కాకపోతే మావాడు పెళ్లి అయిన తరువాత అమెరికాలో ఇల్లు కొనుక్కుందాం అనుకున్నాడు ..ఆ ఇచ్చేదేదో ముందుగానే ఇస్తే .” అంటూ నసిగాడు

ఓ క్షణం మౌనంగా ఉండి పోయిన విశ్వం ..”అలాగేనండి ..ఇస్తాను ..ఓ యాభై లక్షలు సరిపోతాయా ..”

లోపల నుంచి విశ్వం మాటలు వింటున్న మాహి కి అంతా అయోమయంగా ఉంది .తన తండ్రేనా వాళ్ళతో మాట్లాడుతోంది అని తనని తాను గిల్లి చూసుకుంది

“ ఏమండి ఒక్క నిమిషం లోపలి వస్తారా ..” స్వర్ణ విశ్వా న్ని లోపలి పిలిచింది

ఒక్క నిమిషం..పంతులుగారు.. మీరు ముహూర్తాలు చుడండి ..అంటూ లోపలి వెళ్ళాడు

★★★

“ ఏమిటండి మీరు మాట్లాడుతోంది ..ఖర్చులన్నీ మీరే పెట్టుకుంటా నంటున్నారు .పైపెచ్చు ఎభైలక్షలు ఇస్తానంటున్నారు ..అంత డబ్బు ఎక్కడనుంచి తెస్తారు ..ఆలోచించే చెపుతున్నారా ?” భర్త తప్పు చేస్తున్నాడేమో అనే అనుమానం తో అడిగింది

“ఇందులో అలోచించటానికి ఏముంది ...కట్నాలు కానుకలు లేనిదే పెళ్ళిళ్ళు ఎక్కడ అవుతున్నాయి .రోజులు మారతాయేమో అనుకున్నా ..కాని రోజు రోజుకు ఎక్కువ అవుతున్నాయి తప్ప తగ్గటం లేదు ...అందుకనే “విశ్వం వాస్తవం మాట్లాడాడు

“అదిగాదండీ ..పెళ్లి ఖర్చులు ఎక్కడైనా ఆడ పెళ్లి వాళ్ళు ,మగ పెళ్లి వాళ్ళు సగం సగం పంచుకుంటారు ..అది పద్దతి “స్వర్ణ ఎదో చెప్పబోయింది

“నాకీ పద్దతులన్నీ అనవసరం ..నేను

కథ

చేస్తోంది నా కూతురు పెళ్లి ..రేపు నా కూతురు నాన్నా నాకిది తక్కువ చేసావు అనకూడదు ..''అంటూ మాహి వంక చూసాడు విశ్వం

తండ్రి మాటలు వింటున్న మాహికి ఏమి మాట్లాడాలో తెలియక బొమ్మలా నిలబడిపోయింది

"ఏమ్మా ..మాట్లాడవు .."

"..నేనుకూడా ఉద్యోగం చేస్తూ సంపాదిస్తున్నా కదా .. అయినా కుడా ..కట్నాలు కానుకలు ఇవ్వల్సిందే నా నాన్నా.." అమాయకంగాడింది మాహి లోగొంతుకతో

"అమ్మాయిలు వంటిల్లు దాటి ఉద్యోగం దాకా రావటానికి శతాబ్దకాలం పట్టింది. కట్నకానుకలు, బేరసారాలు లేకుండా పెళ్లి జరగటానికి మరో రెండు శతాబ్దాలు పూర్తవ్వాలేమో .. " విశ్వం తనలోని ఆవేదన బయట పెట్టాడు

" మీరు నన్ను కట్నం లేకుండానే పెళ్లి చేసుకున్నారుగా .." స్వర్ణ మార్పు వస్తుందన్నట్టు మాట్ల్లాడింది

"అవును ...మీ అమ్మను పెళ్లి చేసుకునే టప్పుడు నేను అదే అనుకున్నా ..ఇద్దరం ఉద్యోగాలు చేస్తున్నాము .. ఇద్దరికీ వచ్చే జీతాలతో సుఖంగా బతికేయచ్చు అనుకున్నా , అందుకునే మీ అమ్మను నేను రూపాయి కట్నం లేకుండా పెళ్లి చేసుకున్నా . కాని మా పెళ్ళైన పదేళ్లకు కుడా ఈ కట్నకానుకలు, బేరసారాలలో ఏ మార్పు రాలేదు . ఆడపడుచు కట్నం తగినంత ఇవ్వలేక పోయాడని, నా స్నేహితుడి కూతురి పెళ్లి పీటలమీద ఆపేశారు .దానితో ఆ అవమానంతో ఆ పిల్ల ఆత్మహత్య చేసుకుంది . ఆపరిస్థితి మన మాహికి రాకుడదని ఆ రోజే నిర్ణయించుకున్నా. అందుకనే అప్పటి దాకా డబ్బంటే పెద్దగా లెక్క చేయని నేను ఆ రోజే ఓ నిర్ణయం తీసుకున్నా , రూపాయి రూపాయి దాచి డబ్బు పోగేసి నా కూతురికి ఏ లోటు లేకుండా పెళ్లి చెయ్యాలని. అందుకనే ఇన్నాళ్ళు మీ ఇద్దర్ని డబ్బు పేరుతో చాలా బాధ పెట్టాను . ఇప్పుడు నాదగ్గర పెళ్లి ఖర్చుకు సరిపదా డబ్బు ఉంది . ఇహ ఏభై లక్షలంటావా ..ఇల్లు అమ్మేద్దాం ..అమ్మాయికంటే ఎక్కువా .... ఎటూ రేపు దానికిచ్చేదేగా ..అబ్బాయి బాగున్నాడు ..యోగ్యుడు ...సంబంధ చెడగొట్టుకోవటం ఎందుకు ." చెప్పుకుపోతున్నాడు విశ్వం

తండ్రి మాటలు వింటున్న మాహికి కళ్ళలో నుండి ధారగా కన్నీటి ప్రవాహం కారసాగింది. అప్పటిదాకా తండ్రి పట్ల ఘనీభవించిన మాహి హృదయం... ఒక్కసారిగి కరిగి నీరై ప్రవహిస్తోంది .దాని తాలుకు ప్రవాహమే అది .

తన తండ్రిని తప్పుగా అర్థం చేసుకున్నందుకు తనని తానే తిట్టుకోసాగింది .

" నాన్నా ఓ ఆడపిల్ల పెళ్లి చెయ్యాలి అంటే ఆ పిల్లను కన్న తల్లితండ్రులు తమ కోరికలన్నీ మానుకుని రూపాయి రూపాయి కుడబెడితే కాని అవ్వదా ......" అంటూ ఏడుస్తూ అడిగింది

" అంతే నమ్మా ఆడపిల్ల అంటే తీయని పళ్ళు కాసే చెట్టు లాంటిది, నీరు పోసి ఎరువులువేసి పెంచి పెద్ద చేస్తే ఆ తోట మాలికి ఆ పళ్ళ మీద ఏ హక్కు ఉండదు .ఎవరో ఒక అయ్య వచ్చి ఆ పళ్లన్నీ కోసుకుపోతాడు "స్వర్ణ గుండెల్లోని బాధ గొంతులోనుంచి వచ్చింది

"ఇప్పుడు ఈ ఇల్లు అమ్మేస్తే మీరెక్కడుంటారు నాన్నా.."

" ఫరవాలేదు అమ్మా ...ఏముంది అద్దెకు ఎదో ఒక ఇల్లు దొరుకుతుంది లే .." కూతుర్ని సముదాయించాడు విశ్వం

"నన్ను క్షమించండి నాన్నా ....మిమ్మల్ని తప్పుగా అర్థం చేసుకున్నాము .." అంటూ తండ్రి కాళ్ళ మీద పడింది మాహి

" ఛ ..ఏమిటిది ..పిచ్చి పిల్ల ..లే పైకి లే " అంటూ కూతురిని రెండు భుజాలు పట్టుకుని పైకి లేపాడు విశ్వం

విశ్వం కళ్ళలో సన్నటి నీటి తెర తారట్లాడటం చూసింది స్వర్ణ

కథ

...వస్తున్న ఏడుపుని ఆపు కోవాలని ప్రయత్నిస్తూ " నన్నున్కుడా మీరు క్షమించండి ..ఇన్నాళ్ళు మీతో కాపురం చేసాను కాని మీ అంతరంగం అర్ధం చేసుకో లేక పోయాను " అంటూ భర్త చేతులు పట్టుకుంది

"సరి సరి ...ఇంకా ఇద్దరు ఆపండి ..పెళ్లి వాళ్ళు వింటారు ..వాళ్ళు వెళ్ళిన తరువాత పెట్టుకుందాం ఈ క్షమాపణల ప్రోగ్రాం " అంటూ బయటకు వెళ్ళబోయాడు

" నాన్న ఒక్క క్షణం ఆగండి "బయటకు వెళ్ళ బోతున్న విశ్వం వెనక్కి తిరిగి చూసాడు

"..నాకీ పెళ్లి ఇష్టం ..లేదు " కళ్ళు తుడుచుకుంటు అంది మాహి

" అదేమిటమ్మ ఇప్పుడేగా ..ఇష్టం అని చెప్పావు ..అంతలోనే " అయోమయంతో అడిగాడు విశ్వం

" ఔను ఇష్టం అని చెప్పాను , కాని నా పెళ్ళికి మీరెంత కష్టపడుతున్నారో తెలిసాక కుడా నేను ఈ పెళ్లి చేసుకోవటం లో అర్ధం లేదు .."

" ఇందులో కష్టం ఏ ముంది తల్లి .. భార్యా బిడ్డలను సుఖపెడుతూ నచ్చినట్లు బతకాలి అనుకున్నా .. కాని అది కుదరదు అని తెలిసింది అందుకనే .. నా కోరికలు చంపున్నాను ..నాతో పాటు మిమ్మల్ని బాధ పెట్టాను ..అయినా ఆడపిల్లల తల్లిదండ్రుందరికి ఇది మామూలే ,అలవాటయిన పనే .." విశ్వం స్వరం సన్నగా వణికింది

" ఆడపిల్లను కన్నందుకు ...మీకు భగవంతుడు వేసిన శిక్షా ..అందుకనేనా ప్రతి ఒక్కరూ ఆడపిల్లను వద్దనుకునేది "మాహి ప్రశ్నించింది

" భగవంతుడు కాదమ్మా ...మారని ఈ సమాజం వేసిన శిక్ష ..సమజం తో పాటు మనం ప్రయాణించాలి అంటే ఈ శిక్షకు తలవంచాలి లేదా ఎదిరించాలి ... ఎదిరించే ధైర్యం కుడా కావాలిగా ..ఎంతమందికి ఉంటుంది ..నాకైతే లేదు అందుకనే తలవంచాను .."

" నాకు ఉంది ఆ ధైర్యం ..నేను ఎదిరిస్తాను ..అందుకనే పెళ్లి వద్దంటున్నా ..

"పిచ్చితల్లి ..ఎన్నాళ్ళని ఉంటావు ..మేము ఎదో ఒక రోజు రాలిపోతాము ..అప్పుడైనా నీకో తోడుకావాలిగా .."అనునయించ బోయాడు విశ్వం

" కట్నాలు కానుకలు ఆశించకుండా నన్నుగా ఇష్టపడే వాడు దొరికేంత వరకు వేచి ఉంటాను ...లేకపోతే ఇలాగే " మాహి మాటల్లో భయం ఛాయలు ఎక్కడ కనపడలేదు విశ్వానికి

"సరేనమ్మా ..నువ్వు అంత పట్టుదలతో నిర్ణయం తీసుకుంటే .మేము నీ వెనుకే అండగా నిలబడతాం ...నువ్వు కోరుకునే వాడు దొరికేంత వరకు ఆగుదాం .."అంటూ బయటకు వచ్చాడు విశ్వం

★★★★

బయట హాల్లో పెళ్లి వాళ్ళెవరు కనపడలేదు ఒక్క మధ్యవర్తి తప్ప ,"వెళ్లి పోయారా .."నెమ్మదిగా అడిగాడు విశ్వం

" మీ మాటలు వాళ్ళు ....." మధ్య లోనే ఆపేశాడు మధ్యవర్తి

" వింటారని నాకు తెలుసు ...కానీ , విని మారతారేమి అనుకున్నా .....ఆడపిల్లల తల్లిదండ్రులు పడే బాధ అర్ధం చేసుకుంటారనుకున్నా .."విశ్వం తనలో తనే గొణుక్కు న్నాడు

"అంత సహృదయం ఇంకా మన సమాజానికి రాలేదు సార్ ...వస్తుందని కుడా నమ్మకం లేదు "విశ్వం ఎక్కువగా ఆసిస్తున్నాదేమో అన్నట్టు అన్నాడు మధ్యవర్తి

" మారదని నాకూ తెలుసండి ...కాని ఎక్కడో చిన్నా ఆశ ...ఇప్పుడు ఆ ఆశ మా అమ్మయిలో మొగ్గ తొడిగింది ...దాన్ని నేను తుంచి వేయలేను ...ఆ ఆశ చిగురిస్తుందో లేక రాలిపోతుందే కాలమే జవాబు చెప్పాలి .." అంటూ తన నిర్ణయాన్ని చెప్పకనే చెప్పాడు విశ్వం

★★★సమాప్తం★★★

# చిత్ర కథ

ఈ క్రింది బొమ్మకు సరసమైన కథ రాసి పంపండి. ఉత్తమ మైన కథకు నగదు బహుమతి 116/-అందించ బడును.



# చిత్ర కవిత

ఈ క్రింది బొమ్మకు కవిత రాసి పంపండి. ఉత్తమ మైన కవితకు 58/-నగదు బహుమతి అందించ బడును.



పంపవలసిన చిరునామా :

sumathi.potilu@gmail.com

ఆఖరుతేది :15-4-2026





## ఆధ్యాత్మికం

# ధర్మ సందేహాలు

అమ్మవారికి “”పసుపు కొమ్ముల””మాల వేయడం అనేది కేవలం ఒక ఆచారం మాత్రమే కాదు దీని వెనుక గొప్ప ఆధ్యాత్మిక మరియు శాస్త్రీయ అంతరార్థం దాగి ఉంది.

అమ్మవారికి పసుపు కొమ్ముల మాల: విశిష్టత & అంతరార్థం:-

అమ్మవారికి పసుపు కొమ్ముల మాల వేయడం వెనుక ఒక అద్భుతమైన పౌరాణిక నేపథ్యం మరియు అంతరార్థం ఉంది. దేవీ భాగవతం మరియు ఇతర శాక్త గ్రంథాల ప్రకారం దీని వెనుక గొప్ప ఆధ్యాత్మిక మరియు శాస్త్రీయ అంతరార్థం దాగి ఉంది.

అమ్మవారికి పసుపు కొమ్ముల మాల: విశిష్టత & అంతరార్థం ఎందుకు వేస్తాము? (ప్రాముఖ్యత):-

పసుపు అనేది సౌభాగ్యానికి, మంగళానికి చిహ్నం. అమ్మవారు స్వయంగా పసుపు వర్ణంలో ప్రకాశిస్తుంటారు (మంగళ రూపిణి). పసుపు కొమ్ములు భూమి నుండి ఉద్భవించిన స్వచ్ఛమైన ప్రకృతి ప్రసాదాలు. అమ్మవారిని ప్రకృతి స్వరూపిణిగా భావిస్తాం కాబట్టి, ఆమెకు ఇష్టమైన పసుపు కొమ్ములతో మాల వేసి ఆరాధిస్తాం.

అంతరార్థం ఏమిటి?
జన్మరాహిత్యం: పసుపు కొమ్మును భూమిలో పాతిపెడితే మళ్ళీ మొలకెత్తుతుంది. కానీ దానిని ఉడికించి ఎండబెడితే (మనం మాల వేసే కొమ్ములు) అది మళ్ళీ మొలకెత్తదు. అంటే, “నాలోని అరిషడ్వర్గాలను, కోరికలను దహించి వేసి, నాకు మళ్ళీ జన్మ లేకుండా నీలో ఐక్యం చేసుకో తల్లి” అని వేడుకోవడమే దీని అంతరార్థం.
కవచం: పసుపు ఒక అద్భుతమైన క్రిమిసంహారిణి. పసుపు మాల వేయడం వల్ల మన చుట్టూ ఉన్న ప్రతికూల శక్తులు (Negative Energy) తొలగిపోతాయని నమ్మకం.
ఎన్ని పసుపు కొమ్ములు ఉండాలి?
సాధారణంగా మీ మొక్కు లేదా సంకల్పాన్ని బట్టి సంఖ్య ఉంటుంది.
108 కొమ్ములు:- అష్టోత్తర శత నామావళికి ప్రతీకగా 108 కొమ్ములతో మాల వేయడం అత్యంత శ్రేష్ఠం.
54 కొమ్ములు:- 108 లో సగం.

21 లేదా 11 కొమ్ములు:- చిన్న మొక్కుల కోసం లేదా శక్తి లేని వారు ఈ సంఖ్యలో వేయవచ్చు.

ఫలితం ఏమిటి?
వివాహం ఆలస్యం అవుతున్న వారు అమ్మవారికి పసుపు కొమ్ముల మాల వేస్తే త్వరగా సంబంధాలు కుదురుతాయి.
సౌభాగ్యం:-: ముత్తైదువలు తమ ఐదవతనం కోసం, భర్త ఆరోగ్యం కోసం ఈ మాల వేస్తారు.
దృష్టి దోష నివారణ:- ఇంట్లో లేదా వ్యాపారంలో నరఘోష, దృష్టి దోషాలు ఉన్నవారు అమ్మవారికి ఈ మాల సమర్పిస్తే ఆటంకాలు తొలగిపోతాయి.
పసుపు కొమ్ముల మాల - పౌరాణిక నేపథ్యం & అంతరార్థం:-
పౌరాణిక కథ (రక్తబీజ సంహారం - ఒక చిన్న సందర్భం):-


పురాణాల ప్రకారం, అమ్మవారు శుంభ-నిశుంభులనే రాక్షసులను సంహరించే క్రమంలో, వారి సైన్యాధిపతి రక్తబీజుడితో యుద్ధం చేయాల్సి వస్తుంది. రక్తబీజుడి రక్తం నేల మీద పడితే మళ్ళీ వందలాది మంది రాక్షసులు పుట్టుకొస్తారు.

యుద్ధం వల్ల కలిగే ఉగ్రతను, వేడిని (తాపాన్ని) తగ్గించుకోవడానికి మరియు యుద్ధంలో కలిగే గాయాలను మాన్పుకోవడానికి అమ్మవారు ప్రకృతి ప్రసాదమైన పసుపును ఆశ్రయించిందని చెబుతారు.

★★★★

# పిల్లల సైన్స్ కథలు ..





## " గెలీలియో "

గెలీలియో ఒక ఇటాలియన్ శాస్త్రవేత్త మరియు పండితుడు, ఆయన ఆవిష్కరణలలో టెలిస్కోప్ కూడా ఉంది. ఆయన ఆవిష్కరణలు ఆధునిక భౌతిక శాస్త్రం మరియు ఖగోళ శాస్త్రానికి పునాది వేసాయి..గెలీలియో ఒక ఇటాలియన్ ఖగోళ శాస్త్రవేత్త, గణిత శాస్త్రవేత్త, భౌతిక శాస్త్రవేత్త, తత్వవేత్త మరియు ప్రొఫెసర్, అతను భౌతిక శాస్త్ర అధ్యయనానికి దీర్ఘకాలిక చిక్కులతో ప్రకృతి యొక్క మార్గదర్శక పరిశీలనలు చేశాడు.

అతను ఒక టెలిస్కోప్‌ను కూడా నిర్మించాడు . సూర్య-కేంద్రీకృత సౌర వ్యవస్థను సమర్థించే కోపర్నికన్ సిద్ధాంతానికి మద్దతు ఇచ్చాడు. గెలీలియో తన నమ్మకాల కోసం చర్చి ద్వారా రెండుసార్లు మతవిశ్వాశాల ఆరోపణలు ఎదుర్కొన్నాడు .

గెలీలియో గెలీలీ ఫిబ్రవరి 15, 1564న ఇటలీలోని డచీ ఆఫ్ ఫ్లోరెన్స్‌లోని పిసాలో జన్మించాడు.ప్రముఖ సంగీతకారుడు మరియు సంగీత సిద్ధాంతకర్త విన్సెంజో గెలీలీ. గియులియా అమ్మనాటి దంపతులకు జన్మించిన ఆరుగురు పిల్లలలో గెలీలియో మొదటివాడు. 1574లో, కుటుంబం ఫ్లోరెన్స్‌కు తరలివెళ్లింది, అక్కడ గెలీలియో వల్లోంబ్రోసాలోని కమల్డోలీస్ ఆశ్రమంలో తన అధికారిక విద్యను ప్రారంభించాడు. 1583లో, గెలీలియో వైద్యశాస్త్రం చదవడానికి పీసా విశ్వవిద్యాలయంలో ప్రవేశించాడు . అద్భుతమైన తెలివితేటలు మరియు చురుకుదనంతో సాయుధుడైన అతను త్వరలోనే అనేక విషయాలపై, ముఖ్యంగా గణితం మరియు భౌతిక శాస్త్రాలపై ఆకర్షితుడయ్యాడు.

పిసాలో ఉన్నప్పుడు, గెలీలియో ప్రపంచాన్ని అరిస్టాటిల్ దృక్పథానికి గురయ్యాడు , అప్పట్లో అది ప్రముఖ

# పిల్లల సైన్స్ కథలు ..

శాస్త్రీయ అధికారం మరియు రోమన్ కాథలిక్ చర్చి ఆమోదించిన ఏకైక దృక్పథం.

మొదట్లో, గెలీలియో తన కాలంలోని ఇతర మేధావుల మాదిరిగానే ఈ అభిప్రాయాన్ని సమర్థించాడు మరియు విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ కావాలనే తపనతో ఉన్నాడు. అయితే, ఆర్థిక ఇబ్బందుల కారణంగా, గెలీలియో 1585లో డిగ్రీ పొందే ముందు విశ్వవిద్యాలయాన్ని విడిచిపెట్టాడు.

విశ్వవిద్యాలయం నుండి బయటకు వచ్చిన తర్వాత గెలీలియో గణిత శాస్త్రాన్ని అభ్యసించడం కొనసాగించాడు, చిన్న చిన్న బోధనా పదవులతో తనను తాను పోషించుకున్నాడు.

ఈ సమయంలో అతను చలనంలో ఉన్న వస్తువులపై తన రెండు దశాబ్దాల అధ్యయనాన్ని ప్రారంభించాడు మరియు చిన్న పరిమాణాలను తూకం వేయడం యొక్క హైడ్రోస్టాటిక్ సూత్రాలను వివరించే ది లిటిల్ బ్యాలెన్స్‌ను ప్రచురించాడు , ఇది అతనికి కొంత కీర్తిని తెచ్చిపెట్టింది. దీని వలన అతనికి 1589లో పిసా విశ్వవిద్యాలయంలో బోధనా పదవి లభించింది.

అక్కడ ఉన్నప్పుడు, గెలీలియో పడిపోతున్న వస్తువులతో తన కల్పిత ప్రయోగాలు నిర్వహించాడు మరియు తన మాన్యుస్క్రిప్ట్ డు మోటు (చలనంపై) ను రచించాడు , ఇది చలనం మరియు పడిపోయే వస్తువుల గురించి అరిస్టాటిల్ అభిప్రాయాల నుండి నిష్క్రమణ. గెలీలియో తన పని గురించి అహంకారాన్ని పెంచుకున్నాడు మరియు అరిస్టాటిల్‌పై అతని కఠినమైన విమర్శలు అతనిని తన సహచరులలో ఒంటరిగా ఉంచాయి. 1592లో, పిసా విశ్వవిద్యాలయంతో అతని ఒప్పందం పునరుద్ధరించబడలేదు.

గెలీలియో త్వరగా పాడువా విశ్వవిద్యాలయంలో జ్యామితి, మెకానిక్స్ మరియు ఖగోళ శాస్త్రాలను బోధించే కొత్త స్థానాన్ని సంపాదించాడు . ఈ నియామకం అదృష్టవశాత్తూ జరిగింది, ఎందుకంటే అతని తండ్రి 1591లో మరణించాడు, తద్వారా తన తమ్ముడి సంరక్షణ బాధ్యతను గెలీలియోకు అప్పగించాడు.

పాడువాలో తన 18 సంవత్సరాల పదవీకాలంలో, అతను వినోదాత్మక ఉపన్యాసాలు ఇచ్చాడు మరియు పెద్ద సంఖ్యలో అనుచరులను ఆకర్షించాడు, అతని కీర్తిని మరియు లక్ష్య భావాన్ని మరింత పెంచుకున్నాడు.

జూలై 1609లో, గెలీలియో డచ్ కళ్ళజోడు తయారీదారులు నిర్మించిన ఒక సాధారణ టెలిస్కోప్ గురించి తెలుసుకున్నాడు మరియు త్వరలోనే తన స్వంతంగా ఒకదాన్ని అభివృద్ధి చేశాడు. ఆగస్టులో, అతను దానిని కొంతమంది వెనీషియన్ వ్యాపారులకు ప్రదర్శించాడు, వారు నావిగేషన్ మరియు నౌకలను గుర్తించడంలో దాని విలువను చూశారు. వాటిలో చాలా వాటిని తయారు చేయడానికి వ్యాపారులు గెలీలియోకు జీతం ఇచ్చారు.

గెలీలియో ఆశయం అతన్ని మరింత ముందుకు తీసుకెళ్లింది, మరియు 1609 శరదృతువులో అతను తన టెలిస్కోప్‌ను ఆకాశం వైపు తిప్పాలనే విధిలేని నిర్ణయం తీసుకున్నాడు. విశ్వాన్ని అన్వేషించడానికి తన టెలిస్కోప్‌ని ఉపయోగించి, గెలీలియో చంద్రుడిని గమనించాడు మరియు శుక్రుడికి చంద్రుడిలాగే దశలు ఉన్నాయని కనుగొన్నాడు, అది సూర్యుని చుట్టూ తిరుగుతుందని నిరూపించాడు, ఇది భూమి విశ్వానికి కేంద్రమనే అరిస్టోటేలియన్ సిద్ధాంతాన్ని తోసిపుచ్చింది.

బృహస్పతికి భూమి చుట్టూ తిరగని చంద్రులు ఉన్నాయని కూడా అతను కనుగొన్నాడు. 1613లో, అతను సూర్యరశ్మిలపై తన పరిశీలనలను ప్రచురించాడు, ఇది సూర్యుడు పరిపూర్ణుడనే అరిస్టాటిల్ సిద్ధాంతాన్ని కూడా తోసిపుచ్చింది.

టెలిస్కోప్ మరియు అతని

అనేక గణిత మరియు శాస్త్రీయ ఆవిష్కరణలతో పాటు, 1604లో గెలీలియో చిన్న వస్తువులను కొలవడానికి ఒక హైడ్రోస్టాటిక్ త్రాసును నిర్మించాడు.

గెలీలియో థర్మామీటర్ అని పిలువబడే ఒక సాధారణ గాజు-బల్బ్ థర్మామీటర్‌ను గెలీలియో కనిపెట్టలేదు, కానీ ద్రవాల సాంద్రత దాని ఉష్ణోగ్రత ఆధారంగా మారుతుందనే అతని అవగాహన ఆధారంగా దీనిని రూపొందించారు. గెలీలియో రూపొందించిన (లేదా రూపొందించడానికి సహాయపడిన) థర్మోస్కోప్ ఆధునిక థర్మామీటర్ల మాదిరిగానే ఉంటుంది. థర్మోస్కోప్ లోపల, ద్రవ ఉష్ణోగ్రత పెరిగినప్పుడు లేదా తగ్గినప్పుడు గాజు గొట్టంలో ఒక ద్రవం పైకి క్రిందికి వెళుతుంది.

★★★★★★★

# తాతయ్య కధలు ..

# తల్లి గోస

పెంటపాటి రాజేంద్రప్రసాద్



తెల్లవారకముందే, పెరట్లో నీళ్ళు పారియ్యడానికి అని వచ్చాను. బావి దగ్గరికి వెళ్ళి చూస్తే కరెంటు లేదు. సరే,ఇంకా ఏం చేస్తా అని మంచె మీదికి ఎక్కి కూర్చున్నా. చుట్టూ చూస్తున్నా. అబ్బా! ఎంత ప్రశాంతంగా ఉంది ప్రకృతి. అదృష్టం ఉండాలి మనిషిగా భూమిమీదకు వచ్చి ఇవ్వన్నీ అనుభవించడానికి అనుకుంటున్నాను. మంచిగా ఆలోచిస్తే అదృష్టం కాదు, అమ్మ నాన్న ఉండాలి అని అనిపిస్తుంది. అట్లానే ఆలోచించుకుంటూ ఉన్నా... ఎవరివో ఏడుస్తూ మాట్లాడుతున్న మాటలు వినిపిస్తున్నాయి. అవి ఎవరివో అని స్పష్టంగా వింటున్నాను. అప్పుడే, మాట్లాడుతున్న మాటల్లో నేను భూదేవిని అని ఇంకొకరితో చెప్తుంది.

ఎవరికి చెప్తుంది!?ప్రక్కన ఎవరు ఉన్నారు?పోనీ, నాకైతే చెప్పట్లేదు కదా అని అలానే వింటున్నా. అక్కడ ఉన్న ఇద్దరు ఏడుస్తూ మాట్లాడుకుంటున్నారు. ఒకరు ఏమో భూదేవి తల్లి, ఇంకొకరు ఎవరు అని చూస్తే, ఆ గొంతు అచ్చం మా అమ్మ గొంతులాగే ఉంది. కాదు కాదు మా అమ్మ గొంతే, భూదేవి తల్లితో మాట్లాడుతుంది మా అమ్మే. మా అమ్మ అని తెలిశాక నాకేం అర్థం కావట్లేదు.

మా అమ్మ ఎంటి ఇక్కడ ఉంది?ఇంట్లో ఉందిగా?

అయిన ఎడుస్తోంది ఎంటి?. అని అనుకుంటూ అలానే వింటున్నా------.

ఇప్పటి దాకా మాటలే వినిపించాయి గాని ఇపుడు కనిపిస్తున్నారు.

అమ్మ, ఎందుకు ఏడుస్తున్నావు అమ్మ? ఏమైంది? అమ్మ.

ఏం లేదు భేట, నేను ఎక్కడ ఏడుస్తున్నాను రా. కన్నీళ్ళు తుడుచుకుంటూ చెప్తుంది, మా అమ్మని చూసి నేను ఎక్కడ బాధపడుతానో అని.

మా అమ్మ కండ్లు తుడుచుకుంది, కానీ మా అమ్మ పక్కన ఉన్న భూదేవి తల్లి ఇంకా ఏడుస్తూనే ఉంది.

మీరు ఇద్దరు దేవతలు అమ్మ, మీరు ఎందుకు ఏడుస్తున్నారు?

దేవత అయితే బాధలు ఉండవా? నేను తల్లినే. అని భూదేవి తల్లి అంటుంది.

దేవతకి కూడా బాధలు ఉంటాయా! అని నాలో నేనే ఆలోచించుకుంటున్నాను.

నీకు ఒకటి తెలుసా? బిడ్డ. మేము ఇద్దరం మా పిల్లల వల్లే ఏడుస్తున్నాము. అని భూదేవి తల్లి చెప్తుంది.

అమ్మ, ఏమైంది అమ్మ?

ఎందుకు ఏడుస్తున్నావు అమ్మ, చెప్పు అమ్మ, మా వల్లన. అని మా అమ్మని అడుగుతుంటే నా కండ్లలోంచి నీళ్ళు వస్తున్నాయి. నన్ను అలా చూసి మా అమ్మ తట్టుకుంటుందా. వెంటనే వచ్చి నా కండ్లు తూడుస్తూ. ఎడవద్దు భేట మీ వల్ల కాదురా.

మరి? ఎందుకు అబద్ధం చెప్తున్నావు అమ్మ.

భూదేవి తల్లితో మాట్లాడుతున్నాను కదా, అందుకే కండ్లలోంచి నీళ్ళు వస్తున్నాయి.

మీకు ఎన్నో శక్తులు ఉన్నాయి కదా. మీరు ఏదైనా చెయ్యచ్చు. ఎడవ వద్దు అని చెప్పు అమ్మ, అని మా అమ్మతో చెప్తున్నాను.

ఎన్ని శక్తులు ఉన్నా నేను మీ అమ్మ లాగే.

మీ అమ్మకు ఎటువంటి భాదలు ఉన్నాయో, నాకు కూడా అటువంటి బాధలే ఉన్నాయి బిడ్డ అంటూనే ఇంకా ఏడుస్తుంది.

అమ్మ, చెప్పమ్మా, ఏమైంది అమ్మ. అని అడుగుతుంటేనే నా కళ్ళలో నీళ్ళు వస్తున్నాయి. మా అమ్మ ఏం చెప్పట్లేదు.

నేను చెప్తా బిడ్డ......అని భూదేవి తల్లి అంటుంది.

హ, ఏం చెప్తాదో అని అతృతగా ఉన్నాను.

వింటున్నాడు అనుకుని కండ్లు తుడుచుకుంటూ చెప్తుంది.........

బిడ్డ, మాకు మేమే ఎందుకు ఏడుస్తున్నమో, తెలుసా?

తెల్వదు.....

మీ అమ్మ, మీ గురించే ఏడుస్తుంది. మీరు నిన్న గొడవపడ్డారు అంటకదా?.

అది ఆడుతుపాడుతూ నవ్వుతూనే చిన్న గొడవ.

మీరు ముగ్గురు అన్నదమ్ములు చిన్న గొడవ పడితేనే మీ అమ్మ బాధపడుతుంది. మరి నా పిల్లలు చిన్నప్పటినుండి కలిసి ఉండి, పెద్దయ్యాక కులం, మతం, భూమి, జాగా,బంగారం, రాష్ట్రం, దేశం అంటూనే ఎంతోమంది కొట్టుకుంటూ చనిపోతున్నారు. మరినాకు ఎంత భాద ఉండాలి బిడ్డ.

ఇప్పుడు మీరు కలిసి ఉంటారు మీ అమ్మకి సంతోషమే. మరి నా పిల్లలు కలిసి ఉంటలేరు కదా?.ఇంకా ఎన్ని రోజులు అలానే కొట్టుకుంటూ ఉంటారు బిడ్డ.

ఏం చెప్పాలో కూడా అర్థం కావట్లేదు నాకు.

అవును, ఇంతకీ ఈ పెరడీ ఎవరిది?

నాది.... అన్నాను.

నీదా, మా పెద్దలు ఇచ్చిందని. కనీసం, నాకు మా అమ్మ నాన్న ఇచ్చింర్రు అని కూడా చెప్తనేలేవు. మీ అమ్మ నాన్నను గుర్తించని మీరు. ఇక నన్నేం గుర్తిస్తారు.

ముగ్గురు పిల్లలున్నా మీరే మీ అమ్మ నాన్నను గుర్తించకపోతే. కోట్ల మంది పిల్లలని పెంచుతున్న నన్ను ఎవరు గుర్తిస్తారు. కోపాన్ని లోపల ఉంచి, భాదతో అంటుంది.

అ తల్లి అడుగుతుంటే, నాకు ఏం చెప్పాలో కూడా తెలియట్లేదు. మా అమ్మ కూడా ఏమి మాట్లాడకుండా కూర్చుంది, అని అలానే ఉన్నాను.

భూదేవి తల్లిని చూడాలి అంటే అదృష్టం ఉండాలి. నేను మాట్లాడుతున్నాను ఈ జన్మకి నాకు చాలు అని నా ఆలోచనలో ఉన్నాను.

అప్పుడే.అయిన, ఈ భూమి మీద నన్ను గుర్తించేది నా పెద్దకొడుకు ఒక్కడే.

ఎవరు?

రైతు, నా పెద్దకొడుకు. నన్ను గౌరవించేది ఒక్కడే, లేచిన వెంటనే నాకు నమస్కారం చేసి, నన్ను నా పొలాన్ని కాపాడు తల్లి, నీ మిగతా పిల్లలని అందరిని బాగా చూసుకుంటాను అంటాడు........ నేను ఇంకా బ్రతికి ఉన్నాను అంటే నా పెద్దకొడుకు కోసమే.

నువ్వు దేవతవు, నీకు చావు అనేదే ఉండదు కదా.

ఏమి మాట్లాడటం లేదు. కానీ, ఏడుస్తుంది.

(మా అమ్మ నాన్న భూదేవి తల్లి పిల్లలే, నేను ఆ తల్లికి మనుమడినీ)

అమ్మమ్మ, నానమ్మ అని ఏదైనా పిలవవచ్చు ఎందుకంటే ఇద్దరి పేర్లు భూదేవి ఎ. నేను ఏమని పిలవాలి అని ఆలోచించుతున్నాను.

నేను తల్లినే బిడ్డ.

దూరం అయిపోయిన పిల్లలు కలిసిఉంటే, చూడాలని అనుకున్న తల్లిదండ్రులు, వాళ్ళ పిల్లలు కలవడం కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తారు గాని. చివరికి చావుతోనే కలుస్తారని, వారి ఒంటి మీదున్నా బంగారం తీసుకోవడానికి అయిన దగ్గరికి వచ్చి కలిసిపోతారని ఆత్మహత్య చేసుకుని మరి చనిపోతున్నారు. వారి బిడ్డల్ని కలిసి ఉండేలా చేస్తున్నారూ.

హ, అవును. నానమ్మ..

కానీ తల్లితండ్రి బ్రతికున్నప్పుడు లేని కలిసుండడం చనిపోయాక ఉంటే ఏం లాభం ? చెప్పు---

అవును నానమ్మ .

మరి నా పిల్లలు కొందరు కలిసుండడం లేదని, వాళ్ళని కలిసి ఉండేలా చూడాలి అని నేను చనిపోతా అని అనుకున్నాను బిడ్డ?.

భూదేవి తల్లి కూడా చనిపోతాను అనుకుందా???? నాకు దిమ్మ తిరుగుతుంది..

కాని నేను చచ్చిపోతే, నాపెద్దకొడుకు పడే భాధ ఊహించితేనే నేను తట్టుకోలేను, వాడు భాధపడ్డడంటే, వాడు బ్రతికిస్తున్న వాళ్ళు అందరూ ఆకలితో తట్టుకోలేరు, అందుకే ఇంకా చనిపోవడం లేదు.

నా పిల్లలు నా కండ్ల ముందే చనిపోయి, మట్టిలో పూడ్చిపెడితే అందరు కలిసి ఉంటున్నారు. నా కండ్ల ముందు లేని కలిసి ఉండటం వల్ల నేను సంతోషంగా ఉంటానా బిడ్డ ? అంటూ ఏడుస్తుంది.

"ఏ బిడ్డ తన కన్న తల్లిదండ్రుల ముందరా కలిసి ఉండటం లేదు. తల్లిదండ్రులు చనిపోయాక, లేదా బిడ్డలు చనిపోయాక, కలిసి ఉండటం వలన ఎవరికి ఆనందం ఉండదు. అది భూమిమీద బ్రతుకుతున్న తల్లైన, భూదేవి తల్లైన".

ఇదే కదా నానమ్మ, నువ్వు చెప్పాలనుకుంది.

హ ఇదే బిడ్డ .....

నా కండ్లల్లో నీళ్ళు తిరిగుతున్నె. మా అమ్మ ఎందుకు ఏడిచిందో ఇప్పుడు అర్థం అవుతుంది నాకు.

ఇంకా నీ కండ్లలో నీళ్ళు కనిపిస్తున్నాయి, కండ్లు తుడుచుకో నానమ్మ.

నన్ను గౌరవించక పోయిన పర్వాలేదు. గుర్తించకపోయిన పర్వాలేదు. నేను నా పెద్దకొడుకు కోసమే చచ్చిపోకుండా ఉంటే, అందరూ కలిసి నా పెద్ద కొడుకునే బ్రతకనివ్వకుండా చేస్తున్నారు. నా ప్రాణమే నా పెద్దకొడుకులో ఉంది.

ఇక ఊరుకోను. పెద్దకొడుకు జోలికి వస్తే మిలిగిన వాళ్ళు అందరూ ఏమైనా పర్వాలేదు అనుకుంటాను. మీరు ఎవ్వరూ ఊహించనిది జరుగుతది-----ముందు ముందు మీరు ఎంత బాధపడతారో నాకు తెలుసు. కానీ మీకే తెలియాలి. నేను ఎందుకు ఏడుస్తున్నానో మీరే ఆలోచించుకొండి. అంటూ భాదతో కోపాన్ని బయటపెడితే.

ఆ భయానికి టక్కున మెళుకువచ్చింది..అమ్మో.

కోపాన్ని గుర్తుచేసుకుంటెనే దమ్ము వస్తుంది.

అమ్మ. తల్లి. అనుకున్నాను.

ప్రశాంతంగా కూర్చొని ఆలోచిస్తే. చాలా తెలిశాయి. అందులో భూదేవి తల్లికి, ఆమె బిడ్డకు, ఇద్దరికీ కలిపి చాలా ఇబ్బంది కలిగిస్తున్నాయి. అందులోనికొన్ని ఏంటి అంటే.


వ్యర్థ పదార్థాలు వాడుతూ భూమిమీద పడేసి, భూదేవి తల్లికి ఊపిరి అందనివ్వకుండా, రైతులకు పంటలు పండనివ్వకుండా చేస్తున్నారు.

అందరికి మంచి నీళ్ళు అవసరమే. కానీ, ఆ తల్లి గుండెకు తూట్లు పొడిచి మరి నీళ్ళు బయటకి తీస్తున్నారు. ఇలా, ఇంకా చాలా ఉన్నాయి, నాతో పాటు మీరు కూడా ఆలోచించండి. తల్లి బిడలని కాపాడండి------. లేదంటే భూదేవి తల్లి కోపం ఊహకు అందనటువంటిది.

ఏ తల్లి అయినా తన భాదని పిల్లలకు చెప్పదు. కానీ, నాకు మా అమ్మ పడే భాద అంత మా నానమ్మ భూదేవి నాతో చెప్పింది---

మెల్లి మెల్లిగా సూర్యుడు వస్తున్నాడు, కరెంటు కూడా వచ్చే ఉంటది అని వెళ్తున్నాను--------★★★

# సృజన







## దారి కనిపెట్టటానికి సహాయం



## బొమ్మకు రంగులు వెయ్యండి



## తప్పులు కనిపెట్టండి



# రాశి ఫలాలు ఈ నెల మీ అదృష్టం....




మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1) ప్రస్తుతం రాశ్యధిపతి కుజుడితో సహా బుధ, రాహువులు ఈ నెలంతా లాభ స్థానంలో సంచారం చేస్తున్నందువల్ల ఈ రాశివారికి అనేక విషయాల్లో, ప్రయత్నాలలో విజయాలు లభించడం ప్రారంభం అవుతుంది. వృత్తి, వ్యాపార, ఉద్యోగాల్లో ప్రాధాన్యం, ప్రాభవం పెరుగుతాయి. సామాజిక హోదా పెరుగుతుంది. మంచి పరిచయాలు ఏర్పడతాయి. ఏలిన్నాటి శని ప్రభావం కూడా బాగా తగ్గిపోయే అవకాశం ఉంది.ఆర్థికంగా కూడా ఈ నెలంతా సానుకూలంగా సాగిపోయే అవకాశం ఉంది. ఆరోగ్యం అనుకూలంగా ఉంటుంది. అనవసర పరిచయాలకు, వ్యసనాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. స్నేహితులతో కలిసి విలాసాల మీద బాగా ఖర్చు చేయడం జరుగుతుంది. నిరుద్యోగులు దూర ప్రాంతం నుంచి ఆశించిన సమాచారం అందుకుంటారు. పెళ్లి ప్రయత్నాలకు సానుకూల స్పందన లభిస్తుంది. కుటుంబ జీవితం ఉత్సాహంగా, ఉల్లాసంగా సాగిపోతుంది. విద్యార్థులు పోటీ పరీక్షల్లో సైతం విజయాలు సాధిస్తారు. ప్రేమ వ్యవహారాలలో దూసుకుపోతారు.




స వృషభం (కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2)మార్చి 2 నుంచి రాశ్యధిపతి శుక్రుడు లాభ స్థానంలో ఉచ్ఛపట్టడం, యోగకారకుడైన శనితో కలిసి ఉండడం వల్ల, దశమ స్థానంలో కుజ, రాహువుల సంచారం వల్ల వృత్తి, ఉద్యోగాలపరంగా కొన్ని శుభ పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. ఉద్యోగానికి సంబంధించి అధికారుల నుంచి తప్పకుండా శుభవార్తలు వింటారు. ఉద్యోగంలో సానుకూల మార్పులు, చేర్పులు సంభవిస్తాయి. ఉద్యోగానికి సంబంధించిన ఏ ప్రయత్నమైనా సత్ఫలితాలనిస్తుంది. ఈ నెల ద్వితీయార్థంలో మాత్రం ఉద్యోగంలో అధికారుల నుంచి ఇబ్బందులు ఎదురు కావచ్చు. ఏ విషయంలోనైనా ఆచి తూచి వ్యవహరించడం మంచిది. నిరుద్యోగులకు ప్రస్తుతం సమయం అనుకూలంగా ఉంది. పెళ్లి ప్రయత్నాలు సత్ఫలితాలనిస్తాయి. ఆర్థిక ప్రయత్నాలు సఫలం అవుతాయి. కుటుంబ విషయాల్లో ఎంతో జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఉద్యోగంలో ఇతరుల వ్యవహారాల్లో తల దూర్చవద్దు. విద్యార్థులు బాగా కష్టపడాల్సి ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు హ్యాపీగా సాగిపోతాయి.




మిథునం (మృగశిర 3,4, ఆర్ద్ర, పునర్వసు 1,2,3)ఈ రాశివారికి ఈ నెలంతా ప్రధాన గ్రహాల స్థితి అనుకూలంగా ఉండడం వల్ల, ముఖ్యంగా ఉద్యోగ స్థానం పటిష్ఠంగా, శుభప్రదంగా ఉన్నందువల్ల ఉద్యోగంలో అధికార యోగం పట్టడం గానీ, మరేదైనా సంస్థకు అధిపతి కావడం గానీ జరుగుతుంది. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలు కొత్త పుంతలు తొక్కుతాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించి ఎటువంటి ప్రయత్నం తలపెట్టినా విజయవంతం అవుతుంది. అనేక మార్గాలలో ఆదాయం పెరుగుతుంది. ఎక్కువగా శుభ వార్తలు వింటారు. శుభ పరిణామాలు చోటు చేసుకుంటాయి. జీవితం సానుకూల మలుపు తిరుగుతుంది. ఉన్నత స్థాయి వ్యక్తులతో సాన్నిహిత్యం ఏర్పడుతుంది. ఆదాయానికి లోటుండదు. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో ముఖ్యమైన పనులు, వ్యవహారాలు పూర్తి చేస్తారు. నిరుద్యోగులు తమకు నచ్చిన సంస్థలో ఉద్యోగం సంపాదించే అవకాశం ఉంది. పిల్లల నుంచి శుభవార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు బాగా సానుకూలంగా సాగుతాయి.




## రాశి ఫలాలు ఈ నెల మీ అదృష్టం....




కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)భాగ్య స్థానంలో శుక్ర, శనులు యుగి చెందడం, ఈ నెల 14వ తేదీ నుంచి రవి కూడా భాగ్య స్థానం లోకి ప్రవేశిస్తున్నందువల్ల ఈ రాశివారికి ఈ నెలంతా ఆర్థికంగా, కుటుంబపరంగా బాగా ఉన్న తంగా సాగిపోతుంది. ఆదాయ మార్గాలు పెరగడం, జీతభత్యాలు దాదాపు రెట్టింపు కావడం, ఆర్థిక ప్రయత్నాలు, ఆర్థిక లావాదేవీలు విజయవంతం కావడం వంటివి జరుగుతాయి. కొందరు బంధు మిత్రులకు ఆర్థికంగా సహాయం చేయడం కూడా జరుగుతుంది. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలు సజావుగా, సంతృప్తికరంగా సాగిపోతాయి. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కలిసి వస్తాయి. కుటుంబ వ్యవహారాలు, వ్యక్తిగత వ్యవహారాలు బాగా మెరుగ్గా ఉంటాయి. ఒకటి రెండు వ్యక్తిగత సమస్యలు కొద్ది ప్రయత్నంతో పరిష్కారం అవుతాయి. ప్రతి పనిలోనూ విజయం లభిస్తుంది. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. కుటుంబసమేతంగా విహార యాత్రలు చేసే సూచనలున్నాయి. విద్యార్థులు బాగా కష్టపడాల్సి ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు సానుకూలంగా, సంతృప్తికరంగా సాగిపోతాయి.




సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1)ఈ నెల 2వ తేదీ నుంచి శుక్రుడు అష్టమ స్థానంలో సంచారం ప్రారంభించడం, సప్తమ స్థానంలో బుధాదిత్య యోగం ఏర్పడడం వంటి పరిణామాల వల్ల వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలు ఆశాజనకంగా సాగిపోతాయి. జీవిత భాగస్వామితో ఎటువంటి సమస్యలు, విభేదాలున్నా తొలగిపోయి, సఖ్యత, సయోధ్య ఏర్పడతాయి. కొన్ని శుభవార్తలు వింటారు. ఒకటి రెండు శుభ పరిణామాలు చోటు చేసుకుంటాయి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది. ఉద్యోగ, పెళ్లి ప్రయత్నాలకు సాను కూల స్పందన లభిస్తుంది. సోదర వర్గంతో ఆస్తి వివాదాలు ఇబ్బంది కలిగిస్తాయి. మంచి పరి చయాలు ఏర్పడతాయి. ఈ నెల ద్వితీయార్థంలో ఇంటా బయటా బాగా ఒత్తిడి ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలు సజావుగా సాగుతాయి. మాటల విషయంలో తొందరపాటు పనికి రాదు. ముఖ్యమైన వ్యవహారాల్ని పట్టుదలతో పూర్తి చేస్తారు. ఏ విషయంలోనైనా ఆచితూచి వ్యవహరించాల్సిన పరిస్థితి ఉంటుంది. విద్యార్థులు కష్టపడాల్సి ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు తృప్తిగా సాగిపోతాయి.




కన్య (ఉత్తర 2,3,4, హస్త, చిత్త 1,2)ఈ నెల 2న సప్తమ స్థానంలో శుక్రుడు ఉచ్ఛ పట్టడం, షష్ట స్థానంలో బుధాదిత్య యోగం ఏర్పడడం వల్ల జీవితం సాఫీగా, హ్యాపీగా సాగిపోవడానికి అవకాశం కలిగింది. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో సొంత ఆలోచనలు కలిసి వస్తాయి. ఉద్యోగంలో అధికారాలను పంచుకునే అవకాశం ఉంది. వ్యాపారాల్లో భాగస్వాములతో, కుటుంబంలో జీవిత భాగస్వామితో విభేదాలు సమసిపోతాయి. కొన్ని ముఖ్యమైన వ్యవహారాల్లో విజయాలు సాధిస్తారు. ఆదాయానికి, ఆరోగ్యానికి ఇబ్బందేమీ ఉండదు. ఆకస్మిక ప్రయాణాలకు అవకాశం ఉంది. నిరుద్యోగులకు దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు లభించే అవకాశం ఉంది. ఆశించిన పెళ్లి సంబంధం కుదురుతుంది. ఆధ్యాత్మిక చింతన పెరుగు తుంది. సోదరులతో స్థిరాస్తి వివాదం ఒకటి పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. ఒకటి రెండు వ్యక్తి గత సమస్యలు అప్రయత్నంగా పరిష్కారం అవుతాయి. విద్యార్థులు తేలికగా పరీక్షల్లో విజయాలు సాధిస్తారు. ఎవరినీ గుడ్డిగా నమ్మకపోవడం మంచిది. ప్రేమ వ్యవహారాలు హ్యాపీగాసాగిపోతాయి.




# రాశి ఫలాలు ఈ నెల మీ అదృష్టం...




తుల (చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3)ఈ నెలలో శుక్ర, రవి గ్రహాల రాశి మార్పు వల్ల కొన్ని ఆకస్మిక శుభ పరిణామాలు చోటు చేసు కుంటాయి. ముఖ్యంగా జీవిత క్రమంలో తప్పకుండా సానుకూల మార్పులు తీసుకు వస్తుంది. కొన్ని రకాల ఒత్తిళ్లు, ఉద్రిక్తతలు తగ్గి, మనశ్శాంతి కలుగుతుంది. ఉద్యోగపరంగానూ, ఆర్థికంగానూ ఆశించిన స్థిరత్వం ఏర్పడడానికి అవకాశం ఉంది. కొద్దిగా అనారోగ్య సూచనలున్నప్పటికీ మొత్తం మీద నెలంతా అనుకూలంగా గడిచిపోతుంది. వృత్తి, ఉద్యోగాలు మరింతగా రాణిస్తాయి. వ్యాపా రాల్లో లాభాలకు లోటుండదు. మీ ఆలోచనలకు, మీ అభిప్రాయాలకు ఆదరణ లభిస్తుంది. ఉద్యోగులు వ్యాపారాల్లో అడుగుపెట్టే అవకాశం ఉంది. లాభదాయక పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబ సభ్యుల సహాయంతో ముఖ్యమైన వ్యవహారాలను పూర్తి చేస్తారు. పిల్లలు ఆశించిన పురోగతి సాధిస్తారు. విద్యార్థులు సునాయాసంగా పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులవుతారు. ప్రేమ వ్యవహా రాలు హ్యాపీగా, సాఫీగా సాగిపోతాయి. కుటుంబపరంగా ఒకటి రెండు శుభవార్తలు వింటారు.




వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ట)ఈ నెలలో రాశులు మారుతున్న శుక్ర, రవి గ్రహాల వల్ల అనేక సానుకూల ఫలితాలు అనుభవానికి వస్తాయి. చాలాకాలంగా ఇబ్బంది పెడుతున్న కొన్ని వ్యక్తిగత సమస్యల నుంచి విముక్తి లభి స్తుంది. మనసులోని కోరికలు కొన్ని అనుకోకుండా నెరవేరుతాయి. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో కొత్త ఆలోచనలు ప్రవేశపెట్టి ఆశించిన ప్రయోజనాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి బాగా మెరుగు పడుతుంది. ద్వితీయార్థంలో స్వల్ప అనారోగ్య సమస్యలు తలెత్తవచ్చు. నెల చివరి వారంలో రాహువు లాభస్థానంలోకి మారడం వల్ల ఆకస్మిక ధన లాభానికి, ప్రమోషన్లకు, జీత భత్యాలు అంచనాలకు మించి పెరగడానికి అవకాశం ఉంది. ఉద్యోగ ప్రయత్నాలకు సానుకూల స్పందన లభిస్తుంది. బంధువర్గంలో పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది. పిల్లలు వృద్ధిలోకి వస్తారు. కుటుంబ సమస్యల పరిష్కారంపై దృష్టి పెడతారు. ఆస్తిపాస్తులు సమకూర్చుకునే అవకాశం ఉంది. విద్యార్థులు కొద్ది శ్రమతో ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. ప్రేమ వ్యవహారాలు హ్యాపీగా సాగిపోతాయి.




ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)రాశ్యధిపతి గురువు సప్తమ స్థానంలో బలంగా ఉన్నందువల్ల ఈ నెలంతా కొన్ని శుభ ఫలితాలు, శుభ యోగాలు అనుభవించడం జరుగుతుంది. చతుర్థ స్థానంలో సంచరించబోతున్న శుక్రుడు, తృతీయ స్థానంలో ఏర్పడిన బుధాదిత్య యోగం వల్ల ఆదాయపరంగా అదృష్టాలు కలుగుతాయి. ఈ నెల మొదట్లో శుక్రుడు ఉచ్ఛ స్థితికి వస్తున్నందువల్ల వీరి జీవితంలో తప్పకుండా శుభ పరిణామాలు చోటు చేసుకుంటాయి. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో వీరు తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్నిసంపాదించుకునే అవకాశం ఉంది. ఆదాయానికి, ఆరోగ్యానికి ఏమాత్రం లోటుండదు. మొండి వ్యాధుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. విదేశీయాన యోగం పడుతుంది. ప్రయాణాల వల్ల లాభాలు కలుగుతాయి. నిరుద్యోగులకు విదేశాల నుంచి కూడా ఆఫర్లు వచ్చే అవకాశం ఉంది. పిల్లలు మంచి ఫలితాలు సాధిస్తారు. విద్యార్థులకు సమయం అనుకూలంగా ఉంది. కుటుంబ వ్యవహారాల్లో ఆచితూచి వ్యవహరించడం మంచిది. ప్రేమ వ్యవహారాల్లో దూసుకుపోతారు.



## రాశి ఫలాలు

## ఈ నెల మీ అదృష్టం....




మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ట 1,2)మార్చి 2వ తేదీ నుంచి ఈ రాశికి తృతీయ స్థానంలో శుక్ర గ్రహం ఉచ్ఛపట్టడం ధన స్థానంలో కుజ, బుధ, రవులు సంచారం చేయడం వల్ల అనేక మార్గాలలో ఆదాయం గడించే అవకాశం ఉంది. ఆర్థిక పరిస్థితి బాగా మెరుగుపడడంతో పాటు, ఆర్థిక సమస్యల నుంచి, రుణాల నుంచి చాలావరకు విముక్తి లభిస్తుంది. కుటుంబ సమస్యలు తగ్గుముఖం పడతాయి. పిల్లల నుంచి ఆశించిన శుభ వార్తలు వింటారు. వృత్తి, ఉద్యోగాల్లో మీ మాటకు, చేతకు విలువ పెరుగుతుంది. సామాజికంగా పలుకుబడి పెరుగుతుంది. వ్యాపారాలు అనుకూలంగా, ఆశాజనకంగా సాగిపో తాయి. నిరుద్యోగులు సొంత ఊర్లోనే ఉద్యోగం సంపాదించుకునే సూచనలున్నాయి. ఇష్టమైన వారితో పెళ్లి నిశ్చయం అవుతుంది. ఆహార, విహారాల్లో జాగ్రత్తగా ఉండడం మంచిది. ఎవరినీ అంత త్వరగా, అంత తేలికగా నమ్మకపోవడం శ్రేయస్కరం. డబ్బు నష్టపోయే అవకాశం ఉంది. విద్యా ర్థులు కొద్దిగా శ్రమపడాల్సి ఉంటుంది. ప్రేమ వ్యవహారాల్లో జాగ్రత్తగా ఉండడం మంచిది.




కుంభం (ధనిష్ట 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)ఈ రాశిలో బుధాదిత్య యోగం ఏర్పడడం, ధన స్థానంలో శుక్రుడు ఉచ్ఛపట్టడం, రాశ్యధిపతి శని కూడా ధన స్థానంలోనే ఉండడం వల్ల ఈ రాశివారికి ఆర్థిక విషయాల్లో ఈ నెలంతా శుభప్రదంగా, సుఖప్రదంగా సాగిపోతుంది. రాజకీయాల్లో ఉన్న వారికి అధికార యోగం పట్టే అవకాశం కూడా ఉంది. ఈ నెల 14 తర్వాత రవి గ్రహం కూడా ధన స్థానంలోకి ప్రవేశిస్తున్నందు వల్ల కుటుంబ ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. జీవితంలో కొన్ని ముఖ్యమైన శుభ పరిణామాలు చోటు చేసుకుంటాయి. వృత్తి, ఉద్యోగాలలో అంచనాలకు మించిన పురోగతి సాధిస్తారు. వ్యాపారాలు బాగా కలిసి వస్తాయి. ఉద్యోగం మారడానికి చేసే ప్రయత్నాలు సానుకూల ఫలితాలనిస్తాయి. నిరుద్యోగులకు విదేశాల్లో ఉద్యోగం లభించే అవకాశం ఉంది. పెళ్లి ప్రయత్నాలకు తగిన స్పందన లభిస్తుంది. విద్యార్థులకు ఉన్నత విద్యకు మార్గం సుగమం అవుతుంది. తండ్రి వైపు నుంచి ఆస్తి సంక్రమి స్తుంది. కోర్టు కేసు ఒకటి పరిష్కారం అవుతుంది. ప్రేమ వ్యవహారాలు హ్యాపీగా సాగిపోతాయి.




మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి )మార్చి 2 నుంచి ఈ రాశిలో ఉచ్ఛ శుక్రుడి సంచారం వల్ల ఏలిన్నాటి శని ప్రభావం పూర్తిగా తగ్గి పోయి కొన్ని శుభ ఫలితాలు అనుభవానికి వస్తాయి. ఉన్నత స్థాయి వ్యక్తులతో పరిచయాలు పెరగడం, స్వయంగా ఉన్నత స్థితికి చేరుకోవడం, వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలు ఆశాజనకంగా సాగిపోవడం, దీర్ఘకాలిక అనారోగ్యం నుంచి ఉపశమనం లభించడం వంటి శుభ పరిణామాలు చోటు చేసు కుంటాయి. వృత్తి, ఉద్యోగాలపరంగా ఆశించిన పురోగతి సాధించడం జరుగుతుంది. కొద్ది ప్రయ త్నంతో వ్యక్తిగత సమస్యలు పరిష్కారం అవుతాయి. వ్యయ స్థానంలో రవి, కుజ, బుధ, రాహు వుల సంచారం వల్ల తరచూ అనారోగ్య బాధలు, అనవసర వ్యయాలు తప్పకపోవచ్చు. ముఖ్య మైన వ్యవహారాలు వ్యయ ప్రయాసలతో గానీ పూర్తి కావు. అనవసర పరిచయాల మీద ఖర్చయ్యే అవకాశం కూడా ఉంది. మిత్రుల వల్ల కూడా నష్టపోయే సూచనలున్నాయి. ఆరోగ్యం విషయంలో శ్రద్ధ తీసుకోవడం మంచిది. విద్యార్థులకు పరవాలేదు. ప్రేమ వ్యవహారాలు సాఫీగా సాగుతాయి.

# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక



## సుమతి ఇప్పుడు ఆన్లైన్లో

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక ఇప్పుడు ఆన్లైన్ లో వెలువడుతోంది . మీ మొబైల్ నుండి కాని లేదా మీ కంప్యూటర్ నుండి ఆన్లైన్ లో హాయిగా చదువుకోండి .

www.sumathimasapathrika.com

**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక 2026 నుండి

ప్రతి వెల. **రూ. 50 /-** రూపాయలు

సంవత్సర చందా కి కేవలం **రూ. 500/-**

ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 2500/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారిక

రూ.200 విలువచేసే పుస్తకాలను

ఉచితంగా పంపబడును







చందా కట్టదలచిన వారు కింది

నెంబరుకు గూగుల్ పే లేదా ఫోన్ పే

చెయ్యండి

7 8 9 3 1 1 1 9 8 5

చందా కట్టిన వారికి ప్రతి నెల

flip బుక్ పాస్ వర్డ్ తో

పంపబడును

